# మత్తయి : రాజైన యేసు




**శీర్షిక** : మత్తయి సువార్త

**రచయిత** : సుంకపు గుత్తేదారి,శిష్యుడైన మత్తయి

**రచన తేది** : క్రీ.శ 60

**రచన స్థలం** : సిరియాలోని అంతియొకయ

**కాల పరిమాణం** : యేసు జీవితం

**ఎవరి కోసం వ్రాయబడింది** : యూదుల కోసం (విశ్వవాప్త)

**ముఖ్య వచనం** : 1:1–"అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావళి"

**ముఖ్యపదం**: 'నెరవేర్పు' (17 సార్లు); 'పరలోక రాజ్యం' – (32 సార్లు)

**ఉద్దేశము**: పాత , క్రొత్త నిబంధనలను కలుపుట

**అంశం** : యేసు ఇశ్రాయేలు రాజు , వాగ్దానం చేయబడిన యూదుల మెస్సీయా.

నీ చేతిలో పది నాణెములు ఉన్నాయనుకొండి , వాటిని బాగా ఊపి నీ చేతిని తెరచితే అన్నీ బొరుసులే పడే అవకాశం ఎంత శాతం ఉంటుంది ? అన్ని బొరుసులే పడాలంటే ఎన్ని సార్లు ప్రయత్నించాల్సి ఉంటుంది. సరాసరి చూస్తే వెయ్యిసార్లకంటె ఎక్కువ ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. నాణెములకు రెండు వైపులే ఉంటాయి 50–50% అవకాశం ఉంటుంది. ప్రవచనాలు నెరవేర్చబడకుండ ఉండలేవు. మొదటి సారే అన్నీ బొరుసులే పడితే? మళ్లీ ప్రయత్నించినా బొరుసులే పడ్డాయనుకోండి ఏం జరుగుతుంది? అలాగు ముప్పది సార్లు చేశావు , అన్ని అన్ని సమయాల్లో బొరుసులే పడ్డాయనుకోండి, అప్పుడనుకుంటావు ఏదో మహాత్మ్యం వుందని, అనుకోవా? మెస్సీయా ప్రవచనాల విషయాల్లో కూడా ఇదే జరిగింది. మెస్సీయాను గురించిన 300 ప్రవచనాలను ఆయన నెరవేర్చాడు. మెస్సీయా అనుటకు ఇంతకంటె ఋజువు ఏమి కావాలి?

**యేసు ప్రవచనాలను నెరవేర్చాడు అవి నిరూపించుటకు మత్తయి తన సువార్తను వ్రాశాడు**

'ఆ విధంగా నెరవేర్చబడినట్లు' అనే మాట మత్తయి సువార్తలో 20 సార్లు పేర్కొనబడింది. యూదులందరిలో మత్తయి మంచి విద్యావంతుడు , రచయిత ఆయన తన తోటి యూదులకు వారికి మెస్సీయాను గూర్చిన పాత నిబంధన ప్రవచనాలను నెరవేర్చాడని వారికి చెప్పుటకు వ్రాసెను. ఆయన సువార్తలో పాత నిబంధన నుండి 50 ప్రవచనాలు నేరవేర్పును, పాత నిబంధనలో ఉన్న 70 సాదృశ్యాలను పేర్కొన్నాడు. ఇతర సువార్తికులు  వాడిన వాటిలో రెండింతలు.

మలాకీ గ్రంథంలో మెస్సీయా కోసం కనిపెట్టారు. పాత నిబంధన మెస్సీయా కోసం ఎదురుచూపుతో ముగించ బడింది. "యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాక మునుపు నేను ప్రవక్తయగు ఏలియాను మీ యొద్దకు పంపుదును. నేను వచ్చి దేశమును శపించకుండునట్లు వాడు  తండ్రుల హృదయములను పిల్లల తట్టును పిల్లల హృదయమును తండ్రుల తట్టును త్రిప్పుదును (మలాకీ 4:5-6). మత్తయి సువార్తలో మెస్సీయా వేంచేశాడు, ఈ ప్రవచనాలను నెరవేర్చాడు అని మనం చూస్తాం.

**మెస్సీయా**  'మెస్సీయా' అనే హెబ్రీ పదానికి అర్థం 'అభిషిక్తుడు' గ్రీకు భాషలో 'క్రీస్తు' అనే పదాన్ని వాడారు. ప్రవక్తలు, యాజకులు , రాజులు అభిషేకించబడేవారు. మెస్సీయా ఈ మూడు పదవులను పోషిస్తాడు. మత్తయి సువార్తలో మెస్సీయా రాజు అనే అంశం మీద ఎక్కువగా నొక్కి చెప్పబడింది. తన పాఠకులకు మత్తయి అదే విషయాన్ని చూపుతున్నాడు. వాగ్దానం చేయబడిన మెస్సీయా – రాజు.

**1. రాజు ప్రత్యక్షపరచబడ్డాడు** – (1:1-9:30)  మెస్సీయాను నేను అని చెప్పుకునే వ్యక్తిని మొదటిగా అడిగే ప్రశ్న- – " నీవు దావీదు వంశస్థుడివా?" అందుకే మత్తయి అక్కడి నుండి ఆరంభించాడు. తన భూలోక తండ్రియైన యోసేపు నుండి చట్టపరమైన అర్హతను యేసు పొందెను (1:1-7). మరో సమస్య తలెత్తింది – యెహోయాకీము సంతతిపై శాపం ఉంది , కాబట్టి ఆయన సంతతి నుండి మెస్సీయా ఏ విధంగా వస్తాడు ? దానికి జవాబు – యేసు చట్టపరంగా ఆయన సంతానికి చెందిన వాడే గాని భౌతికంగా కాదు. కన్యక జననం ద్వారా మత్తయి ఈ విషయాన్ని వివరించాడు (1:18-2:23). ఒక డజను సార్లు పాత నిబంధనలోని వాక్యాలను

వక్కానించి మెస్సీయాను గురించి ప్రవచనాలు ఏ విధంగా నెరవేరయో చూపాడు.

తర్వాత రాజుకు పట్టాభిషేకం చేయుటకు రాయబారిగా ఏ విధంగా వచ్చాడో ఆయన చెప్పాడు (3:1–17). అలాగే సాతాను తనను శోధించినపుడు ఏ విధంగా తన పాప రహిత తత్త్వాన్ని నిరూపించుకున్నాడో వివరించాడు. (4:1–11). తరువాత రాజు తన రాజ్యానికి సంబంధించిన నైతిక సూత్రాలను పొందపరిచాడు (5:1–7:25). తన జననము ద్వారా తన క్రియల ద్వారా తానే మెస్సీయాను అని యేసు నిరూపించుకున్నాడు అని మత్తయి చూపిస్తున్నాడు. ఆయన అర్హతను గురించి తర్వాత చెబుతున్నాడు . ఎన్నో అద్భుతాలను గురించి వివరించాడు. (8:1–9:30). యేసు కేవలం మానవుడు మాత్రమే కాదు (మానవ జననాన్ని బట్టి), ఆయన దేవుడు ( అద్భుతాలను బట్టి).

**2. రాజు నిరోధించబడ్డాడు** – (10:1 – 16:12) కొంత మంది రాజు సందేశాన్ని అంగీకరించినప్పటికీ చాలా మంది తిరస్కరించారు (10:1–12:50). రాబోయే రాజ్యమును గురించి యేసు ఉపమానాలు అంగీకరించకముందు తిరస్కరించే విధానంలో ఉంటాయి (13:1–52) . ఈ లోగా మెస్సీయా హేరోదుచేత, ఆయన కుటుంబ సభ్యులచే , మత నాయకుల చేత తిరస్కరించబడ్డాడు (13:53–16:12).

3. రాజు తిరస్కరించబడెను– (19:13–27:66) జన సమూహాలు ఆయనను తిరస్కరించాయి గనుక తాను వెళ్లిపోయిన తర్వాత పరిచర్యను కొనసాగించేందుకు ఆయనయందు నమ్మకం ఉంచిన వారికి శిక్షణ ఇచ్చుటకు పూనుకున్నాడు (16:13–20:28) . ఆయన వారికి రాబోయే మరణాన్ని గురించి , తర్వాత జరగబోయే విషయాలను గురించి బోధించెను. మట్టలాదివారంనాడు యేసు మొత్తం జనానికి , తన క్రియల ద్వారా , మాటల ద్వారా తానే మై ఉన్నాడో – మెస్సీయా, రాజునని స్పష్టంగా చూపించాడు (21:1–11). కొంత మంది అంగీకరించారు గాని చాలా మంది తిరస్కరించారు. తన సింహాసనం గదిని, దేవాలయాన్ని శుద్ధి చేస్తూ పోయాడు(21:12–22). ఆయనను వ్యతిరేకించేవారికి తన రాజరీకాన్ని నొక్కి పలికాడు (21:23–23:39)

ఓలీవా కొండ ప్రసంగం (24:1–25:46). ఇంతలో తన రాజ్యం ఎప్పుడొస్తుందో ముందు గానే చెప్పాడు. ఈ లోగా రాజు తిరస్కరించబడి సిలువ

వేయబడ్డాడు (26:1-27:66).

**4. రాజు తిరిగి లేచాడు** - (27:66-28:20) మరణం నుండి పునరుత్థానుడగుట వలన మరణంమీద, పాపం మీద రాజు అధికారాన్ని చూడగలం. ఆ విధంగా మత్తయి యేసును మెస్సీయాగాను, రాజుగాను చూపించాడు. మతనాయకులు, తన జాతి ఆయనను అంగీకరించనప్పటికినీ. నీ సంగతేమిటి? ఆయన నీ రాజా ? కాదా?

**మత్తయి సంక్షిప్త వివరణ :**

**1. రాజు యొక్క సిద్ధపాటు (రాజు ప్రత్యక్షతపరచబడెను) 1-9**

ఎ) రాజు ఎవరు? 1:1-4:11

1) ఆయన వంశావళి - 1:1-4:11

2) ఆయన జననం - 1:18-2:23

3) ఆయన రాయబారి - 3:1-17

4) ఆయన శత్రువులు - 4:1-11

బి) రాజు యొక్క ఉద్దేశం 4:12-25

సి) రాజు బోధ - 5:1-7:29

డి) రాజు ఋజువు (8:!-9:30)

1) ప్రదర్శన 1 - అధికారం - 8:1-34

2) ప్రదర్శన 2 - క్షమాపణ - 9:1-17

3) ప్రదర్శన 3 - శక్తి - 9:18-38

**11. రాజు విధానం (రాజు నిరోధించబడెను)** 10-16:12

ఎ) రాజు కార్యక్రమాలు 10:1- 11:1

బి) రాజు సమస్యలు 11:2-12:50

సి) రాజు ఉపమానాలు : 13:1-52

డి) రాజు యొక్క హింసలు - 13:53-16:12

1) తన స్వజనుల చేత 13: 53-58

2) హేరోదు చేత  14:1-36

3) శాస్త్రులు, పరిసయ్యుల చేత 15:1-39

4) పరిసయ్యులు, సద్దూకయ్యుల చేత 16:1-12

**111 - రాజు  బోధ (రాజు తిరస్కరించబడెను )** 16:13-27:66

ఎ) రాజు నియమాలు 16:13-20:28

1) తన సంఘం గురించి - 16:13-20

2) తన మరణాన్ని గురించి - 17:1-21

3) తన మహిమను గురించి - 17:22-23

4) తన అప్పగింత గురించి - 17-22-23

5) పన్నులను గురించి - 17:24-27

6) సాత్వీకత గురించి 18:1-35

7) మానవ సమస్యలను గురించి - 19:1-26

8) రాజ్యము గురించి - 19:27:20-28

బి) రాజు యొక్క ప్రదర్శన 20:29-28:39

1) రాజు యొక్క అధికారం 20:29-39

2) రాజు యొక్క ప్రదర్శన 21:1-11

3) రాజు యొక్క పరిశుద్ధత 21:12-22

4) రాజుతో ముఖా ముఖి - 21:23-22:46

5) రాజుతో తృణీకరణ - 23:1-39

సి) రాజు ప్రవచనం - 24:1-25 : 46

1) దేవాలయ ద్వంసం - 24:1-2

2) యుగాంతపు సూచనలు 24:3-28

3) ఆయన రాకడ గుర్తులు 24:29-25:46

డి) రాజు యొక్క శిక్ష 26:1-27:26

1) సిద్ధపాటు 26:1-16

2) పస్కా పండుగ 26:17-30

3) అప్పగింత 26:3!-56

4) తీర్పులు 26:57-27:26

5) సిలువ వేయబడుట 27:27-66

**4. రాజు యొక్క ప్రాముఖ్యత (రాజు లేపబడ్డాడు )** 28

1) రాజు యొక్క అధికారం 28:1-10

2) రాజు పట్ల దురభిమానం 28:11-15

3) రాజు యొక్క ప్రజలు 28:16-20

# మార్కు : సేవకుడైన యేసు




**శీర్షిక:** మార్కు సువార్త

**రచయిత:** పౌలు స్నేహితుడైన మార్కు

**రచన తేదీ:** క్రీ.శ. 50

**రచన స్థలం:** రోమ్

**కాలం:** యేసు పరిచర్య కాలం

**ఎవరికోసం వ్రాయబడింది:** అన్యులు

**ముఖ్య వచనం : –**"మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుట కోసం అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణము ఇచ్చుటకు వచ్చెను" (మార్కు 10:45)

**ముఖ్య పదం:** "వెంటనే" (40సార్లు); "జనసమూహము" (17సార్లు)

**ఉద్దేశం** : పేతురు బోధను ఇతరులకు పంపిణి చేయుటకు క్లుప్తంగా వ్రాయబడిన సువార్త కరపత్రం

**అంశం** : క్రీస్తును పరిపూర్ణమైన, నమ్మకమైన సేవకునిగా చూపించుట.

అనేక సంఘాలలో 'పరిచారకునిగా' ఉన్నవాడు ఇతరుల కంటె ఎక్కువ హోదాలో ఉన్నట్లుగా భావించి, ఇతరులు ఆ స్థానాన్ని అధిష్టించాలని కోరుతూ ఉంటారు. నూతన నిబంధనలో , పరిచారకుడు అనగా సేవకుడు / బానిస. సంఘ నాయకులు ఇతరులకు సేవచేసేవారై ఉండాలి. యేసు మాదిరిని అనుచరిస్తూ, ఎంచుకుంటె ఆయన పరిపూర్ణ సేవకుడు. 'నేను పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకు వచ్చాను' అని ప్రభువు సెలవిచ్చెను (మార్కు 10:45).

**యేసు సేవకుడు అని చూపించుటకు మార్కు తన సువార్త గ్రంథాన్ని వ్రాశాడు** తన క్లుప్తమైన పుస్తకంలో యేసు సేవకుడు / బానిస అని చూపించాడు. మత్తయి యూదుల కోసం యేసు మెస్సీయా, రాజు అని చూపించుటకు వ్రాస్తే , మార్కు అన్యులకు యేసు ఒక సేవకుడు అని చూపించుటకు వ్రాసెను. మార్కు యేసుతో ఉండలేదు. అయితే ఆఖరు రాత్రి భోజనం మార్కు మేడ గదిలో జరిగింది. మార్కు

పేతురు బోధను సేకరించి వ్రాశాడు. గనుక మార్కు సువార్త పేతురు మాటలతో వ్రాయబడింది.

'వెంటనే ' అనే మాట మార్కు సువార్తలో 40సార్లు వాఢబడింది. యేసు క్రియలు , అద్భుతాల మీదే దృష్టిని కేంద్రీకరించడం జరిగింది. యేసు బోధనలో పాత నిబంధనకు సంబందించి లేఖనాల వక్కానింపులు తక్కువే ఉపమానాలు ఉండవు. ఎందుకనగా సేవకుడు క్రియలను బట్టి ఎరుగబడును గదా! సేవకుడు ఎంత మంచివాడు అనే విషయాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. ఒక వ్యక్తి తన లక్ష్యాలను చేరుకునేలా ఏ వైతె ఇష్టపూర్వకంగా , స్వచ్ఛందంగా సేవపూరితంగా , ఆనందంగా తన స్వంత లక్ష్యాలను మానుకొని సహాయపడుతుంటాడో వాడే సేవకుడు. యేసు ఆ విధంగా చేశాడు అని మార్కు చూపిస్తున్నాడు. తన జీవితంలో దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు దేవునికి విధేయుడై మనలను విమోచించుటకు తన ప్రాణాన్ని పణంగా పెట్టాడు.

1. **సేవకుని వేర్పాటు** (1:1-13) బాప్తిస్మమిచ్చు యోహానుతో మార్కు ప్రారంభిస్తాడు (1:1-8) యేసు జననం , ఆయన తల్లిదండ్రులు మున్నగు విషయాల ప్రస్తావన లేదు. ఎందుకనగా బానిస పుట్టుపుర్వోత్తరాలు పరిగణించబడవు గదా! యూదా నాయకునిగా మత్తయి ఆ వివరాలను వ్రాశాడు గాని అన్యుడైన మార్కు పాఠకులకు వాటి అవసరం లేదు. యేసు బాప్తిస్మము దేవుని సేవించుటకు వచ్చానని చెబుతుంది (1:9-11). సాతాను శోధనలను ఎదిరించుటను బట్టి తన యజమానికోసం నూటికి నూరు శాతం విధేయుడనని చూపిస్తాయి. యోహాను బంధింపబడినప్పుడు యేసుపై దృష్టి పడింది.

2. **సేవకుని సేవ** 1:14-10:52) సాధారణంగా సేవకునికి సేవకులు ఉండరు గాని యేసుకు సేవకులుగా మారుటకు నన్ను వెంబడించుడని యేసు తన శిష్యులను కోరాడు. సేవకులుగా ఉంటూనే, యేసు దేవుడు అని చూపించుటకు మార్కు అనేక అద్భుతాలను చూపిస్తాడు. ఆయన దేవుడు గనుక సేవకులను పిలువగలడు (1:21-3:12). ఆయనను చాలా మంది తిరస్కరించారు. కొద్ది మంది విశ్వాసము ఆయనయందు విశ్వాసముంచిన వారు 24 గంటలు ఆయన తోనే ఉండిపోయారు ఆయన బోధలను వినుటకు సేవకులుగా ఎలాగో నేర్చుకొనుటకు (3:13-35). కథలను (ఉపమనాలను) వాడుతూ దేవుని సేవించుట విద్యా ప్రాధాన్యాతలను

వివరిస్తూ వారికి బోధించాడు (4:1-34). ఈ సేవకుడు ప్రకృతి మీద దయ్యాల మీద రోగాల మీద , మరణం మీద , శారీరక రుగ్మతల మీద , తిరస్కారాల మీద ఎలాంటి అధికారాన్ని కలిపి ఉన్నాడో మార్కు చూపిస్తాడు (4:35-9:1). ఆయన మహిమను గురించి , మరణం, నరకం , విడాకులు , బిడ్డలు , నిత్యా జీవము మున్నగు అంశాల మీద కూడా ఉంటాయి (9:2-10 :52).

**3. సేవకుని త్యాగం** (11:1-15:47) విధేయత సేవకుని నిజమైన పరీక్ష. తాను చేయుటకు ఇష్టపడని పనిని తన శిష్యులకు పురమాయించలేదు. తనకు తాను రాజుగా కనబరచుకున్న తరువాత కూడా శిష్యుల పాదాలను కడిగాడు (11:1-11). తిరస్కరించబడిన తరువాత కూడా , తాను వెళ్లిపోయిన తర్వాత సేవకులుగా ఏ విధంగా జీవించాలో ఆయన శిష్యులకు బోధించాడు (11:12-13:37). ఆయన నిజంగా ఎవరో కొద్దిమంది గ్రహించారు , వారు జీవించడం ఆయనకు సేవచేయుటకు సమర్పించుకున్నారు (14:1-9) అయితే , ఆయనను అతి సమీపంగా అనుసరించే వారిలో ఒకడు ఆయనను ముప్పది వెండి నాణెములకు అప్పగించాడు. ఒక బానిస వెల అది (14:1-11). అయినప్పటికి యేసు తన యజమానునికి విధేయుడై ఉ ండెను. సిలువ వేయబడుటకు ఇష్టపూర్వకంగా వెళ్లుచున్నాను అని చూపిస్తూ ఆఖరి రాత్రి భోజనాన్ని ఏర్పాటు చేశాడు (14:2-52). అన్యాయపు తీర్పులను ఎదుర్కొనుటకు సిలువ వేయబడుటకు సహితం వెనుకంజవేయలేదు (14:53-15:47).

**4. సేవకుని సార్యభౌమత్వం** (16:1-20) శ్రమపడే సేవకుని ముగింపు అది అనిపించినప్పటికీ, అంతటితో ముగియలేదు. శ్రమలు ఎదురైయ్యాయి గాని సేవ ఆగిపోలేదు. ఆయన తిరిగి లేచాడు (16:1-20) మార్కు తన సువార్తలో పున:రుత్థానం, తరువాత సంఘటనలను గురించి ఎక్కువగా చెప్పలేదు ఆయన ఇక ఏ మాత్రం సేవకుడు కాదు ఆయన అనుచరులు ఆయన సేవా కార్యాన్ని ఈ భూమిమీద కొనసాగించాల్సివుంది.

నీవు యేసుని సేవకునిగా చూస్తున్నావా? నీ సేవకునిగా , నీ కోసం చనిపోయిన వానిగా నీవు చూస్తున్నావా? ఆయన కోసం మనం అనుదినం జీవిస్తూ, ఆయన కోసం మనం మన ప్రాణాలను అర్పించాలని అడుగే హక్కు ఆయనకు ఉ ంది. మనకోసం విజ్ఞాపన చేస్తు ఇంకా ఆయన మనకు సేవ చేస్తున్నాడు ఆయన

మనకు సహాయపడుతూ , సంరక్షిస్తూ , పోషిస్తు సాతాను వినాశము నుండి రక్షిస్తూ మనం ఒకరినొకరు సేవించుకొంటూ, ఆయనను సేవించాలని కోరుకుంటున్నాడు. ఆయన మన ద్వారా ఇతరులను సేవించాలని కోరుతున్నాడు. గుర్తించుకొండి ప్రతి ఒక్కరు ఇతరులను సేవిస్తారు, దేవుని సేవించక పోతే, నిన్ను నీవు సేవించడమో, పాపాన్ని లేదా సాతాను సేవించడమో చేస్తాం. యథార్థంగా చెప్పండి, నీవు ఎవరిని సేవిస్తున్నావు? నీ క్రియలు నీవు ఎవరిని సేవిస్తున్నావో తెలియజేస్తాయి. నీవు ఎంత మందికి సేవకుడిని ? నీ సేవను మెరుగుపరుచుకొనుటకు ఏమి చేయాల్సివుంది?

**మార్కు సువార్త సంక్షిప్త వివరణ :**

**1. సేవకుడు సేవలో తన ప్రాణాన్ని అర్పిస్తాడు** (సజీవ మాదిరి –క్రీ. శ 27–30) 1–10

ఎ) రక్షకుని ఏర్పాటు (1:1–13)

1) సేవకుని పంపించుటకు (1:1–8)

2) సేవకుని ముద్రించుట (:1–8)

3) సేవకుని పాపరాహిత్యం 1:12–13

బి) సేవకుని సేవ (1:14–10:52)

1) సేవకుని సేవకులు 1:14–20

2) సేవకుని శ్రేష్ఠత 1:21–3:12

3) సేవకుని సిబ్బంది 3:13–35

4) సేవకుని కథలు 4:1–34

5) సేవకుని ఆధిపత్యం 4:35–9:1

ఎ) తుఫాను మీద 4:35–41

బి) దయ్యాల మీద 5:1–20

సి) వ్యాధులు రోగాల మీద 5:21–43

డి) తిరస్కారం మీద 5:21–43

ఈ) పన్నెండు మంది మీద 6;7–13

యఫ్) హేరోదు మీద 6:30-44

జి) ఆకలి మీద 6:30:44

హెచ్) గురుత్వాకర్షణ మీద 6:30-44

ఐ) రోగముల మీద 6:53-56

జె) సాంప్రదాయాల మీద 7:1-23

కె) అన్యుల మీద 7:24-30

యల్) మూగ చెవుడు మీద 7:31-37

యం) ఆకలి మీద 8:1-9

యన్) పరిసయ్యుల మీద 8:10-13

ఓ) పాపంమీద 8:14-21

పి) గ్రుడ్డివారి మీద 8:22-26

ఖ్యూ) పేతురు మీద 8:27-33

ఆర్) శిష్యుల జీవితాల మీద 8:34-9:2-50

6) సేవకుని వ్యాఖ్యానాలు 9:2-50

7) సేవకుని ఉపన్యాసాలు 10:1-52

**2. సేవకుడు బలిదానంగా తన ప్రాణాన్ని ఆర్పిస్తాడు** (మరణించే రక్షకుడు, ఆఖరి వారం క్రీ.శ 30) 11-16

ఎ) సేవకుని త్యాగం 11-15

1) సేవకుని స్థాయి 11:1-11

2) సేవకుని మందలింపు 11:12-19

3) సేవకుని సందేశాలు 11:20-13:37

4) సేవకుని పరిశుద్ధత 14:1-9

5) సేవకుని ఆమ్మకం 14:10-11

6) సేవకుని సమర్పణ 14:12-52

ఎ) అఖరి భోజనం సిద్దపరుచుట 14:12-52

బి) అఖరి రాత్రి భోజనములో పాల్గొనుట 14:17-21

సి) ప్రభువు సమస్కారాన్ని స్థాపించుట 14:22-25

డి) గెత్సేమనేకు ప్రయాణం 14:22-25

ఈ) గెత్సేమనెలో ప్రార్థన 14:32-42

యఫ్) ఆప్పగింత (అరెస్టు) 14:43-52

7) సేవకుని శిక్ష - 14:53-15:15

ఎ) కయప యెదుట క్రీస్తు 14:53-65

బి) పేతురు బొంకుట 14: 66-72

సి) పిలాతు యెదుట క్రీస్తు 15:1-15

8) సేవకుని శ్రమలు 15:16-47

ఎ) సైనికుల దుర్భాష 15:16-20

బి) యేసు సిలువ వేయబడుట 21: 21-32

సి) యేసు మరణం 15:33-42

డి) యేసు సమాధి 15:42-47


బి) సేవకుని సార్వభౌమత్యం 16

ఎ) సేవకుని ఆశ్చర్యం 16:1-8

బి) సేవకుని విజయం 16:9-18

సి) సేవకుని సింహాసనం 16:19-20

# లూకా: యేసు మనుష్యుడు




**శీర్షిక:** లుకా సువార్త

**రచయిత:** ఆన్యుడైన డాక్టర్ లూకా

**రచన తేది:** క్రీ. శ 60

**రచన స్థలం:** రోమ్

**కాలం:** క్రీస్తు జీవిత కాలం

**ఎవరి కోసం వ్రాయబడినది:** థియోఫిలా, అందరికోసం

**ముఖ్య వచనం :** "నశించిన వానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను" (లూకా 19:10)

**ముఖ్య పదం:** "మనుష్యకుమారుడు" (20 సార్లు )

**ఉద్దేశము** : యేసును గురించి చారిత్రక వాస్తవాల ఆధారంగా థియోఫిలా విశ్వాసాన్ని నిర్ధారణ చేయుట (3-4). తర్వాత మనుష్యకుమారునిగా యేసును అందిచాలని (యేసు మానవత్వాన్ని నొక్కి చెప్పడం జరిగింది). ఇశ్రాయేలువారు ఆయనను తిరస్కరించారు (గనుక ఆన్యులకు ఆవకాశం దొరికింది)

**అంశం:** దైవ మానవునిగా యేసును గురించి కచ్చితమైన నమోదును ఇచ్చారు.

బైబిలులో యేసు కోసం వందల పేర్లు ఇవ్వబడినవి. అయితే ఆయన ఎంచుకున్న పేరు మనుష్యకుమారుడు ఆ పేరు లూకా సువార్తలో 27 సార్లు వాడబడినది. ఒక వేళ యేసు మేస్సీయా అని పిలిపించుకుంటే, అప్పుడు జనులు ఒక మిలిటరీ నాయకునిగా ఆయనను భావించేనారు. మెస్సీయా వచ్చి రోమా సామ్రాజ్యం ఆధికారంనుండి తమను విడుదల చేస్తాడని ప్రజలు ఆశతో ఎదురుచూచుచుండిరి.

**యేసు మనుష్యకుమారుడు అని చూపించుటకు లూకా వ్రాసెను** – భవిష్యత్ సంఘటనలను బయలుపరచుటకు కుమారుడైన దేవుడు వస్తున్నాడని దానియేలు దర్శనంలో చెప్పిన బిరుదే "మనుష్య కుమారుడు" (దాని 7:13 , 8:17). ఆ పదం వాడడం దైవత్వాన్ని సూచిస్తుంది గాని మనుష్యునితో గుర్తింపు కోసం కూడా వాడబడింది. యేసు ఈ బిరుదును వాడినప్పుడు, దేవునితో వున్న సంబంధాన్ని

గురించి కాకుండా దానియేలులో వాడబడినట్లు మనుష్యులతో తనకు తాను గుర్తించుకొనుటను వాడబడింది. యూదుల జాతీయాలలో మనుష్య కుమారుడు తక్కువ స్థాయిని సూచించదు. మొత్తంలో ఒక భాగం లేదా మూలానికి విస్తరణ అనే భావంతో వాడబడింది. ఆ విధంగా యేసు మనుష్యకుమారుడు అనే పదాన్ని వాడినప్పుడు, దానియేలులో వాడబడినట్లు దేవునికి సంబంధించి కాదు గాని మనుష్యులతో యేసు ఏ విధంగా గుర్తింపబడాలన్నదే ముఖ్యాంశం. మెస్సయ్య దేవుడు మరియు మానవుడు. యోహాను యేసు దైవత్వం మీద దృష్టిని కేంద్రీకరిస్తే, లూకా యేసు మానవుడు అనే అంశం మీద దృష్టిని కేంద్రీకరించాడు.

**యేసు యొక్క మానవ పార్శ్వము గురించి వ్రాయుటకు లూకా ప్రయత్నించారు.** డాక్టరుగా ప్రజల భౌతిక విషయాల పట్ల శ్రద్ధ చూపాడు. ఒక శాస్త్రవేత్తగా లూకా ఎంతో పాండిత్వంతో బాహ్య విషయాలమీద దృష్టిని నిలిపాడు. లూకా పేర్కొనిన యేసు చేసిన అద్భుతాలలో చాలా మట్టుకు స్వస్థతలకు సంబంధించినవే ఉండడం గమనార్హం.

లూకా సువార్తలో యేసు జననం, బాల్యం, కుటుంబ జీవితం గురించిన వివరణ ఉంటుంది. యేసు మానవస్వభావాన్ని, ఉద్యేగాలను మనకు వివరించాడు. సామాజిక సంబంధాలు, మానవ సంబంధాలను గురించి నొక్కి చెప్ప బడింది. బడుగు బలహీన వర్గాల పట్ల ఆయన చూపిన శ్రద్ధ స్పష్టంగా చూపబడింది. నూతన నిబంధనలో ఇది దీర్ఘమైన గ్రంథం.

**1. మనుష్య కుమారుని రాక (1:1–4–4:13)** – యేసు మానవ ఆరంభం గురించి లూకా సంపూర్ణమైన వివరణ ఇచ్చాడు. పుట్టుక, బాల్యం (1:1–2:59). మానవాళితో తన్ను తాను గుర్తించుకొనుటకు బాప్తిస్మం పొందెను, పాపం నుండి మారుమనస్సు పొందాలని మనుష్యులకు పిలుపునిచ్చాడు (3:–22). మత్తయి యేసు యొక్క రాజ వంశావళిని వివరిస్తాడు అయితే లూకా మానవ వంశావళిని ఆదాము నుండి మరియ వరకు వివరిస్తాడు (3:23–38). సాతానుచే శోధింపబడుట ఆయన మానవ స్వభావాన్ని బట్టి శోధింపబడెనని చూపిస్తుంది: ఆకలి, బాధ, ఒంటరితనం, గర్వం మున్నగున్నవి. మానవునిగా ఆయన శోధనాలను ఎదుర్కొని నిలిచాడు (4:1–13).

**2. మనుష్యకుమారునిగా ఆయన పని (4:14–9:50)** మెస్సీయాగా యేసు నజరేతులోనే

మొదటి సారి చెప్పుకున్నాడు. ఆయితే ఆతనిని బాల్యం నుండి చూస్తున్న జనులు ఆతనిని ఒక మామూలు మనిషిగానే చూశారు . గాని దేవునిగా, మానవునిగా చూడలేదు (4:14–30). తాను సాధారణ మానవుని కాదని నిరూపించుటకు అనేక అద్భుతాలను చేశాడు. ఆయనకు దయ్యాల మీద, రోగాల మీద, అంగవైకల్యాలమీద అధికారం ఉండెను (4:31–6:11).

ఆయన తన బోధ ప్రకారం జీవిస్తూ బలమైన అనుచర గుంపును ఏర్పాటు చేసుకున్నాడు ఆయనలా జీవించాలని కోరుకునె స్త్రీ పురుషులను ఆకర్షించెను. ఆయన మనుష్యునిగా మారుటకు ఒక కారణం: భూమి మీద ఏ విధంగా జీవించాలో చూపించుటకు (6:12–49). మానవునిగా ఆయన ఇతరుల పట్ల శ్రద్ధ కనబరిచాడు వారిని స్వస్థపరుచుట ద్వారా, వారికి భోజనం పెట్టుట ద్వారా ఆయన తన కనికరాన్ని చూపించాడు (7:1–9:50). ఆ తర్వాత రూపాంతరం చెంది తాను కేవలం మానవుని కాదని చూపించాడు.

**3. మనుష్యకుమారుని సంఘర్షణలు (9:5–9:27)** స్వస్థత పొందుటలోను యేసు పెట్టే భోజనాన్ని ఆరగించడంలో ప్రజలు స్పందన ఆసక్తికరంగా ఉన్నప్పటికీ ఆయన జీవన శైలిని అనుసరించాలని వారు కోరలేదు (9:41:11:54). ఎవరైతే ఆయనలా జీవించుటకు సమర్పించుకున్నారో వారికి దేవుడు కోరుతున్న విధంగా జీవించడం ఏలాగో నేర్పించాడు (2:1–19:27). వేషధారణను ఆయన ఖడించాడు. ప్రేమను రక్షణను గురించి బోధించాడు రాబోయే తన మరణమును గురించి కూడా హెచ్చరించాడు.

**4. మనుష్యకుమారుడు సిలువ వేయబడుటకు (19:28–23:56)** : తర్వాత ఆయన మరణించాడు. దైవ మానవునిగా మెస్సీయా ప్రజలకు కనబరచుకున్నాడు అయితే చాలా మంది ఆయనను తిరస్కరించారు. తనవారే ఆయనను తిరస్కరించారు. గుండె పగిలి యెరూషలేమును గురించి విలపించాడు. ఆయన తన ఉద్వేగాలను వ్యక్తం చేశాడు: ఆయన దేవాయాన్ని శుద్ధి చేసినప్పుడు కోపగించుకోవడం (19:45–48). ప్రభువు భోజన సంస్కారంలో ఒంటరితనాన్ని అనుభవిస్తూ మానవుల మధ్య సహవాసం ఎంత ముఖ్యమో చెప్పాడు (22:7–38). గెత్సేమనే తోటలో ఉ ద్వేగభరిత బాధను అనుభవించాడు (22:39–46). అన్యాయపు తీర్పు సమయంలో

అవహేళనకు గురి చేసినప్పుడు, పేతురు యేసును ఎరుగనని బొంకినప్పుడు కూడా బాధ పడ్డాడు (22:54–62). ఆయనను వారు కొట్టి సిలువ వేసినప్పుడు ఆయన ఎంతో శారీరక బాధను అనుభవించాడు (22:63–23–49). ఒక మనుష్యునిగా చనిపోయాడు సమాధిచేయబడ్డాడు.

**5. మనుష్యకుమారుని పతాక సన్నివేశం (24:1–53)** అయితే అదే అంతం కాదు. తనను అనుసరించేవారికి ఏమి జరుగునో చూపిస్తూ మళ్లీ భౌతికంగా సజీవునిగా తిరిగి వచ్చాడు (24:1–49). నూతనమైన, పునరుత్థాన శరీరం ఇంతకు ముందున్న భూలోక, మానవ శరీరం స్థానంలో పొందెను. యేసు మానవుడే అనే భావన నీకెలా అనిపిస్తుంది: ఆయన మనలని ప్రేమించాడు గనుక తన్నుతాను తగ్గించుకున్నాడు. అనుసరించుటకు దేవుని పరిపూర్ణ ప్రమాణాన్ని మన ముందుంచాడు. మన పాపాలకు సిలువలో పరిహారం చెల్లించాడు. మనం శోధించబడునప్పుడు ఏ విధముగా బాధపడతామో, ఒంటరిగా వున్నప్పుడు, శ్రమల గుండా వెళ్తున్నప్పుడు ఎలాంటి అనుభవాన్ని పొందుతామో ఆయన అర్థం చేసుకోగలడు. అలాంటి పరిస్థితుల గుండా స్వయంగా ఆయన వెళ్లాడు గనుక ఆయన నీ అనుభూతులను అర్థం చేసుకుంటాడు.

**లూకా సువార్త సంక్షిప్త వివరణ :**

**1) మనష్య కుమారుని రాకడ – (సిద్ధపాటు)** 1–4:13

ఎ) మనుష్యకుమారుని బంధువు (యోహాను జననం 1:5–80)

బి) మనుష్య కుమారుని ఊయల ( యేసు జననం) 2:1–38

సి) మనుష్య కుమారుని బాల్యం (యేసు ఎదుగుదల) 2:39–52

డి) మనుష్య కుమారుని పిలుపు 3:1–22

ఈ) మనుష్య కుమారుని దిన వృత్తాంతాలు (వంశావళి) (3:23–38)

యఫ్) మనుష్య కుమారుని సవాలు (శోధన) 4:1–13

**2) మనుష్య కుమారుని పని (గుర్తింపు)** 4:14–9:50

ఎ) మనుష్య కుమారుని ఒప్పుకోలు 4:14–30

బి) మనుష్య కుమారుని విజయం 4:31–6:11

1. దయ్యాల మీద 4:31-37
2. రోగాల మీద  4:38-44
3. శిష్యుల మీద 5:1-11
4. రుగ్మతల మీద 5:12-16
5. లోపాల మీద 5:17-26
6. నిరాకరణ మీద 5:27-39
7. రోజుల మీద 6:1-5
8. అంగవైకల్యం మీద 6:6-11

సి) మనుష్య కుమారుని సహచరులు 6:12-49

1. శిష్యులను పిలుచుట 6:12-16
2. శిష్యుల లక్షణాలు 6:17-49

డి) మనుష్య కుమారుని కరుణ 7:1-9:50

1. రోగుల పట్ల 7:1-10
2. మరణించిన వారి పట్ల 7:11-17
3. సందేహించువారి పట్ల 7: 18-35
4. పాపుల పట్ల 7:36-50
5. ఆర్థిక విషయాల పట్ల 8:1-3
6. ఉపమానాల ద్వారా చూపించాడు 8:4-21
7. తుఫానులో 8:22-39
8. దయ్యాల మీద 8:26-39
9. మరణం , నిస్పృహ 8:40-56
10. శిష్యుల ద్వారా 9:1-9
11. భౌతిక అవసరాల 9:10-17
12. ప్రవచించుటలో 9:18-50

**3. మనుష్య కుమారుని సంఘర్షణ (సూచనలు)** 9:51-19:27

ఎ) మనుష్య కుమారుని విమర్శ 9:51-62

బి) మనుష్య కుమారుని విముక్తి 10:1-24

సి) మనుష్య కుమారుని నిర్ధారణ 10:25-11:13

డి) మనుష్యకుమారుని ఖండన 11:14-54

1. జాతి ద్వారా తిరస్కరం 11:14-36
2. మతనాయకుల ద్వారా తిరస్కారం 11:37-54

ఈ) మనుష్య కుమారునిచే సమాచారం 12:1-9

1. వేషధారణ గురించి 12:1-12
2. ఆశించుటకు గురించి 12:13-34
3. నమ్మకత్వాల గురించి 12:35-48
4. విభేధాలు,సూచనలు 12:49-59
5. పశ్చాతాపం గురించి 13:1-9
6. వేషధారణ 13:10-17
7. రాజ్యం గురించి 13:18-35
8. కఠినమైన ప్రజలను గురించి 14:1-6
9. గర్విష్ఠులైన ప్రజలను గురించి 14:7-11
10. ఆహ్వానించబడిన ప్రజల గురించి 14:12-14
11. నిర్లక్ష్యంచేయబడిన ప్రజలను గురించి 14:15-24
12. వ్యసనాలకు బానిసలైన ప్రజలు 14:25-35
13. పాపులపట్ల ప్రేమను గురించి 15:1-32
14. సంపదను గురించి 14:1-31
15. క్షమాపణ గురించి 17:1-6
16. సేవను గురించి 17:7-10

17. కృతజ్ఞత గురించి 17:20-37

18. రాజ్యం గురించి 17:20-37

19. ప్రార్థన గురించి 18:1-4

20. రాజ్య ప్రవేశం 18:15-30

21. ఆయన మరణం గురించి 18:31-34

22. రక్షణను గురించి 18:35-19:10

23. నమ్మకత్వాన్ని గురించి 19:11-27

**4) మనుష్య కుమారుడు సిలువ వేయబడుట (బలియాగం)** 19:28-23:56

ఎ) మనుష్య కుమారునికి కిరీటధారణ 19:28-44

బి) మనుష్య కుమారుని ఎదుర్కొనుట 19: 45-22:6

1) దేవాలయ శుద్ధి 19:45-48

2) దేవాలములో బోధ -20:1-21:38

3) సాతానుచే పీడింపబడిన యూదా 22:1-6

సి) మనుష్య కుమారునితో సహవాసం 22:7-23:8

డి) మనుష్య కుమారుని శిక్షించుట 22:39-23:8

1) గెత్సెమనే 22:39-46

2) బంధింపబడుట 22:47-53

3) పేతురు బొంకుట 22:54-62

4) క్రీస్తు గాయపరచబడుట 22:63-65

5) సన్హెడ్రిన్ ఎదుట క్రీస్తు 22-66-71

6) పిలాతు ఎదుట క్రీస్తు 23:1-5

7) హేరోదు ఎదుట క్రీస్తు 23:6-12

8) మళ్లీ పిలాతు ఎదుట క్రీస్తు 23:13-25

ఈ) మనుష్య కుమారుని సిలువ 23:26-56

1) సిలువ వేయబడుట 23:26-49

2) సమాధిచేయబడుట 23:50-55

3) సమాధిలో 23:56

**5. మనుష్య కుమారుని పతాక సన్నివేశం (విజయం)** 24:1-53

ఎ) మనుష్య కుమారుని మార్పు 24:1-49

బి) మనుష్య కుమారిని యొక్క సంకల్ప సిద్ధి 24:50-53

# యోహాను : దేవుని కుమారుడైన యేసు




**శీర్షిక :** యోహాను సువార్త

**రచయిత :** యేసు ప్రియశిష్యుడైన యోహాను

**రచన తేది** : క్రీ. శ 80-90 మధ్యకాలం

**రచన స్థలం** :ఎఫెసీ

**కాలం:** యేసు జీవితకాలం

**ఎవరికోసం వ్రాయబడింది** : విశ్వాసులకు

**ముఖ్య వచనం :** "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసము ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16).

**ముఖ్య పదం:** "తండ్రి" (121) ; "లోకం" (78); "విశ్వసించు" (98); "ప్రేమ" (57);" జీవం" (52); "కుమారుడు" (42)

**ఉద్దేశము:** మత్తయి , మార్కు , లూకా సువార్తలో లేని మరింత సమాచారాన్ని జోడించి యేసు జీవితాన్ని వివరించాడు.

**అంశం:** యేసు దేవుడని, లోకరక్షకుడని చూపించుట.

యేసే మెస్సీయా యని మత్తయి, యేసు సేవకుడని చూపించుటకు మార్కు , యేసు మనుష్యకుమారుడని లూకా సువార్తలను వ్రాసిన అనేక సంవత్సరాలకు యోహాను వారి సువార్తలో లేని మరింత సమాచారంతో తన సువార్తను వ్రాశాడు. యోహాను సువార్తే లేక పోతే యేసు భూలోక జీవితం గురించిన మన జ్ఞానము ఎంతో బలహీనంగా ఉండేది రాశీ పరంగా మరియు వాసి పరంగాను.

**యేసు దేవుడని చూపించుటకు యోహాను సువార్తను వ్రాశాడు.** యోహాను యేసు అంతరంగ శిష్యులలో ఒకడు గనుక సువార్త వ్రాయుటకు తగినవాడు. యేసు ప్రేమించిన శిష్యుడు అని పిలువబడినాడు. యోహాను వర్ణన నమ్మశక్యముగా ఉంటుంది. ఎందుకంటే యేసును దగ్గరగా గమనించి గ్రహించి వ్రాశాడు. మత్తయి మార్కు లూకా సువార్తలను ఏకదృష్టి గల సువార్తలు అంటారు. ఎందుకనగా ఒక సువార్తలో చెప్పబడిన వృత్తాంతాలు మిగతా సువార్తలలో లుంటాయి. ఇతర సువార్తలో

కూడా మనం చూస్తాం. అయితే యోహాను సువార్తలో 92% నూతన విషయాలు ఉంటాయి. యేసు దేవుడని చెప్పటకే యోహాను దృష్టిని నిలిపాడు. ఆరుసార్లు మనుష్యకుమారుడని పేర్కొనబడివాడు యేసు.

**1. దేవుని కుమారుని దైవత్వం (1:1-18) –** దైవిక వంశావళితో యోహాను సువార్తను ప్రారంభిస్తాడు. ఆయన దేవుడని, దేవునితో ఉన్నవాడని, లోకం సృష్టింపబడకముందు నుండే ఉన్నవాడని చూపిస్తాడు, వాస్తవానికి ఆయనే సృష్టిని చేశాడని కూడా యోహాను చెబుతాడు. తర్వాత దేవుని సందేశాన్ని మన యొద్దకు తీసుకొని వచ్చి మన పాపం కోసం చనిపోవుటకు ఆయన నరవతారిగా వచ్చాడు. లూకా యేసు మానవత్వాన్ని గురించి చెబుతాడు (మనుష్యకుమారుడు), యోహాను ఆయన దైవత్వాన్ని గురించి చెబుతాడు. ప్రారంభ వచనాలు యోహాను సువార్త యొక్క సారాంశాన్ని ఇస్తాయి. యేసు నిజంగా దేవుడు అని వివరించుటకు యోహాను ఈ గ్రంథాన్ని వ్రాసెను.

**2. దేవుని కుమారునితో చర్చ (:19-15:50)** బాప్తిస్మమిచ్చే యోహాను ద్వారా యేసు దేవుడని చూపించాడు.(1:19-51) ; నీటిని ద్రాక్షారసంగా మార్చుట అనే అద్భుతం ద్వారా (2:12-25) దేవాలయాన్ని శుద్ధిచేయుట (2:12-25). ఆయన తనకు తాను నికోదేముకు (3:1-21), సమరయ స్త్రీకి (4:1-42), కపెర్నహోములో అధికారికి (4:43-45) బయలుపరచుకున్నాడు.

అయితే ఆయన దైవత్వాన్ని అందరూ నమ్మలేదు. అద్భుతాలను చేసినప్పటికీ మత నాయకులు నమ్మలేదు. (5:1-47) వారి అవసరాలను తీర్చుటకు ఆయన ఇష్టము చూపకపోయినందున జనులు ఆయనను విడిచి వెళ్లిరి (6:1-71). తరువాత యోహాను యేసుకు మత నాయకుల మధ్య జరిగిన చర్చలను వివరిస్తాడు (7:1-12:11) యేసు దేవుడని అవన్నియు చూపిస్తాయి. దైవ మానవుడైన మెస్సీయాను నేనే అని చెప్పుకుంటూ యేసు యెరూషలేము జయప్రవేశంతో ఈ విభాగం ముగుస్తుంది (12:12-50).

**3. దేవుని కుమారుని శాసనాలు (13:1-17:26)** యేసు మరణ పునరుత్థాన సమాచారంతో తన సువార్తలో సగ భాగాన్ని నింపాడు. భూమి మీద తన ఆఖరి భోజనంతో ఆరంభించి (13:1-16:33) భవిష్యత్ ను గురించి యేసు బోధ , తన శిష్యుల కోసం యేసు చేసిన ప్రార్థన (17:1-20) ఆయన ఇంకా మన కోసం ప్రార్థిస్తున్నాడు.

**4. దేవుని కుమారుని తృణీకరణ(18:1:19:42)** నిరోధించుటకు అధికారం,బలం ఉన్నా తనను బంధించుటకు అనుమతినిచ్చాడు యేసు (18:1-11) తర్వాత ఆయనను కించపరిచే అన్యాయపు తీర్పుల గుండా వెళ్లెను (18:12-19:6). చివరికి సిలువ మీద ఆయన మరణించాడు (19:17-42) . అక్కడ కూడా ఆయన తన దైవత్వాన్ని చూపించాడు ఆయన మన పాపానికి ప్రాయశ్చిత్త రుసుమును చెల్లించాడు. పాపాన్ని ,మరణాన్ని జయించాడు.

**5. దేవుని కుమారుని గమ్యం (20:1-21:25)** యేసు దేవుడనుటకు అఖరి ఋజువు ఆయన పునరుత్థానం (20:1-21:25) ఆయన ఎవరో ఈ విషయము సంపూర్ణంగా చూపిస్తుంది. యేసు ప్రభువైనా ఆయి ఉంటాడు. లేదా పిచ్చివాడైడైనా ఆయి ఉ ంటాడు. లేదా ఆబద్ధకుడైన ఆయి ఉంటాడు. ఆయన తనకు తానే దేవునిగా చెప్పుకున్నాడు ఆయన కేవలం ఒక మంచి బోధకుడు లేదా మంచి మాదిరి అవడంలో అర్థం లేదు. దేవుడనని పదే పథే చెప్పుకొనుచు పాపాన్ని క్షమించే సామార్థ్యాన్ని కలిగి ఉన్న వ్యక్తి పిచ్చివాడైన అయివుండాలి అబద్దికుడైన అయి ఉండాలి లేదా ఆయన చెప్పుకొనుచున్నట్లు ప్రభువైన అయి ఉండాలి. నీ ఎంపిక ఏమిటి?

**యోహాను సువార్త సంక్షిప్త వివరణ :**

**1. దేవుని కుమారుని దైవత్వం (రాకడ) 1:1-18**

**2. దేవుని కుమారునితో చర్చ (ముఖాముఖి) 1:19:12:50)**

ఎ) దేవుని కుమారుని ప్రదర్శన 1:19-4:54

1) బాప్తిస్మమిచ్చే యోహాను చేత 1:19-34

2) బాప్తిస్మమిచ్చే శిష్యుల చేత 2:1-4

3) కానాను వివాహంలో 2:1-4

4) దేవాలయం యొద్ద 2:12-25

5) నికోదేముకు 3:1-21

6) బాప్తిస్మ మిచ్చు యోహానుచే 3;22-36

7) సమరయ స్త్రీకి - 4:1-42

8) ప్రధానికి కపెర్నహోములో 4:43-54

బి) దేవుని కుమారునితో వివాదము 5:1:12:50

1) యెరూషలేము పండుగలో 5:1-47

2) గలిలయాలోని పస్కాలో 6:1-71

3) గుడారాలు పండుగలో 7:1-10

4) ప్రతిష్ఠిత పండుగ యొద్ద 10:22-42

5) బేతనియలో  1:11-12:11

6) యెరూషలేము 12:12-50

**3. దేవుని కుమారుని శాసనాలు (ఆచరణ) 13:1-17:26**

ఎ) దేవుని కుమారుని ప్రకటన 13:1-16:33

1) క్షమాపణ గురించి 13:1-20

2) ఆయన అప్పగింత గురించి 13:31-35

3) ఆయన బయలుదేరుట గురించి 13:21-30

4) పరలోకాన్ని గురించి 14:1-14

5) పరిశుద్ధాత్మను గురించి 14:15-26

6) సమాధానం గురించి 14:27-31

7) ఫలభరితం గురించి 15:1-17

8) లోకాన్ని గురించి 15:18-16:6

9) పరిశుదాత్మను గురించి 16:7-15

10) అయన తిరిగి రాకడను గురించి 16:16-33

బి) దేవుని కుమారుని విన్నపాలు 17:1-26

**4. దేవుని కుమారుని తిరస్కారం సిలువ వేయబడుట 18:1-19:42**

ఎ) దేవుని కుమారుని గురించిన నిర్ణయము 18:1-11

బి) దేవుని కుమారుని అవమాన పరచడం 18:12-19:16

) అననయ ఎదుట 8:12–23

2) కయప ఎదుట 18:24–27

3) పిలాతు ఎదుట 18:28–19:16

సి) దేవునికుమారుని మరణం 19:17–42

1) సిలువ వేయబడుట 19:17–37

2) సమాధి వేయబడుట 19:38–42

5. దేవుని కుమారుని గమ్యం పునరుత్థానం 20:11–21:25

ఎ) దేవునికుమారుని అప్పగింత 20:1–10

బి) దేవుని కుమారుని ప్రత్యక్షతలు 20:11–21:25

1) మగ్దలేనే మరియకు –20:11–18

2) శిష్యులకు (తోమా లేకుండా) 20:19–25

3) శిష్యులకు (తోమా ఉన్నప్పుడు) 20:26–31

4) ఏడు మంది శిష్యులకు 21:1–!4

5) పేతురు యోహానులకు 21:15–25

**యోహాను సువార్తలో ఏడు ‘నేనే’ లు**

1) “జీవాహారం నేనే ” (6:35)

2) “నేను లోకానికి వెలుగును” (8:12)

3) “నేనే గొఱ్ఱెల ద్వారమును” (10:7,9)

4) “నేనే మంచి గొఱ్రెల కాపరిని” (10:11,14)

5) “పునరుత్థానము, జీవం నేనే” (11:25)

6) “నేనే మార్గం, సత్యం, జీవం” (14:6)

7) “నేనే నిజమైన ద్రాక్షావల్లిని” (15:1,5)

# మత్తయి , మార్కు, లూకా, యోహాను సువార్తలు పోలికలు మరియు భిన్నత్వం

మత్తయి , మార్కు , లూకా, యోహాను పేర్లు మనకు సుపరిచితమే. ఆ క్రమంలోనే ఆవి మన మనస్సులో కుదురుకు పోయాయి. ఆ పేర్లు మనకు బాగా జ్ఞాపకం ఉండిపోతాయి. అయితే ఫిలిప్పు పేతురు,పౌలు లేదా ఆంద్రెయా పేర్ల విషయాలలో అలాంటి భావన మనకు ఎందుకు గలవు? ఈ నలుగురి పేర్లెందుకు? అసలు నూతన నిబంధన అవసరత ఏమిటి ? సువార్తలను కచ్చితంగా అర్థం చేసుకోవాలంటే ఈ ప్రశ్నలకు జవాబు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. జవాబులు ఎంతో ఆసక్తికరంగా ఉంటాయి.

**నూతన నిబంధన ఎందుకు**? దేవుని దృష్టితో చూస్తే అసంపూర్ణమైన పాత నిభంధన ప్రత్యక్షతను నూతన నిబంధన సంపూర్ణ చేస్తుంది (హెబ్రీ 1:1-2 ; యిర్మీయా31:31-36; మలాకీ 3:1) పాతనిబంధన ప్రవచనాల నెరవేర్పును చూపుటకు (లూకా 4:21; యోహాను 13:18;17:12; అ.కా 1:16); రక్షణ మర్మాన్ని పూర్తిగా చూపించుటకు యోహాను 20:31) మరియు ఆయన కోసం జీవించుటకు దేవుని ప్రజలకు కావలసిన సమాచారాన్ని ఇచ్చుటకు యోహాను 4:25;17:8;16:12-13; మత్తయి 16:8; ఎఫెసీ 5: 23-32) మానవ దృష్టితో చూస్తే , భూమి మీద యేసు జీవితం గురించిన స్పష్టమైన నమోదు. ప్రత్యక్ష సాక్ష్యులు చనిపోతూ ఉన్నారు, యేసును గురించిన విభిన్న కథనాలు వినిపిస్తున్నాయి, అప్పుడు బోధలూ విస్తరిస్తున్నాయి. అందుకే ఒక కచ్చితమైన నివేదికగా నూతన నిబంధన వ్రాయబడింది. ఆదే సమయంలో క్రైస్తవ విశ్వాసం కూడా ప్రబలుతూ ఉండగా సత్యాన్ని సుదూర ప్రాంతాలకు కొనిపోవలసి అవసరత ఉంది. అందుకు లిఖిత రూపంలో ఉన్న నమోదు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. అందుకోసమే నూతన నిబంధన గ్రంథం అవసరం ఉంది.

**ఎందుకు సువార్తలు మొదటగా వ్రాయబడినవి?** పాత నిబంధన రాబోయే వియోచకుని గూర్చిన వాగ్దానాలను ప్రవచనాలను మరియు ఆయన అవసరం ఎందుకు అని చూపిస్తుంది. యేసు ఈ ప్రవచానాలను వెరవేర్చాడు అని, మానవుని అవసరాన్ని తీర్చాడని సువార్తలు చూపిస్తాయి. మెస్సీయా రాకడ ఫలితాలను

అపొస్తలుల కార్యాలు గ్రంథం చూపిస్తుంది. మెస్సియా యొక్క పనిని దాని ఫలితాలను అవి మనం జీవించుటకు ఏ విధంగా ఆన్వయించబడతాయో పత్రికలు ఆందిస్తాయి. సమస్తం ఏ విధంగా ముగించబడుతుందో ప్రకటన గ్రంథం చూపిస్తుంది. ఈ ప్రవచనాలన్నియు సంపూర్ణంగా నెరవేర్చినప్పుడు దేవునితో తానే దావీదు సింహాసనము మీద ఆసీనుడైయ్యాడో చూపిస్తుంది.

**ఒకటికంటె ఎక్కువ సువార్తలెందుకు?** వివిధ కోణాలలో అనేక మంది యేసును దృషించారు. వారు భిన్నమైన శ్రోతలను దృష్టిలో ఉంచుకొని వ్రాశారు. ఇతరులు చెప్పిన దానిని అనేకులు నిర్ధారించారు, ఆ విధంగా ఒకరి రచనను ఇంకొకరు విశదీకరించారు.

**నాలుగు సువార్తలు ఎందుకు?** ధర్మ శాస్త్రం ఇద్దరు సాక్ష్యులచే నిర్ధారించబడుతుంది (ద్వితి 19:5; మత్తయి 18:16) అందుకే రెండింతల సాక్ష్యులు ఇవ్వబడినారు, ఇది చాలా ముఖ్యమైన విషయం. యూదులు నాలుగు అంకెను సంపూర్ణతకు సాదృశ్యంగా భావిస్తారు: నాలుగు దిక్కులు, గదికి నాలుగు గోడలు, చంద్రునికి నాలుగు దశలు మున్నగునవి. మత్తయి , మార్కు , లూకా , యోహానులు ఈ భూమిమీద యేసు జీవితంయొక్క పరిపూర్ణతను చూపించారు.

**కేవలం నాలుగే ఎందుకు?** యేసు సందేశాన్ని విస్తరింపజేయుటకు వాస్తవములో అనేక సువార్తలు వ్రాయబడినవి. ఆయితే ఆవన్నియు నూతన నిభంధన లో చేర్చబడలేదు , ఆయనే వాటిని వ్రాయుటకు ప్రేరేపించాడు, మనకోసం భద్రం చేసాడు.

**ఏ సువార్త ముందుగా వ్రాయబడింది?** మార్కు ముందుగా వ్రాసాడని పండితుల ఆభిప్రాయం. పేతురు సందేశాన్ని ఒక కర పత్రం రూపంలో మార్కు సిద్ధం చేసాడు. సుమారు 10 సంవత్సరాల తర్వాత క్రీ. శ 60 లో మత్తయి లూకా వ్రాసారు ఆప్పటికే మార్కు సువార్త ఆందుబాటులో వారికి ఉన్నందున మరింత వివరంగా వ్రాసారు. మరో 20 సంవత్సరాలకు యోహాను ఈ ముగ్గురు వ్రాసిన సువార్తలను పూర్తిచేస్తు ఆ సువార్తలలో లేని మరికొన్ని విషయాలను కూర్చి వ్రాసాడు: యేసు దైవత్వం మీద దృష్టిని కేంద్రీకరించి. మత్తయి , మార్కు , లూకా, సువార్తలను ఏకదృష్టిగల సువార్తలు అని పిలుస్తారు ఎందుకంటే వాటిలో ఒకే రకమైన సంఘటనల

నమోదులు ఉంటాయి. అయితే యోహాను అందుకు భిన్నంగా (92%) అదనపు సమచారాన్ని ఇస్తాడు. ఏక దృష్టిగల సువార్తలు యేసు బాహ్య జీవితాన్ని ఒక వ్యక్తిగా ఆయనను గూర్చిన వాస్తవాలను మాత్రమే ఇస్తాయి యోహాను మరింత లోతుగా వెళ్లి యేసు దేవుడు అని చూపిస్తాడు. మత్తయి తన సువార్తలో యేసును ప్రవహించినట్లుగా బలవంతుడైన రాజుగా చిత్రీకరిస్తాడు, మార్కు తన సువార్తలో యేసును ఒక విధేయుడైన దాసునిగా చూపిస్తాడు. లూకా ఒక పరిపూర్ణ మానవునిగా యేసును సూచిస్తాడు. యేసు మెస్సీయా అని యూదులును ఒప్పించుటకు మత్తయి వ్రాసాడు (మత్తయి 1:1;23:37-39), సువార్తను అన్యుల మధ్య విస్తరింపజేయుటకు మార్కు వ్రాసాడు (10:45). లూకా భూమిమీద యేసు జీవించడానికి సంబంధించిన కచ్చితమైన సమాచారంతో వ్రాసాడు (10:10). విశ్వాసులు యేసు దేవుడని నమ్మి ఎరుగుటకు సహాయపడు నిమిత్తం యోహాను వ్రాసాడు (యోహాను 3:16)

**మత్తయి సువార్తనే ఎందుకు ముందు పెట్టారు?** మార్కు సువార్త ముందుగా వ్రాయబడినప్పటికి మత్తయి సువార్తను నూతన నిబంధనలో ముందుగా ఎందుకు పెట్టారు? అంశంపరంగా, నిజంగా ఆయన మెస్సీయా అని చూపిస్తూ మత్తయి సువార్త పాత కొత్త నిబంధలను అనుసంధాన పరుస్తుంది. మార్కు యుదా మతం నుండి దూరంగా వెళ్లిపోతాడు గాని పూర్తిగా కాదు. లూకా క్రీస్తును అన్యులకు రక్షకునిగా మానవాళికి రక్షకుడని దేవుడని బలంగా వాదించి ముగిస్తాడు.

**నిర్థిష్టంగా ఇది ఎలాగు అన్వయింపబడుతుంది?** యెరూషలేము జయప్రవేశం నాలుగు సువార్తలలో పేర్కొనబడింది. యేసు జీవితంలో పేర్కొనబడిన సంఘటనలో ఒకటి, అది ఎంతో కీలకమైనది గనుక ఆ సంఘటన అందులో పొందుపరచాల్సిన వుంది. దానిని మనం వివిధ దృష్టికోణాలో ఉద్దేశాలలో వాడుకోవచ్చును. సువార్తలో వున్న భిన్నత్వాన్ని అర్థం చేసుకొనుట ఎంత ప్రాముఖ్యమో ఇది సూచిస్తుంది. మత్తయి 15 వచనాలను దానికి ఇస్తున్నాడు (21:1-11, 14-17) మార్కు 11 వచనాలను (11:1-11), లూకా 16 వచనాలను (19:29-44) మరియు యోహాను 8 వచానాలను (12:12-19) ఇస్తున్నాడు. మార్కు మొట్టమొదట సంక్షిప్తంగా యేసును అందరికి అందుబాటులో వున్న విధేయుడైన సేవకునిగా చూపిస్తాడు. ఆయితే ఇలా ఇశ్రాయేలు వారికి చూపించడు మార్కు. కథనానికి మరింత వివరణ ఇస్తూ మత్తయి మూడు ప్రవచానాలను ఉటంకిస్తూ యేసు వాటిని ఏ విధంగా నెరవేర్చాడో చూపిస్తాడు

( జెకర్యా 9:9; కీర్తన 118:26;8:2). మెస్సీయా ప్రవచనాన్ని యేసు ఏ విధంగా నెరవేర్చాడో యూదులకు మత్తయి చూపించాడు.

లూకా కూడా మార్కు వ్రాసిన సువార్తకు మరింత వివరణ ఇస్తూ యేసు మనలాగే మానవుడని అంతేగాక ఆయన దేవుడు కూడాను అని వివరిస్తాడు. మానవునిలా యేసు ఏడ్చాడు (41) అని అంతేగాక దేవునిగా భవిష్యత్ ను ప్రవచించాడు (43). తన శిష్యులి నోర్లు మూయించాలని మతనాయకులు యేసుకు సవాళ్లు విసిరినప్పుడు వారు నోళ్లు మూస్తే రాళ్లు అరుస్తాయి అని స్పందించెను. ఎందుకంటె వారు యేసును అనగా మానవుడు మరియు దేవుడు – దైవమానవుడు అని ప్రకటించుచుండిరి. అందరికంటే అఖరుగా యోహాను తన సువార్తను వ్రాసెను గనుక ముందు వ్రాయబడిన సమాచారానికి వివరణ ఇవ్వకుండా యేసు దేవుడు అని చూపించుటకు వ్రాసెను ఆయన యేసు పునరుత్థానాన్ని 16 సార్లు మరియు ఆయన చేసిన అద్భుత సూచక క్రియలను 18 సార్లు పేర్కొన్నాడు. ఆ విధంగా సువార్తలను సరిగ్గా వివరించడానికి నాలుగు సువార్తల రచనల వెనుకనున్న చరిత్రను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. లేఖనాలు అన్నియు కూడా దైవావేశం వలన కలిగినవి మరియు మనకు ఎంతోముఖ్యమైనవి (2 తిమోతి 3:16). దేవునివాక్కు ఎంతో విశిష్టమైనది ఎంతో అద్భుతమైనది, ఎంతో జీవాన్నిచ్చేది. దానిలో లీనమైపోవాలి బైబిలులో సమయాన్ని గడుపుటకు నేడే తీర్మానం చేసుకొనుము.




**యేసు జీవితం కాలానుక్రమం** ఈ క్రింద యేసు జీవితంలోని ముఖ్య ఘట్టాలను పట్టిక రూపంలో ఇవ్వబడినది:

| సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను | స్థలం |
|---|---|---|---|---|---|
| పీఠిక | | | 1:1–4 | యోహా20:30-31 | |
| వంశావళి | 1:1–17 | | 3:23–28 | 1:1–18 | |
| | | | | | |
| క్రీ.పూ 5 నుండి క్రీ.శ.26 | | | | | |
| యోహాను జననం ప్రకటించబడింది | 1:18–25 | | 1:5–25 | | యెరూషలేము |
| యేసు జననం ప్రకటించబడింది | 1:18–25 | | 1:26–38 | | నజరేతు |
| మరియ ఎలీసబేతును దర్శించుట | | | 1:39–56 | | యెరూషలేము |
| యోహాను జననం | | | 2:57–80 | | యెరూషలేము |
| యేసు జననం | | | 2:1–12 | | బెత్లేహేము |
| జ్ఞానుల సందర్శనం | 2:1–22 | | | | బెత్లేహేము |
| ఐగుప్తుకు పారిపోవుట | | | 2:13–22 | | ఐగుప్తు |
| యేసు బాల్యం | 2:23 | | 2:22–40 | | నజరేతు |
| దేవాలయ సందర్శనం | | | 2:42–52 | | యెరూషలేము |
| | | | | | |
| శీతాకాలం 26 | | | | | |
| యోహాను మార్గం సుగణం | 3:1–12 | 1:1–8 | 3:1–20 | | యోర్దాను నది |
| యోహాను పరిచర్యను ఆరంభించుట | 1:1–17, 3:13–17 | 1:9–11 | 3:21–38 | | యెరూషలేము |
| యేసు శోధనలు | 4:1–11 | 1:12–13 | 4:1–13 | | యూదయపర్వతాలు |
| | | | | | |
| వసంతకాలం 27 | | | | | |
| మొదటి శిష్యులు | | | | 1:35–51 | యూదయపర్వతాలు |
| మొదటి అద్భుతం | | | | 2:1–11 | కానా |
| కపెర్నహూములో పరిచర్య | | | | 2:12 | కపెర్నహూము |
| | | | | | |
| వేసవి 27 | | | | | |
| మొదటి పస్కా, దేవాలయ, నికోదేము | | | | 2:13–3:21 | యెరూషలేము |
| ఆరంభ యూదయ పరిచర్య | | | | | |
| | | | | | |
| శీతాకాలం 27 | | | | | |
| సమరయ స్త్రీ | | | | 4:1–42 | సమరయ |
| ఆదిమ గలిలయ పరిచర్య | 4:17 | 1:14–15 | 4:14–15 | 4:43–45 | గలిలయ |
| ప్రధాని కుమారుని స్వస్థత | | | | 4:46–54 | కానా |
| | | | | | |
| వసంత కాలం 28 | | | | | |
| నజరేతులో బోధ | | | 4:16–30 | | నజరేతు |
| కపెర్నహూములో బోధ, అద్భుతం | 4:12–17,8:14–17 | 1:21–45 | 4:31–5:7 | | కపెర్నహూము |
| శిష్యుల పిలుపు (నలుగురు) | 4:18–22 | 1:16–20 | 5:8–11 | | గలిలయ సముద్రం |
| స్వస్థతలు, విడుదల | | 1:21–45 | 4:31–5:16 | | కపెర్నహూము |
| స్వస్థతలు, మత్తయి పిలుపు | 9:1–17 | 2:1–22 | 5:17–39 | | కపెర్నహూము |

| సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను | స్థలం |
|---|---|---|---|---|---|
| వేసవి - 28 | | | | | |
| 2వ పస్కా, స్వస్థత | | | | 5:1-47 | యెరూషలేము |
| సబ్బాతు వివాదాలు | 12:1-14 | 2:23-3:6 | 6:1-11 | | గలిలయ |
| అనేకులు స్వస్థపడ్డారు | 12:15-21,4:23-25 | 3:7-12 | 6:17-19 | | హత్తిన్ కొమ్ములు |
| 12 మంది శిష్యుల ఎంపిక | 10:2-4 | 3:13-19 | 6:12-16 | | హత్తిన్ కొమ్ములు |
| కొండమీద ప్రసంగం | 5:1-7:29 | | 6:20-49 | | హత్తిన్ కొమ్ములు |
| శతాధిపతి దాసుడు | 8:5-23 | | 7:1-10 | | కపెర్నహూము |
| నాయిను విధవరాలి కుమారుడు | | | 7:11-17 | | నాయీను |
| బాప్తీస్మమిచ్చే యోహాను సందేశం | 11:2-30 | | 7:18-35 | | గలిలయ |
| యేసు అభిషేకం | | | 7:36-50 | | గలిలయ |
| శిష్యులతో గలిలయా ప్రయాణం | | | 8:13 | | గలిలయ |
| శాస్త్రులు, పరిసయ్యులకు హెచ్చరికలు | | 12:22-45 | 3:19-30 | | గలిలయ |
| | | | | | |
| శీతాకాలం 28 | | | | | |
| సముద్రతీరాన బోధ | 12:46-13:53 | 3:31-4:34 | 8:14-21 | | గలిలయ సముద్రం |
| సముద్ర తీరాన అద్భుతం | 8:23-9:26 | 4:35-5:43 | 8:22-56 | | గలిలయ సముద్రం |
| గ్రుడ్డి మూగ వాని స్వస్థత | 9:27-34 | | | | కపెర్నహూము |
| | | | | | |
| వసంతకాలం 29 | | | | | |
| నజరేయి తిరస్కారణ 2వ సారి | 9:35, 13:5-58 | 6:1-6 | | | నజరేతు |
| శిష్యులను హెచ్చరించుట | 9:36-11:1 | 6:7-13 | 9:1-6 | | గలిలయ |
| బాప్తీస్మమిచ్చు యోహాను మరణం | 14:1-12 | 6:14-29 | 9:7-9 | | మాచేరియా |
| | | | | | |
| వేసవి 29 | | | | | |
| ఐదువేల మందికి ఆహారం | 14:13-23 | 6:30-46 | 9:10-17 | 6:1-15 | గలిలయ సముద్రం |
| యేసు నీళ్లమీద నడుచుట | 14:24-36 | 6:47-56 | | 6:16-21 | కపెర్నహూము |
| జీవాహారం | | | | 6:16-21 | కపెర్నహూము |
| చేతులు కడుకోకుండా తినుట | 15:1-20 | 7:1-23 | | | కపెర్నహూము |
| చవిటి మూగ అమ్మాయి స్వస్థత | 15:21-31 | 7:24-37 | | | కపెర్నహూము |
| 4వేల మందికి ఆహారం | 15:32-38 | 8:1-9 | | | ఫినెకయ |
| సూచక క్రియలను కోరడం | 15:39-16:12 | 8:10-21 | | | దెకపోలి |
| గ్రుడ్డివాని స్వస్థత పరుచుట | | 8:22-26 | | | మగ్దాన |
| పేతురు యేసును గుర్తించుట | 16:13-20 | 8:27:30 | 9:18-21 | | బెతెస్దా |
| మరణం పునరుత్థానం ప్రస్తావన | 16:21-28 | 8:31-9:1 | 9:22-27 | | మత్తయి హెర్మోను |
| రూపాంతరం | 17:1-13 | 9:2-13 | 9:28-36 | | మత్తయి హెర్మోను |
| దయ్యము పట్టిన బాలుడు | 17:14-20 | 9:14-29 | 9:37-43 | | మత్తయి హెర్మోను |
| మరణ పునరుత్థానాల ప్రస్తావన | 17:22-23 | 9:30-32 | 9:43-45 | | గలిలయ |
| పన్నుల చెల్లింపు | 17:24-27 | 9:33 | | | కపెర్నహూము |
| దీనత్వం క్షమాపణ పై బోధ | 18:1-35 | 9:33-50 | 9:46-50 | | కపెర్నహూము |

| సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను | స్థలం |
|---|---|---|---|---|---|
| వేసవికాలం 29 | | | | | |
| ప్రత్యక్షగుడారాలు వ్యభిచారంతోపట్టుబడినస్త్రీ | | | | 7:1-8:11 | యెరూషలేము |
| లోకానికి వెలుగు | | | | 8:12-59 | యెరూషలేము |
| గలిలయను విడిచి వెళ్లుట | | | | | గలిలయ |
| పుట్టు గ్రుడ్డివాని స్వస్థత | | | | 9:1-41 | యెరూషలేము |
| మంచి కాపరి | | | | 10:1-21 | యెరూషలేము |
| 70 మంది శిష్యులను పంపుట | | | | | యూదయ |
| మంచి సమరయుడు | | | 10-1-24 | | యూదయ |
| మరియ, మార్తలను సందర్శించుట | | | 10:25-37 | | యూదయ |
| ప్రార్థన గురించి బోధ | | | 10:38-42 | | యూదయ |
| పరిసయ్యులను విమర్శించుట | | | 11:1-13 | | యూదయ |
| ఉపమానాలు, బోధలు | | | 11:14-54 | | యూదయ |
| సబ్బాతు దినాన స్వస్థపరచుటవాదనలు | | | 12:1-13:9 | | యూదయ |
| ప్రతిష్ఠ, యొర్దాను దాటి వెళ్ళుట | | | 13:10-21 | 10:22-42 | యూదయ |
| | | | | | |
| వసంత 30 | | | | | |
| రక్షణను గురించి బోధ | | | 13:22-30 | | పెరియా |
| హేరోదును గురించి హెచ్చరిక | | | 13:31-35 | | పెరియా |
| పరిసయ్యుని ఇంట్లో యేసు | | | 14:1-24 | | పెరియా |
| శిష్యత్వం యొక్క ఖరీదు | | | 14:25-35 | | పెరియా |
| ఉపమానాలు-తప్పిపోయిన కుమారుడు | | | 15:1-16:31 | | పెరియా |
| క్షమాపణ, విశ్వాసం గురించిన బోధ | | | 17:1-10 | | యూదయ |
| లాజరు తిరిగి బ్రతుకుట | | | | 11:1-54 | బేతనీ |
| 10 మంది కుష్ఠ రోగులు బాగుపడుట | | | 17:11-19 | | యూదయ |
| రాజ్యం యొక్క రాకడ | | | 17:20-37 | | యూదయ |
| ఉపమానాలు : కనిపెట్టుట | | | 18:1-14 | | యూదయ |
| విడుదల మీద బోధ | 19:1-12 | 10:1-12 | | | పెరియా |
| చిన్నపిల్లలను దీవించుట | 19:13-16 | 18:15-17 | | | పెరియా |
| ధనవంతుడైన అధికారి | 19:16-20:16 | 10:32-34 | 18:35-43 | | పెరియా |
| సిలువవేయబడుట గురించి ముందేచెప్పుట | 20:17-19 | 10:32-34 | 18:31-34 | | పెరియా |
| యాకోబు, యోహానులను గద్దించుట | 20:20-28 | 10:35-45 | | | పెరియా |
| ఇద్దరు గ్రుడ్డివారిని బాగుచేయుట | 20:29-34 | 10:46-52 | 18:35-43 | | ఎరికో |
| జక్కయ్యను దర్శించుట | | | 19:1-10 | | ఎరికో |
| రాజ్యము ఉపమానం | | | 19:11-27 | | బేతని |
| బేతనియాలో అభిషేకం | 26:6-19 | 14:3-9 | 11:55-12:11 | | బేతని |
| | | | | | |
| ఆఖరు వారం | | | | | |
| జయ ప్రవేశం | 26:6-13 | 11:1-11 | 19:28-44 | 12:12-19 | యెరూషలేము |
| | | | | | |
| ఆఖరు వారం, సోమవారం | | | | | |
| అంజూరపు చెట్టును శపించుట | 21:18-19 | 11:12-14 | | | యెరూషలేము |
| దేవాలయంలో అధికారం | 21:12-17 | 11:15-19 | 19:45-46 | | యెరూషలేము |
| గ్రీకు వారు దర్శించుట | | | | 12:20-36 | యెరూషలేము |

| సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను | స్థలం |
|---|---|---|---|---|---|
| ఆఖరు వారం, మంగళ, బుధ | | | | | |
| అంజూరపు చెట్టు ఎండిపోవుట | 21:20–25 | | | | యెరూషలేము |
| క్రీస్తు అధికారాన్ని ప్రశ్నించుట | 21:2327 | 11:27–33 | 20:1–8 | | యెరూషలేము |
| హెచ్చరిక ఉపమాణం | 21:28–22–14 | 12:1–12 | 20:1–8 | | యెరూషలేము |
| యూదుల నుండి ప్రశ్నలు | 22:15–40 | 12:13–34 | 20:20–40 | | యెరూషలేము |
| యేసు ప్రశ్నలు | 22:41–46 | 12:35–37 | 20:41–44 | | యెరూషలేము |
| పరిసయ్యులకు శ్రమ | 23:1–39 | 12:38–40 | 20:45–47 | | యెరూషలేము |
| విధి వరాలి కానుక | | 12:41–44 | 21:1–4 | | యెరూషలేము |
| ఓలీవ ప్రసంగం | 24:1–26:2 | 13:1–37 | 21:5–38 | | యెరూషలేము |
| పన్నాగాలు యాజకులు యూదా అభిషేకం | 26:3–16 | 14:1–11 | 22:1–6 | | |
| యూదుల అవిశ్వాసం | | | | 12:37–50 | యెరూషలేము |
| | | | | | |
| ఆఖరు వారం, గురువారం | | | | | |
| పస్కా, ప్రభువు రాత్రి భోజనం | 6:17–30 | 14:12–26 | 22:7–30 | 13:1–30 | యెరూషలేము |
| క్రీస్తు వీడ్కోలు | 26:31–35 | 14:27–31 | 22:31–38 | 13:31–16:33 | యెరూషలేము |
| విశ్వాసులకోరకు క్రీస్తు ప్రార్థించుట | | | | 17:1–26 | యెరూషలేము |
| | | | | | |
| ఆఖరువారం, శుక్రవారం | | | | | |
| గెత్సెమనే | 26:36–46 | 14:32–42 | 22:39–46 | 18:1 | యెరూషలేము |
| అప్పగింత, బంధించుట | 26:47–56 | 14:43–52 | 22:47–56 | 18:2–11 | యెరూషలేము |
| యూదుల విచారణ | 26:57–27:110 | 14:53–72 | 22:54–71 | 18:12–27 | యెరూషలేము |
| రోమా విచారణ | 27:11–31 | 15:1–20 | 23:1–25 | 18:28–19:16 | యెరూషలేము |
| సిలువ వేయబడుట | 27:32–56 | 15:21–41 | 23:26–49 | 19:16–37 | యెరూషలేము |
| సమాధి | 27:5761 | 15:42–47 | 23:50–56 | 19:38–42 | యెరూషలేము |
| | | | | | |
| ఆఖరు వారం, శనివారం | | | | | |
| సమాధి యొద్ద కనిపెట్టుట | 27:62–66 | | | | యెరూషలేము |
| | | | | | |
| ఆఖరు వారం, ఆదివారం | | | | | |
| పునరుత్థానం | 28:1–10 | 16:1–11 | 23:56–24:12 | 20:1–18 | యెరూషలేము |
| ఎమ్మాసుకు ప్రయాణం | | 16:12–13 | 24:13–35 | | ఎమ్మాసు మార్గం |
| యెరూషలేములో అగుపడుట | | 16:14 | 24:36–43 | 20:19–25 | యెరూషలేము |
| | | | | | |
| పునరుత్థానం అనంతరం అగుపడుట | | | | | |
| తోమాకు అగుపడుట | | | | 20:26–31 | యెరూషలేము |
| ఏడుగురికి అగుపడుట | | | | 21:1–24 | గలిలయ సముద్రములో |
| 11 మందికి అగుపడుట | 28:16–20 | 16:15–18 | | | గలిలయ |
| 500 మందికి, యాకోబుకు | | | | 1కొరింథీ 15:6 | గలిలయ |
| అగుపడి, ఆరోహణము | | 16:19–20 | 24:44–53 | అ.కా. 1:4–11 | యెరూషలేము |
| యోహాను దృవీకరణ | | | | 21–25 | |

# యేసు కాలంలో పాలస్తీనా భౌగోళిక స్థితి

యేసు జీవితంలో జరిగిన సంఘటనలను కాలానుక్రమంగా అర్థం చేసుకోవాలంటే బౌగోళిక స్థితి గతాలను తెలుసుకోవలసిన ఉంది.గలిలయా ఉత్తర పాలస్తీనాలో ఉంది (గలిలయా సముద్రం మరియు మధ్య ధరాసముద్రం మధ్యలో) ఉత్తరం నుండి దక్షిణం వైపుకు 70 మైళ్ల పొడువు 40 మైళ్ల వెడల్పుతో ఉంటుంది. ఆ ప్రాంతంలో సుమారు 240 చిన్న చిన్న గ్రామాలు ఉండెను పర్వత ప్రాంతం ఎంతో సుందరంగా సుసంపన్నంగా ఫల వంతమైన భూభాగం అది. ఆక్కడ ఉష్ణోగ్రత 45–80 వరకు ఉంటుంది. యెహోషువ కనానీయుల నుండి ఈ భూభాగాన్ని జయించెను. ఈ ప్రాంతంలో ఆషేరు నఫ్తాలి జెబులూను ఇస్సాఖారు గోత్రాల వారు స్థిరపడిరి. విభజించబడిన తర్వాత ఈ ప్రాంతం ఇశ్రాయేలు దేశంలో ఉండెను. ఈ భూభాగంలో సగం మంది యూదులు సగం మంది అన్యులు నివాసం చేసేవారు. వ్యవసాయదారులు, చేపలు పట్టేవారు, గొర్రెల కాపరులు వృత్తి పనులు చేసుకునేవారు ఉండిరి.

గ్రామీణ ప్రజలు ఎంతో విశాల హృదయులు , ధారాళత గలవారు, దేశ భక్తి గలవారు, కష్టజీవులు మరియు ఆచరణాత్మకమైనవారు . వారు దేవుని విషయాలపట్ల ఆసక్తి కలిగిన యథార్థవంతులు. అయితే యూదయ ప్రాంతంలోవున్న యూదులు మాత్రం ఛాందసవాదులు. గలిలయా ప్రాంతం నుండే యేసు మరియు ఆయన శిష్యులు వచ్చారు. ఒక్క ఇస్కరీయోతు యూదా తప్ప ఈ ప్రాంతాలలోని ప్రజలు యేసు సందేశాన్ని ఎంతో ఆసక్తితో ఆంగీకరించారు. ఆయన అనుచరులలో చాలా మంది ఈ ప్రాంతం వారే. ప్రపంచ వ్యాప్తంగా దేవుని వాక్యాన్ని ప్రకటించడానికి ఆయన శిష్యులు ఈ ప్రాంతాన్ని విడిచి వెళ్లిరి. పాలస్తీనా దక్షిణ ప్రాంతంలో యూదయ ఉంది. మధ్యధరా సముద్రం మరియు మృత సముద్రం మధ్యలో. ఈ ప్రాంతంలో యూదా గోత్రం వారు స్థిరపడ్డారు. గనుక ఆ ప్రాంతానికి యూదయ అనే పేరు వచ్చింది. ఈ ప్రాంతం మధ్యలో నుండి ఉత్తర , దక్షిణ దిశల మధ్య గుండా పర్వత శ్రేణులు వెలిశాయి. పశ్చిమాన సముద్ర తీర ప్రాంతం తూర్పున మృత సముద్రపు లోయ ఉంటుంది. ఈ ప్రాంతం బీడుబారిన ఎండిన నేల, ఉష్ణోగ్రతలో 55–88% వరకు ఉంటుంది ఉత్తరాన వున్న పర్వాతాలు గొఱ్ఱెలను మేపుటకు వాడేవారు గాని దక్షిణ ప్రాంతం బీడు భూమి ఈ ప్రాంతంలో కొద్ది మంది వ్యవసాయధారులు

జీవించారు. వ్యాపారస్థులు వృత్తి నిపుణులు యూదయలో జీవించేవారు. గలిలయ ప్రాంతం వారికంటె భిన్నంగా ఉండేవారు. వీరు భౌతికవాదులు, ఛాందస వాదులు. గరిష్టులు ఆవేశపరులు హృదయకాఠిన్యత గలవారు. వారి హో పేరు వారికుంది ఎంతో నిష్టగా ఉండేవారు అందుకే ఈ ప్రాంతం నుండి కొద్ది మంది మాత్రమే యేసును అనుసరించారు. దేవుని ప్రత్యేక పట్టణంగా పేరు పొందిన యెరూషలేము ఈ ప్రాంతంలో ఉంది ఆయన సన్నిధితోనింపబడిన ముఖ్యపట్టణం ఇది.

**సమరయ :** గలిలయ మరియు యూదయ ప్రాంతాల మధ్య సమరయ ఉంది. యెహోషువ ఈ భూభాగాన్ని కనానీయుల నుండి జయించినప్పుడు ఇక్కడ మనష్షే ఎఫ్రాయిము గాదు గోత్రాల వారు స్థిరపడిరి. దేశము విడిపోయినప్పుడు సమరయ పట్టణం ఇశ్రాయేలు దేశానికి రాజధానిగా మారింది. అష్షూరువారు ఉత్తర దేశాన్ని జయించినప్పుడు శ్రేష్టమైన యూదులను వారు చెరగొనిపోయి అక్కడ నుండి అష్షూరు వారిని ఇక్కడికి చేరవేశారు అందువలన ఈ ప్రాంతంలో సంకర జాతి ఆవిర్భవించింది. వారినే సమరయులు అంటారు. ఉత్తర , దక్షిణ భాగాలను చెందిన యూదులు సమరములను ద్వేషించి, వారిని అంటరాని వారిగా ఎంచేవారు

సమరయ ప్రాంత ప్రజలు గలిలమ యూదము ప్రాంతానికి చేందిన మిశ్రిత జాతి. ఇది గలిలయ లాగా ఉండేది గాని అంతగా అభివృద్ధి చెందలేదు. వారి మత విషయంలో సగం యూదులుగా భావించబడెవారు. ఆదికాండం నుండి ద్వితియోప దేశ కాండం ( పంచకాండాలను ) వరకు నమ్మేవారు. యెరూష లేము కాక సమరయ వారి ఆరాధన కేంద్రంగా ఉండెను.

యాజకుడు లేదా దేవాలయం లేకుండానే వారి స్వంత ఆచారాలను నమ్మకాలను అనుసరించి ఆరాధించేవారు. అందుకే యూదులు వారిని మరింతగా ఆసహ్యాంచుకునే వారు. తన పొరుగు వారి పట్ల ప్రేమ చూపించిన వారు సమరయుడు అని యేసు చెప్పినప్పుడు యూదులు నిశ్చేష్టులైయ్యారు. మంచి సమరయుడు గాయపడిన యూదునిపట్ల కనికరం చూపాడు గాని తోటి యూదునిపట్ల నిష్ఠగల యూదుడు కనికరం చూపలేకపోయాడు. యూదులచే ద్వేషింపబడే ఒక సమరయుడు గాయపడిన యూదుని పట్ల ఏ విధంగా ప్రేమ చూపించాడో చూస్తే ఎంతో అర్ధసహితంగా ఉంటుంది.

సమరయుల పట్ల యేసుకు ఎంతో ప్రేమ ఉండెను ఆయన మాటలకు వేంటనే స్పందించారు.  వ్యభిచారంలో జీవిస్తున్న సమరయ స్త్రీకి నిత్య జీవాన్నిచ్చుటకు ఆయన ప్రత్యేకంగా అక్కడికి వెళ్లెను (యోహాను 4). యూదులు సమరయులను ఎన్నడు ఇష్టపడేవారు కాదు, ఆ భూభాగంలో ఆడుగుపెట్టే వారు కాదు. బోధకుడు పర స్త్రీ తో ఒంటరిగా మాట్లాడకూడదు, మరీ అనైతిక జీవనాన్ని కొనసాగిస్తున్న స్త్రీ తో అసలు మాట్లాడకూడదు. ఈ నేపథ్యంలో బావి దగ్గర యేసు ఆ సమరయ స్త్రీ దగ్గరకు వెళ్లడం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది. అదే మాదిరి అ స్త్రీ స్పందన కూడాను. ఎలాంటి ఆద్భుతాలన్ని యేసు చేయకపోయినా అనేకులు యేసునందు నమ్మకం ఉంచారు. యూదుల మధ్య అనేకమైన అద్భుతాలను చేసినప్పటికి వారు యేసును నమ్మలేదు. అందుకు భిన్నంగా సమరయలో ఎలాంటి అద్భుతాలు చేయకపోయినా చాలా మంది యేసును నమ్మారు. ఈ కథకు ముగింపు ఇదే కాదు! యేసు పునరుత్థానం తర్వాత ఫిలిప్పు సమరయను దర్శించినప్పుడు గొప్ప ఉజ్జీవం వారిలో చూశాడు ఎంతగా ఆంటే గలిలయ లేదా యూదయ కంటె అధికంగా ( అపొ. కా. 8).

విధానాన్ని గమనించుము: సంపన్నులు, విద్యావంతులు ఉండి, సాంస్కృతి పరంగా కొనియాడబడె యూదయ ప్రాంతం మాత్రం యేసును పూర్తిగా తిరస్కరించింది. ఆయితే గ్రామీణ ప్రాంతాల వారు, గలిలయ వారు ఒక మోస్తరుగా స్పందించారు గాని తిరస్కరానికి గురైన సమరయలో ఎక్కువ మంది యేసును అంగీకరిచారు.  ఈ విషయం మనలను ఆశ్చర్యపరచనవసరం లేదు. నేడు ఇదే పరిస్థితిని మనం చూస్తున్నాం.  ఘనులైనను ....అనేకులు పిలువబడలేదు ( 1 కొరింథీ 1:26-27). దేవుడు దీనులను దీవించి గర్వాంధులను తిరస్కరిస్తాడు. దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృపనను గ్రహించెను ( యాకోబు 4:7; 1 పేతురు 5:5; యోబు 30 :12; సామె 3:34). యేసు కాలంలో నీవు పాలస్తీనా జీవించివుంటే నీవు ఏ వర్గంలో ఉండేవాడివి?

మనం యేసు జీవితాన్ని గమనిస్తు పోతే, తేలికగా అర్థం చేసుకొనుటకు వీలుగా చిన్నచిన్న విభాగాలను చేద్దాం- ఆయన జననాన్ని,  బాప్తిస్మాన్ని, శోధనలను, అద్భుతాలను, బోధలను, సిలువ వేయబడుట, పునరుత్థానం మరియు ఆరోహణము.

# 22 ఎ. యేసు జననం

మత్తయి1:2-23; లూకా 1:1-3:38; యోహాను 1:1-18

చరిత్రలో సరైన కాలంలో, దేవుడు పరలోకాన్ని విడిచి మనుష్యునిగా భూమి మీదికి వచ్చెను. ఈ కథలో అనేకమైన ఆద్భుతా సంఘటనలు వున్నప్పటికీ, ఆయన వాస్తవ జననం చాలా సాధారణంగా జరిగింది. ఆదామువలె పూర్తిగా ఎదిగిన వ్యక్తిలా కాకుండా శిశువుగా జన్మించాడు. మనం జీవితంలో ఎదుర్కోనే సమస్యలన్నింటి గుండా ఆయన వెళ్లాడు. అయితే పాపరహితునిగా నిలిచాడు. తన జీవితాన్ని తేలిక పరచే దైవత్వాన్ని ( సర్వ జ్ఞానం, సర్వశక్తి, సర్వాంతర్యామి లాంటి) లక్షణాన్ని ప్రక్కన పెట్టి స్వచ్ఛందంగా ముందుకు వచ్చాడు. అయినా ఆయన దేవుడే ( ఫిలి 2:5-8). ఆ విధంగా మనం జీవితాన్ని ఎదుర్కోనినట్లే ఆయన కూడా ఎదుర్కోన్నాడు. మనం ఎలాంటి ఇబ్బందుల గుండా వెళ్తున్నామో ఆయనకు తెలుసు అయినా ఆయన ఏ పాపం చేయలేదు ( హెబ్రీ 4:15; 2:16-17).

## యేసు జననం

**గాబ్రియేలు జెకర్యా యొద్దకు వచ్చుట** ( లూకా 1:5-25) అనేక మంది యాజకులు ఉండుటను బట్టి , యెరూషలేములో సేవ చేయుటకు ఒక్కొక్కరికి నియమిత దినాలను కెటాయించేవారు. మిగితా సమాయాల్లో వారు ఊళ్లలో బోధించడం తీర్పు చెప్పడం ప్రొత్సహించడం సాధ్యమైనంతగా ప్రజలకు సహాయపడుతూ ఉండేవారు. యాజకులు యెరూషలేములోని దేవాలయములో సేవ చేస్తున్నప్పుడు బల్యర్పణలలో సహాయపడుతూ ఉండేవారు ప్రాత: కాలము సహాయ పడుతు ఉండేవారు. అతి ప్రాముఖ్యమైన సమయం ఉదయం మరియు మధ్యాహ్నం, ఈ సమయాలలో యాజకుడు పరిశుద్ధ స్థలంలోకి వెళ్లి దీప స్తంభంమీద వున్న దీపపు ఒత్తులను సరి చేసి, బలులకు బలిపీఠం మీద ధూపం వేయుట (ధూపము ప్రార్థనకు సాదృశ్యంగా ఉంది), సాయంకాలం మరీ ప్రాముఖ్యమైనది. ఇవి చాలా విశేషమైన విధులు గనుక లాటరీ వేసి ఎంపిక చేసే వారు. సంబరపడి పోయాడు జెకర్యా. అనేక సంవత్సారాలు సేవచేశాడు గాని ఇంతవరకు అలాంటి అవకాశం రాలేదు.

దేవాలయంలో ప్రవేశించడం ఆధిక్యతే గాని బాధ్యతతో కూడినది. ఎందుకంటె ఆయన అనుగ్రహం లేకుండా వెళ్లితే చనిపోయేవారు సంహార దూత వారికి కనబడి వారిని చంపేస్తుందనే పుకారు ఉంది. అందుకే జెకర్యా గాబ్రి యేలు దూతను

చూడగానే భయపడిపోయాను.

నీకు కుమారుడు పుట్ట బోవు చున్నాడని దూత తెలిసినప్పుడు నమ్మలేదు బిడ్డలు లేకుండా ఇన్నాళ్లు గడిపిన తన స్థితిని ఎన్నాడో మరిచిపోయాడు ఇప్పుడు మళ్లీ బిడ్డెను గురించి జ్ఞాపకం చేయడం కొంత బాధగా ఉంది ఎందుకంటే ఆ రోజులో బిడ్డలు ఉన్న తల్లిదండ్రులు దీవించబడిన వారని, బిడ్డలు లేనివారు శాపగ్రస్తులుగా భావించేవారు. అది ఎంతో బాధను కలిగిస్తుంది. విశేషంగా యాజకునిగా దేవుని సేవిస్తున్న జెకర్యాలాంటి వారికి. ఆయనను ప్రేమించిన అనేకులకు దేవుడు సంతానాన్ని ఇచ్చి ఆయన సేవిస్తున్న జెకార్య దంపతులకు ఎందుకు బిడ్డలను ఇవ్వలేదు ?

**గాబ్రియేలు మరియకు అగపడుట** – (లూకా 1:26–38) తెలియని వ్యక్తి తన యొద్దకువచ్చి మాట్లాడుట చూచి మరియ ఆశ్చర్యచకితురాలై ఉంటుంది. ఆమెకు తెలిసినంతవరకు ఇలాంటివి ఎన్నడు జరుగలేదు. మరియ **ఎలీసబెతును దర్శించుటకు వెళ్లింది**(లూకా 39–56) మరియ తల్లి దండ్రుల మన్నలను నమ్మకాన్ని చూరగొనినదనుటలో సందేహం లేదు, గాని స్థానికులు ఏమనుకుంటారో అదీకూడా తెలుసు. సహజాతీతంగా గర్భం ధరించిన ఇంకొకరితో మాట్లాడటటం ఎంతో సహాయకరంగా ఉంటుంది. ఎలీసబెతును దర్శించుటకు మరియ వెళ్లినప్పుడు ఆమెతో పాటు ఎవరోఒకరు తోడుగా వెళ్లి ఉంటారు. ఆ ప్రయాణం అనేక రోజులు కొనసాగి ఉండాలి, ఉత్తరం నుండి దక్షిణ వైపు ప్రయాణం.

**యోహాను పుట్టెను** ( లూకా !:57–80) ఒక కుటుంబంలో బిడ్డ పుడితే ఆ కుటుంబంలో ని వ్యక్తి పేరును పెట్టడం ఆనవాయితి. తండ్రి పేరునేఆ కుమారునికి పెడతారు. దానికి ఒప్పుకోక పోతే తప్పుగా అర్థం చేసుకునే వీలుంది. జెకర్యా తన కుమారునికి తన పేరు పెట్టకుండా ఉన్నందున అందరు ముక్కున వేలేసుకున్నారు. ఎలీసబెతు విశ్వాసఘాతకురాలు మాత్రం కాదు. దేవుడే ఆ కుమారుని తన కుమారునిగా భావించాడు. జెకర్యాా కుమారుని పెంచి పోషించాలి, జెకర్యా అలాగే చేశాడు.

**గాబ్రియేలు యోసేపుకు ఆగుపడుట** – ( మత్త1:18–25) నేను యోసేవును ఎంతోగానో శ్లాఘిస్తాను. మరియకు గాబ్రియేలు అనేకసార్లు ప్రత్యక్షమాయెను. అలాగే ఎలీసబెతుతోను మాట్లాడెను. మరియకు తెలుసు ఇంకా తాను కన్యకనేనని. యోసేపుకు

ఒక స్వప్నం కలిగితే సరిపోతుంది. ఆ కల ద్వారా మరియ గర్భం దాల్చినది పరిశు ద్ధాత్మ ద్వారా అనే సత్యాన్ని తెలుసుకొని ఆయెను పెండ్లాడాలనుకున్నాడు. అయితే ధర్మశాస్త్రం ఆందుకు ఒప్పుకోదు. దేవుని యెడల భయభక్తులుగల వానిగా దేవుని ధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా వ్యవహరించలేడు. అదే సమయంలో వివాహం కాకుండానే గర్భివతివైతే రాళ్లతో కొట్టి చంపే ఆచారం అతడు పాటించలేదు. అయితే అది కుడా సాధ్యమే.

ఇతర ప్రత్యమ్నాయ పరిస్కార మార్గాలుయోసేపుకు తెలుసు. సమాజ మందిరపు ఎదుట ఆమెను తూలనాడి ఆమెకు ఇచ్చిన ఓలిని తిరిగి పొందవచ్చును. పగ తీర్చుకొనుటకు చట్టం తనకు అవకాశం కలిగిస్తుంది. నిన్ను గాయపరిచిన వానిని గాయపరచవచ్చును. మరో ప్రత్యమ్నాయం రహస్యంగా విడనాడడం. ఇలా చేస్తె, ఓలి కట్నం తిరిగిరాదు పరువు పోతుంది. అయితే తనను మోసం చేసిందనే బాధ మనసులో ఉన్నా యోసేపు మరియను కాపాడేందుకు తనను బలిపశువుగా చేసుకున్నాడు. అలాంటి వ్యక్తినే తన కుమారునికి భూమి మీద తండ్రిగా దేవుడు ఏర్పాటు చేసుకున్నాడంటే అశ్చర్యపడాల్సిన అవసరం లేదు.

**యేసు పుట్టెను** ( లూకా 2:1-20) యేసు పశువుల పాకలో పుట్టాడని క్రిస్మస్ కార్డులో మనం చూస్తాం. గాని చరిత్రకారులు, పండితులు అభిప్రాయం ప్రకారం ఒక గుహలాంటి దానిలో యేసు పుట్టాడు. బెత్లేహేము సున్నపు రాళ్ల వాటిని వాడుతారు. కలప దొరకడం ఆరుదు. కలపతో ఇండ్లునిర్మించుకోవడమే కష్టం ఇక పశువుల పకాలు తొట్లు ఏమి నిర్మించుకోగలరు? అలాగే కొన్ని పట్టణాలలో సత్రాలు ఉ ంటాయి. గొర్రెల కాపరులు మందలను మేపు కొనుటకు ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఈ సత్రాలలో రాత్రి బస చేసేవారు. రాళ్లతో ఏర్పడిన గుహాలలో తమ మందను ఉంచేవారు.

స్థానికంగా బెత్లేహేములో సత్రాలను నిర్వహించే వారు ఉండేవారు కారు అది కుగ్రామం, కేవలం పెద్ద పట్టణాలలో నిర్వాహకులు ఉండేవారు. దీనమైన గుహలో పుట్టడం యేసు మొదటి రాకడకు సరైనదే ఆయన పుట్టినప్పుడు చనిపోయినప్పుడు

వస్త్రములచే చుట్టబడ్డాడు; పుట్టినప్పుడు పొత్తి గుడ్డలచే చుట్టబడెను, చనిపోయినప్పుడు అరిమెతయి యేసేపు అతని పార్థివ శరీరంపైనున్న రక్తపు మరకలను తుడిచి తెల్లని బట్టచే చుట్టి అనేకులచే తిరస్కరించబడినవాడై అనామకునిగా చల్లటి రాత్రి గుహలో సమాధి చేసెను. ఆయన ఈ లోకంలోకి ప్రవేశం ఈ లోకం నుండి వెడలి పోవుటకు ముంగుర్తుగా ఉండెను.

ఆయనను ఆరాధించుటకు గొర్రెల కాపరులను ఎంపిక చేయడం కేవలం దేవుడే చేయగలడు. ఎందుకంటే గొర్రెల కాపరులను సమాజంలో అట్టడుగు వర్గానికి చెందినవారు. అమాయకమైన జంతువు చనిపోతూ ఉంటే విచారిస్తారు వారు పెంచిన జంతువులు బల్యర్పణకు కొనిపోబడినప్పుడు మనస్సులో దుఖిస్తారు. అంత వరకే తెలుసు వారికి. దావీదు ఈ పర్వత ప్రాంతాలలోనే గొర్రెల కాపరిగా పనిచేసాడు. **యేసు దేవాలయంలో ప్రతిష్టింపబడెను** ( లూకా 2:21-38). తమ పిల్లలను దేవాలయంలో ప్రతిష్టించడం కట్టడికాదు. కాని యేసు ఏమై వున్నాడో ఎరిగిన మరియ యోసేపులు ఆయనను దేవాలయంలో ప్రతిష్టించుటకు తీసుకొని వచ్చారు, మరియ కాన్పు వలన కలిగిన అపవిత్రత తొలగిపోవుట కోసం చేయవలసిన ఆచార కర్మ కాండను చేసాక యేసును ప్రతిష్టించారు. సీమోను ఆ కాలంలో యాజకునిగా విధులు నిర్వహిస్తుండెను. వారు కేవలం పావురాలను మాత్రమే అర్పించారు అంటే వారు ఎంత నిరుపేదలో అర్థమవుతుంది. జ్ఞానుల రాక ( మత్త 2:1-18) - మన క్రిస్మస్ కార్డు మన దైవజ్ఞానాన్ని ప్రభావితం చేసే మరో అంశం ఇది. జ్ఞానులు పారసీకదేశం నుండి వచ్చిన వారు , గుంపులుగా వచ్చి ఉన్నారెమో తెల్లటి గుఱ్ఱాలమీద వారు ప్రమాణం చేస్తూ వారి సామానులను మోయుటకు ఒంటెలను ఏర్పాటు చేసుకొని ఉంటారు. యేసు వున్న చోటికి చేరుటకు వారికి కొన్ని నెలలు పట్టి ఉంటుంది. వారు యేసును దర్శించినప్పుడు శిశువు కాదు బాలుడు అనే అర్థంలో గ్రీకు పదం వాడబడింది. వారు తమ ఇండ్లలోనుండి బయలుదేరి చాలా కాలం అయింది. మరియ గర్భం దాల్చిన విషయమై చెలరేగిన వదరుబోతు మాటలను వినకుండా ఉండేందుకు నజరేతుకు వెళ్లకుండా వారు బెత్లెహేములో జెకర్యా సమీపంలోను ఉండిపోవాలనుకున్నారు.

# 22 బి. బాప్తిస్మము మరియు శోధన

**హేమంత క్రీ.శ 26**

**మత్తయి 3:1-4:11, మార్కు 1:1-13, లూకా 3:1-4:13, యోహాను 1:19-34.**

యేసు ఒక సాధారణ బాలునిగా ఎదిగాడు గాని సాంప్రదాయం ప్రకారం యుక్త వయస్సులో పెండ్లి చేసుకోలేదు. 30 ఏండ్లు వచ్చే వరకు తన ఇంటిలో కుటుంబంలో జీవించాడు. ఆ దశలో తన బంధువైన బాప్తిస్మమిచ్చు యోహాను మెస్సీయా కొరకు జనులను సిద్దపరుస్తూ మారు మనస్సు పొందుడని ప్రకటిస్తూ , పిలుపునిస్తూ తన పరిచర్యను ప్రారంభించెను . దేవుని చేత పంపబడిన మెస్సీయావు నీవే అని బాప్తిస్మమిచ్చే యోహాను చెప్పగా అంగీకరించినవాడై దేవుని చిత్తాన్ని వెదుకుటకై యేసు ఆరణ్యమునకు వెళ్లెను. అరణ్యంలో యేసును పాపంలోకి లాగి ఆయనను మెస్సీయాగా ఉండుటకు ఆనర్హునిగా చేయుటకు అపవాది శోధించాడు. గాని యేసు ప్రతి ప్రయత్నాన్ని లేఖనాలను ఉటంకిస్తూ ఆ పోరాటంలో విజయం సాధించాడు.

ప్రతి ఒక్కరి జీవితంలో శోధనలను ఎదుర్కొని పోరాడే సమయం వస్తుంది. ఒక్కొక్కసారి సందిగ్దావస్థలోకి నెట్టి వేయబడతాం. అలాంటి సమయంలో చేసే నిర్ణయాలు ఏ ఫలితాలను ఇస్తాయో అప్పటికప్పుడే చెప్పలేము. యేసు కూడా తన జీవితంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నాడు. వడ్రంగి పని చేస్తూ తన తండ్రియైనా యోసేపుకు తోడుగా ఉంటూ 30 సంవత్సరాలు కుటుంబంతో గడిపాడు. తరువాత **దేవునిఆత్మ** అతనిలోని ఆత్మను ప్రేరేపించాడు, తద్వారా బాప్తిస్మమిచ్చే యోహాను యొద్దకు వెళ్లాడు. అక్కడ ఆయనచే యేసు బాప్తిస్మం పొందెను. తాను తీసుకున్న నిర్ణయం ఎక్కడికి దారి తీస్తుందో ఆయనకు బాగా తెలుసు.

యేసు జీవితంలో ఈ లేఖన భాగాలను పూర్తిగా వివరించుటకు ఆ రోజులలో జరిగిన చారిత్రక సాంస్కృతిక పరిస్థితులను అర్థం చేసుకొనుట చాలా ముఖ్యం. మన ఉద్దేశ్యం సమూలమైన అధ్యయనం చేయుట కాదు గాని యేసు బాప్తిస్మం, బోధ మరియు యోహాను యొక్క పరిచర్యను సరిగ్గా ఆర్థం చేసికొనుటకు సహాయపడే సాంస్కృతిక భౌగోళిక వాస్తవాలను చూపించుటకే.

**బాప్తిస్మ మిచ్చేవాడు** (మత్తయి 3:1-2; మార్కు 1:1-8, లూకా 3:1-18 ) బాప్తిస్మ మిచ్చే యోహాను వృద్ధ తల్లిదండ్రులు చనిపోయారు. ఆరణ్యంలో జీవిస్తూ కాలం

గడిపాడు. మృత సముద్రపు చుట్టలను దాచిన కుమ్రాన్ ప్రాతంలో జీవించే ఎస్సేనీయుల జీవన శైలిని పోలి యోహాను జీవన విధానం ఉండెను. అయితే ఆయన ఏ గుంపుకు చెందిన వాడు కాదు. నాజీరు చేయబడిన వానిగా చనిపోయిన దేనిని ముట్టలేదు, జుట్టును గడ్డాన్ని కత్తిరించుకోలేదు, ద్రాక్షారసమును త్రాగలేదు (సంఖ్యా 6). అధునిక సువార్తకులుగా కాకుండా యోహానును కనుకొనేందుకు ప్రజలు వెదుక్కుంటూ వచ్చేవారు. ఆయనను కలుసుకోవాలంటే అనేక దినములు ప్రయాణం చేయాల్సి వచ్చేది. వారు విన్న సందేశం పశ్చాత్తాపపడాలి అనేది. ఎందుకు ప్రజలు ఆయన యొద్దకు వచ్చేవారు? దేవుని ఆత్మ వారిని నడిపించేవాడు అని కొందరు అంటారు. యోహాను క్రీ.శ. 29 మంచు కురిసే కాలంలో వచ్చాడని, ఆ కాలంలో మారు మనస్సును గురించి బోధ మీదే యూదులు దృష్టిని నిలుపుతారని అనిపిస్తుంది.

యోహాను తాను కేవలం వార్తాహరుడని అని చెప్పుకున్నాడు. రాజు ఒక ప్రాంతాన్ని దర్శించే ముందు తన రాకడ కోసం ప్రజలను సిద్ధం చేయుటకు వార్తహరులను ముందుగా పంపేవారు. వారు ముందుగా ఆ ప్రాంతాన్ని దర్శించి రోడ్లను బాగుచేసి , పరిసరాలను శుభ్రం చేసి రాజు సందర్శనను అనుకూలపరచేవారు.

యూదులకు బాప్తిస్మం అంటే ఏమిటో తెలుసు. యూదులు సమాజ మందిరాలను కొలనుకు సమీపంగా నిర్మించేవారు. ఆచార కర్మకాండలో భాగంగా శుభ్ర పరుచుకొనుటకు నీరు ఎంతో అవసరం. యోహాను చేస్తున్నది యూదులకు క్రొత్తగా అనిపించలేదు. అది కూడా యేసుకు బాప్తిస్మం ఇవ్వాల్సిన అవసరత ఉ ందని యోహాను భావించలేదు.

**బాప్తిస్మం తీసుకున్నాడు** (మత్త 3:13-17, మార్కు 1:9-11 ; లూకా 3:19-23) ముప్పై ఏండ్ల వయస్సు వచ్చేవరకు పెండ్లి చేసుకోకుండా ఉండుట సాధారణ విషయం కాదు. తన తల్లిదండ్రులకు వీడ్కోలు పలికి పరమ తండ్రి చిత్తం చేయుటకు ముందుకు రావడం చాలా కఠినమైన నిర్ణయం. భవిష్యత్‌లో జరగబోయే విషయాలపట్ల యేసుకు ఎలాంటి అవగాహన ఉన్నది? సవివరంగా తెలుసా లేదా సుఛాయగా తెలుసా ? గుర్తుంచుకొనుము, జీవితాన్ని సుగగమనం చేయగల దైవ లక్షణాలన్నింటిని యేసు తన్నుతాను రిక్తునిగా చేసుకొని మానవ స్వభావాన్ని

ధరించుకున్నాడు (ఫిలి 2:6-8). అయినా ఆయన ఇంకా పరిశుద్ధుడు, నీతిమంతుడు నిత్యుడు ఆయన తన దైవత్వాన్ని కాపాడుకున్నాడు. సాధారణ మానవునికంటె తన దైవత్వాన్ని శక్తిని వేటిని వాడుకోవద్దని నిర్ణయించుకున్నాడు. ఎందుకో తెలుసా? ఆయన మనలా అన్ని విషయాలలో శోధింపబడెను గాని పాపం చేయలేదు (హెబ్రీ 2:18 ;4:14-15 ). ఆ విధంగా ఆయన సర్వాజ్ఞానశక్తిని కూడా ప్రక్కన పెట్టాడు. అందుకే  తండ్రితో ప్రార్థన చేస్తూ ఎక్కువ కాలం గడిపెను. ఆయన దేవుని ఆత్మ ప్రేరణ నిర్ధేషకత్వములోపరిచర్యను కొనసాగించెను.  ఆయన ఆత్మ నడిపింపు  నేడు కూడా  మనకందరికి అందుబాటులో ఉంది. ఆయన శోధనను, సాతానును ఎదుర్కొన్నాడు, మనం నేడు ఎదుర్కొనుచున్నట్లే అయితే ఆయన  ఏ పాపం చేయలేదు, విజేతగా నిలిచాడు.

**అపవాది** ( మత్త 4:1-11, మార్కు 1:12-13,లుకా 4:1-13 ) ఆత్మ చేత శోధింపబడుటకై యేసు ఆరణ్యమునకు కొనిపోబడెను. యెరూషలేము మృత సముద్ర మధ్య వున్న ఎడారిని తలపించే కొండలు గుట్టలతో నిండిన ప్రదేశం. జీవించుటకు ఆ ప్రాంతం అంత అనుకూలమైనది కాదు గాని  పరలోకపు తండ్రితో సంభాషించుటకు అనుకూలమైనది. ప్రార్థించుటకు యేసు అక్కడికి వెళ్లెను. అక్కడ ఆయన ఉపవాసం ఉన్నాడు త్రాగునీరు అందుబాటులోవున్న ఆయన ఒక చుక్కను కూడా ముట్ట లేదు.

నలబై రోజులు ఉపవాసమున్నాక శరీరంలో నున్న నిలువలన్నియు కరిగిపోయాక ఆకలి బాధ ఎక్కువైన సమయములో అపవాది పరిస్థితిని అలుసుగా చేసుకొని అపవాది యేసును శోధించెను. రొట్టెను పొంది ఆకలిని తీర్చుకొనుటలో తప్పులేదు. గలిలయ సముద్ర తీరాన ఒకే సారి 4000 మందికి మరోసారి 5000 మందికి రొట్టెలను పంచిపెట్టెను. అయితే అది దేవుని సమయము కాదు అది తప్పు. వాటికదే సరైన వాటిని చేయుటకు మనం తరచుగా శోధింపబడతాము గాని సరైన సమయం ప్రాముఖ్యమైనది ( వివాహం, లైంగిక కలయిక, ఉద్యోగం మార్పు , కొనడం , అమ్మడం లాంటివి ). దేవుని నడిపింపు కోసం ఓపికతో కనిపెట్టడం

కీలకం. తరువాత ఆపవాది యేసును ఆలయ శిఖరానికి తీసుకొని వెళ్లినప్పుడు (భౌతికంగాను లేదా మానసికంగాను మనకు తెలియదు) క్రిందికి దూకుము నీకు ఏ గాయం తగలకుండా దూతలు నిన్ను పట్టుకుంటారు, అప్పుడు ప్రజలు మెస్సీవావు నీవే అని నమ్ముతారు అని సవాలు విసిరాడు సాతాను. మెస్సీయా వస్తాదని యూదులు నమ్మడం లో తప్పేమి లేదు. ఆలయ శిఖరం నుండి ఒకడు క్రిందికి దూకితే వాడిని దూతలు పట్టుకుంటె అది మెస్సీయాకు గుర్తు అని భావిస్తారు అనడంలో తప్పు లేదు ఎందుకంటే ఆయన దానికోసం వచ్చాడు. అయితే అంతిమ ఫలితం కార్యాసాధన కోసం వాడే పద్దతిని సమర్ధించదు. ఆలాగు చేస్తే యేసు సిలువను తప్పించుకునే వీలుంది. సిలువ శ్రమను పొందకుండానే కిరీటం పొందడం ఎంతో గొప్ప శోధన. అయితే ఆది తప్పు అని గుర్తుంచుకొనుము. నీవు శోధింపబడినప్పుడు తేలికగా తప్పించుకోవచ్చులే అని భావించకూడదు.

ఆఖరికి , అపవాది తన ముఖ్య అస్త్రాన్ని ప్రయోగించినను మొదటి పాపరహితుని మీద ఈ అస్త్రాన్ని ప్రయోగించెను లోకంలోని అధికారన్నంత చూపించి తనకు మ్రొక్కితే వాటన్నింటిని ఇచ్చేస్తానని చెప్పెను. ఆదాము నుండి అపవాది భూమిని ఏలే హక్కును పొందెను. ఆదే ఎరను యేసు మీద ప్రయోగించాలనుకున్నాడు. ఇక్కడ కూడా సిలువను తప్పించుకునే వీలుంది. అంతేగాక అధికారాన్ని అపవాది నుండి పొందడం అంటె యేసు అపవాది క్రింద ఉన్నట్లే. అయితే యేసు వచ్చిన ఉద్దేశం – అపవాదిని ఓడించుటకే గదా !

శోధనలు ఎంతో యుక్తితో కూడినవి. వాటిని బలహీన స్థితుల్లో ఎదుర్కోలేము. యేసు ఎదుర్కొనిన శోధనలు న్యాయపరమైన అవసరాలను తీర్చుకునేందుకు ఉద్దేశించినవే అయినప్పటికీ, అవి స్వార్ధ పూరితమైనవి, దీర్ఘకాలం ప్రయోజన కరమైనవి కావు. ఆదాము హవ్వల విషయంలో అపవాది ఇదే ఎరను వాడాడు ( ఆది 3 ఆధ్యా ) నేటికి అపవాది అదే విధంగా పనిచేస్తున్నాడు (1యోహాను 2:16). కాబట్టి కనిపెట్టుకొని యుండుడి !

# 22 సి . అద్భుతాలు

## వసంతకాలం 27 - వేసవి 28

**మత్త 4:12 -23:45,మార్కు 1:14-8:3,లూకా 4:14-8:3, యోహాను 1:35- 5:47**

మెస్సీయాను నేనే అని చెప్పకొని తిరిగేవారు అనేకులున్నారు. అనేక నకీలీలు ఉండగా దేవుడు తానే భూమి మీదికి వచ్చాడని ప్రజలు ఎలాగు తెలుసుకుంటారు ? దేవుని శక్తిగల వాడు మెస్సీయా, అలాంటప్పుడు స్వయానా దేవుడైతే తప్ప దేవుని శక్తికి సమానమైన శక్తిని ఎవడు కలిగి ఉండగలడు ? యేసు పాపాలను క్షమించగలడని ఆత్మలను బాగు చేయగలడని ఒకడు ఏ విధముగా నమ్మగలడు? వారు చూడగల్గిన దేహాన్ని బాగు చేయుచుండగా చూచిన వారు, చూడ లేని హృదయాన్ని బాగు చేయగలడని ఎలా నమ్మగలరు? దయ్యములచే పీడించబడుచున్న వారిని విడుదల కలుగజేయగా చూచిన వారు ఆయన బలం సాతాను బలం కంటె గొప్పదని వారు తెలుసుకుంటారు. కాబట్టి ఆయన సందేశాన్ని అసలైనదని దృవపరచుటకు యేసు మొదటి రెండు సంవత్సరాలు అద్భుతాలు చేస్తు గడిపాడు. ఆయన ఎవరో చూపించుకునే దేవుని విధానమిది. జనం ఆయన క్రియలను నమ్మితే ఆయన మాటలను కూడా నమ్మగలరు.

### మొదటి సంవత్సరం : ఆద్భుతాలు

క్రీ . శ 27 వసంతకాలం వరకు యేసుకు అంతా సవ్యంగానే జరిగింది. మొదట ఆయన బావి దగ్గర ఒక స్త్రీని కలిసాడు. ఆ తర్వాత గలిలయలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. తర్వాత ప్రధాని కుమారుని బాగుచేశాడు. ఈ సమయంలో అన్ని బాగానే జరిగాయి ఈ సంవత్సంలో జరిగన సంగతులనన్నింటిని యోహాను మాత్రమే తన సువార్తలో వ్రాశాడు.

**బావి యొద్ద స్త్రీ** (యోహాను 4:5-42) పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడి సమరయ గుండా ప్రయాణిస్తూ గలిలయకు ప్రయాణమయ్యాడు యేసు. ఆయన తన ఇశ్రాయేలు జాతి వారికి పరిచర్య చేయుచుండెను. అయితే వ్యక్తిగత ఆత్మలు ప్రశస్థమైనవిగా భావించి సమరయలో స్త్రీ ని కలిసాడు. దేవుడు ఎల్లప్పుడు కార్యక్రమాల కంటె ముందు ప్రజలకు పెడతాడు. బావి దగ్గర ఒంటరిగా స్త్రీ తో మాట్లాడాడు. ఐదుగురు భర్తలతో కాపురంచేసి, ఇప్పుడు ఆరవ వానితో కాపురం చేస్తున్న స్త్రీతో ఎవ్వరూ స్నేహం చేయరు. గనుక ఆమె ఒంటరిగానే ఎవరూ లేనప్పుడు నీటి కోసం బావి

దగ్గరకువచ్చింది. ఈ స్త్రీ ప్రేమ కోసం తపిస్తూ కామంలో పడిపోయింది – నేటికి ఇది సాధారణమైన ప్రత్యామ్నాయమే. యేసు ఈ విషయాన్ని ఎరిగినవాడై భేషరతు ప్రేమతో ఆమెను కలిపాడు.

అయితే బోధకుడైన యూదుడు సమరమ స్త్రీతో సంభాషించడం చూసి ఆమె నివ్వెరపోయింది. ఆ కాలంలో అది వాడుక కాదు. అంతేగాక అంటరానివారిగా భావించి ఆమె నుండి త్రాగుటకు నీళ్లిమ్మని అడగడం విడ్డూరం. యూదులు యూదేతరులను ముట్టుకోరు. అంతేగాక ఇతరులు తాకిన దానిని కూడా ముట్టుకోరు. అలా చేస్తే అపవిత్రులమై పోతామని వారు భావిస్తారు. ఆమె ఇచ్చే నీళ్లను త్రాగితే మలినమై పోతాడు.

ఆయన ఆమెను నీళ్లిమ్మని అడుగుచుండగా, ఆమెకు ఆయన ఆధ్యాత్మిక జలాన్ని ఇవ్వాలనుకున్నాడు. ఆ నీరు ఆమె జీవితాంతం దప్పికగొనకుండాచేసి ఆమెను తాజాగా ఉంచే జీవజలము. అది ఈ విషయం అర్థంకాక తికమకపడింది గాని ఆసక్తిని కనబరచింది.

యేసు తనకు ఇవ్వజూపిన జీవజలం (నిత్య జీవం) గురించి గ్రహించినదై దానిని వెంటనే పొందేందుకు ఆత్రుతపడింది. దేవుడే మెస్సీయాగా భూమ్మీదికి వచ్చాడని గ్రహించి ఆమె సమరయ పట్టణంలోకి వెళ్లి ఆయన అద్భుత వరాన్ని గురించి అందరికి తెలియపరిచింది. ఆయన ఉచితమైన రక్షణ వరాన్ని పొందుటకు ఆసక్తి చూపించిన వారిలో ఉండుటకు అనేక రోజులు ఆ ప్రాంతాంలోనే గడిపాడు. యెరూషలేములో యూదయ నాయకులనుండి ఎదురైన వ్యతిరేకత దృష్ట్యా సమరయలో ఆయన పొందుతున్న స్పందన ఎంతో పోత్సాహకరంగా ఉండెను. అనేకులు ఆయన యందు నమ్మికయుంచి అనుచరులుగా మారారు. పునరుత్థానం తర్వాత ఆ ప్రాంతంలో ఫిలిప్పు నాయకత్వంలో గొప్ప ఉజ్జీవం కలిగింది. నిజంగా ఆ బావియొద్ద స్త్రీని కలుసుకోవడంతో అంతా సవ్యంగా జరిగిపోయింది!

**గలిలయలో ఘన స్వాగతం** (యోహాను 4:43-45) గలిలయకు యేసు చేరుకునే సరికి , పస్కా పండుగ సందర్భంలో యెరూషలేములో ఏమి జరిగిందో దాని సమాచారం గలిలియ వరకు చేరింది. దేవాలయంలో నుండి రూకలను మార్చు వారిని తరిమి వేసే సంఘటనను గురించిన వార్త అతి వేగంగా గలియకు చేరింది. ఆయన చేసిన ఆద్భుతాలను గురించి ఆసక్తిని కనబరిచారు. ఈయన నిజంగానే

మెస్సీయానా ? జరుగుచున్న విషయాలు వేటిని తెలియజేస్తున్నాయి ?

అప్పట్లో టి. వీ , రేడియోలు , వార్త పత్రికలు ఈ మెయిల్ లాంటివి లేకున్నా నోటి వార్త ద్వారా సమాచారం విస్తరించింది. ఇప్పటికి ఈ విధానం ఎంతో శ్రేష్ఠం. ఆ కాలంలో ప్రజలకు వినోదం కల్గించేవి, ఉత్తేజితులను చేసేవి ఏమి లేవు గనుక శక్తివంతమైన మత నాయకులను ఎదురించి , దేవాలయలోనుండి వారిని తరిమి కొట్టడం లాంటి సంచలన వార్తను రహస్యంగా వ్యతిరేకించిన వారు కొందరెతే మరికొందరిలో ఆసక్తి రేకెత్తించి అసలేమి జరిగిందో తెలుసుకోవాలి అనే జిజ్ఞాసను పుట్టించింది. ప్రజలు ఇలాంటి సంచలన వార్తకు కర్తయైన వ్యక్తిని చూడడానికి జనులు తండోపతండాలుగా కూడి వచ్చారు. ఆధ్యాత్మిక సమర్పణ కంటె బలంగా ఇది పని చేసింది.

**ప్రధాని కుమారుడు బాగుపడెను** (యోహాను 4:46-54) సమరయగూండా యేసు గలిలయకు వస్తున్నప్పుడు కానా అనే వూరును వారు దాటాల్సి వుంది. ఒక ప్రధాని తన కుమారుడు చావు బ్రతుకులో ఉన్నాడని యేసు సహాయం కోరుతూ వచ్చాడు. అతని యొద్దకు వెళ్లాకుండానే యేసు ఆ ప్రధాని కుమారుని బాగు చేశాడు. అతను రోగిని దర్శించకుండానే దూరం నుండి బాగు చేసిన సంఘటనలలో ఇది మొదటిది. ప్రధాని ఇంటికి వెళ్లిచూడగా యేసు ఏ సమయములో నీ కుమారుడు బాగవును అని చెప్పాడో ఆ సమయంలోనే బాగైయ్యాడని ఇంటి వారు చెప్పగా విన్న వారందరు ఆయన యందు విశ్వాసముంచారు. తాను ఇస్తున్న సందేశం దేవుని నుండి వచ్చిందని చూపించుటకు యేసు అద్భుతాలను చేశాడు.

అపార్థం చేసుకోకండి ! ఆయన ప్రజలను పట్టించుకోలేదని కాదు దానర్థం , అందరూ బాగుండాలనే కోరుకున్నాడు. అయితే అదే ఆయన స్వస్థపరుచుటకు ముఖ్యకారణమైతే ఆయన స్వస్థ పరచని సంఘటనల మాటేమిటి ? వారిని గురించి ఆయన శ్రద్ద చూపలేదా? అద్భుతాలు యేసు యొక్క పిలుపు కార్డులు నేను మాటలకు దేవుని ఆమోదం ఉందని చెప్పేందుకు లక్ష్య సాధనకోసం అద్భుతాలు మార్గాలు మాత్రమే వాటికవే లక్ష్యం కాదు.

యేసు మాటలు వినదగినవి, ఆయన మాటలకు చెవి యొగ్గాలని తద్వారా రక్షణ వరాన్ని ప్రజలకు చూపించుటకే ఆ విధంగా చేశాడు . శారీర స్వస్థతలు కొన్ని ఏండ్ల పాటే నిలుచును తర్వాత ఆ వ్యక్తి చనిపోతాడు ఆధ్యాత్మిక స్వస్థత ఈ జీవితం

మట్టుకే కాక నిత్యత్వంలో కూడా ఉంటుంది. యేసు ఆసక్తి చూపించింది అందుకే కొద్దికాలం తర్వాత ఆయన అద్భుతాలు చేయడం మానేశాడు – కేవలం ప్రజలకు శారీరక ప్రయోజనాలే కావాలనుకున్నప్పుడు (స్వస్థత, ఉచిత భోజనం) ఆయన సందేశం పట్ల ఆసక్తి చూపనప్పుడు వాటిని మానివేశాడు. దురదృష్టవశాత్తు నేడు అనేకులు ఆయన నుండి ఏమి పొందగలం అనే ఆశతోనే వస్తున్నారు గాని ఆయనకు ఏమి ఇవ్వగలమని రావడం లేదు. ఆయనను మనం ప్రేమిస్తున్నాము గనుక ఆయనను వెంబడించాలి, ఎలాంటి సవాళ్లు ఎదురైనా ఆయన చెప్పింది చేయుటకు ఇష్టపడేవారిని ఆయన కోరుకుంటున్నాడు. నీవు కేవలం శాంతి సమాధానం , ఆనందం, దోషనివారణం కోసమే ఆయనను నీవు అనుసరిస్తూ ఉంటే, ఆయననుండి నీవు పొందుటకే వెంబడిస్తున్నావు. దీనిని పొందుటలో తప్పులేదు ఆయన తప్పక వాటిని మనకు ఇస్తాడు గాని ఆయన సేవించుటకు అవే ముఖ్య ప్రేరకాలు కాకూడదు. అది స్వార్థ పూరితమైనది , యేసు కేంద్రీకృతమైనదికాదు.

ప్రస్తుతానికి యేసు చెప్పే ప్రతి మాట పట్ల ఆసక్తిని కనబరచినప్పటకీ (లూకా 4:14-15) వారు తమ పాపముల విషయమై పశ్చాత్తాప పడి , ఆయనను వెంబడించాలని ఆయన రక్షణ సువార్తను నమ్మాలని వారికి చెప్పెను (మత్త 4:17, మార్కు 1:15). ఈ రోజు కూడా సందేశం అదే దానిని మనం వదులుకోవద్దు !

**అద్భుతాలు** చరిత్రలో నాలుగు ముఖ్య అద్భుతాలలో మూడవది ఇది, మొదటిది మోషే, యెహోషువ కాలానికి చెందినది, రెండవది, ఏలీయా మరియు ఎలీషా కాలానికి చెందింది, నాలుగవది మహా శ్రమల కాలంలో తాను ఎంపిక చేసుకున్నా సందేశకులను అధికారికంగా తాను పంపిన వారని నిర్ధారిస్తున్నాడు.

అద్భుతం కాకతాళీయంగా జరిగే సహజ సంఘటన కాదు లేదా ఆదో మ్యాజిక్ కాదు. నియమాలను పాటిస్తూ జరిగే సంఘటనలే అద్భుతాలు. యేసు వాటిని సూచక క్రియలు అన్నాడు. అవి ఒక ఉద్దేశంతో చేసేవి. అద్భుతాలు యేసు దేవుడనుటకు ఋజువులు. అయితే దృష్టి అద్భుతాల మీద పెట్టకుండా అవి యేసును గురించి ఏమి తెలియజేస్తున్నాయో వాటి మీద పెట్టాలి. ఆయనకు భౌతిక రుగ్మతల మీద అధికారం ఉంది అలాగే ఆయన ఆధ్యాత్మిక రుగ్మతలను కూడా బాగు చేస్తాడు. ఆయన అపవిత్రాత్మలనుండి కూడా విడిపించగలడు. ఆయన శారీరక చూపును ఇవ్వగలడు అదే విధంగా ఆధ్యాత్మిక దృష్టిని కూడా ప్రసాదించగలడు. ఆయన

భౌతికంగా పోషించినట్లే ఆధ్యాత్మక మన్నాతో కూడా పోషించగలడు. మరణించిన వారికి తిరిగి ప్రాణం పోసినట్లే ఆధ్యాత్మకంగా మరణించిన వారిని కూడా పునర్జీవితులను చేయగలడు. సముద్రంలో తుఫాను ఆపగలిగినట్లే మన మీద దాడిచేసే సాతానును కూడా నిరోధించగలడు. మనం ఎప్పుడైతే నిస్సహాయులమో, అప్పుడు ఆయన మనకు విడుదల దయచేయగలడు.

ఒక నిర్దిష్టమైన విధానం లేదు. కోరినవారిలో కొందరు స్వస్థత నొందారు. కొందరె స్వస్థత నొందలేదు. కొందరికి విశ్వాసం ఉంది మరికొందరికి అసలు యేసు అంటే ఎవరో తెలియదు. ఏలాంటి రోగమైన ఎలాంటి అవసరాన్నైనా తీర్చగలడు. ఆయనకు ప్రకృతి మీద పూర్తి నియంత్రణ ఉంది. తుఫాను ఆపగల్గాడు. అంజూరపు చెట్లను శపించాడు. నీటిని ద్రాక్షారసముగా మార్చెను. చేపల జాడ ఎరిగిన వాడు. వాటన్నింటిని ఒక్క మాటచేత జరిగించాడు.

అద్భుతాలు లక్ష్య సాధనకు సోపానాలు మాత్రమే. అందుకే పాలస్తీనాలో ప్రతి రోగి బాగు పడలేదు.

సాతాను కూడా అద్భుతాలు చేయగలడు. దేవుని శక్తికి నకిలీలను చేయగలడు ( మత్త 7:22-23). ఆయన బలం దేవుని నియంత్రనలో ఉంది. సాతాను యేసు శక్తిని నిరోధించ లేదు. మోషేకు సవాళ్లు విసిరిన జాంబ్రీ నకిలీ అద్భుతాలను చేయగల్గినా , ఆ శక్తులను దేవుని శక్తి ఓడించింది.

**2 వ సంవత్సరం : బోధ**

క్రీ.శ 28, వసంత కాలము యేసు పరిచర్యలో చాలా కీలకమైనది. యేసు మెస్సీయా అనే వార్త విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఆసక్తి ప్రజల్లో పెరిగిపోయింది. యేసు తానేమై ఉన్నాడని చెప్పుకుంటున్నాడో దానిని బట్టి ప్రజలు ఒక నిర్ణయానికి వస్తున్నాడు. ఇది ఎంతో కీలకమైన సమయము. ఇది ఎటువైపు మరలుతుందో తెలియదు జాతి యేసును మెస్సీయాగా ఆంగీకరిస్తుందా లేదా తిరస్కరిస్తుందా ?

**నజరేతులో తిరస్కారం** (లూకా 4:16-30) యేసు మనకు చెబుతున్నట్లు (అ.కా. 1:8 ) మనము యేసు సందేశాన్ని మన కుటుంబాలతో స్నేహితులతో పంచుకోవాలి. యేసుకు ఎదురైనట్లే మనకు కూడా ప్రతి స్పందన వ్యతిరేకంగా రావచ్చును. యేసు తన స్వగ్రామానికి నజరేతుకు వెళ్లినప్పుడు ముప్పది సంవత్సరాలపాటు అక్కడ ఆయన జీవించినప్పటికి అక్కడి వారు ఆయనను తిరస్కరించారు. మెస్సీయా మా

పట్టణం నుండి వచ్చాడని అనుకోవడంలో అతిశయం పడవచ్చును గాని ఆయనకు విధేయులై ఉండాల్సి వచ్చినప్పుడు వారు ఆయనను తిరస్కరించారు. ఆయనను అంగీకరించడం ఎంతో భారమని తోచింది. ఇతర రాష్ట్రం నుండి వచ్చిన నిపుణుడు అని నమ్మడం తేలికే గాని మనం చిన్నప్పటి నుండి ఎరిగిన వ్యక్తిని నిపుణునిగా గుర్తించడం కష్టమే. అలాంటి సమస్యను మనం ఇప్పుడు ఎదుర్కొంటున్నాం. యేసు కూడా ఎదురోన్నాడు. వాస్తవానికి నజరేతులో ఆయనను చంపాలను కున్నారు గాని సహాజాతీతంగా తప్పించబడెను. ఎందుకంటె ఆయన చనిపోవలసిన స్థలం అక్కడ కాదు సమాజం అది కాదు, విధానం కూడా కాదు.

తత్ఫలితంగా, అక్కడి నుండి తప్పించుకొని కపెర్నహోముకు వచ్చాడు (మత్త 4:13-16). అక్కడే ఆయన అనుచరులు చాలా మంది నివాసం ఉన్నారు. యేసు అనుచరులలో కొత్త వారు శిష్యులుగా చేరారు కూడా. ఆ ప్రాంతానికి చెందిన వారు ఆయననను అంగీకరించారు, చేర్చుకున్నారు.

**చేపలు పట్టడం** (లూకా 5:1-10) యేసు కపెర్నహోము చేరుకున్న కొద్ది రోజులకే పేతురు, మిగతా వారు రాత్రంతయు చేపలు పట్టే ప్రయత్నం చేశారు. అయితే వారికి చేపలు దొరకలేదు. తమ వలలను బాగు చేసుకుంటూ ఉండగా యేసు అక్కడికి చేరుకుని సముద్రంలో లోతుల్లో వల వేయండి అని చెప్పెను. ఆ సమయములో ఎవ్వరూ చేపలు పట్టరు కూడానుఅంతేగాక అది సరైన పద్ధతి కాదు. ప్రయత్నం చేశాక మరల వలలను బాగుచేసుకోవాలి ఇప్పటికే చాలా అలసిపోయి ఉన్నారు. అనేక సార్లు యేసు మనలను చేయమని చెప్పిన పనులు అసమంజసంగా అనిపిస్తాయి, నేడు మనకు కూడా ఇలాంటి పరీక్ష జరుగుతుంది.

మనకు తెలిసినట్లుగానే చేపలు పట్టుటకు యేసు చెప్పినట్లు చేయగానే విస్తారమైన చేపలు వారికి దొరికాయి. అప్పుడు యేసు పట్ల వారి విశ్వాసం అధికమైనది. వెంటకే పేతురు, ఆంద్రేయా, యోహాను, యాకోబులకు చేపలు పట్టె వృత్తిని వదిలివేసి తనను వెంబడించమని చెప్పాడు. వారిని మనుష్యుల పట్టే జాలరులుగా చేస్తానని చెప్పెను (మత్తయి 4:18-22 ; మార్కు 1:16-20; లూకా

4:10-11) వారు విజయవంతంగా నడిపించుకొనుచున్న వ్యాపారాన్ని వదిలిపెట్టి ఆయనను సేవించుటకు వారికి విశ్వాసం సమర్పణ ఉండెను. ప్రస్తుతం మనం చేస్తున్న ఉద్యోగంలో గొప్పగా రాణిస్తూ ఉన్నప్పటికి ఆయనను వెంబడించమనే పిలుపు వచ్చినప్పుడు వదిలి వెళ్లడానికి వెనుకాడవద్దు.

**సమాజమందిరంలో దయ్యంపట్టిన వ్యక్తి బాగుపడుట** (మార్కు 1:21-28; లూకా 4:31-32) ఆయన కపెర్నహోము వెళ్లాక జరిగిన మరో సంఘటన సమాజ మందిరములో దయ్యం పట్టిన ఒక వ్యక్తిని బాగు చేయుట. మాట్లాడ నియ్యకుండా దానిని వదలగొట్టాడు యేసు. ఈ సంఘటనను చూసిన ప్రతి ఒక్కరు సాతాను మీద యేసుకు ఉన్న అధికారాన్ని గుర్తించారు.

**పేతురు అత్త బాగుపడెను** (మత్త 8:4-17; మార్కు 1:29-34;లూకా 4:38-41) సమాజ మందిరపు సేవ అనంతరం పేతురు శిష్యులను భోజనానికి పిలిచాడు. పేతురు అత్త అస్వస్థతతో మంచం పట్టింది. అతని భార్య మాత్రం వంట పనిలో నిమగ్నమైంది. ఆ విషయాన్ని పేతురు యేసుతో పంచుకున్నప్పుడు, యేసు పేతురు అత్తను బాగుచేసెను. ఆమె వారికి పరిచర్యలు చేసెను. యేసు మన అను దిన అవసరాలను ఎరిగిన వాడు మన అంతరంగంలోని విషయాలను గ్రహించగలడు. మన అనుదిన భారాన్ని దించగలడు.

**నలుగురు శిష్యులతో గలిలయకు ప్రయాణం** (మత్తయి 4:23-25; మార్కు 1:35-35, లూకా 42:44) తన సందేశాన్ని చుట్టి వున్న సమాజానికి చేరవేయవలసిన అవసరం ఉందని ఎరిగినవాడై యేసు తన నలుగురు శిష్యులను వెంట బెట్టుకొని గలిలయాకు వెళ్లెను వారికి బోధించుటకు శిక్షణ ఇచ్చుటకు వారిని తనతో తీసుకొని వెళ్లెను. కపెర్నహోములో అనేకులు స్వస్థత కోసం వచ్చేవారు గాని ఈ నులుగురు తప్ప ఒక్కరు కూడా ఆయనను వెంబడించుటకు ఇష్టపడ లేదు, కాబట్టి మరో చోటుకి వెళ్లడం మంచిదనుకున్నాడు. ఆయన స్థానిక సమాజ మందిరానికి వెళ్లి అక్కడ ప్రసంగించి అపవిత్రాత్మ పట్టిన వారికి విడుదల కలుగజేశాడు. ఆయన చెప్పే మాటలను వినుటకు, ఆయనను చూచుటకు గొప్ప జన సమూహం గుమికూడెను.

యేసు స్వస్థ పరిచిన వానిలో ఒకడు కుష్ఠ రోగి ( మత్త 8:2-4 ; మార్కు 1:40-45 ; లూకా 5:12-16) యేసు కుష్ఠరోగిని స్వస్థ పరచక , యేసే మెస్సీయా అని యాజకులకు ఋజువుగా యెరూషలేమునకు నేరుగా వెళ్లి కనబడుమని వానితో చెప్పెను. అయితే వాడు తన చుట్టూవున్న ప్రజలకు ఏమి జరిగిందో చెప్ప సాగెను దురదృష్టవశాత్తు అనేకులు కేవలం స్వస్థత కోసం ఆయన యొద్దకు వచ్చారు, ఆయన నుండి ఏమైనా పొందాలనే ఉద్దేశంతో జనులు ఆయనను వెంబడించిరి. తత్ఫలితంగా యేసు అక్కడి నుండి వెళ్లిపోయెను. తన రాజ్యాన్ని కట్టమని ఆయన తన శిష్యులకు ఎల్లప్పుడు చెబుతూఉండేవాడు. అయితే వారి చిన్న సామ్రాజ్యాలను కట్టుకోవాలని ప్రయత్నించే వారు. వారి కోరికకు ఆయన ఆదిలోనే విముఖత చూపెను.

**పక్షవాతంగల వాని బాగు చేసెను** - మత్తయి 9:1-8; మార్కు 2:1-12 ; లూకా 5:12-26 ) ఆయన తిరిగి కపెర్నహోం వచ్చినప్పుడు తన అద్భుతాల ద్వారా తన బోధకు మద్దతు పలుకుతూ పరిచర్యను కొనసాగించాడు. యేసును చేరుకొనుటకు వేరే దారి లేక పై కప్పును ఊడదీసి మంచాన్ని ఆందుల్లోంచి జార విడిచి పక్ష వాతముతో బాధ పడుచున్న వ్యక్తిని యేసు వానిని బాగుచేసెను. ఈ సంఘటనలో యేసు శారీరక ఆధ్యాత్మిక స్వస్థలను స్పష్టంగా చూడగలము. ఆ వ్యక్తి పాపాన్ని క్షమించి దోషాన్ని తొలిగించి ఆధ్యాత్మికంగా లోపాన్ని సరిచేసెను. మత నాయకులు లోపలే కోపాన్ని దిగమ్రింగారు గాని ప్రజలు ఆశ్చర్యపడిపోయారు, ప్రభావితమైయ్యారు.

**మత్తయి పిలుపు** (మత్త 9:9-13 ; మార్కు 2:13-17; లూకా 5:27-32) సుంకపు గుత్తె దారియైన మత్తయి కపెర్నహోం రోడ్డు మీద సుంకాన్ని (పన్నులు) వసూలు చేసేవాడు. రోమా ప్రభుత్వానికి చెల్లించాలని కొంత రుసుము మరికొంత తన కోసం వసూలు చేసేవాడు. అందుకు యూదులు మత్తయిని ద్వేషించేవారు. అయినా యేసు మత్తయి హృదయం ఖాళీగా ఉందని అతని పిలిచాడు. వెంటనే మత్తయి తన పనిని వదిలిపెట్టి యేసును వెంబడించాడు. సుంకం వసూలు చేసే అనుభవం అతనికి ఉన్నప్పటికీ యేసు శిష్యులలో డబ్బు సంచిన యూదాకే అప్పగించెను. చూశావా, అది అతనిలో కలిగిన మార్పుకు నిదర్శనం. తాను ఎలాంటి వాటి కోసం వచ్చాడో తెలుపుటకు యేసు మత్తయిని ఉదాహరణ చూపాడు.

అవసరలలో ఉన్నవారు, దానిని ఎరిగిన వారు మనం మన అవసరతను ఎరిగి దానిని ఆయన యొద్దకు తీసుకొని పోకపోతే అది ఎన్నటికి నెరవేర్చబడదు. సాతాను ప్రత్యమ్నాయాలు ఎన్నటికి తృప్తిపరచవు.

**ఉపవాసం , పండుగ** ( మత్త 9:14:17 ; మార్కు 2:18-22 ; లూకా 5:33-39 ) బాప్తిస్మమిచ్చు యోహాను అనుచరులలో కొందరు వచ్చి ఎందుకు మీరు, మీ శిష్యులు ఉపవాసముండుట లేదని ప్రశ్నించారు. ఉపవాసం చేయుటకు కూడా సమయం ఉంది , మెస్సీయా ఉన్నప్పుడు పండుగ చేసుకోవాలి , ఉత్సహించాలి అని బదులిచ్చాడు. నజరేతులో తిరస్కారాన్ని ఎదుర్కొన్నాడు. గాని ఇప్పటి వరకు అన్ని చోట్ల ఆయనకు ఘన స్వాగతం లభించింది.

# 22 డి. శిష్యులు మరియు బోధలు

## వసంతం 28 -హేమంతం 30

మత్తయి 8:23-20:34; 26:6-13; మార్కు 3:31-10:52; లూకా 8:4-9:50; యోహాను 6:1-11:54)

అనేక విడుదల, స్వస్థతలు లాంటి ఎన్నో అద్భుతాలు చేసినప్పటికి, అనేకులు యేసును తమ మెస్సీయాగా తిరస్కరించారు. కొందరు రోమా సామ్రాజ్యాన్ని ఒడించి తమకు జాతీయ స్వతంత్రాన్ని తీసుకొని వచ్చే మిలటరీ నాయకుడు కావాలని కోరుకున్నారు. మరి కొందరు తమకు తాము తగ్గించుకొని పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందాలి అనే యేసు బోధను బట్టి తీవ్రంగా వ్యతిరేకించారు. మరి కొందరు ఆయనకు ప్రథమ స్థానం ఇచ్చి ఆయనను వెంబడించుటకు తగిన మూల్యాన్ని చెల్లించుటకు ఇష్టపడలేదు. గర్వాన్ని బట్టి వారు తమ స్వనీతినే నమ్ముకున్నారు. కాబట్టి యేసు యుక్తిగా అతి ముఖ్యమైన నిర్ణయం చేశాడు- తనను అనుసరించి, తనను మెస్సయాగా ప్రకటించమని జనసమూహాలను ఆహ్వానించకుండా, ఆయనయందు విశ్వాసముంచిన వారికి శిష్యులుగా శిక్షణ ఇచ్చే పనికి పూనుకున్నాడు. జన సమూహాలకు ప్రకటించడం మానేసి శిష్యులకు బోధించడం మొదలు పెట్టెను. అద్భుతాల స్థానంలో ఉపమానాలు చోటుచేసుకున్నాయి. తాను వెళ్లిపోయిన తరువాత పరిచర్యను కొనసాగించుటకు 12 మంది శిష్యులకు శిక్షణ ఇచ్చెను. యేసు పరిచర్యలో ఆఖరు సగ భాగం శిష్యత్వం శిక్షణకు కెటాయించాడు.

### మూడవ సంవత్సరం ప్రారంభం

క్రీ. శ 28 వసంతం సమయంలో జరిగిన ముఖ్య సంఘటనలు గలిలయా సముద్రం చుట్టూ జరిగాయి. తన ఇంటికి సమీపంగా నివాసం చేసెను. బహుశా ఆయన పర్ణశాల పండుగకు యెరూషలేముకు వెళ్లి ఉంటాడు. అయితే ఆ విషయం నమోదు చేయబడలేదు. యేసు పరిచర్యలో యుక్తిగా, అతి ముఖ్యమైన మార్పు జరిగింది. తన సందేశంతో ఇప్పుడు మాత్రం జనసముహాలను చేరుకోవాలనుకోవడం లేదు తన మాటల సత్యమని నిరూపించుటకు వారి యెదుట అద్భుతాలు చేయాలనుకోవడం లేదు. ఇప్పుడు ఆయన తన శిష్యులకు శిక్షణ ఇచ్చుటకు పూనుకున్నాడు. జనసముహాలకు అద్భుతాల స్థానంలో అనుచరుల కోసం

ఉపమానాలు వెలిశాయి. బోధనా పరికరాలను ఆయన వాడడం మొదలు పెట్టెను. సత్యాన్ని విశదీకరించుటకు ఉపయోగపడే చిన్న కథలను వాడడం మొదలు పెట్టెను. ఈ విధానం తన అనుచరులకు స్పష్టం అర్థమయ్యేలా ఉపకరిస్తుంది. అయితే ఆయనకు తిరస్కరించే వారికి , అవహేళన చేసేవారికి ఈ విధానం ఆయన ప్రత్యేక సత్యాలను మరుగుపరుస్తుంది.

**పరలోక రాజ్యపు ఉపమానాలు** ( మత్త13:1-53;మార్కు 4:1-34; లూకా 8:4-18 ) ఒక రోజు గలిలయ సముద్ర తీరాన తన శిష్యులకు అనేక ఉపమానాలను చెప్పెను. ప్రస్తుతం జరుగుచున్నదేమిటి ? ఏమి జరుగబోవు చున్నదో వారికి వివరించెను. ఆయనలో ఏదో ఒక లోపం ఉందని తిరస్కరించబడలేదు గాని అనేకులు తమ హృదయాలను కఠినపరుచకోవడం వలన (విత్తు వాని ఉపమానం), మరికొందరు ఆయనను అంగీకరించి వెదుకుతారు గాని అట్టి వారు కొద్ది మందే . అలాంటి కొద్ది మందిలో కూడా , శత్రువు వారిలో కలుపు విత్తనాలను విత్తి, వారిని మార్గం తప్పించి తికమకపెట్టును. అయినా దేవుడు విజయం సాధిస్తాడు. అయితే సిజమైన అనుచరులెవరో, అబద్ధపు అనుచరులెవరో చెప్పడం కష్టమే.

ఆవగింజ , పులుపులను గురించిన ఉపమానం పరలోక రాజ్యము క్రమంగా ఆరంభమై విస్తరిస్తుంది ( సిలువ వేయబడు సమయంలో బహ కొద్ది మంది మాత్రమే ఆయన అనుచరులు ఉన్నారు , చివరికి భూమి నిండా విస్తరిస్తుంది (వేయేండ్ల పాలన కాలంలో). ఆయనను కనుగొనే వారి కోసం , పొలంలో ధననిధిని కనుగొనుచున్న విధంగా ఉంటుంది లేదా వర్తకుడు మంచి ముత్యమును కనుగొను రీతుగా ఉంటుందని యేసు చెప్పెను. ఆయనలో ఆయకున్న సంబంధాన్ని కొనసాగించుటకు వారు సమాస్తాన్ని విడిచిపెడతారు ఆయనను కనుగొనువారికి ఆయన లభించడమే గొప్ప సంపద, మనకు కూడా.

**యేసు సముద్రాన్ని నిమ్మళపరిచెను** (మత్తయి 8:8 23-27 ; మార్కు 4:35-41; లూకా 8:22-25) అదే రోజు సాయంకాలం యేసు తన శిష్యులతో పాటు అద్దరికి వెళ్లుటకు ఓడ నెక్కెను. ఆయన అలిసిపోవుటచేత (ఆయన మానవుడు గనుక ఆలసిపోయాడు) నిద్రపోయెను. భయంకరమైన తుఫాను అతనికి నిద్రాభంగం కలిగించలేకపోయెను. ఆయన శిష్యులు ఆయనను లేపిరి. భయంకరమైన తుఫాను గద్దించగానే వేంటనే అది నిమ్మళించెను. అది చూసి ప్రజలు ఆశ్చర్యచకితులైయ్యారు.

ఆయన చేసిన వందలాది అద్భుతాలను వారు చూశారు గనుక వారు విస్మమయ మొందిరి. అయితే ప్రాణాపాయ పరిస్థితుల్లో బయట పడేసే అద్భుతం అబ్బురపరుస్తుంది.

**గదరేనీయుల దేశములో దయ్యము పట్టిన ఇద్దరు మనుష్యులకు విడుదల** ( మత్త 8:28-34; మార్కు 5:1-20 ; లూకా 8:26-39). యేసును గమ్యం చేరకుండా చేయాలని సాతాను ప్రయత్నం చేయుచుండెను. ఎందుకంటె యేసు అతని సరిహద్దుల్లోకి చొరబడుచుండెను. ఇద్దరు వ్యక్తులు దయ్యములచే పట్టుబడి సమాధులలో తిరుగుచుండిరి. సంకెళ్లతోనైన ఎవడును వారిని బంధింపలేకపోయిరి. రాళ్లతో గాయపరచుకునేవారు. వారు అనేక దయ్యాలచే పట్టుబడిన వారు. అందుకే సేన అని తమకు తామే పిలుచుకునేవారు. యేసు వెంటనే వాటిని వారిలో నుండి వెళ్లగొట్టెను. ద్యములు వారిని విడిచి వెళ్లగానే వారు స్వస్థచిత్తులై యేసునందు విశ్వాసముంచిరి. స్థానికులు తమ ప్రాంతాన్ని విడిచి వెళ్లమని వేడుకొనిరి. ఎందుకనగా దయ్యాలు పందుల గుంపులో చొరబడుటకు అనుమతినిచ్చెను (పందులు అపవిత్ర జంతువులు యూదులకు నిషేధం). ఆ పందుల గుంపు సముద్రములోనికి పరుగెత్తుకొని పోయి నీళ్లలో పడి చచ్చెను. దయ్యము వదలి పోయిన మనుష్యులు బట్టలు కట్టుకొని స్వస్థచిత్తులై యేసు పాదముల యొద్ద కూర్చుండుట చూచి ప్రజలు భయపడిరి. ఆ తర్వాత జరిగిన అపొస్తలుల సేవకు వారు పువాది రాళ్ల వలె ఉండిరి.

**యాయీరు కుమార్తెను బ్రతికించెను** (మత్తయి 9:18-19, 23-26 ; మార్కు 5:21-24, 35-43 ; లూకా 8:40-42 , 49-56) సముద్రమును దాటి ఆద్దరికి చేరిన ఉద్దేశాన్ని నెరవేర్చిన తర్వాత యేసు తిరిగి కాపెర్నహోము వెళ్లెను. అక్కడ సమాజపు మందిరపు అధికారి యాయీరు చావ సిద్దంగా ఉన్న తన కుమార్తెను బాగు చేయుమని కోరెను. ఈ అధికారి ఇంటికి వెళ్తూ మార్గంలో 12 సంవత్సరాలుగా రక్తస్రావంతో బాధపడుచున్న ఒక స్త్రీ ఎదురైంది ( మత్తయి 9:20-22 ; మార్కు 5:25-34 ; లూకా 8:43-48). ఆమె విశ్వాంతో యేసు వస్త్రమును ముట్టెను. వెంటనే రక్తస్రావం ఆగిపోయింది. అందువలన యాయిరు కుమార్తె యొద్దకు చేరుటకు కొంత ఆలస్యమైంది. మార్గ మధ్యలోనే ఆమె చనిపోయిందనే కబురు వచ్చింది. అధికారి ఇంటికి రావడం వలన ప్రయోజనమేమి అని ఎదురొచ్చిన అధికారి సేవకులు సెలవిచ్చిరి. అయినా యేసు వారి మాటలను లక్ష్యముంచక అధికారి ఇంటికి వెళ్లి

యూయీరు కుమార్తెను బ్రతికించెను. చనిపోయిన వారిని తిరిగి బ్రతికించినది ఇది రెండవసారి (విధవరాలి కుమారుని బ్రతికించడం మొదటిసారి, మూడవసారి లాజర్‌ను బ్రతికించెను) ఇక్కడ యేసు ఆమెకు పునర్జీవాన్ని అందించాడు. ఊపిరిని అందించాడు గనుక తిరిగి లేచి జీవించింది. యేసు శరీరానికి కలిగింది పునరుత్థానం – మహిమ శరీరము, మన మందిరం పొందబోయేది అది!

**గ్రుడ్డివాడు స్వస్థతనొందెను** (మత్తయి 9:27–31) విశ్వాసంతో తన యొద్దకు వచ్చిన ఇద్దరు గ్రుడ్డివారిని యేసు బాగు చేసెను గాని జరిగినది ఎవరితోను చెప్పవద్దని వారితో చెప్పెను. కేవలం వారి కోసం అద్భుతాలు మాత్రమే చెసేవానిగా జనులు అనుకోవడం ఆయనకు ఇష్టం లేదు. అద్భుతాలు చేసే కాలం అయిపోయింది.

**దయ్యము పట్టిన మూగవాడు బాగుపడెను** (మత్తయి 9:32–34) ఇద్దరు గ్రుడ్డివారిని బాగుచేసిన వెంటనే దయ్యము పట్టిన మూగవానిని ఆయన యొద్దకు తెచ్చారు. యేసు ఆ వ్యక్తి నుండి దయ్యాన్ని వెళ్లగొట్టగా ఆ వ్యక్తి మాటలాడు తూ యేసును స్తుతించనారంబించెను. అయితే మత నాయకులు నమ్మలేకపోయిరి. వారు జరిగిన అద్భుతాన్ని జరుగలేదని చెప్పలేక పోయారు గాని ఎవరి ద్వారా జరిగిందో ఆ మూలాన్ని వక్రీకరించారు. యేసు దేవుని శక్తి చేత గాక సాతాను శక్తి చేత దయ్యలను వెళ్లగొట్టాడు అన్నారు. ఆయన ప్రసిద్ధిని చూసి ఓర్వలేక అసూయపడిరి. ఆయన వారి నియమాలకు కట్టడాలకు లొంగనందుకు వారు ఆయన మీద కోపపడిరి. ఆ విధంగా కొన్ని మాసాల ముందు ప్రారంభమైన విరోధభావన ఇంకా కొనసాగుతూ,పెరుగుతూ వచ్చింది. వ్యక్తులు రక్షణ నిమిత్తం ఇంకా యేసును తిరస్కరించినట్లు అనిపిస్తుంది. మతనాయకులలో అధిక శాతం మంది ఆయనకు వ్యతిరేకంగా ఉన్నారు ఎందుకంటే ఆయనకు లోబడుటకు వారికి ఇష్టం లేదు లేదా ఏదో ఒక విధంగా నిర్లిప్త ధోరాణితో ఉన్నారు. నీవు ఎలాంటి ధోంణిని కలిగి ఉన్నావు?

**కీలక దశ**

క్రీ శ 28 వేసవి , యేసు భూమి మీద జరిగించిన పరిచర్య మధ్యలో ఉంది. ఇంత వరకు అంత బాగానే ఉంది గాని నజరేతులో తిరస్కారం, మత నాయకుల గర్వం మరియు అసూయ చేత తిరస్కరించారు గాని అధిక శాతం మంది స్వస్థత కొరకు ఆసక్తిని కలిగి ఉన్నారు. ఆయన మెస్సీయాను నేను అని చెప్పుకొనే మాటలను

వినుట కొరకు వచ్చేవారు. అయితే ఈ వరవడి కూడా క్రొద్ది రోజుల్లో మారనుంది. ఆయన తనను ఏమని చెప్పుకొనుచున్నాడో ప్రజలు విన్నారు. ఇప్పుడు వారి నుండి ఆయన ఏమి ఆశిస్తున్నాడో వినబోతున్నారు, వారి జీవితాలను తేలికపరిచబడుటకు, సుఖమయం చేయుటకు ఆయన రాలేదు. గాని ఆయనను వెంబడించుటకు సేవ చేయుటకు వారికున్న సమస్తాన్ని విడిచిపెట్టాలని పిలుపునిచ్చుటకు ఆయన వచ్చెను. ఈ మాటలు అంతగా రుచించ లేదు జనులకు. అయినా యేసు వారికి యథార్థంగా ఈ మాటలు చెప్పాల్సి వుంది. అనేకులు ఆయనను వెంబడించునట్లు చెక్కెర కలిపినట్లు తియ్యని మాటలు పలికి తన పిలుపు తీవ్రతను తగ్గించలేదు. క్రీ. శ 31 వేసవి కాలం ఆయనను వెంబడించు వారికి ఒక సవాలు, కఠినమైన ఎంపిక, మనకు కూడాను.

**సబ్బాతు దినమున పక్షవాతముగల వాడు స్వస్థపరచబడెను** (యోహాను 5:1-47 ) ప్రతి పురుషుడు సంవత్సారానికి మూడు పండుగలకు యెరుషలేము హాజరు కావల్సిందే; ప్రతిష్ఠిత పండుగ (డిసెంబరు ) ; పస్కా పండుగ (ఏప్రిల్); పర్ణశాలల పండుగ ( సెప్టెంబర్ ). తాను చంపబడక ముందు 2 ఏండ్ల నాడు పస్కాపండు సందర్భంలో నికోదేముతో మాట్లాడిన సంవత్సరానికి, కుంటి వానిని బాగు చేసెను. ఆయన ఎవరో, ఎందుకు వచ్చాడో ప్రజలకు బోధించుటకు ఈ సమయాన్ని ఆయన వాడెను.

**సబ్బాతు వివాదములు**

**శిష్యులు సబ్బాతు దినమున వెన్నులు త్రుంచిరి** (మత్త 12:1-8 ; మార్కు 2:23-28; లుకా 6:1-5) యెరూష లేము నుండి గలిలియకు తిరిగి వస్తూ శిష్యులు ఆకలిగొని వెన్నులు త్రుంచి తిన్నారు (ధర్మశాస్త్రం అనుమతించినది ) సబ్బాతు దినమున ఆలాగు చేయడం తప్పు అని మత నాయకులు నిందించారు. యేసు మానవ నియమిత నిభంధనలను ఉల్లంగించారు గాని దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించలేదు. దేవుడు మానవ హృదయ వైఖరీని లక్ష్యం ముంచును గాని బాహ్య నడతను కాదని వారికి చూపించుటకు యేసు ఈ అవకాశాన్ని వాడుకున్నాడు. మనం కూడా ఈ విషయాన్ని గమనించాలి.

**సబ్బాతు దినమున ఊచ చెయ్యిగలవాడు బాగుపడెను** (మత్త 12:9:14 ; మార్కు 3:1-6; లూకా 6:6-11). యేసు కపెర్నహూములోని సమాజ మందిరము

లోనికి వెళ్లినప్పుడు ఊచచెయ్యి గలవాడొకడు అక్కడ ఉండెను. సబ్బాతు దినమున ఆతనిని బాగు చేయలా? లేదా ? బాగు చేయాలను కోండి ? ఎందుకంటె యేసును ఈ విధంగా చంపివేసి వదిలించుకోవాలని నాయకులు ఆలోచించడం మొదలు పెట్టిరి. ఆయనను ఆపుటకు మరే దారి లేదు. ఆయన తానేమై ఉన్నానని చెప్పుకున్నాడో ఆ విషయములో తప్పు పట్టే వీలులేదు గనుక ఆయనకు తప్పించడమే మార్గం.

**యేసు అక్కడి నుండి పర్వత ప్రాంతానికి వెళ్లెను**

**ఆయన స్వస్థపరుస్తాడు** (మత్తయి 12:15-21 ; మార్కు 3:7-12) ఆయన స్వస్థపరుస్తాడు ; వారు ఆయనను చంప చూస్తూన్నారని ఎరిగి గలిలియ పల్లె ప్రాంతాలకు యేసు తరలి వెళ్లెను. ఆయన ప్రయాణము చేస్తుండగా ఆయన వారికి భోదించెను. ఆయన సందేశానికి మద్దతుగా అద్భుతాలను చేస్తు స్వస్థ పరుస్తూ విడుదల కలుగజేస్తూ ఉండెను.

**ఆయన శిష్యులను పిలుస్తాడు** (మార్కు 3:13 -19; లూకా 6:12-16 ) ఉత్తర గలిలయాకు వచ్చి దేవుని చిత్తాన్ని కనుగొనుటకు రాత్రి ప్రార్థించెను. ఉదయాన్నే ఆయనతో నిత్యం ఉండుటకు 12 మంది అనుచరులను ఏర్పాటు చేసుకొనెను. బోధకుడు తన శిష్యులను ఎంపిక చేసుకొని, శిక్షణ ఇవ్వడం. ఇది ఒక విలక్షణ విధానం. జనసమూహాలు తనను విడిచి వెళ్తున్నాయి, జాతి తనను తిరస్కరించిందని ఎరిగి రెండవ ప్రణాళికను ఆయన అమలు చేయుటకు నిశ్చయించుకున్నాడు. తాను వెళ్లిపోయిన తర్వాత పనిని కొనసాగించుటకు కొంత మందికి శిక్షణ ఇచ్చేందుకు పూనుకున్నాడు. జన సమూహాలకు బోధించడం, అద్భుతాలను చేయడం మానేసి తన శిష్యుల చిన్న గుంపుకు శిక్షణ ఇచ్చుటకు సిద్ధ పడ్డాడు.

**ఆయన బోధిస్తాడు** (మత్త 5:1-8:1) బోధకుడు అనుచరులను పిలుస్తూ తన అనుచరుల నుండి తానేమి కోరుచున్నాడో ఆయన వారికి వివరించాడు. ఆయన వారికి తానేమి చేస్తాడో అని చెప్పక, వారు ఏమి చేయాలో సూచించుచు ఆయన చెప్పినట్లు చేయుట ద్వారా వారికేమేలు దొరుకుతుందో చెప్పెను. ఆయన సందేశం మానవుని ప్రాథమిక స్వార్థం మరియు గర్వాన్ని దెబ్బకొడుతుంది. ఆ విధముగా కొండమీది ప్రసంగం, సమస్తాన్ని విడిచి ఆయననే సంపూర్ణంగా వెంబడించాలని, ఎలాంటి త్యాగానికైనా వెనుకాడ కూడదని చెప్పాడు. నేడు ఆయనను వెంబడించు వారికి అదే సవాలును విసురుతున్నాడు. అది అంత తేలిక కాదు గాని ప్రయోజనాలు

ఈ ప్రపంచానికి అవతల ఉంటాయి.

**ప్రయాణిస్తూ, బోధిస్తూ , స్వస్థపరుస్తూ**

**శతాధిపతి దాసుడు స్వస్థపరచబడెను** (మత్తయి 8:5-13 ; లూకా 7:1-10 ) యేసు కపెర్నహోముకు తిరిగి వెళ్లినప్పుడు , రోమా సైన్యంలో గలిలయ అధికారి దాసుని స్వస్థపరచెను. ఆతనికున్న విశ్వాసాన్ని బట్టి యేసు వానిని మెచ్చుకొనెను. ఎవరు యేసును నమ్ముతారో, ఎవరు నమ్మరో తెలుసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విధవరాలి కుమారుడు తిరిగి లేపబడెను (లుకా 7:11-17 ). ఈ మాసాలలో యేసు నిరంతరంగా ప్రయాణిస్తూనే ఉన్నాడు. నాయినుకు చేరుకోగానే అక్కడ విధావరాలి కుమారుని తిరిగి లేపెను. చనిపోయిన వానిని తిరిగి లేపుట ద్వారా తనకు జీవన్మరణాల మీద అధికారం ఉందని నిరూపించాడు. ఆయనను ఎరుగుటకు, ఆయనయందు విశ్వాసించుటకు అందరికి అవకాశమిచ్చాడు. ఈ అద్భుతాలను ఊరికే వివరించేవి కావు!

**యోహానుకు కొన్ని ప్రశ్నలు ఉండెను** (మత్త 11:2-9;లూకా 7:18-35) బాప్తిస్మ మిచ్చు యోహాను చెరసాలలో ఉండగా రాబోయే మెస్సియా యేసా? కాడా? అనే సందేహం కలిగింది. దానిని నివృత్తి చేసుకునేందుకు తన శిష్యులను యేసు నొద్దుకు పంపించెను. ఇప్పటికే అందరూ ఆయనను వెంబడించాలి అని ఆశించాడు. అయితే అనేకులు, అధికారంగల మత నాయకులు అతనికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. అందరు అంగీకరించనంత మాత్రానా మెస్సీయా కాకుండా పోడు. వారి హృదయ కాఠీన్యత మరియు స్వార్థం దీనత్వంతో క్షమాపణను కోరకుండా, ఆయన కోసం జీవించకుండా చేస్తుంది.

**గలిలయలోని పట్టణాలు ఆయనను తిరస్కరించెను** (మత్తయి 11:20-30) తాను అనేక అద్భుతాను చేసిన చోటనే జనులు తనను తిరస్కరించడం చూసి రాబోయే తీర్పును గురించి యేసు వారిని హెచ్చరించెను.

**యేసు పాదాలను అత్తరుతో మొదటిసారి అభిషేకించుట** (మత్తయి 11:20-30) ఇంతటి తిరస్కారం, నిరాశజనక వాతావరణంలో కూడా మారిన జీవితాలు, ఆశాకిరణాలు ప్రకాశవంతంగా వెలుగుతూను ఉన్నాయి. ఒక మత నాయకుని ఇంట్లో ఉన్నప్పుడు, ఒక వ్యభిచారిణి ఆయన యొద్దకు వచ్చి తన సంపాదనంతటిని పెట్టికొన్న అత్తరుతో ఆయన పాదాలను అభిషేకించెను. ఆమె యేసు ప్రేమను,

క్షమాపణను పొందెను.

**12 మంది శిష్యులతో రెండవసారి గలిలయా ప్రయాణం** (లూకా 8:1–3) ఆయన పట్టణం నుండి పట్టణానికి వెళ్తుండగా యేసు తన 12 మంది శిష్యులను వెంటబెట్టుకొని వెళ్లెను. దయ్యము పట్టిన మూగచెవిటి వాడిని స్వస్థపరచెను. (మత్తయి 12:22–37; మార్కు 3:20–30) తనను తిరస్కరించన వారితో, తన అద్భుతాలను తిరస్కరించారు గనుక వారు పొందబోయే అదనపు గుర్తు యోనా గుర్తు, అదే తన పునరుత్థానం. (మత్తయి 12:38–45) తన స్వంత ఇంటివారే తనకు వ్యతిరేకులైయ్యారు. తనకు తానే వెఱ్ఱిగా దేవుడనని చెప్పుకొనుచున్నాడు, మా వాడు అని వారు చెప్పుచుండిరి. (మత్తయి 12:46–50; మార్కు 3:31–35; లూకా 8:19–21). నిజంగానే క్రీ.శ. 28 వేసవి కాలం కీలకమైనదే అయితే మంచి కోసం కాదు. యేసు తానేమై యున్నాని చెప్పుకున్నాడో ప్రతి ఒక్కరు తమకు తామే నిర్ణయించుకోవాలి. నీవేమి నిర్ణయం చేశావు? ఆయనను గురించ నీ అభిప్రాయం ఏమిటి?

# తిరస్కారం

క్రీ.శ.29 వసంతకాలంలో, ఆయన తిరస్కారానికి గురైయ్యాడని, కొద్దిరోజులలో చంపబడతాడనే విషయం స్పష్టమైంది. మెస్సీయా యేసును అంగీకరించే ఆలోచన జీవితంలో లేదు. వారి జీవితంలో ఆయన సాలినకు తనుకు తామ లోబరచుకునే అవకాశం మత నాయకులికుగాని, మొత్తం జాతికిగాని లేదు. గోడమీద చేతి వ్రాతను చూడని వారు శిష్యులు మాత్రమే. యేసు దావీదు సింహాసనాన్ని అధిష్టించగానే యెరూషలేములో ముఖ్యనాయకులమౌతామని మాత్రం శిష్యులు కలులుగన్నారు. అసలు సంగతి కేవలం యేసుకు మాత్రమే తెలుసు.

**నజరేయలో రెండవసారి తిరస్కారము :**మత్త 13:54-58; మార్కు 6:6-6) తన స్వంతపట్టణానికి తనను వెంబడించుటకు మరో అవకాశాన్నిచ్చుటకు యేసు రెండవసారి వచ్చాడు. మొదటి సారికొంత ఆశ్చరపడి ఉంటారు. ఇప్పుడు నిలకడగా ఆలోచించే సమయంఉంది. బహుశా ఇప్పుడు వారు తనను మెస్సీయాగా అంగీకరించవచ్చును. అయితే అలాంటిదేమి జరుగలేదు. సమాజమందిరంలో మళ్లీ మాట్లాడాడు, అయితే ఈ సారి ప్రజలు తక్షణమే తమ తిరస్కారాన్ని వ్యక్తం చేశారు. అది వారికి చివరి అవకాశం, ఆఖరు ఓటు మరోసారి యేసు వారి సమాజ మందిరాన్ని దర్శించాడు. ఒక నజరేతుకు కూడా బహుశా రాకపోవచ్చును.

**నిజంగానే క్రీ.శ. 28 వేసవి కాలం మంచికోసం కాదు చేడుకోసమే కీలకమైన సమయం. యేసు తానేమైవున్నానని చెప్పుకున్నాడో ఆ విషయమై ప్రతి ఒక్కరు ఏదో ఒక అభిప్రాయానికి రావలసి ఉంది. నీవు ఏ నిర్ణయం చేసుకున్నావు? నీవు ఎక్కడ వున్నావు?**

**12 మంది పంపబడ్డారు:** నజరేతును విడిచి వెళ్తూ యేసు 12 మంది శిష్యులను ఇద్దరు ఇద్దరిని పంపాడు (మత్త 9:35–10:15; మార్కు 6:7; లూకా 9:1–5). ఆయన వెళ్లిపోయాక చేయవలసిన పనిని అభ్యాసం చేయించబడమేగాక తన సందేశంలో ఎంతమందినైతే అంత మందిని చేరుకోవడం ప్రతి ఒక్కరు యేసు సందేశాన్ని ఏదో ఒక విధంగా విన్నారుగాని ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా విని నమ్మాలనే ఉద్దేశంతో పంపించాడు. నజరేతులో చేసింది కూడా ఇదే.

వారిని పంపించకముందు వారు ఏమి ఎదుర్కోబోతున్నారో వాటిని గురించి వివరించాడు. (మత్తయి 10:16–23). తిరస్కారాన్ని ఏ విధంగా స్వీకరించాలి అనే విషయం మీదే ఎక్కువ ఆయన వారికి తెలియజేశాడు. వాస్తవ పరిస్థితిని ఎదుర్కొనేటప్పుడు ఆశ్చరపడకుండు నిమిత్తం ముందుగానే హెచ్చరించెను. మన సందేశాన్ని ప్రజలు తిరస్కరించినప్పుడు కూడా మనం ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. అయినా అందిరికి స్పష్టమైన అవకాశాన్ని కల్పించేందుకు యేసు మనలను పంపిస్తూనే ఉంటాడు.

ఆ తరువాత యేసు శిష్యత్వాన్ని గురించి మాట్లాడాడు (మత్తయి 10:24–42) తిరస్కరించబడుటకే వారు పంపబడ్డారు అని తెలిసి వారు ఎలాంటి అనుభూతుని చెంది ఉంటారు? తన ప్రభువు ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోన్నాడో అలాంటి పరిస్థితినే శిష్యుడు ఎదుర్కోవలసి వచ్చినప్పుడు ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. తన ప్రభువుని సేవించుటకు శిష్యుడు తన కోరికలను, అభిలాషను వదులుకుంటాడు. శిష్యత్వం తేలికైన విషయం కాదు. అది ఎంతో ఖరీదుతో కూడినది, అది మనందరికి ఖరీదైనదే. అయితే యేసు తన శిష్యులకోసం సమస్తాన్ని ఇచ్చాడు. దేవుని సేవకు, ఆయన రాజ్యానికి అంకిత మిచ్చుటకంటే జీవితానికి పరమార్థ మేముంది?

**తత్ఫలితంగా** శిష్యులు దేవుని వాక్యాన్ని బలంతో వ్యాప్తిచేశారు. (మత్త 11:1; మార్కు 6:11–13; లూకా 9:6).

**బాప్తిస్మమిచ్చుయోహాను మరణించుట :** (మత్త 14:–12; మార్కు 6:14–29; లూకా 9:7–9) యోహాను మరణంలో యేసుకు ఏమి జరుగబోవునో స్పష్టమైంది. ఆయన సందేశం తిరస్కరించబడింది. ఆ నోరుమూయించుటకు చంపబడతాడు. తనకు ముందుగా మార్గం సిద్ధపరచుటకు పంపబడినవానికి జరినట్లే యేసు కూడా జరుగబోవుచున్నది. యేసుకు ఈ విషయం తెలుసు. అంతానికి ఆరంభమైందనేది

# యేసు 12 మంది శిష్యులు

| క్ర. సంఖ్య | పేరు | కుటుంబము | ఇళ్లు | పని |
|---|---|---|---|---|
| 1. | ఆంద్రెయ | యోనాస్ మరియు జోహన్నా కుమారుడు, పేతురు సహోదరుడు | బెత్సాయిదా కపెర్నహము | చేపలు పట్టుట బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులు |
| 2. | నతానియేలు (బర్తలోమయి) | తెలియదు | కానా | చేపలు పట్టుట బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులు |
| 3. | యాకోబు ఉరిమెడు వారు | జెబెదయి కుమారుడు | బెత్సాయిదా కపెర్నహము | చేపలు పట్టుట బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులు |
| 4 | అల్ఫయి కుమారుడగు యాకోబు | అల్ఫయి (క్లియోపాస్) | కపెర్నహము | చేపలు పట్టే పని |
| 5. | యోహాను | జెబెదయ కుమారుడు | బెత్సాయిదా కపెర్నహము | చేపలు పట్టుట బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులు |
| 6. | యూదా | అల్ఫయి కుమారుడు | కపెర్నహము | చేపలు పట్టే పని |
| 7. | ఇస్కరియోతు యూదా | తెలియదు | యూదయ ప్రాంతాం వాడు (శిష్యులలో ఇతడొక్కడే గలిలియా నుండి రాలేదు) | కోశాధికారి |
| 8. | మత్తయి (లేవీ) | అల్ఫయి కుమారుడు | కపెర్నహము | బాగా చదువుకున్న వాడు సుంకపు గుత్తాదారి |
| 9. | పేతురు (సీమోను) | ఆంద్రెయ సహోదరుడు | బెత్సాయిదా కపెర్నహము | చేపలు పట్టుట బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులు |
| 10. | ఫిలిప్పు | గ్రీకు పేరు, తెలియదు | బెత్సాయిదా | తెలియదు |
| 11. | జెలోతీయుడైన సీమోను | తెలియదు | గలిలియా | అజ్ఞాత విప్లవ కారుడు |
| 12. | తోమా | క్లయోపా కుమారుడు | కపెర్నహము | చేపలు పట్టే పని |

క్లియోపాకు మరోపేరు అల్ఫయి, బహుశా యోసేపు సహోదరుడు కావచ్చును. ఆయన భార్య మరియతో యేసు పరిచర్యంతటిలో ఆయనతో ఉన్నారు. వారికి మత్తయి, తోమా అనే కవలలు. యాకోబు, తద్దయి యూదా యేసు రక్త సంబంధులు.

## యేసు 12 మంది శిష్యులు

...లు సంక్షిప్త వివరణ

| పరిచర్య | మరణము |
|---|---|
| యెరూషలేములో (అ.కా. 5:18–19, 8:10, 11:1,18) అ తరువాత ఎఫెసు, రష్యా గ్రీకు, స్కైతియా | ఎక్స్ ఆకారపు సిలువపై వ్రేలాడదీసినా 2 రోజులు సువార్తను ప్రకటించి క్రీ.శ.30–11–69లో చనిపోయాడు |
| యెరూషలేములో (అ.కా. 5:18–19, 8:10, 11:1,18) ఫిలిప్పులో కలిసి చిన్నాసియో, అర్మేనియాలో పరిచర్య చేసెను | అస్తేయాజు అనే క్రూరుడైన రాజుచే శిరచ్ఛేదనం చేయబడి సముద్రంలో పడవేయబడెను |
| యెరూషలేములో (అ.కా. 5:18–19, 8:1, 11:1,18) | హేరోదు అంటిపాస్‌చే శిరచ్ఛేదనం క్రీ.శ. 44లో చేయబడెను (అ.కా. 12:1–2) |
| యెరూషలేములో (అ.కా. 5:18–19, 8:1, 11:1,18) పాలస్తీనా, ఐగుప్తు | ఐగుప్తులో సిలువ వేయబడెను |
| యెరూషలేములో (అ.కా. 5:18–19, 8:1, 11:1,18) సువార్తను, మూడు పత్రికలు, ప్రకటన గ్రంథాన్ని వ్రాసెను. పత్మాసు ద్వీపము, ఎఫెసీ సంఘంలో పనిచేశాడు | హతసాక్షిగా చేయాలనే ప్రయత్నం విఫలం వృద్ధాప్యంలో మరణించెను |
| యెరూషలేములో (అ.కా. 5:18–19, 8:1, 11:1,18) అష్షూరు, పర్ష్యా | పర్ష్యాలో కత్తులతో కొట్టి చంపారు |
| లేదు | ఆత్మహత్య |
| యెరూషలేములో (అ.కా. 5:18–19, 8:1, 11:1,18) ఇతియోపియా, పర్ష్యా మత్తయి సువార్తను వ్రాశాడు | ఐగుప్తులో గొడ్డలితో తలను పగుల గొట్టి చంపారు |
| యెరూషలేము (అ.కా. 2–11 అధ్యా, 15 అధ్యా 1,2, పేతురు పత్రికలు మార్కు పేతురు నుండి సేకరించి మార్కు సువార్తను వ్రాశాడు, భార్యతో కలిసి ఆసియా, బ్రిటన్, రోమ్‌లో సేవ చేశాడు | భార్య హతసాక్షి అయ్యాక, నీరో చక్రవర్తిచే రోమ్‌లో తలక్రిందులుగా సిలువ వేయబడెను. |
| యెరూషలేము (అ.కా. 5:18, 19; 8:1;11:1,18) ఫర్గియా, గలతీ, ఫ్రాన్స్, చిన్నాసియా | కొలస్సైకి దగ్గర, హీరోపొలీసులో స్తంభానికి ఉరి తీయబడెను. |
| యెరూషలేము (అ.కా. 5:18, 19; 8:1;11:1,18) అనేక ప్రాంతాలలో | సిలువ వేయబడెను |
| యెరూషలేము (అ.కా. 5:18, 19; 8:1;11:1,18) పర్థియా, పర్ష్యా, ఇండియా | దక్షిణ భారతదేశంలో బల్లెంతో పొడిచి చంపారు |

జెబుదయి భార్య సలోమీ, మరియ సహోదరి, వీరికి యాకోబు, యోహాను పిల్లలు, వారు యేసుకు సమీప బంధువులు.

స్పష్టమే. కొద్దిరోజుల్లోనే యేసుకూడా చంపబడతాడు. భూమి మీద ఇక ఒక సంవత్సరకాల జీవితమే యేసుకు మిగిలివుంది.

యేసు ఎందుకు తిరస్కరించబడ్డాడు? యూదులు ఆయనను మెస్సీయాగా, రాజుగా ఎందుకు అంగీకరించలేదు? వారి నుండి ఏమి ఆశించకుండానే వారిని పిలిచినట్లయితే వెంబడించిఉంటే వారేమో ఉచితమైన ఆహారం, స్వస్థతలు ఇవి ఇస్తుంటే ఎవరైనా సంతోషంగా వెంబడిస్తారు. అయితే ఆయన వారిని తమ పాపాలను తమ బలహీనతలను ఒప్పుకొనుమని, తన దగ్గరకు వచ్చి క్షమాపణను పునరుద్ధరణను పొందాలని ఆయన కోరాడు గనుక గర్వంతో నిండిన వ్యక్తి వీటిని అంగీకరించడు. ఆయన ఉచిత రక్షణ వరాన్ని అంగీకరించిన వారినుండి వారి ప్రాణాలను పణ్ణంగా పెట్టి అనుదినం సిలువనెత్తుకొని నడవాలని సవాలు విసిరాడు. స్వార్థంతో, అహంభావంతో నిండిన వ్యక్తికి అలాంటివి వెఱ్ఱితనంగా తోచుతాయి. వారి ప్రపంచ దృష్టికోణం, యేసు ప్రపంచదృష్టి కోణానికి భిన్నంగా ఉంది.

**జీవించేందుకు ఆరు మాసాలే మిగిలివుంది**

**పతనం క్రీ.శ.30లో,** ఇక ఆరుమాసాలే తనకు మిగిలివుందని యేసుకు తెలుసు. మొత్తం జాతితో పాలు, అధికశాతం జనం ఆయనను తిరస్కరించింది. గనుక తాను చంపబడబోవుచున్నదని ఆయనకు తెలిసింది. ఈ విషయాన్ని తన శిష్యులతో పలుమారులు ప్రస్తావించాడుగాని వారు పునరుత్థానం తరువాతగాని ఆ విషయాన్ని గ్రహించలేదు. క్రీ.శ.32 పతన కాలంలో యేసు క్రియలను చూచుటవలన నూతన విషయాలు తెలిశాయి. ఆయన ఏ విధంగా స్పందించాడు. ఆయన ఏమి చేయబోవుచున్నాడు. చూద్దాం.

**తన స్వంత సహోదరులే తిరస్కరించినప్పటికీ** (యోహాను 7:2-10), సమరయలోని ప్రజలు కూడా తృణీకరించినప్పటికీ (మత్త 8:19-22; లూకా 9:51-62), యేసు పర్ణశాలపండుగ నిమిత్తం యెరూషలేముకు వెళ్లెను (యోష 7:11-52) అక్కడ ఒక స్త్రీ వ్యభిచారములో పట్టుపడి ఉండగా ఆమెను కాపాడాడు (యోహా 7:55-8:11) చీకటిని విడిచి వెలుగులో నడువండి అని ప్రజలకు పిలుపు నిచ్చాడు (యెహా 8:12-20). అలా వెలుగులో నడిచినప్పుడు వారు సాతానును కాక దేవునిని వెంబడించే వారౌతారు యెష 8:21-59). ఆయన ఆధ్యాత్మిక చీకటిని తొలగిస్తాడని చూపించుటకు అనేక మంది అంధులకు చూపునిచ్చాడు. ఆయన

వైఖరీ సేవకునివలె తన అవసరాలను గురించి ఆలోచించకుండా ఇతరుల అవసరాలను గురించి శ్రద్ధచూపించేవాడు. ఇతరుల అవసరాలను గురించి శ్రద్ధ చూపించేవాడు. తన గొఱ్ఱెలకోసం ప్రాణాలు పెట్టి మంచి గొఱ్ఱెల కాపరిని నేను అని తనగురించి చెప్పుకున్నాడు (యోహా 10:1-21). తన జీవితంలో చివరి మాసంలో కూడా, ఇతరులను వారి అవసరాలకే ప్రాధాన్యత నిచ్చాడు. ఏమి జరిగినా జీవితంలో దేవుని ఉద్దేశం నెరవేర్చబడాలనే సంకల్పంతో తనకు తాను సమర్పించుకున్నాడు.

పర్ణశాల పండుగ అనంతరం, గలిలయలోని కపెర్నహూములో వున్న తన ఇంటికి వెళ్లకుండా, అక్కడ అనేకమంది తన అనుచరులు ఉన్నప్పటికీ, అక్కడికి వెళ్తే కొంత మద్దతుతో నెమ్మదిని పొందేవాడు గాని ఆయన **యూదయ**లోనే నిలిచిపోయెను. తన అంతం దగ్గర పడుతుంది గనుక తన మాటలు విని స్పందించేలా అందరికీ అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అక్కడ నిలిచిపోయెను. వారి హృదయాలు కఠినమైనవని అంతగా స్పందనరాదని తెలిసికూడా వారిని చేరుకొనుటకు చేయవలసినదంతా యేసు చేసెను. ఆయన శిష్యులలో ఒక్కడు మాత్రమే యూదయ ప్రాంతానికి చెందినవాడు, అతడే ఇస్కరియోతు యూదా ఎక్కువ ప్రాంతాలను, ఎక్కువ మంది ప్రజలను చేరుకొనుటకు, శిష్యుల శిక్షణను కొనసాగించుటకు ఇద్దరేసి చొప్పున 70 మంది, వారు అన్ని చోట్ల అంగీకరించబడరు అని హెచ్చరించి పంపెను (లూకా 10:1-24).

వారికి విలువలను గురించి బోధించుటకు మంచి సమరయుడు అనే ఉపమానాన్ని బోధించెను (లూకా 10:25-37). తరువాత కొంత సమయాన్ని మరియ, మార్తా, లాజరులలో గడిపెను (లూకా 10:25-37) వారికి సేవాతత్వాన్ని గురించి బోధించెను. ఇతరులకు ఏ విధంగా సేవచేయాలి అన్నదే అతను అంశము (లూకా 11:1-13). మూగవానిని స్వస్థపరిచిన తరువాత (లూకా 11:14-28) తాను దేవుడనని నిరూపించుకొమ్మని ప్రజలు కోరారు. (లూకా 11:29-36). వారికున్న ఒకే ఒక ఋజువు పునరుత్థానం (యోనా సూచిక)

**యేసు వేషధారణను ఖండించెను** (లూకా 12:1-12)లోభిత్వాన్ని గురించి హెచ్చరించెను (లూకా12:13-34), జాగురూకులై, జాగ్రత్తగా కనిపెట్టి ఉండుడని ప్రోత్సాహించెను (లూకా 12:35-41) నమ్మకంగా ఉండమని చెప్పెను (లూకా 12:42-48). వారినుండి ఆయన ఏమి ఆశిస్తున్నాడో చెప్పెను లూకా 12:49-53)

యుగాంతపు వుత్తరాలను కనిపెట్టమని తెలియజేసెను (లూకా 12:5-4-59) పశ్చాత్తాపపడి మారుమనస్సు పొంది తనయందు విశ్వాసముంచుమని పిలుపునిచ్చెను (లూకా 13:1-9). కొంత మందిని స్వస్థ పరచెను, కుంటి తనంతో బాధపడుచున్న స్త్రీని స్వస్థపరచెనా (లూకా 13:10-17) అయితే జనసమూహాల మధ్య అనేకులను స్వస్థపరచే అద్భుతాలను ఏమి ఇప్పుడు చేయుట లేదు. రాజ్యమును గురించి బోధించాడు. రాజ్యము నెమ్మదిగా ఆరంభమై క్రమంగా ఎదుగుతుందని తెలియజేశాడు (లూకా 13:18-26). ఖచ్చితంగా రాజ్యం నెమ్మదిగాను ఆరంభమైంది.

అప్పుడు, ప్రతిష్ఠిత పండుగ సమయంలో యేసు మరలా యెరూషలేముకు వెళ్లెను. (యోహాను 10:22-39). ఆయన మరణం ఇప్పుడు కేవలం కొద్దిరోజులే మిగిలివుంది. అవసరంలో వున్న వారిని కలుసుకొంటూ చివరి మాసాలు గడిపెను.

చూడండీ, తన్నుతాను త్యాగం చేసుకునే ప్రక్రియ కేవలం సిలువతో, ఆరంభముకాలేదు. అదెప్పుడో ఆరంభమైంది, లోకం సృష్టించక ముందునుండే ప్రారంభమైంది త్రిత్వములోని రెండవవ్యక్తి భూమిమీదికి మానవునిగా మన పాపాల నిమిత్తం చనిపోవుటకు వచ్చినప్పుడే ఆరంభమైంది (ప్రకటన 13:8). ఆయన భూమి మీద ఉన్నంత కాలం, ఆత్మత్యాగం, బల్యర్పాణ, తన శత్రువుల నిమిత్తం, స్నేహితుల నిమిత్తం కూడా (యెహాను 13). ఆయన కాలం ముగియనున్నదని తెలిసికూడా ఆయన తన జీవితగమ్యాన్ని మార్చుకోలేదు. ఆయన దృష్టిని మరింత తీవ్రతరం చేశాడు. మన విషయంలో కూడా మనం అలాగే ఉండాలి. ఆయన మన పాదాలను కడిగినట్లే ఉంది (యోహాను 13:14). మనం కూడా ఇతరుల కోసం త్యాగపూరిత జీవితాన్ని జీవించాలి. మనకంటే వారి అవసరాలకు ప్రాధాన్యత నిస్తూ ఉండాలి. మన ప్రభువులా మనం జీవించాలి. ఇతరుల సేవకై మన జీవితాలను బల్యర్పణ అర్పించాలి. అంత మాత్రాన మన అవసరతలను గూర్చి పట్టించుకోవద్దని కాదు లేదా ప్రజలకు మనలను తమకు ఇష్టం వచ్చి నట్లుగా వాడుకోవచ్చునని కాదు. మన పావురము వలె నిర్దోషముగాను, పాములవలె వివేకంగా ఉండాలి (మత్త 10:10) అది అంత తేలికకాదు, మరోమాటలో అసాధ్యముగాని ఆయన సహాయంతో అది సాధ్యమే. స్వార్థంతో జీవించడం శూన్యము, సమస్తాన్ని పోగొట్టుకునేది. జీవితంలో ఉద్దేశం, అర్థం కాలాలంటే దేవుని కోసం, మనుష్యుల కోసము జీవించాలి. ఇప్పటికీ నిత్యత్వం కోసము (మత్త 10:39). ఎంపిక నీదే. వివేకంతో ఎంపిక చేసుకొనుము!

## యేసు యొక్క ఆఖరు వారాలు

ముగింపు ఎట్లాగైనా వచ్చేస్తుంది. యేసుతిరస్కరించబడెను. చనిపోయాడు. దీనిని ఒక మార్చలేము ఎందుకంటే దేవుడు మానవుని స్వేచ్ఛకు భంగం కలిగించాడు. అయితే, మిగత సంగతులు జరగాల్సిఉంది. ఆఖరు సంఘటనల పరంపర మొదలు కావాల్సివుంది. సరైన సమయం కోసము ఎదురుచూపులు మాత్రమే మిగిలాయి. పస్కాపండుగ రోజున గొఱ్ఱెపిల్ల చనిపోవలసిందే, ఇక మూడు మాసాలేమిగిలాయి. ఎదురుచూచుట ఎప్పటికీ కఠినతరమే. ఒకని మనస్సు విపరీత పద్ధతిలో ఎదురుచూసే సమయంలో పనిచేస్తాది. అలాంటి సమయంలో దృష్టిని కేంద్రీకరించడం చాలా కఠినం అయితే క్రీ.శ.30, వసంతకాలంలో యేసు దృష్టిని కేంద్రీకరించాడు.
గలిలయా సంపూర్ణంగా సౌవార్తీకరించబడింది. ప్రతి ఒక్కరికి యేసును గురించి తెలిసిపోయింది వివరాలు తెలుసుకొనుటకు అందరికి అవకాశం ఉంది. ప్రతి ఒక్కరు ఒక అభిప్రాయానికి వచ్చేశారు, హృదయాలు నిలిచిపోయాయి. వారి తీర్పు : యేసు మంచి వ్యక్తి, ఉచితంగా భోజనం పెట్టడం గొప్ప విషయం, ఆయన రోమాసామ్రాజ్యాన్ని ఓడించి, తమకు స్వేచ్ఛను కలిగిస్తే మరీ గొప్ప విషయం అయితే సమస్తాన్ని ఉపేక్షించుకొని ఆయనను దేవునిగా రక్షకునిగా అంగీకరించి వెంబడించడం అబ్బే అంతా బాగా లేదు! ఈ విషయం తెలుసుకుని యేసు పెరియాకు వెళ్లాడు (యోహాను 10:40-42). యొర్దానుకు తూర్పున వున్న ప్రాంతం పెరియా. అక్కడ ఆయనకు భద్రత ఉండుటేగాక, సువార్త వినని వారికి సువార్తను అందించే అవకాశం ఉంది (తనను పట్టిచంపే సమయం ఇంకా రాలేదని ఆయనకు తెలుసుగనుక). గలిలయ, యూదయలో చేసిన బోధనే. అద్భుతాలనే పెరియాలో కూడా చేశాడు. లూకా మాత్రమే పెరియాలో యేసుచేసిన పరిచర్యను గురించి వ్రాశాడు. ఆయన అక్కడ రక్షణనను గురించి మాట్లాడాలి(13:22-30); హేరోదును గురించి వారిని హెచ్చరించాడు (13:31-35). పరిసయ్యుని ఇంటిలో అద్భుతం చేశాడు (14:1-6). పెండ్లివిందుకు గూర్చిన ఉపమానము (14:7-14) విందును గూర్చిన ఉపమానము (14:15-24)! శిష్యత్వం ముకున్న ప్రాముఖ్యతను వివరించిన తరువాత (14:25-35), తప్పిపోయిన నాణెము, గొఱ్ఱె, కుమారుని గురించి ఉపమానాలను (15:1-32); అన్యాయస్థుడైన గృహనిర్వాహకుని గురించిన ఉపమానాలను చెప్పెను (16:1-13) యేసును సంపూర్ణంగా వెంబడించుటలోని ప్రాముఖ్యతను వివరించుటకు,

అలా చేయని వారు తీర్పుకోసం సిద్ధపడాలనే హెచ్చరికలో వాటిని వారికి బోధించెను. ఆశించవద్దని హెచ్చరించాడు (16:14-17). విడాకుల సమస్యకు గురించిన ప్రశ్నలకు జవాబులనిచ్చాడు (16:18). లాజరు, ధనవంతుని గురించిన బోధ అతి శ్రేష్ఠమైనది (16:19-31) ఆస్తిపాస్తుల మీదనమ్మకం పెట్టుకోవద్దని బోధించాడు. క్షమాపణను గురించిన బోధతో ఆయన (17:1-6) దాసునిగా ఉండుటలోని ప్రాధాన్యతను గురించి వివరించాడు (17:7-10).

ఆ తరువాత చాలా ప్రాముఖ్యమైన సంఘటన. యేసును యూదులు తిరస్కరిస్తారా, అంగీకరిస్తారా అనే నిర్ణయాన్ని చేసుకునేలా ఒక సంకటస్థితి అది. ఇలాంటి పరిస్థితులు యేసు పరిచర్య కాలంలో యూదులకు అనేకం కల్పించాడు. బాప్తిస్మం తీసుకోగానే దేవాలయానికి వచ్చి రూకలు మార్చేవారని ఆయన వెళ్లగొట్టాడు. అప్పుడు మొదటిసారి ఈ పరిస్థితిని కల్పించాడు. మతనాయకుల డబ్బుసంచీల మీద దెబ్బ అది. యేసును గురించి వారు ఏదో ఒక అభిప్రాయానికి వచ్చే పరిస్థితిని కల్పించారు. ఇప్పుడు కూడా ఆయన అదే చేయబోవుచున్నాడు. వారి కండ్ల ఎదుటనే చనిపోయిన లాజరును లేపబోవుచున్నాడు. కొద్ది నాలకే గాడిదమీద యెరూషలేములోకి మెస్సీయా, రాజుగా జమ ప్రవేశం చేయబోవుచున్నాడు. ఈ సంఘటనలను నిర్లక్ష్యంగా చేయలేము.

**లాజరును లేపుట (**యోహాను 11:1-44). ఇది ఎంతో సహజాతీతమైన అద్భుతము ఎవరూ కూడా తృణీకరింపజాలరు, కొట్టి పారేయలేరు. యెరూషలేము పట్టణానికి సమీపంగా ఉన్న ప్రాంతం అది, లాజరును అనేకులు ఎరుగుదురు. లాజరును జరిగిన విషయాన్ని విచారించేందుకు మతనాయకులు వచ్చారు. దానిని కొట్టి పారేయటానికి అవకాశం లేదు. యేసు, లాజరు ఇద్దరు చనిపోతేనే ఈ వింతైన ఉద్యమానికి చరమగీతం పాడవచ్చు ననుకున్నారు. వారు అసూయచెందారు. అనేకులు యేసును మెస్సీయాగా, రక్షకునిగా అంగీకరించకపోయినప్పటికీ, మతనాయకులతో సంఘర్షణ పడే సమయంలో అనేకులు యేసుకు మద్దతు తెలిపారు. తన మరణానికి దారితీసే విధులుగా పరిస్థితులు ఉన్నందున యేసు ఎఫ్రాయిముకు వెళ్లిపోయెను (యోహాను 11:45-54). ఇంకా పాపం నిమిత్తం చనిపోయే సమయంరాలేదు గనుక.

యేసు తన చివరిప్రయాణాన్ని గలిలయ, సమరయగుండా చేసి మార్గ మధ్యలో **10 మంది కుష్ఠురోగులను బాగుచేశాడు** (లూకా 17:11-19). రాబోయే

రాజ్యాన్ని గురించి బోధించాడు (లూకా 19:20–37); ప్రార్థనలో నిలకడగా ఉండాల్సిన ప్రాధాన్యతలను గురించి (లూకా 18:1–8), సరైన వైఖరీని గురించి (లూకా 18:9–14) వారికి బోధించాడు. యేసు తన గృహం ఉండే ప్రాంతాన్ని చివరిపారిగా దర్శించాడు; యెరూషలేముకు ప్రయాణమైయ్యాడు. గలిలయనుండి దక్షిణంవైపు ప్రయాణం చేశాడు. తనకు ఏమి జరుగబోవుచున్నదో ఆయనకు తెలుసు. యేసు మరలా పెరియా గుండా ప్రయాణం చేశాడు. అక్కడ తాను ఇంతకు ముందు మొదలుపెట్టిన పనిని పూర్తిచేస్తూ అక్కడ విడాకులను గురించి (19:1–12); రాజ్యంలో ప్రవేశించుటకు చిన్నపిల్లల ఎలాగు మారాలి (మత్త 19:13–15). ఒక ధనవంతుడైన యౌవ్వనస్తుడు యేసు యొద్దకు వచ్చి, నిత్య జీవమునకు అర్హుడనగుటకు ఏమి చేయాలి అని యేసును అడిగాడు అతడు ధనవంతుడు గనుక ముందుగా ధనము పట్ల ఆ యువకుని వైఖరీ మార్చాల్సి వుందని ఎవరికి తన ఆస్తిని అమ్మి బీదలకిచ్చి, తనను వెంబడించమని చెప్పెను (మత్త 19:16–22). సమయం తక్కువగా ఉన్నందున నిత్యజీవితాన్ని గురించి బోధిస్తు (మత్త 19:23–30). ఉపమానాలను వాడాడు (మత్త 20:20–28). అయితే ప్రజలు అంత సీరియస్‌గా తీసుకోలేమని అహంభవం, గర్వం వారిని ఆలోచింపనీయ లేదు. అందుకే యేసు యాకోబు, యెహానాలను గద్దించాడు (మత్తయి 20:20–28 పెరియాను వదలి, బాప్తిస్మము, బోధనల తరువాత నాలుగవసారి **పస్కా పండుగను** ఆచరించుటకు యెరూషలేముకు ప్రయాణమై య్యాడు. ఎరికో గుండా వెళ్తూ గ్రుడ్డివారిని బాగుచేసెను అందులో ఒకడు బర్తిలోమయి, ఆయన అనుచరులలో ఒకడు (లూకా 18:35–43). జక్కయ్య ఎరికో నివాసి, యేసు ప్రేమ, క్షమాపణకు స్పందించి ఆయనను వెంబడించాడు (లూకా 19:1–10) రాజ్యము ఆలస్యమౌతుందని శిష్యులను హెచ్చరించాడు (19:11–29) గాని అయితే వారు కోరినదే వినుటకు ప్రజలు ఇష్టపడ్డారు. యేసు ఇశ్రాయేలు దేశాన్ని ఏలుటకు వచ్చాడనే మాటను వినుటకే ఇష్టపడ్డారుగాని ఆయన చనిపోవుటకు వచ్చాడనేది వారికి నచ్చలేదు. ఆ విధంగా ఆయన తన జీవితంలో ఆఖరు సంఘటన కొరకు యెరూషలేముకు చేరుకున్నాడు.

భూమిమీద ఆయన చివరి వారం కొరకు యేసు బేతనియాకు పయనమైయ్యాడు. ఆయన మనస్సులో ఎలాంటి భావనలు చెలరేగి ఉండవచ్చును? కొద్దికాలానికి ఎదురుచూచే పరిస్థితి ఉండదా, వేదన ఆరంభమౌతుంది. తిరస్కారం,

్రశమ, బోధ, యేసు భూమి మీద తనకు అప్పగించిన పనిని నమ్మకంగా నెరవేర్చాడు. ఆయన చివరి రోజుల్లో కూడా. ఇప్పటికీ ్రపజలపట్ల సహనం, ్రపేమ, వైఖరీలో మార్పులేదు. కంగారుపడలేదు, భయపడలేదు. తన నమ్మకత్వాన్ని చివరిదాకా నిలబెట్టుకున్నాడు. ఆయన సహాయంతో, మనం కూడా మంచి వైఖరిని, కలిగి ఉండాలి. మనం ఎలాంటి సమస్యను ఎదుర్కొన్నప్పటికీ నమ్మకంగా ఉండాలి.

# 22 ఈ- సిలువ మరణం

## వసంతం 30

**(మత్త 21:1-27-66; మార్కు 11:1-15, 47 లూకా19:28-23; 56, యోహా 12:12-19:42)**

రాబోయే తన మరణం, పునరుత్థానం గురించి యేసు బోధించినప్పటికీ, పాతనిబంధనలో అనేక ప్రవచనాలు ఆ విషయమై చెప్పినప్పటికీ, తన శిష్యులు సిద్ధపడలేదు. మత నాయకులు మరియు అనేకుల తిరస్కారం యేసు సిలువ వేయబడుటకు దారితీసింది.అసూయపడిన నాయకులు ఆయన నోరు మూయించేది ఇదొక్కటే మార్గమనిపించింది. అయితే దేవుడు ఇలాంటి దుర్ఘటననే వాడుకునే లోకంలో జరిగిన శ్రేష్ఠమైన దానిని ఉనికిలోకి తెచ్చాడు. ఆయనే మన ప్రతిపాపానికి పరిహారం చెల్లించే మార్గంగా దాని వాడుకున్నారు. మన నిత్య నరకాన్ని, పాపపర్యావసానాలను ఆయన మీద మోపాడు. పరిపూర్ణ మానవునిగా ఆయన మనకు ప్రత్యామ్నాయం, దేవునిగా నిత్య నరకవు యాతనను అనుభవించాడు. చాలా స్వల్ప కాలమైనప్పటికీ ఊహించలేని శ్రమను అనుభవించాడు. ఆయన అలా ఎందుకు చేయాల్సి వచ్చింది?ఒకే ఒక కారణం - మనపట్ల ఆయనకున్న ప్రేమ!

### భూమి మీద యేసు చివరివారం

ఫూట్‌బాల్ ఆట చివరి ఘట్టంలో ప్రతికదలిక అతి ప్రాముఖ్యమైనది ఏ మాత్రం పొరపడిన ప్రత్యర్థి లాభపడిపోతాడు. అలాగే భూమిమీద ఆయన ఆఖరు దినాలు కూడా. సమయం ఆసన్నమౌతూ ఉంది. ఈవిషయం యేసుకు తప్ప ఇతరులకు తెలియదు (లాజరు గృహంలో యేసును అభిషేకించిన మరియకు బహుశా, తెలిసి ఉంటుంది) ప్రతిమాట కూడా ప్రాముఖ్యమైనదే అని యేసుకు తెలుసు. ఏ మాత్రం పొరపాటుకు తావివ్వకూడదు. లోకం సృష్టించబడకముందే సంకల్పించినది జరుగబోవుచున్నది. దేవుడు సృష్టించిన ఆట ప్రణాళిక ఇప్పుడు నెరవేర్చబడబోయే కీలకదశ ఇది. అందుకే యేసు జీవితంలో ఆఖరు రోజు ఒక ప్రత్యేక అర్థాన్ని సంచరించుకుంది. ఆయన ఇంతకు ముందు చేసిన వాటికన్నా ఆఖరు రోజుల్లో జరిగించిన వాటిని జాగ్రత్తగా గమనించాల్సి ఉంది.

క్రీ.శ.30, మార్చ్ 27, శుక్రవారం, యేసు బేతనియా రాకతో ఆరంభమైంది (యెహా 12:1; లూకా 19:28) ఇతరులకు అది మరో పస్కాపండుగ ప్రయాణం యెరూషలేముకు యేసుకు బాప్తిస్మం పొందినప్పటి నుండి నాలుగవది, ఈ సంఘటన

ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. యేసు ప్రభావం ప్రబలకుండా ఉండాలంటే ఆయనను చూపేవాడు ఒక్కటే మార్గమని మతనాయకులు ఒక నిర్ణయానికి వచ్చారు (యోహా 11:55 -54). యెరూషలేము ప్రక్కన వున్న గ్రామంలో లాజరును తిరిగి లేపిన సంఘటన మతనాయకులకు నిద్రపట్టనియ్యడం లేదు. మరియ, మార్త, లాజరులతో పాటు యేసు, అతని శిష్యులు బేతనియాలోని సమాజ మందిరానికి వెళ్లఉంటారు. ఇది యేసుకు చివరి అవకాశం ఎందుకంటే వచ్చే శుక్రవారానికి ఆయన సమాధిలో ఉంటాడు.

**శనివారం, మార్చ్ 28, క్రీ.శ.38 సబ్బాతురోజు,** ఆ రోజు ప్రయాణం చేయరు. జరుగబోయే దానిని ముందుగానే పసిగట్టి మరియు తన ప్రేమను చూపిస్తూ విలువైన అత్తరుతో అభిషేకించింది (మత్త 26:6-13; మార్కు 14:3-9; యెష 12:2-8). ఇక సెలవు అని ఆమె ఆ విధంగా చెప్పింది. లోభియైన యూదా ఇంత ఖరీదైన అత్తరును ఎందుకు వృధా చేస్తున్నావు? దీనిని అమ్మి బీదలకు దానం చేయవచ్చును గదా అని ఫిర్యాదు చేసినప్పుడు యేసు అతని గద్దించెను. యూదా జీవితంలో ఇది కీలక ఘట్టం, యేసును అప్పగించేందుకు మనసులో పన్నాగం పన్నుటకు ఆరంభించెను. మరుసటి రోజు ఆదివారం, మార్చ్ 29, క్రీ.శ.30, మతనాయకులు లాజరును కూడా చంపాలనుకున్నారు (యోహాను 12:9-11). అతని సాక్ష్యం యేసును అంగీకరించేలా అనేకులను ప్రభావితం చేసింది. ఆ తరువాత ఆఖరు ముఖ్య కీలక దశవచ్చింది ప్రజలు తనను అంగీకరిస్తున్నారా లేదా తిరస్కరిస్తున్నారా అని తీర్మానం చేసుకునే ఘడియ వచ్చేసింది. అది క్రీ.శ.30, మార్చ్ 30, సోమవారం నాడు వచ్చేసింది. ఎన్నడు ఎవ్వరు సవారిచేయని గాడిదమీద ఎక్కి ఓలీల పర్వతం నుండి తూర్పుగేటు ద్వారా మెస్సీయా రాజుగా జయప్రవేశం చేస్తూ, హోసన్నా అని జయధ్వనులు చేస్తూ, మట్టిలను ఊపుతో స్వాగతం పలికిన ప్రజలకు తాను మెస్సీయా అని తెలియజేశాడు (మత్త 21:1-9; మార్కు 11:1-10; లూకా 19:29-44; యోహాను 12:12-19) ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారు. ఆయన అనుచరులు స్తుతిగానాలు చేశారు. మద్దతు తెలిపారు. మత నాయకులు ఆపడానికి ప్రయత్నించారు. అంత వరకు తానెవరో ఎవరికి చెప్పవద్దని, ఆజ్ఞాపించాడు, ఇప్పుడు తానే తనతో కవాత్తులో చేరడం లేదా దూరమవ్వడమే చేయాల్సి ఉంది. అల్ప సంఖ్యాకులు మాత్రమే సానుకూలంగా స్పందించారు. అలాగు

అనేకులు తనను తిరస్కరించడం యూదుల విషయంలోను, తన విషయంలోను వేదన చెంది గట్టిగా ఏడ్వడం మొదలుపెట్టెను. తాను యెరూషలేము పట్టణాన్ని సమీపిస్తూప్రజలు చెల్లా చెదరైయ్యారు, పట్టణస్తులు ఆశ్చర్యంతోను, సందేహంతోను స్పందించారు. (మత్త 21:10-11; మార్కు 11:11). ఓ... కొద్దిమంది మాత్రమే స్పందించారు- దేవాలయంలో బాలుర వంత పాడినట్లు. (మత్తయి 21:14-16)గాని మెస్సీయగా యేసును నాయకులు, అధికశాతం ప్రజలు తిరస్కరించారు. చివరికి, ఆయనను అంగీకరించుటకు మరొక స్పష్టమైన అవకాశాన్ని యేసును వారికిచ్చెను. ఆయన ఏమని చెప్పుకున్నాడో మేము ఎరుగము అని ఏ ఒక్కరూ చెప్పలేరు. మాకు తెలియదని ఎవ్వరూ కూడా చెప్పలేరు. ఆ రోజు కూడా రాత్రి బేతనియాలోనే గడిపాడు (మార్కు 11:11; మత్త 21:17).

ఆయన మరణానికి ఇక మూడు దినాలే మిగిలివున్నాయి. కాబట్టి ఒక్క నిమిషం కూడా వృథా చేసుకోకుండా సద్వినియోగపరచుకున్నాడు. క్రీ.శ.30, మార్చ్ 31 మంగళవారము, పట్టణానికి వెళ్తూ ఓలీవ కొండ దిగువున అంజూరపు చెట్టును శపించెను (మత్త 21:18-19; మార్కు 11:12-14). చూడడానికి అంజూరపు చెట్టు పచ్చని ఆకులతో గుబురుగా కనిపించినప్పటికీ దగ్గరకు వెళ్లి చూస్తే ఒక్కడు కూడా కనబడలేదు. చెట్టు వున్నదే ఫలాలిచ్చుటకు, ఫలం లేకుండా ఉన్నట్లు భ్రమపరిస్తే అది వేషధారణ అంజూరపు చెట్టు ఇశ్రాయేలు దేశానికి సాదృశ్యంగా ఉంది. ఆయన దేవాలయానికి వెళ్లి అక్కడ రూకలు మార్చు వారిని తరిమివేసెను. (మత్త 21:12-13; మార్కు 11:15-18). ఆయన పరిచర్య ఆరంభంలో ఇదే విధంగా చేశాడు, ముగింపులో కూడా అదే విధంగా చేశాడు. వినేవారు విన్నతంగా ఆ రోజు విస్తృతంగా బోధించెను.(యోహా 12:20-36) తరువాత, రాత్రి ఓలీవకొండ మీద బసచేసెను (మార్కు 11:19) అపాయాన్ని మరియ, మార్త లాజరులనుండి దూరంగా పారద్రోలడమే కాకుండా ఆలోచించుటకు ఆయనకు ఏకాంత సమయము దొరికింది. క్రీ.శ.30, ఏప్రిల్ 1, బుధవారం యేసు శిష్యులు అంజూరపు చెట్టు వున్న మార్గంగుండా ప్రయాణిస్తూ శపించబడిన చెట్టు వాడిపోయి, ఎండిపోయి ఉండుట చూచిరి.(మత్త 21:21-22; మార్కు 11:20-25). దేవాలయ ప్రాంగణంలోకి ప్రవేశించుకునే ఉదయాన్నే మతనాయకులతో సంభాషణ మొదలైంది. మత్త 21:23-23:39; మార్కు 1:27-12:40; లూకా 20:1-47).

బహిరంగంగా యేసును కించపరచాలని మత నాయకులు, చూచారు గాని అయితే వారి వాదనలను, వివాదాలను కొట్టిపారేశాడు. వారి నోళ్లు మూయించెను. వారి స్వార్థపూరిత తత్వాన్ని, వేషధారణను బయటపెట్టెను. ఆ విషయం ఆఖరుకు అయిపోయిన తరువాత యేసు వారి కఠిన హృదయాన్ని బట్టి దు:ఖించెను. అక్కడి నుండి ఏకాంత స్థలానికి వెళ్లిపోయెలా అక్కడ ఆయనను ప్రోత్సహించి, ఉత్తేజపరచిన ఒక సంఘటన జరిగింది. ప్రేమతోను, భక్తితోను ఒక బీద విధవరాలు తనకున్నదంతయు ఇచ్చివేసింది. (మార్కు 12:41-44; లూకా 21:1-4). ఆయనను నిజం ప్రేమించి, ఆయనకే ప్రథమస్థానం ఇచ్చినవారు కొందరు గలరు.

వారు దేవాలయ ప్రాంగణాన్ని విడిచివెళ్లగా, దాని శాసనం గురించి ముందుగా చెప్పి, ఎప్పుడు జరుగునో అనే శిష్యుల ప్రశ్నకు యేసు జవాబిస్తూ బోధించెను. (యెహా 21:37-28). ఇక్కడ మరోసారి ఆయన సిలువవేయబడ బోవుచున్నాను అని చెప్పెను. (యోహాను 22:1) ఈలోగా మతనాయకులు యేసును అరెస్టు చేయాలని ప్రణాళిక వేశారు. (మత్త 26:3-5 మార్కు 14:1-2; లూకా 22:20). ఆయనను అప్పగించేందుకు యూదా ముందుకు వచ్చెను (మత్త 26:14-16; మార్కు 14:10-16; లూకా 22:3-6). మరుసటి రోజు **క్రీ.శ. 33, ఏప్రిల్ 2 గురువారం** సమయం సమాప్తం కావస్తుంది.

**యేసు చివరి దినము :**

చరిత్ర అంతా సూచించే ఘట్టంరానే వచ్చింది. భవిష్యత్, గతం, వర్తమాన కాలాలకు ఇది కేంద్రబిందువు. సమస్త జనులకు, ఎన్నింటికి, మార్చివేసిన ఘటన ఇది. ఈ ఘటనకంటె ప్రాముఖ్యమైనది గతంలో ఎన్నడు జరుగలేదు. ఇక జరుగబోదు, ఆ ఘటనే ఇది.

**క్రీ.శ.30, ఏప్రిల్ 2, గురువారం,** దుప్పటివలె పట్టణాన్ని అపనమ్మకం కప్పివేసింది (యోహాను 12:37-43). యేసు తన ఆఖరు ప్రసంగాన్ని చేయుటకు దేవాలయంలోకి వెళ్లెను. (యోహా 12:44-50). ఈలోగా పస్కాను సిద్ధపరచుటకు యేసు తన శిష్యులలో కొందరిని పంపివేసెను. గలిలయా నుండి వచ్చినవారితో ఆచరించుటకు (మత్త 26:17-19; మార్కు 14:12-16; లూకా 22:7-13). మరుసటి రోజు అధికసంఖ్యాకులు ఆచరించబోతున్నారు. పస్కా కోసం జ్యేష్ఠ కుమారుడైన యేసు ఆరోజంత ఉపవాసదీక్షలో ఉన్నాడు. సూర్యాస్తమయం తరువాత, శిష్యులందరు

కూడా మేడగదిలో కూడారు. బహుశా జాన్ మార్కు ఇంటిలో, తాను సిలువను ఎదుర్కొనుటకు వెళ్లుచుండగా వారి మద్దతు కోరుతూ యేసు గదిలోకి ప్రవేశించెను. అయితే ఆయన అనుకున్నట్లుగా కాక స్వార్థంతో కూడిన వాదాలు, వివాదాలు అక్కడ కనిపించాయి. ఎవ్వరు ఇంకొకరికి సేవచేద్దామను కోవడం లేదా, స్వార్థ్యంతో ఎవరికి వారే ఆలోచించసాగారు. యేసు వారి పాదాలతోపాటు వారి హృదయాలను కూడా కడగాల్సి వచ్చింది. రాబోయే విషయాన్ని వారికి తెలియజేస్తూ హెచ్చరించెను. మత్త 26:20-35; మార్కు 14:0-31; లూకా 22:14-38; యోహాను 13:1-38). ఎవ్వరూ కూడా, పేతురు సహితం, ఆయన హెచ్చరికను తీవ్రంగా తీసుకోలేదు. ఆయన హెచ్చరికను పట్టించుకోక పోవడమే కాక. ఆయన వారిని విడిచిపెట్టి వెళు న్నందుకు భయాందోళనకు గురైయ్యారు. వారిని నుండి ఆదరణ పొందాలనుకున్నా యేసు వారినే ఆదరించే అవసరత ఏర్పడింది (యోహాను 14:1-31). యూదాకు ఆయన ఆఖు హెచ్చరిక చేశాడు. ఆయన ప్రేమను యూదా పట్ల వ్యక్తం చేశాడు (రొట్టెను అందిస్తూ) తాను అనుకున్నదానిని నుండి మరచే అవకాశాన్ని యేసు యూదాకు ఇచ్చాడు గాని యూదా ఆ అవకాశాన్ని త్రోసి పుచ్చి అక్కడి నుండి వెళ్లిపోయెను. ఈ ప్రాముఖ్యమైన సాయంకాలాన, యేసు పస్కా గొఱ్ఱెపిల్ల శరీరాన్ని, రక్తాన్ని తనకుపోల్చి చెప్పెను. ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నాశరీరము; నన్ను జ్ఞాపకం చేసుకొనుటకు దీనిని చేయుడి, ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము (మత్తయి 26:26-30; మార్కు 14:22-26; లూకా 22:-17-20; 1 కొరింథి 11:23-32) ఆ రాత్రి భోజనం తరువాత ఒక కీర్తనపాడిరి (మత్త 26:30; మార్కు 14:26; లూకా 22:39). వారు చీకటిలో యెరూషలేము వీధుల గుండా నడుస్తుండగా, వారికి యేసు వీడ్కోలు సందేశాన్ని వినిపించెను. ఫలించి, అభివృద్ధి చెందుటకు ద్రాక్షావల్లిలో అంటుగట్టుబడిన తీగెలవలె ఉండమన్నాడు (యోహా 14:31-16:33) ఆయన తన కొరకు, వారి కొరకు ప్రార్థన చేశాడు. నేడు మన కొరకు ప్రార్థన చేస్తున్నాడు (యోహా 17:1-20).

అలసిపోయినప్పటికీ ప్రార్థించుటకు గెత్తెమనెతోటలోకి వెళ్లిరి. బహుశా అది క్రీ.శ.30, ఏప్రిల్ 3వ తేదీ ప్రాత:కాలం కావొచ్చును. ఇక్కడ తన శిష్యుల మద్దతును ఆశించెను. అయినా వారు నిద్రపోయారు (మత్త 26:36-46; మార్కు 14:32-42, లూకా 22:40-46; యోహాను 18:1).

యూదా తనను వెదుక్కుంటూ వచ్చే స్థలానికి యేసు వెళ్లి ప్రార్థించడం మొదలుపెట్టెను. తన శక్తిని ఉపయోగించి యూదా తన వెంట తీసుకుని వస్తున్న మతనాయకులు ఏర్పాటు చేసిపంపించిన బంట్రోతుల నుండి తప్పించుకొని పోవచ్చును. లేదా వారిని ఎదిరించవచ్చును గాని అది పద్ధతికాదని, బోధన ఎదుర్కొనేందుకే ముందుకు వచ్చెను. తెల్లవారు జామున 3 గంటలకు మొదటి మత విచారణ నిమిత్తం అన్నా యొద్దకు తీసుకొనిపోబడెను (యోహాను 18ం12-23). అక్కడినుండి 4 గంటలకు కయపా యొద్దకు (మత్తయి 25:57-72; మార్కు14:57-70; లూకా 22:54-58; యోహాను 18:18; 24-25). ఏదో విధంగా ఆయనను ఇరికించి ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించారు. ఆయనను విచారించే సమయంలో అన్నీ నియమాలను ఉల్లంఘించారని వారికి తెలుసు యూదా వారిని వత్తిడి చేస్తున్నారు. కాబట్టి త్వరగా ఏదో ఒకటి చేయాలి, ఇదే ఆఖరు అవకాశం అనుకున్నారు. 5 గంటల సమయంలో సన్హెద్రిన్ మద్దతుతో ఎలాంటి ఋజువులు లేకపోయి, విచారణను పూర్తిచేసింది (మత్త 26:73-27-1; మార్కు14:70-15:1, లూకా 22:59-71; యోహా 18:26-27). అసూయ ద్వేషాలే గెలిచాయి. ఈ సమయంలోనే యూదా మీద తనపై భావాన్ని సాతాను తొలగించాడు. అప్పుడు యూదాకు తెలిసివచ్చింది. తాను ఎంతటి ఘోరాన్ని వడికట్టినో అని, తనకు ఆత్మహత్యే శరణ్యమనుకున్నాడు (మత్త 27:3-10; అ.కా. 1:18-20).

ఇప్పుడు ఉదయం 6 కావస్తుంది, మరణశిక్షణకు ఆమోదించుటకు పిలాతు యొద్దకు కేసు వెళ్లింది, ఎందుకనగా రోమా ప్రభుత్వం అనుమతిలేకుండా యూదులు మరణ శిక్షనను అమలు చేయలేరు. పిలాతుకు కొంత ఇబ్బంది కల్గించింది. (మత్త 27:2-14; మార్కు 15:1-5; లూకా 23:1-5; యోహా 18:28-38) 7 గంటలకు పిలాతు యేసును హేరోదు యొద్దకు పంపించాడు. (లూకా 23:6-12)గాని 8 గంటలకల్ల తిరిగి పిలాతు యొద్దకు యేసును తీసుకొని వచ్చారు. ప్రజల వత్తిడికి తలయొగ్గి మరణశిక్షణను ఖరారు చేశాడు. మత్త 27:15-26; మార్కు 15:6-15; లూకా 23:15-25; యోహాను 18:39-19:16). కైసరుకు యూదులు ఫిర్యాదు చేసిన ప్రతిసారి పిలాతు ఉద్యోగ భద్రతకు భంగం వాటిల్లే పరిస్థితి ఎదురైయ్యేవి తీవ్రంగా కొట్టించితే వారి కోపం చల్లారి ఊరుకుంటారేమో వారి కోపం చల్లారి ఊరుకుంటారేమో అని పిలాతు భావించి వారికి యేసును అప్పగించాడు. పండుగ

సందర్భంలో విడుదల గలుగజేయుటకు యేసును అవకాశం ఇవ్వాలని చూశాడుగాని వారు బందిపోటు దొంగయైన బరబ్బానే విడుదల చేయమని కోరారు. ఉదయం 8.45 సమయంలో యేసు గొల్గొతాకు తీసుకొనిపోవుటకు పయనమైయ్యారు. వీధులలో ఊరేగిస్తూ ఇతరులు ఎవ్వరు దేవదూషణ జేయుటకు సాహసించకుండా ఉండేందుకు తీసుకెళ్లారు. (మత్త 27:31-32; మార్కు 15:20-21; లూకా 23:26-31; యోహా 19:16-17). ఉండెను ఉదయం 9 గంటలకు యేసు సిలువ మీద (మత్త 27:33-37; మార్కు 15:22-26; లూకా 23:33-38; యోహాను 19:17-22). మనిషి రూపొందించిన మరణదండనలలో సిలువవేసి చంపడం అతిక్రూరమైనది -అత్యధికమైన బోధను, అత్యధికసమయం అనుభవించేలా సిలువ చేస్తుంది. స్పృహకోల్పోరు, త్వరగా మరణించరు గాని భయంకరమైన వేదనను, నొప్పిని రోజుల తరబడి అనుభవిస్తారు. సైనికులు యేసు ముఖం మీద ఉమ్మివేశారు. పిడుగుద్దులు గుద్దారు, హేళన చేశారు, ముండ్ల కిరీటాన్ని శిరస్సు మీద పెట్టారు. గత రెండు రోజులుగా ఆయనకు నిద్రలేదు, ఒక్కసారే భోజనం చేశాడు. ఆయన వీపు దున్నబడింది. కొరడా దెబ్బలచే ఎముకలు, నరాలు కనిపించసాగాయి. ఉప్పును అద్దిన బట్టతో వళ్లంతా కప్పివేశారు. సిలువ వేసే సమయంలో దానిని కూడా లాగేశారు. శరీరంలో నుండి ద్రావాలు కాలిపోయి నీరసించిపోయెను. ఆయన అరచేతులగుండా, అరికాళ్లగుండా దిగగొట్టిన మేకలు తీవ్రమైన నొప్పిని కలిగించాయి. అంతేగాక కేవలం మొలచుట్టూ వున్న బట్ట తప్ప అర్ధనగ్నంగా సిలువవేశారు, తల్లి మరియమ్మ హృదయం బ్రద్దలైంది. ఊపిరాడుటకు వెన్నును సిలువ కొయ్యకు రాస్తూ గాలి పీల్చుకునే పరిస్థితి. ఇక చెప్పాల్సింది యేసుకు మిగిలింది. ఏమిలేదు (మత్త 27:35-50; మార్కు 15:24-37; లూకా 23:34-46; యోహా 19:23-39). ఇంకా ఘోరమైన విషయమేమిటంటే దేవుడు తన సన్నిధిని తొలగించాడు. పాపభారం అంతా యేసు మీద మోపబడింది. ఆ సమయంలో సమస్త మానవాళి భరించాల్సిన నరకయాతనను యేసు అనుభవించాల్సి వచ్చింది. సాతాను, అతని అనుచరులు యేసును వేదిస్తూ ఉండగా దేవుడు, ఆయన దూతలు నిస్సహాయంగా చూస్తూ ఉన్నారు. మానవుల ఆత్మ కోసం పోరాటం మొదలైంది. నిత్యత్వం గమ్యం త్రిశంకు స్వర్గంలో వ్రేలాడుతుంది. యేసు ఓపికతో సహించగలడా? కనీసం ప్రయత్నించ గలడా? (దేవదూతలను సహాయంతో బాధ నుండి తప్పించుకుంటాడా?) ఆరు

గంటల పాటు పోరాటం కొనసాగించి, ఆఖరికి సాయంత్రం 3 గంటలకు ప్రతి పాపానికి నిత్య అపరాధ రుసుము చెల్లించబడింది. దేవుని న్యాయం సంతృప్తి పంచబడింది. యేసు జయించాడు. భూమి మీద ఆయన పని సమాప్తమైనది. నూటికి నూరుశాతం సమస్తమైనదని ప్రకటించి, పరలోకానికి వెళ్లిపోయెను. అదే సమయంలో బలిపీఠం మీద పస్కాగొఱ్ఱెపిల్ల వధించబడింది. దేవాలయం తెరచి చినిగి పోయింది. మూల్యాం చెల్లించబడింది. ప్రతి ఒక్కరు ఏ సమయంలోనైన దేవుని సన్నిధిలోకి ప్రవేశించవచ్చునని సూచిస్తూ యేసుదైవత్వానికి ఇవన్నియు ఋజువులే (మత్తయి 27:51-54; మార్కు 15:38-39; లూకా 45:47). ఆయన పార్థీవ శరీరం సమాధిలో ఉంచబడింది (మత్త 27:55-66; మార్కు 15:40-47; లూకా 23:48-56; యోహాను 19:31-42)గాని ఆయన పరలోకంలో నిత్యం సజీవుడైయున్నాడు. దొంగతో చెప్పినట్లు పరదేశంలో (నీవు నేడు నాతోకూడా పరదేశంలో ఉందువు)

ఆయన సాధించాడు. ఆయన నిజంగా జయించాడు. విశ్వమంతటిలో అది గొప్పవిజయం సాధించాడు. ఒకే ఒకవ్యక్తి మానవాళికోసం పోరాడి పాపాన్ని, సాతానును, మరణాన్ని జయించెను. నిజంగా "సమాప్తమాయెను"

## యేసు చివరి గంటలు

యేసుకు బదులుగా విడుదల పొందిన బరబ్బు అనే వ్యక్తి వ్రాసినట్లుగా ఇది వ్రాయబడెను.

"హల్లో, నా పేరు బరబ్బా, వాస్తవంగా బార్-అబ్బా, బార్ అనగా -కుమారుడు, అబ్బా అనగా తండ్రి - నేను తండ్రి కుమారుని అని అర్థం. ఎందుకంటే నా తండ్రి పేరుగాంచిన బోధకుడు (రబ్బీ)నా మొదటి నామం-యేసు -సుప్రసిద్ధమైంది పాతనిబంధనలో యెహోషువా ఆ విధంగా నేను యేసు బార్-అబ్బా (యేసు, తండ్రి కుమారుని) నేను ఇశ్రాయేలు వారి భౌతిక విడుదల కోసం పోరాడుచున్నాను. నా జీవితం మరో యేసుతో కొట్టింది. బార్-యోసేపు, ఆయన ఇశ్రాయేలు ఆధ్యాత్మిక విడుదల కోసం పోరాడుచుండెను. ఈ రెండు మార్గాలు ఏ విధంగా ఒకదానికి ఒకటి దాటి వెళ్లాయో చూడండీ!

**నేపథ్యం :** నేను అజ్ఞాతంలో ఉండి రోమా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ,

రోమా సైనికులను అవకాశం దొరికినప్పుడల్లా మట్టుపెట్టే వారం ఈ నాడు తీవ్రవాదులని పిలుస్తున్నారు గాని మాకు మేమే జీలాట్స్ – విప్లవకారులంగా పిలుచుకునేవారు.

నేను అందరిపట్ల ద్వేషభావాన్ని కలిగి ఉండేవాణ్ణి, మాకు అనుకూలంగా లేని వారందరు మాకు శత్రువులే. అందులో మరో యేసు కూడా ఒకడు. మమ్ములను వదలిపెట్టి శిష్యులలో ఒకనిగా చేసిన విప్లవకారుడైన సిమియోను ద్వారా ఆయనను గురించి విన్నాను. ఆయన నాతో ప్రేమ, సమాధానం అనే శ్రేష్ఠమైన జీవన విధానాన్ని నాకు బోధించుటకు ప్రయత్నించినప్పుడు, ఆయన మీద ఉమ్మివేసి అక్కడి నుండి వెళ్లిపోయాను. ఆయనతో మాట్లాడుటకు నాకు అసలు ఇష్టం లేకపోయెను. ఆ యేసును నేను వ్యక్తిగతంగా ఎన్నడు కలుసుకోలేదు. ఆయన ఏ చెరసాలలో ఉండెనో నేను కూడా అదే చెరసాలలో ఉన్నానుగాని వేరువేరు గదుల్లో విచారణ జరిగేంత వరకు నిందుతులను ఉంచే స్థలమే చెరసాల అప్పట్లో జైల్లు ఉండేవికావు. విచారణ అనంతరం మరణశిక్షో లేదా కొరడాదెబ్బలో లేదా నిర్దోషిగా విడుదల పొందడమో జరిగేది. క్రీ.శ.33, ఏప్రిల్ 13 నాడు నేను మరణ శిక్షణ ఎదుర్కొనుటకు ఎదురుచూచుచుండగా, నేను బంధింపబడి, దోషిగా తేల్చబడ్డాను. మరుసటి రోజు ఉదయాన్నే నేను చావవలసి ఉంది. ఇతరులకు హెచ్చరికగా బహిరంగంగా విధించే భయంకరమైన మరణదండన అది.

**విడుదల :**పస్కా పండుగ సందర్భంలో చెరలో వున్నవారిని విడుదల చేయడం మక్కబీయాల కాలం నుండి వాడుక, ఐగుప్తు దాస్యం నుండి యూదుల విడుదలకు సాదృశ్యంగా  రోమ్ కూడా ఈ వాడుకను కొనసాగించింది. యేసును విడుదల చేయాలనే ఉద్దేశంలో పిలాతు కూడా ఈ వాడుకను వాడాలనుకున్నారు. జనసమూహాల కేకను నేను చెరసాల గదినుండి వినగలిగాను గాని పిలాతు మాటలను వినలేకపోతాని, బరబ్బాను విడుదల చేయండి, యేసును, సిలువ వేయుము అని జనసమూహాము కేకలు వేయడం విన్నాను. సిలువ వేయుము అనే మాట నన్ను వణికించింది. చల్లటి చెమటలు నావంటిని తడిపాయి. నేను విప్లవకారుణ్ణి, కఠిన హృదయుడనైనప్పటికీ, నేను కూడా ఒక మనిషినే. సైనికులు నన్ను గదిలో నుండి బయటికి ఊడ్చుకొని వచ్చినపుడు సిలువ వేయబడుటకే అనుకున్నగాని వారు నన్ను

వదలివేశారు. నేను అక్కడి నుండి కొంతదూరం వెళ్లి నిలుచొని చూస్తున్నా నాతోవున్న మరో ఇద్దరు గదిలోనే బంధింపబడి వున్నాయి. వారు బందిపోటు దొంగలు వారికి సిలువ శిక్ష వేయబడింది. నేను వారిని విడిచివచ్చునేమో అనిపించింది గాని లోపలికి వెళ్లలేనుగా? నేను ఎందుకు విడుదల చెందానో నాకు అర్థం కాలేదు. ఖైదీల మార్పిడా? అయితే నాస్థానంలో ఎవరు ఉన్నారు?

ఈ యేసును నేను చూసినప్పుడు ఆయనను నేను పట్టించుకోలేదు. నేను ఆయనను ద్వేషించాను. ఆయన ఎంతో బలహీనంగా కనిపించారు. తనతో వున్న గుంపును సైన్యాలుగా మార్చి రోమీయాలను తరిమికొట్టాల్సిందిగాని ఆయన అలా చేయలేదు. ఆయన పిరికి వానిగా నాకు కనిపించాడు అందుకు నాకు గౌరవం లేదు ఆయనంటే అయినా, నాలో ఏదో మార్పు ఆయనంటే, అయినా నాలో ఏదో మార్పు కలగడం గమనించాను. మొట్టమొదటి సారిగా నేను మరో మనిషి మీద జాలిచూపడం చూశాను. నేను ఆయనతో ఆయన స్థానంలో ఉండి ఆలోచించాను. నా సిలువను నా స్థానంలో ఆయన మోస్తున్నాడు.

**గోల్గాతకు** – "మొట్టమొదటి సారి, నా సిలువను మోస్తూ గోల్గాతా పయనమైన ఆయనను నేను చూస్తున్నాను. 200పాండ్ల బరువున్న సిలువ అది. దేవుని భయంకరమైన శాపం సిలువ మ్రానుకు ఉంది (ద్వితీ 21:23). ఆయనతో పాటు నా ఇద్దరు స్నేహితులు కూడా యెరూషలేము వీదుల గుండా సిలువలు మోస్తూ పోతున్నారు. వారు చేసి నేరము వారి సిలువ మ్రానులమీద వ్రాయబడివుంది. యేసు సిలువ మీద యూదుల రాజు అని పై విలాసము వ్రాసిఉంది. అదిచూసి నేను ఎంతో ఆశ్చర్యపడ్డాను.

పట్టణం దాటి గోల్గాత కొండపైకి వెళ్తున్నప్పుడు దేవునిచే తిరస్కరించబడినట్లు అనిపించింది. విడిచిపెట్టిన మేకను పంపించే స్థలం అది దేవునిగా చెప్పుకున్న వ్యక్తి ఈ విషయంలో ఎలా వ్యవహరిస్తాడో చూడాలనిపించింది. ఆయన గోల్గాత కొండకు చేరక ముందు కురేనీయుడైన సీమోను యేసు సిలువను కాసేపు మోశాడు.

**సిలువ వేయబడుట** గోల్గాత అనగా 'కపాలం' అనే స్థలం అది భయంకరమైనది దానిపైన మరణం వాసన అన్ని చోట్లనుండి వీస్తుంది. సిలువ మీద శారీరక నొప్పిని తగ్గించేందుకు చేదు కలిపిన చిరకను అందిస్తూ కొంత కనికరాన్ని చూపారు. అయితే యేసు దానిని సహితం తిరస్కరించాడు. అది చూసి నేను అవాక్కైపోయాను.

నేను చూస్తుండగా, ఆయన పై వస్త్రములు లాగేసి, ఆయనను సిలువ మ్రానుమీద పడుకోబెట్టి, చేతులను చాచి, అరచేతిలో మేకులను కొట్టి, కాళ్లను లాగి ఒక దానిమీద ఇంకోటి పెట్టి మేకులతో కొట్టారు. అది నా సిలువ అక్కడ యేసు స్థానంలో ఉండాల్సింది నేను. తరువాత ఆ సిలువను భూమిలోకి దించారు. ఆయన చేతులు మోకాళ్లు కొంచెం వంచి బిగించారు. అందువలన ఆయన ఊపిరి పీల్చుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. సిలువ మరణం గురించి డాక్టర్లు ఏమి చెబుతున్నారో నేను మీతో పంచుకుంటాను.

సిలువ మ్రానును భూమిలోకి దించి ఉంచుతారు. సిలువ వేయబడిన వ్యక్తి వీపు సిలువ కర్రకు బిగించబడిఉంటుంది. ముంజేతిమీద వత్తిడి కలుగుతుంది. అందుకే అక్కడినుండి పొడుగాటి మేకును దించుతారు. ఇరువైపులా ఆవిధంగా చేస్తారు. ఎడమ పాదాన్ని కుడిపాదంమీద ఉంచి మేకును దిగగొడతారు.మోకాళ్లు కొంచెం వంచి ఉంచుతారు. ఆ విధంగా సిలువ వేస్తారు. నొప్పి నరాలగుండా మెదడుకు చేరుతుంది. శరీరంయొక్క బరువంతా మేకుల మీదికి త్రోయబడినప్పుడు విపరీతమైన నొప్పి కలుగుతుంది. కండరాలలో నొప్పి మొదలౌతుంది. ఊపిరితిత్తులలో కార్బన్డై ఆక్సైడ్ పెరిగినప్పుడు ఆక్సిజన్కోసి గట్టిగా ఊపిరిపీల్చుకునే ప్రయత్నం చేస్తారు. ఈ విధంగా ఊపిరి పీల్చే ప్రతిసారి భయంకంరమైన బాధను అనుభవిస్తూ ఉన్నప్పుడు ఎంతో శక్తి వినియోగమౌతుంది గనుక త్వరగా నీరసం వచ్చేస్తుంది. రక్తంలో నీటి శాతం తగ్గిపోయి సాంద్రత పెరిగి, రక్త ప్రసరణ భారమై శరీరంలోని కణజాలాలకు రక్తం అందక మనిషి చనిపోతాడు. అందుకే ఎక్కువగా మాట్లాడలేదు. ఆయన మాట్లాడిన మాటలు కూడా ఇతరులను ఉద్దేశించినవే. తనను హింసించిన వారిని క్షమించమని, తల్లికి తోడుగా ఉండుమని శిష్యునికి పురమాయించిన మాటలే.

**ముగింపు:** మధ్య రాత్రివలె చిమ్మచీకటి పడింది. గాలిలో కీడు చాలని నేను అనుభూతి చెందాను. వాటియందు నేను నమ్మకం ఉంచకపోయినా సరే. సాతాను అతని అనుచరులు అన్నిచోట్ల ఉన్నారని సిలువపై వ్రేలాడుచున్న యేసుమీద దాఢి చేస్తున్నారని గ్రహించకుండ ఉండలేక పోయాను.ఆయన అంగలార్చాడు, అరిచాడు. దేవుడు ఆయనను విడిచిపెట్టాడని, ఆ సమయంలో నరకంలో నా స్థానంలో ఉన్నాని నేను కనుగొన్నాను. మూడు గంటల చీకటి అనంతరం ఆయనకు నెమ్మది కలిగింది. తాను వచ్చిన పని నెరవేరిందని పలికి స్వచ్ఛందంగా ప్రాణం విడిచెను. తరువాత

సూర్యుడు ఉదయించాడు గాని అదే సమయంలో భూకంపం కలిగింది. యేసు సాతానును, పాపాఇన్ని ఓడించాడు. స్త్రీ సంతానం నిజంగా సర్పాన్ని, సాతానును ఓడించెను (ఆది 3:15) నిజంగా నేను చలించిపోయాను. ఎంత మంచి సమయం? ఆయన నా స్థానాన్ని తీసుకున్నాడు, నేను చెప్పేది ఈ విషయం మీ కర్థమైందా?

# 22 యఫ్- పున:రుత్థానం

**వసంతం 30**

**మత్తయి 28:1-29; మార్కు 16:1-20; లూకా 23:56-24:53; యోహాను 20:1-12,25**

లోకం ఎరిగిన దురదృష్టకరమైన, దుర్మార్గమైన సంఘటనలలో తీవ్రమైనది సిలువ మరణం, అది జరిగిన మూడవ రోజున యేసు తిరిగి లేచాడు.ఆయన తన శిష్యులకు, అనుచరులకు కనబరచుకున్నాడు. పాపము, మరణం జయించబడింది.ఆ మహత్తరమైన సత్యాన్నిబట్టి అందరూ హర్షించారు.

సుఖాంతమైన కథను అందరూ ఇష్టపడతారు. దురదృష్ఠ వశాత్తు అనేకమైన నిజజీవిత కథలు సుఖాంతం కావు. అయితేఈ కథ సుఖాంతమైంది. గొప్ప ముగింపుగల కథ ఇది. దీని ముగింపును ఆరంభమంత గొప్పగా చూడగలం. మన కోసం ఇది గొప్ప కథ. క్రీ.శ. 30, ఏప్రిల్ 5, ఆదివారం, యెరూషలేములోవున్న యేసు స్నేహితులకు, శిష్యులకు ముగింపు తెలియదు.

యేసు చనిపోయి సమాధిచేయబడినప్పుడు, వారి ఆశలకు, కలలకు అదే ముగింపు అనుకున్నారు. తిరిగి లేస్తానని చెప్పిన యేసు మాటలను జ్ఞాపకం చేసుకుంది మత నాయకులే, అందుకే వారు సమాధి ద్వారానికి రాయిని దొర్లించి ముద్ర వేశారు. అంతేగాక సైనికులను కాపలా ఉంచారు. శుక్రవారం సాయంత్రం మూడు గంటలనుండి సూర్యాస్తమయం వరకు (మొదటి రోజు) మరియు సూర్యాస్తమయం శనివారం వరకు (2 వ రోజు), ఆ రోజు సబ్బాతు వరకు అందరూ మౌనంగా ఉన్నారు. కదలికలు, కార్యకలాపాలు పరిమితమైయ్యాయి. శని వారం సూర్యాస్తమయం తరువాత (మూడవ రోజున) యేసు పార్థివ దేహానికి సుగంధ ద్రవ్యాలను పూయుటకు కొంతమంది స్త్రీలు వెళ్లారు. రాత్రి పూట ప్రయాణం అపాయకరం, అయినప్పటికీ తెల్లవారక ముందే కొంతమంది స్త్రీలు సమాధియొద్దకు చేరుకున్నారు (మత్తయి 28:1;మార్కు 16:1;లూకా 24:1). సమాధి ద్వారానికి వేయబడిన ముద్రను గురించి గాని,సైనికుల కాపలాను గురించి గాని వారు ఆలోచించలేదు. పెద్ద రాయి ఎలా దొర్లించబడిందో వారికే తెలియదు.

అయితే దేవునికి ఈ విషయం ముందే తెలుసు గనుక దూతను పంపి రాయిని దొర్లింపజేసెను. సైనికులను అక్కడి నుండి తరిమి వేసెను (మత్తయి

28:11-15). రాయిని దొర్లించినది యేసు బయటికి వచ్చుటకు కాదు, స్త్రీలు సమాధిలోపలికి వెళ్లి ఖాళీ సమాధిని చూచుటకు. వారు లోనికి వెళ్తూ ఉండగా, ప్రధాన యాజకుడు చిరిగిపోయిన తెర ముందర నిలువబడి ప్రథమఫలాల పండుగలో బార్లీ కంకులను అల్లాడించుచుండెను. అది మొదటి పెంతుకొస్తు పండుగ, అది మరింత రాబోవుచున్నదనుటకు సంకేతం. మన కోసం యేసు పునరుత్థానం అలాంటిదే.

సరే, స్త్రీలు సమాధియొద్దకు చేరగానే, రాయి దొర్లించబడింది. ఇద్దరు దూతలలో ఒకరు లోపల, ఇంకొకరు బయట కూర్చొని ఉన్నారు. వారు భయభ్రాంతలుకు గురైయ్యారు."భయపడకుడి, ఆయన ఇక్కడ లేడు, ఆయన చెప్పినట్లుగా లేచి యున్నాడు" అనే స్వరము వారు విన్నారు. ఆయన కేవలం స్పృహలోనికి రాలేదు. అలాగైతే ఆయన తిరిగి చనిపోవలసి వచ్చేది.ఆయన పునరుత్థానుడైయ్యాడు. మహిమ శరీరాన్ని ఆయన పొందెను. వారికి జరిగిన సంగతేమిటో అర్థంకాక మేడ గదికి తిరిగి వచ్చి, యేసు దేహాన్ని ఎవరో ఎత్తుకుపోయారని పేతురుకు, యోహానులకు తెలియజేశారు. యువకుడైన యోహాను పేతురుకంటె ముందుగా సమాధిని చేరుకున్నాడు. గాని లోపలికి వెళ్లేందుకు సాహసించలేదు. పేతురు లోపలికి వెళ్లాడుగాని అంతా అయోమయంగా ఉందతనికి. తరువాత యోహాను వెళ్లి యేసు ప్రేత వస్త్రములు చుట్టబడి యుండుట చూశాడు. లోపలవున్న పార్థివ శరీరం అమాంతంగా బయటికి వచ్చినట్లుగా వుంది. తలకు చుట్టబడిన రుమాలు అలాగే ఒక ప్రక్కన ఉంచబడింది. అయినా యేసు తన పునరుత్థానాన్ని గురించి ముందుగా ప్రకటించిన విషయం ఇంకా యోహానుకు గుర్తుకు రాలేదు. యేసు సజీవుడనే విషయాన్ని ఈ సంగతులు ఋజువుపరచుచున్నాయనే విషయాన్ని కొంచెంకొంచెం గ్రహించుచుండెను (మత్తయి 28:2-7, మార్కు 16:2-8; లూకా 24:2-8; యోహాను 20:1). వారు చూచిన దానిని బట్టి ఆశ్చర్యంతో మేడ గదికి వెళ్లిపోయారు.

ఈ లోగా యేసు ఏడు దెయ్యాలను **వెళ్లగొట్టిన మహిళా నాయకురాలైన మగ్దలేనే మరియ పేతురును, యోహానులను అనుసరిస్తూ సమాధిని చేరుకుంది. ఎంతో విచారంతో మెల్లగా వేరే మార్గం గుండా సమాధిని చేరుకుంది. ఎందకంటే పేతురు యోహానులు ఆమెకు తారాసపడలేదు. ఆమె సమాధియొద్దకు చేరుకుని విలపించింది, ఈమె యేసును ఎంతగానో ప్రేమించింది. "నీవు ఎందుకు ఏడ్చుచున్నావు?"** అని

ఒక దూత ఆమెను అడిగింది. తరువాత, "అమ్మా, నీవు ఎందుకు ఏడ్చుచున్నావు?" అని యేసుకూడా ఆమెను అడిగెను. అయితే ఆమె ఆయనను గుర్తుపట్టలేక తోటమాలి అనుకొని –"అయ్యా, నీవు ఆయనను మోసికొని పోయిన యెడల ఆయనను ఎక్కడ ఉంచితివో నాతో చెప్పుము, నేను ఆయనను ఎత్తుకొని పోవుదును" అనెను. యేసు ఆమెను చూచి, "మరియా," అని పిలిచెను. ఆమె ఆయన వైపు తిరిగి హెబ్రీ భాషలో రబ్బూని అని పిలిచెను. యేసు ఆమెతో, "నేను ఇంకను తండ్రి యొద్దకు ఎక్కిపోలేదు గనుక నన్ను ముట్టుకొన వద్దు" అనెను (మార్కు 16:9,లూకా 24:12, యోహాను 20:2–18). మిగతా స్త్రీలందరుకూడా నెమ్మదిగా సమాధినొద్దకు చేరుకున్నారు. వారందరూ పునరుత్థానుడైన ప్రభువును చూశారు. మత్తయి 28:8–10, మార్కు 16:10,11,లూకా 24:9–11) స్త్రీలు వచ్చి జరిగిన సంగతులను పురుషులకు తెలియజేశారు గాని ఎవ్వరూ నమ్మలేదు.

కొంతకాలం తరువాత పేతురు ఒక్కడే వున్నప్పుడు యేసు ప్రత్యక్షమైయ్యెను (1కొరింథీ 15:5). యేసుతో పేతురు సమాధాన పడిన అద్భుత సమయం ఇది. ఎందుకనగా పేతరు యేసును చివరిసారి చూసినప్పుడు ఆయనెవరో నేను ఎరుగనని బొంకెను. అయితే వీరిద్దరిమధ్య జరిగిన సంభాషణ వ్యక్తిగతమైనది గనుక వివరంగా నమోదు చేయబడలేదు. అదేరోజు యేసు యోసేపు సహోదరుడైన క్లియోపాతోను, మరియతోను యేసు తల్లియైన మరియ బంధువరాలు) మాట్లాడెను. యేసు అనుచరులైన చిన్న యాకోబు మరియు యోసేపు వారి కుమారులు. ఎమ్మాసు మార్గంలో వారిని కలుసుకొని మెస్సీయా ఏ విధంగా చనిపోయి తిరిలేస్తాడో వ్రాయబడిన పాత నిబంధన ప్రవచనాలను వారికి వివరించెను (మార్కు 16:12; లూకా 24:13–32). మేము యేసుతో మాట్లాడాము అని ఇతరులతో చెప్పుటకు వారు యెరూషలేముకు తిరిగి వెళ్లారు. అక్కడ యేసు గడియవేయబడిన గదిలోనికి అద్భుతంగా ప్రవేసించి ప్రత్యక్షమైయ్యెను. ఆ గదిలో ఇతరులతోపాటు 10 మంది శిష్యులు ఉన్నారు (మార్కు 16:8;లూకా 24:36–49; యోహాను 20:19–25) తోమా మరియు ఇస్కరియోతు యూదా అక్కడ లేరు.

ఒక వారం తరువాత,యేసు మళ్లీ వారికి అగపడెను. ఈ సారి తోమా వారితో ఉన్నాడు. (యోహాను 20:26–29). తాను దేవుడనని నిరూపించుటకు యేసు అనేక అద్భుతాలను చేశాడు. (యోహాను 20:30–31). తరువాత గలిలయాలో శిష్యులు

చేపలుపడుతుండగా యేసు ప్రత్యక్షమైయ్యాడు. యేసు వారి కోసం ఉదయకాలపు అల్పాహారాన్ని సిద్ధం చేసెను.(యోహాను 21:1-24) దుడుకు పేతురు ఇప్పుడు యేసు నమ్మకమైన శిష్యునిగా మారాడు.యేసు పేతురును క్షమించాడు. నాయకత్వపు బాధ్యతను అతనికి అప్పగించెను. యేసు అనేకులకు అగపడ్డాడు గాని ఆయనయందు నమ్మకముంచిన వారికి మాత్రమే ఆయనను గురించి ఇతరులకు తెలియజేసే బాధ్యతను అప్పగించెను (మత్త 28:16-20, మార్కు 16: 15-18). ఒకేసారి 500 మందికి అగపడ్డాడు (1కొరింథీ 15:6). యేసు సిలువ వేయబడిన తరువాత ఆయన శిష్యునిగా మారిన యాకోబుకూడా ఆయనను చూశాడు. యాకోబు యేసు సహోదరులలో ఒకడు(1 కొరింథీ. 15:7), మరికొంతమందికి కూడా యేసు అగపడెను (యోహాను 21:25).

ఆ తరువాత అందరు యెరూషలేము చేరుకున్నారు. అక్కడ ఓలీవకొండ మీదనుండి యేసు ఆరోహణమాయెను (మార్కు 16: 19,20; లూకా 24:50-56; అపో.కా. 1:13-14). శిష్యులు ఎంతో ఆనందంతో యేసు మాటలు ప్రకటించారు. ఇది నిజంగా మంచి ముగింపు కలిగిన కథ. శుభాంతమైన ముగింపు నేటికి కూడా కొనసాగుతుంది. నీ జీవితం ఎలాగున్నప్పటికీ, యేసును నీ రక్షకునిగా నమ్మినట్లయితే నీ కథ కూడా సుఖాంతం అవుతుంది. ఆయన పాపాన్ని, మరణాన్ని సాతానును జయించాడు. గనుక ఆయన ఉచితవరమైన రక్షణను అంగీకరించిన వారందరూ జయిస్తారు. మన కోసం పరలోకంలో నిత్యత్వం దేవుని ఉచిత వరం. దీని కంటె సంతోషకరమైన విషయం ఇంకేమైన ఉందా?

# 22జి. ఆరోహణము మరియు ప్రస్తుతం

## వసంతం 30– ప్రస్తుతం

## (మార్కు 16: 19,20; లూకా 24:45–53; అపొ.కా. 1:4–11).

ఆయన పునరుత్థానం 40 రోజుల అనంతరం, తనను చూస్తున్న శిష్యుల కండ్ల ఎదుటే శరీరంతో యేసు పరలోకానికి ఆరోహణమాయెను. తాను పరలోకంలో ఉన్నాని,తన శరీరమైన సంఘాన్ని తన పరలోక సింహాసనం మీదినుండి నడిపిస్తున్నానే సత్యానికి నిశ్చయతగా ఆయన ఆ విధంగా చేసెను.పరలోకంలో ఆయన మన కోసం ప్రార్థిస్తాడు, మన పక్షాన పోరాడుతాడు, తనను ప్రేమించేవారి ద్వారా భూమి మీద తన పనిని కొనసాగిస్తాడు.

శిష్యులందరూ చివరిసారిగా యెరూషలేములో కలుసుకొని, ఓలీవల కొండమీదవున్న బేతనియాకు వెళ్లిపోయారు. అక్కడికి వారు అనేకసార్లు వెళ్లారు, అప్పటి తాలూకు జ్ఞాపకాలు వారిని వెంటాడుతూనే ఉన్నాయి. యెహెజ్కేలు కాలం దేవుడు దేవాలయాన్ని విడిచి వెళ్లినప్పుడు షెకీనా మహిమ పరలోకానికి ఆరోహణమైన స్థలం ఇదే అన్న సంగతిని వారు గ్రహించారు. ఒక రోజున తిరిగి భూమ్మీదికి వస్తానని యేసు పలికిన మాటలు వారికి తెలుసు. ఆయన పాదం మోపబోయే స్థలం ఇదే. ఆయన తమను విడిచి వెళ్లిపోతాడని వారికి తెలుసుగాని ఆయన లేకుండా ఎలాఎండాలో వారికి తెలియదు. వారికి ఆయన అవసరం ఎంతో వుంది. ఆయన లేకుండా వారేమియు చేయలేరు. ఎప్పటిలాగే వారు ప్రశ్నలను అడుగక ముందే వారికి జవాబిచ్చాడు. వారి మనసులోవున్న ఆలోచలనలను ముందుగానే ఎరిగిన యేసు దేవుడుగాక ఇంకెవరూ? తాను ముందు ప్రస్తావించిన పరిశుద్ధాత్ముడు (ఆయన సిలువ వేయబడక ముందు, ఆఖరు భోజనం సమయంలో) వారిలో నివాసం చేస్తాడని ఆయన తాను చేసిన వాటికంటె అధికంగా వారికి చేస్తాడని జ్ఞాపకం చేశాడు. పరిశుద్ధాత్ముడు వచ్చేంతవరకు యెరూషలేములోనే కనిపెట్టి ఉండాలని వారితో చెప్పెను. ఆత్మ వచ్చాక వారేమి చేయవలెను తెలియపరుస్తాడు. ఆయన సన్నిధిలో వారు చక్కగా పరిచర్యను కొనసాగించగలుగుతారు. ఆయన వారికి ఈ మాటలు వివరిస్తూ ఉండగా, పరలోకానికి ఆరోహణమాయెను. ఇంతకు ముందు ఆయన తాత్కాలికంగా వారినుండి దూరమైయ్యాడు. అయితే ఈ సారి అలాకాకుండా శాశ్వతంగా వెళ్లిపోతున్నాడు. ఇది ఒక అధ్యాయానికి ముగింపు మరో అధ్యాయానికి

ఆరంభం.మరో సారి వారు అడుగదలచుకున్న ప్రశ్నలకు జవాబు బివ్వనుండెను – ఇద్దరు దూతలు యేసు తిరిగి వస్తాడని (ఆయన పరలోకానికి ఏ విధంగా ఆరోహణమైయ్యాడో ఆ విధంగా) తెలియజేశారు. తరువాత పరిశుద్ధాత్ముడు తిరిగి వచ్చి వారిలో నివాసం చేస్తున్నప్పుడు, యేసు పలికిన మాటలు వారికి గుర్తుచేయబడెను.

మేడ గదిలో అందరు కలిసి ఉన్నప్పుడు యేసు వారితో పలికిన మాటలను సహితం శిష్యులు గుర్తుచేసుకొనిరి.–" మీ హృదయములను కలవరపడనియ్యకుడి; దేవునియందు విశ్వాసముంచుచున్నారు, నా యందును విశ్వాసముంచుడి, నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు లేని యెడల మీతో చెప్పుదును; మీకు స్థలం సిద్ధపరచ వెళుల్లచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్దనుండుటకు మిమ్మును తీసుకొని పోవుదును. నేను వెళ్లుచున్న స్థలమునకు మార్గము మీకు తెలియును"అని చెప్పెను (యోహాను 14:1–4). ఆయన వారితో స్థలము సిద్ధపరచవెళ్లుచున్నాను, మరల వచ్చి మిమ్మును తీసుకొని పోదును అని చెప్పిన మాటలు వారికి ఎంతో ఆదరణనిచ్చాయి. వారితో నిత్యం ఉంటాననే మరో నిశ్చయత వారికి ఉత్సాహాన్ని ఇచ్చింది. భవిష్యత్తును ఎదుర్కొనుటకు అది మనకు ఎంతో ధైర్యాన్నిస్తుంది.

ఆరోహణ సమయంలో, యేసు వారికి కనబడకుండాపోయాక, వారు ఆయనను గురించి ఎంతో గ్రహించారు. ఆయన మన మధ్య నివాసం చేయకుండా పరిశుద్ధాత్మ ద్వారా మనలో నివాసంచేయడం ఆరంభించెను. ఆయనయందు విశ్వసముంచిన ప్రతి ఒక్కరి విషయంలో ఇది వాస్తవం. సంఘంమీద ఆధిపత్యాన్ని కనబరచుటకు యేసు పరలోకానికి వెళ్లాల్సివచ్చింది (హెబ్రీ 10:12,13;ఎఫెసీ4:8,10; కీర్తన 68:1). అదేవిధంగా పరిశుద్ధాత్మను పంపించుటకొరకు కూడాను (యోహాను16:7,14;అపొ.కా 2:33;యోహాను 14:16–19). ఇప్పుడు ఆయన పరలోకంలో ఉన్నాడు గనుక, ఆయన మన మధ్యవర్తి, మన పక్షాన పోరాడేవాడు. దేవుని కుడి పార్శ్వాన కూర్చొని మన పక్షాన విజ్ఞాపన చేస్తున్నాడు. (రోమా 8:34;హెబ్రీ 6:20). కాబట్టి, ఆయన మనలో ఉన్నాడు, మనం చనిపోతే ఆయనతో నిత్యం ఉండుటకు కొనిపోబడతాము! ఇప్పుడు ఆ విషయాన్ని ఏ విధంగా నీవు చూసినా ఎంత గొప్పదో గదా!

# 23. పేతురు




***ముఖ్య సంఘటనలు:*** *ఆరంభ సంఘం ప్రారంభం*

***ముఖ్య వ్యక్తులు:*** *పేతురు,యోహాను,ఫిలిప్పు, స్తెఫను*

***బైబిలు గ్రంథం:*** *అపో.కా. 1-12 అధ్యాయాలు*

***బైబిలు వచనం:*** అపో.కా. 1:4-5 ''మీరు యెరూషలేమునుండి వెళ్లక, నా వలన వినిన తండ్రియొక్క వాగ్దానం కొరకు కనిపెట్టుడి; యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరు''

**కాలము:** క్రీ.శ. 30-40


**ఈ కాలంలో ప్రపంచ సంఘటనలు:** ఉత్తర భారత దేశంలో కుషాన్ సామ్రాజ్యం పరిపాలన, చైనాలో హాన్ సామ్రాజ్యం, చైనాకు బౌద్ధమతం వ్యాప్తి, రోమా చక్రవర్తి కలిగులా హత్యచేయబడెను.

**భౌగోళిక స్థలం:** పాలస్తీనా (యూదయ,సమరయ)

యేసును వెంబడించిన ఆరంభ సంఘానికి పేతురు మొట్టమొదటి నాయకుడు. యేసును ఎరుగనని బొంకాక తన స్వశక్తిమీద ఆధారపడి బ్రతుకుటకు పూనుకోక, దేవుడు తన ద్వారా పనిచేసేలా తనకు తాను తగ్గించుకొన్నాడు. యోహాను పేతురుకు అన్ని విషయాలలో తోడుగ ఆ ఉండి సహాయపడెను. పేతురు క్రియాశీలకంగా ముందుకు సాగుతూ ఉంటే, నెమ్మదిగా ఆలోచన చేసి ప్రోత్సహించే వ్యక్తి యోహాను. పేతురు పరిశుద్ధాత్మచే నింపబడి యెరూషలేములో ఎదుగుచున్న సంఘాన్ని పర్యవేక్షించుచుండెను.

ఈ కాలంలోనే, యోహాను సహోదరుడైన యాకోబు హతసాక్షియాయెను. యేసు సహోదరుడైన యాకోబు, యాకోబు పత్రికను వ్రాసెను. ఈ యాకోబు కూడా ఆరంభ సంఘ నాయకులలో ఒకడు. తరువాత కాలంలో పేతురు రెండు పత్రికలను వ్రాసెను. వాటిని ఈ విభాగంలోనే చేర్చడం జరిగింది. మన దృష్టంతయు పేతురుమీదే కేంద్రీకరిస్తాం.

# అపొస్తలుల కార్యాలు: ఆదిమ సంఘం




**శీర్షిక:** పరిశుద్ధాత్మ కార్యాలు
**రచయిత:** లూకా
**రచన తేదీ:** క్రీ.శ. 63
**రచన కాలం:** క్రీ.శ. 30–60
**ఎవరికోసం వ్రాయబడింది:** థియోఫిలా, అందరికోసం
**ముఖ్య వచనం:** "అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురు" (అపొ.కా. 1:8).
**ముఖ్య పదం:** "పరిశుద్ధాత్మ"(54 సార్లు)"పేరు" (33 సార్తు);"సాక్ష్యం" (12 సార్లు)
**ఉద్దేశం:** సువార్తలు యేసు భూమిమీద జీవించిన జీవితంయొక్క వాస్తవాలను వివరిస్తాయి. అపొ.కా. గ్రంథం ఆరంభ సంఘంయొక్క ప్రారంభం గురించి, పత్రికలను అర్థంచేసుకొనుటకు నేపథ్యాన్ని సమకూర్చుతుంది.
**అంశం:** పునరుత్థాన ప్రభువుయొక్క కార్యక్రమాల కొనసాగింపు నివేదిక.

పాతనిబంధన విమోచకుని గురించిన అవసరతను మరియు విమోచకుని పంపిస్తానని చెప్పిన దేవునియొక్క వాగ్దానాన్ని చూపిస్తుంది. యేసునందు ఆ వాగ్దానం ఏ విధంగా నెరవేరిందో సువార్తలు చూపిస్తాయి. యేసు పరలోకానికి ఆరోహణమై పోయాక తదుపరి విషయాలను అపొస్తలుల కార్యాల గ్రంథం నమోదు చేస్తుంది. (1–26). కొంతమంది విశ్వాసులు పరిశుద్ధాత్మచే నింపబడి ఏ విధంగా ఒక సంఘాన్ని స్థాపించి, లోకానికి దేవుని సందేశాన్ని వ్యాపింపజేశారో సంఘాలకు వ్యక్తులకు ఉద్దేశించి వ్రాసినవే పత్రికలు. అన్ని యుగాల ఆఖరు నెరవేర్పును ప్రకటన గ్రంథం సూచిస్తుంది.

రచయిత లూకా: లూకా సువార్తను, అపొస్తలు కార్యాలాను లూకా వ్రాశాడు. నూతన నిబంధనలలో ఎక్కువ గ్రంథాలను పౌలు వ్రాశాడు (13), యోహాను ఒక సువార్తను, మూడు పత్రికలను, ప్రకటన గ్రంథాన్ని (5) వ్రాశాడు. లూకా ఎక్కువ పేజీలు వ్రాసెను. లూకా సువార్త ఎక్కువ పేజీలను వ్రాసెను. లూకా సువార్త కొనసాగింపే అ. కా. గ్రంథం. ఇది ఒక చారిత్రక గ్రంథం. ఒక దశనుండి మరో

దశకు చేరే స్థితిని వివరిస్తుంది. ప్రతి వివరణ అన్వయించుకొనేందుకు అది మనకు దైవ జ్ఞానం కాదుగాని ధర్మశాస్త్రంనుండి కృపకు, ఇశ్రాయేలు నుండి సంఘానికి యూదులనుండి అన్యులకు, క్రీస్తు వధువుకు ఏ విధంగా చేయాలో వివరించే చారిత్రక గ్రంథం.

ఒక దశనుండి ఇంకో దశకు మారేటప్పుడు అనేక స్థాయిలనుండి వెళ్లాల్సివస్తుంది. ఆరంభ సంఘం విషయంలో కూడా ఇది నిజమే.

1:8లో ఇవ్వబడిన వివరణను ఈ గ్రంథం అనుసరిస్తుంది."అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురు"

**1." యెరూషలేము": 1-7 అధ్యాయాలు –** యెరూషలేముమీద దృష్టిని సారించింది. పేతురు ఆరంభ సంఘానికి నాయకుడు. యేసు పరలోకానికి ఆరోహణమౌవ్వడంతో ఆరంభమై (1) పెంతుకొస్తునాడు యెరూషలేము సంఘం ఆవిర్భావాన్ని గురించి పేర్కొనబడింది. (2), ఆ తరువాత ఆరంభ సంఘంలో జరిగేన సంఘటనల పరంపర ఇవ్వబడింది. కుంటివాడు స్వస్థపరచబడుట (3), పేతురు మరియు యోహానులు అరెస్టుచేయబడి, విడుదల పొందుట (4), మోసంచేయుట వలన అననీయా సప్పీరాల మరణం (5), పరిచర్యలో సహాయపడుటకు 7 మంది పరిచారకుల నియామకం (6), స్తెఫను మరణం(7).

**2." యూదయ, సమరయ: 8-12 అధ్యాయాలు –** యెరూషలేములో క్రైస్తవులకు వ్యతిరేకంగా మొదటిసారి జరిగిన హింసలను దేవుడు సువార్త వ్యాప్తికోసం వాడుకున్నాడు. ఇంతకు ముందే వారు ఆలాగు చేసి ఉండాల్సింది గాని ఇప్పుడు తప్పనిసరి పరిస్థితి. ఫిలిప్పు సమరయలోను మరియు ఐతోపీయునికి (నపుంసకునికి) బోధించాడు (8), పౌలు మారుమనస్సు పొందడం (9), అన్యుడైన కొర్నేలీ, అతని ఇంటివారందరికి పేతురు సువార్త చెప్పడం 10-11, ఇవన్నియు కూడా చారిత్రక సంఘటనలు. సంఘము యెరూషలేములోవున్న యూదులనుండి పాలసస్తీనాలోవున్న అన్యులకు చేరింది.

3."భూదిగంతముల వరకు" (13-28)– ఈ మూడవ భాగంలో దృష్టి పౌలుమీదికి, అతడు చేసిన మూడు మిషనరీ ప్రయాణాలమీదికి మళ్లింది.(13-20) పౌలు అన్యులకు

సువార్తను తీసుకొని పోయాడు. చిన్నాసియా, ఐరోపాలోను సంఘాలను స్థాపించెను. పౌలు బంధింపబడి రోమా పట్టణానికి ఏ విధంగా తీసుకొని పోబడి విచారణలను ఎదుర్కొన్నాడో వివరిస్తూ అ.పొ. గ్రంథం ముగుస్తుంది.(21-28). ఆయన విడుదల పొందాక ప్రయాణాలు కొనసాగిస్తూ రోమ్‌లో హతసాక్షి ఆయెను. ఇప్పుడు సువార్తను ఇతర ప్రాంతాలకు వ్యాప్తిచేసే తరుణం మనకియ్యబడింది. ఇందులో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. ఈ పనిని తప్పించుకునేందుకు సాకు చూపొద్దు!

**అపొస్తలుల కార్యాలు గ్రంథం సంక్షిప్త వివరణ:**

**1. స్థాపన (యెరూషలేములో యూదులకోసం పేతురు సంఘ స్థాపన) క్రీ. శ 33-35 1-7**

1. యేసు ఆరోహణము 1
2. పరిశుద్ధాత్మ బాప్తిస్మం 2
3. కుంటివాడు బాగు పడుట 3
4. పేతురు, యోహానుల విడుదల 4
5. అననీయ సప్పీరాల మరణం 5
6. 7 మంది పరిచారకులు 6
7. స్తెఫను సమాధి 7

**2. విస్తరణ (యెరూషలేములో యూదులకోసం పేతురు సంఘ స్థాపన) క్రీ. శ 35-48 8-12**

8. ఫిలిప్పు ప్రసంగం
9. పౌలు మారుమనస్సు

10,11 పేతురు పరిచర్య


12. ప్రజల ప్రార్థన

**3. విశ్వవ్యాప్తం**

1. మొదటి మిషనరీ ప్రయాణం 13-14
2. యెరూషలేము కౌన్సిల్ 15
3. రెండవ మిషనరీ ప్రయాణం 16-18
4. మూడవ మిషనరీ ప్రయాణం 19-20
5. రోమ్‌కు ప్రయాణం 21-28

# యాకోబు : నిజమైన విశ్వాసము

**శీర్షిక:** యాకోబు పత్రిక
**రచయిత:** యేసు సహోదరుడైన యాకోబు
**రచన తేదీ:** క్రీ.శ. 45 మొదటి నూతన నిబంధన గ్రంథం
**రచన స్థలం:** యెరూషలేము
**ఎవరికోసం వ్రాయబడింది:** చెల్లాచెదరైన విశ్వాసులైన యూదులకు




**ముఖ్య వచనం:** "వ్యర్థుడా, క్రియలు లేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలిసికొనగోరుచున్నావా?" (యాకోబు 2:20).
**ముఖ్య పదం:** "విశ్వాసం" (16 సార్లు) "క్రియలు" (15 సార్లు);
**ఉద్ధేశం:** యూదులు ఎక్కడవున్న వారికి సందేశాన్ని అందించాలనే ఉద్దేశాన్ని యాకోబు కలిగియుండెను. రక్షణ సత్క్రియలవలన కలుగదు గనుక మరే ఉద్దేశంతో క్రైస్తవుడు సత్క్రియలు చేయాలి?
**అంశం:** నిజమైన విశ్వాసము సత్క్రియలను పుట్టిస్తుంది.

నీ సంఘంలో ఒక వ్యక్తి కదలకుండా పడిఉన్నాడనుకోండి, అతడు చనిపోయాడా? బ్రతికే ఉన్నాడా? అని ఏ విధంగా తెలుసుకోగలం? ప్రాణ సూచికలైన ఊపిరాడడం, గుండె కొట్టుకోవడం మున్నవాటిని బట్టి తెలుసుకోగలం. ఆధ్యాత్మిక జీవితంలో కూడా ఇది నిజము అని యాకోబు చెబుతున్నాడు. ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా ప్రాణం ఉందో లేదో ఎలాగు తెలుసుకుంటాం? సత్క్రియలుంటే ప్రాణం ఉన్నట్లు, లేక పోతే చచ్చినట్లు, అంతే. యాకోబు అంశం – క్రియలు లేని విశ్వాసం వ్యర్థం.

**విశ్వాసము మరియు కోరికలు: యాకోబు పత్రిక నూతన నిబంధనలో వ్రాయబడిన మొట్టమొదటి గ్రంథం. నాలుగు వందల ఏండ్ల నిశ్శబ్దం పటాపంచలైంది. మలాకీ తరువాత దైవ ప్రేరణ రాలేదు. ఇప్పుడు దేవుని ఆత్మ తిరిగి వ్రాయుటకు ప్రేరేపించాడు. మొదటి సమస్య, కృపకు మరియు క్రియకుగల సంబంధం గురించినది. రెండవ గ్రంథం గలతీ పత్రిక కూడా** ఇదే విషయాన్ని ప్రస్తావిస్తుంది. ఈ రెండు పత్రికలు సమతుల్యతను పాటిస్తూ వివరిస్తాయి.

ఇప్పుడు ధర్మశాస్త్రాన్ని పాటించకుండా క్రైస్తవునిగా జీవించవచ్చును, అలాంటప్పుడు పరిశుద్ధ జీవితానికి స్థానం ఏది? సత్క్రియలు రక్షణను సాధించిపెట్టకపోతే, భక్తిశ్రద్ధలతో జీవించాల్సిన అవసరం ఏముంది? రక్షణ ఉచితమైతే మనమెట్లాగైనా జీవించవచ్చును గదా? సత్క్రియలు మనకు రక్షణను సాధించిపెట్టలేవు గాని ఇప్పటికే మనం రక్షింపబడ్డామని ఋజువుచేస్తాయి. సత్క్రియలు విశ్వాసానికి గుర్తులు. నీ విశ్వాసంనిజమైతే అది జీవితంలో ప్రదర్శింపబడుతుంది. విశ్వాసం ద్వారా పొందే రక్షణ మార్పుచెందిన వైఖరీని, దీనత్వాన్ని, ప్రేమను, సాక్ష్యమివ్వాలనే కోరికను, యేసు జీవించిన జీవన శైలిని ప్రదర్శిస్తుంది.

యాకోబు యేసు సహోదరుడు. యెరూషలేములో ఆరంభ సంఘానికి నాయకుడు, యోహానుతోపాటు. యోహాను సోదరుడు యాకోబు హతసాక్షియాయెను. యేసుతో పాటు ఈ యాకోబు కూడా ఎదిగాడు గాని, యేసు పునరుత్థానం చెందాక ఆయనయందు నమ్మకం ఉంచెను.

**1. నిజమైన విశ్వాసం, శోధనలు: (1-2)** శోధనలు, పరీక్ష సమయాలలో విశ్వాసాన్ని ఏ విధంగా కాపాడుకోవాలో యాకోబు వ్రాశాడు. దేవునియందు విశ్వాసముంచామని, ఆయననే నమ్ముకున్నామని చెప్పడం వేరు, జీవితంలో కష్టాలు, ఇబ్బందులు ఎదురైనప్పుడు క్రియల ద్వారా విశ్వాసాన్ని ప్రదర్శించగలగడం వేరు. పాత నిబంధనలో మొదటి గ్రంథమైన యోబు గ్రంథంకూడా ఇదే విషయాన్ని చెబుతుంది. నిజమైన విశ్వాసం అవరోధాలను జయిస్తుంది.

**2. నిజమైన విశ్వాసం, మాటలు (3): విశ్వాసాన్ని మాటల ద్వారా కూడా వ్యక్తం చేయవచ్చును. మాటలు హృదయంలోని తలంపులను సూచిస్తాయి. కాబట్టి హృదయం మారినప్పుడు మాటల తీరు కూడా మారుతుంది. మనం దేవుని జ్ఞానాన్ని వెదకినప్పుడు మనం యేసులా మారిపోతాం. ఈ వాస్తవాన్ని మన జీవితంలోని అన్ని రంగాలు వ్యక్తం చేస్తాయి. మనం లోక జ్ఞానాన్ని వెదకక దేవుని జ్ఞానాన్ని వెదకాలి. దేవుని**

**మార్గాలు మానవుని మార్గాలకంటె భిన్నంగా ఉంటాయి. దేవుని ప్రాధాన్యతలు లోక ప్రాధాన్యతలకు భిన్నంగా ఉంటాయి.**

**3. నిజమైన విశ్వాసం, ఇబ్బందులు: (4):** మనం శోధనలను ఎదుర్కొన్నప్పుడు ఏ విధంగా స్పందిస్తున్నామో అది మన ఆధ్యాత్మిక జీవితానికి దర్పణం పడుతుంది. అందరం శోధింపబడతాము అయితే శోధింపబడుట పాపం కాదు గాని ఒకడు విశ్వాసంతో జీవిస్తున్నప్పుడు పాపంపై విజయాన్ని సాధిస్తాడు. వెంటనే సంపూర్ణ విజయాన్ని సాధించాడని చెప్పలేం గాని ఆ దశలో పరోగతి ఉండాలి. లోక సంబంధమైన విషయాలనుండి దృష్టిని మళ్లించడంతో విశ్వాసం మొదలౌతుంది.

**4. నిజమైన విశ్వాసం, నమ్మకం (5)** : భౌతిక వాదము అనే అంశంమీద అవి తాత్కాలికమైనవియు, జీవితంలో అవి అంత ప్రాముఖ్యం కావని విశ్వాసం చూస్తుంది. నిజమైన విశ్వాసం సహనం, దైవభక్తితో కూడిన సంభాషణ, ప్రార్థనా జీవితాన్ని కలిగిస్తుంది. ఇప్పుడు నీవు సజీవంగా ఉన్నావని నిరూపించుకోగలవా? సరే, భౌతికంగా నీవు ఊపరిపీల్చుకుంటున్నావు కాబట్టి నీవు ప్రాణంతో ఉన్నావు. అయితే ఆధ్యాత్మిక స్థితిని గురించి ఏమిటి? నీవు ఆధ్యాత్మికంగా ప్రాణంతో ఉన్నావా? నీ జీవితంలో సత్క్రియలు ఉన్నాయా? ఆత్మ ఫలం క్రీస్తు సారుప్యత ఉందా? లేకుంటే దేవుడు కోరిన విధంగా సత్క్రియలు నీలో పుట్టించుటకు నీ జీవితంలో తక్షణం చేయవలసిన మార్పులు చేర్పులు ఏవి?

**యాకోబు పత్రిక సంక్షిప్త వివరణ:**

శుభములు 1:1

**1. నిజమైన విశ్వాసం, శోధనలు: (1-2)**

ఎ) నిజమైన విశ్వాసం పరీక్షింపబడుతుంది 1:2-18

1. శోధనల ఉద్దేశం 1:2-12

2. శోధనల కారణం 1:13-16

3. దేవుని ఉద్దేశం 1:17-18

బి) నిజమైన విశ్వాసం జయిస్తుంది 1:19-2:26

1. వాక్యంచేత 1:19-27

2. సహోదరులతో 2:1-13

3. ఆయన నమ్మకంతో 2:14-16

**2. నిజమైన విశ్వాసం, మాటలు : (3)**

ఎ) నిజమైన విశ్వాసం నాలుకను నియంత్రించును 3:1-12

1. నాలుక కళ్లెము 3:1-4

2. నాలుక డంబము 3:5-12

బి) నిజమైన విశ్వాసానికి బోధ అవసరం 3:13-18

**3. నిజమైన విశ్వాసం, శ్రమలు (4) లోక సంబంధమైన**

ఎ) నిజమైన విశ్వాసం శోధనను గద్దిస్తుంది 4:1-13

1. లోక సంబంధం కారణం 4:1-2

2. లోక సంబంధం పర్యవసానాలు 4: 3-6

3. లోక సంబంధంచికిత్స 4:7-10

4. లోక సంబంధం లక్షణాలు 4:11-13

బి) నిజమైన విశ్వాసం భౌతికమైనవాటిమీద శ్రద్ధ చూపదు 4:14-17

**4. నిజమైన విశ్వాసం, నమ్మకం హెచ్చరిక (5)**

ఎ) నిజమైన విశ్వాసం సంపదను వెదకదు 5:1-6

బి) నిజమైన విశ్వాసం పతకాలను సంపాదించుకుంటుంది 5:7-21


పతకం 1: సహనం 5: 7-11

పతకం 2: దైవ భక్తి మాటలు 5: 12

పతకం 3: ప్రార్థన5: 7-11

పతకం 4: మారుమనస్సు 5: 19-20

# 1 పేతురు: శ్రమపడుట




**శీర్షిక:** 1 పేతురు
**రచయిత:** పేతురు
**రచన తేదీ:** క్రీ.శ. 63
**రచన స్థలం:**బబులోను (రోమ్ ?)
**ఎవరికోసం వ్రాయబడింది:** చెల్లాచెదరైన విశ్వాసులైన యూదులకు
**ముఖ్య వచనం:** ''ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి మీకేదో ఒక వింత సంభవించుచున్నట్లు ఆశ్యర్య పరడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందంతో సంతోషించునిమిత్తం క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి. క్రీస్తు నామము నిమిత్తం మీరు నిందపాలైయున్న యెడల మహిమాస్వరూపియైన ఆత్మ అనగా దేవుని ఆత్మ మీ మీద నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు' (1 పేతురు 4:12-14).

**ముఖ్య పదం:** "శ్రమపడుట" (16 సార్లు) "మహిమ' (16 సార్లు); "కృప" (10 సార్లు)

**ఉద్ధేశం:** ఆయా ప్రాంతాలలో చెదరిపోయిన విశ్వాసులుగా మారిన యూదులను ఆదరించుటకు, మున్ముందు ఎదుర్కోబోయే శ్రమలను గురించి హెచ్చరించుటకు, వారిముందున్న శుభప్రధమైన నిరీక్షణను (1:13, క్రీస్తు మన కోసం ఉంచిన మాదిరిని (2:21-23) వారికి జ్ఞాపకంచేయుట

**అంశం:**హింసింపబడుచున్న, శ్రమలను అనుభవిస్తున్న క్రైస్తవులను ప్రోత్సహించుటకు

ఏదైనా తప్పుచేసి శ్రమపడితే, వేగంగా బండి నడిపి, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి అపరాధరుసుము కట్టాల్సివస్తే అలాంటి విషయాలలో అంతగా బాధపడము. ఎందుకంటె తప్పు చేశాం గనుక శిక్షను అనుభంచాల్సిందే. అయితే సత్యం చెప్పినందుకు,మంచిపని చేసినందుకు నీవు ఉద్యోగంలో నుండి తొలగించబడతే, అనవసరంగా నిందపాలైతే భరించడం కష్టం. స్పందించేందుకు మనకు రెండు విధానాలున్నాయి: లోకం చేసినట్లు ప్రతీకారం తీర్చుకొనుట లేదా

యేసువలె సహించి క్షమించుట. ఆరంభ క్రైస్తవులెందరో తమ విశ్వాసాన్నిబట్టి అన్యాయంగా హిసింపబడ్డారు. యూదా మతంనుండి క్రైస్తవ మతంలోకి మారిన వారు, మరీ విశేషంగా వారి మతం వారినుండే హింసలను ఎదుర్కొన్నారు. వారు తమ కుటుంబాలను, స్నేహితులను, ఆదాయవనరులను పోగొట్టుకున్నారు. పేతురు అందరికి వ్రాస్తున్నాడు గాని విశేషంగా యూదా మతంలోంచి క్రైస్తవులుగా మారిన వారిని గురించి వ్రాస్తున్నాడు –హిసింపబడుచున్నప్పటికీ నమ్మకంగా విశ్వాసంలో కొనసాగాలని వారిని ప్రోత్సహిస్తూ వ్రాస్తున్నాడు.

**1. రక్షణ (1:1–2:10)** వారి రక్షణను గురించి జ్ఞాపకంచేస్తూ క్రీస్తులో వారికున్న ఆధీకృతను గురించి వ్రాస్తున్నాడు. నీవు శ్రమ పొందినప్పుడు నీవు పోగొట్టుకున్నదానికంటె అధికంగా నీవు పొందుకుంటావు అని జ్ఞాపకం చేసికొనుము.
**2. విధేయత (2:11–3:12)** ఈ భాగంలో విధేయత శ్రమలు సమాంతరంగా వివరించబడినవి. ప్రభుత్వాలకు లోబడి ఉండాలి, విశ్వాసులు సంఘ నాయకులకు లోబడి ఉండాలి. ఏది ఏమైనా మనం విధేయతను విడువకూడదు.

**3. శ్రమలు (2:11–3:12)** కఠినంగా పగతీర్చుకునే దృక్పథంతోగాక విధేయత చూపినప్పుడు శ్రమలు సంభవిస్తాయి. మనం లోబడకుండా ఉంటే కూడా శ్రమలను అనుభవించే వీలుంది. గాని విధేయత చూపినప్పుడు మరిన్ని శ్రమలు అనుభవిస్తాం. యేసే మనకు మంచి మాదిరి. క్రీస్తు కోసం శ్రమలను అనుభవించుట వలన దేవునికి మహిమ కలుగుతుంది. శ్రమలగుండా వెళ్లేందుకు మనం దేవునియందు నమ్మకం ఉంచి ఆయన మీదే ఆధారపడాలి. శ్రమలపట్ల క్రైస్తవుని దృష్టికోణాన్ని ప్రతి క్రైస్తవుడు గ్రహించాలి. శ్రమలు మనలను క్రీస్తులా మార్చి దేవునికి మహిమను తెస్తాయి. నీ విషయంలో ఇలాగే జరుగుతుందా? అలాగే జరగాలి, కచ్చితంగా!

## 1పేతురు సంక్షిప్త వివరణ:

ప్రారంభం: 1:1
**1. రక్షణ (1:1–2:10)**

ఎ) ఎన్నుకోబడిన, చెదరిపోయిన యాత్రికులకు

బి) స్వాస్థ్యము 1:3-5

సి) పరీక్షలో ఆనందం 1:6-9

డి) రక్షణ ప్రత్యక్షత 1:10-12

ఈ) క్రైస్తవ జీవితం 1:13-16

యఫ్) దేవునియందు నమ్మిక యుంచుము 1:17-21

జి) రక్షణయొక్క ఔనత్యం 1:22-25

హెచ్) బైబిలుకు విధేయుడవుకమ్ము 2:1-3

ఐ) క్రీస్తే మన బండ (2:4-8)

జె) యాజకత్వపు ఆధీక్యత 2:9-10

**2. విధేయత (ప్రవర్తన) 2:11-3:12**

ఎ) ప్రభుత్వానికి లోబడాలి 2:11-17

బి) అన్యాయపు శ్రమలకు లోబడాలి 2:18

సి) భర్తకు లోబడాలి 3:1-6

డి) భార్యలను భర్తలు ప్రేమించాలి 3:7

ఈ) ఇతర విశ్వాసులతో సక్యత 3:8-12

యఫ్) ఇతరులకు సాక్ష్యమివ్వాలి 3:15

జి) క్రీస్తే మన మాదిరి 3:22

హెచ్)రాబోయే తీర్పును దృష్టిలో పెట్టుకొని జీవించాలి 4:7

ఐ) ప్రేమతో, సేవా. సహవాసం 4:8-12

జె) సంఘనాయకులు 5:1-4

కె) ఇతర విశ్వాసులకు లోబడుట 5:5

ఎల్) దీవించబడుటకు దీనత్వం 5:6-7

**3. శ్రమలు (3:13-5:11)**

ఎ) అన్యాయంగా శ్రమలు భరించుట 2:18-20

బి) యేసు మన కోసం శ్రమ పొందెను 2:21-25

సి) కీడు కోసం గాక మంచి కోసం శ్రమపొందెను 3:13-14, 16,17

డి) మరణం పొందేలా శ్రమ పొందిన యేసు మన మాదిరి 3:18-22

ఈ) జీవితంలో యేసు శ్రమ మనకు మాదిరి 4:1-6

యఫ్) క్రీస్తుకోసం శ్రమపొందుట దేవునికి మహిమను తెస్తుంది 4:12-16

జి) దేవునియందు నమ్మకం ఉంచుట 4:17-19

హెచ్) విశ్వాసంచే సాతానును ఎదిరించాలి 5:8

ఐ) ఇతర విశ్వాసుల ఉదాహరణ 5:9

జె) శ్రమలు దీవెనలు తెస్తాయి 5:10

ముగింపు: 5:12

# 2 పేతురు : విశ్వాసాన్ని కాపాడుకొనుట




**శీర్షిక:** 2 పేతురు
**రచయిత:** పేతురు
**రచన తేదీ:** క్రీ.శ. 64
**రచన స్థలం: తెలియదు** (రోమ్ ?)
**ఎవరికోసం వ్రాయబడింది:** చెల్లాచెదరైన విశ్వాసులైన యూదులకు
**ముఖ్య వచనం:** 'మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలె మీలోను అబద్ధప్రవక్తలు ఉందురు; వీరు తమ్మును కొనిన ప్రభువును కూడా విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసుకొనుచు నాశనకరమైన భిన్నాభిప్రాయాలను రహస్యంగా బోధించుదురు' (2 పేతురు 2:1)
**ముఖ్య పదం:** "జ్ఞానము" (16 సార్లు) తీర్పు (4 సార్లు)
**అంశం:**అబద్ధబోధకుల దాఢికి వ్యతిరేకంగా విశ్వాసులను బలపరచి నిశ్చయతను ఇచ్చుట.

ఆరంభ సంఘానికి పేతరు మొట్టమొదటి నాయకుడు, పౌలు రెండవ నాయకుడు. అపొస్తలుల కార్యాలు గ్రంథం మొదటి సగ భాగము పేతరు పరిచర్యను, రెండవ సగ భాగము పౌలు పరిచర్యను వివరిస్తుంది. శైవ దశలోవున్న సంఘాన్ని పేతురు ఎంతో ఓర్పుతో సాకెను. తరువాత పౌలు ఎదిగిన సంఘాన్ని క్రమశిక్షణలో పెంచెను. యేసు భూమిమీద ఉన్నప్పుడు పేతురు ఆయనతో ఉన్నాడు గాని పౌలు లేడు. పేతురు సామాన్య మత్స్యకారుడు, పౌలు సుశిక్షుతుడైన ఉన్నత శ్రేణి మత నాయకుడు.పేతురు ముఖ్యంగా యూదుల మధ్య,సేవ చేశాడు, పౌలు అన్యుల మధ్య సేవ చేశాడు. అయినప్పటికి వారిరువురు ప్రభువును ఏక కాలంలో సేవించిరి. ఇద్దరు కూడా రోమ్‌లో హతసాక్షులైయ్యారు. మొదటిసారి హింసలు చెలరేగినప్పుడు పేతురు తలక్రిందులుగా సిలువవేయబడెను. పౌలు రోమా పౌరుడు గనుక తేలికైన మరణం, శిరశ్ఛేదనం చేయబడెను. వారి మరణానికి ముందు ఇద్దరు కూడా గ్రంథాలను వ్రాశారు. కొద్ది రోజుల్లో మరణిస్తానని వారికి తెలుసు, ఏది జరిగినా నమ్మకంగా ఉండి విశ్వాసాన్ని కాపాడుకోవాలని తమ అనుచరులను ప్రోత్సహిస్తూ పత్రికలను వ్రాశారు. వారికి ఏమి జరిగిన, ఇద్దరు కూడా దేవునియందు నిశ్చలమైన

విశ్వాసాన్ని, ధైర్యాన్ని వ్యక్తపరిచారు. చివరి రోజుల్లో విశ్వాస భ్రష్టత్వాన్ని గురించి హెచ్చరించారు.
2 తిమోతి అంశం – "విశ్వాసపూరిత సేవ"; 2 పేతురు అంశం – "విశ్వాసాన్ని కొనసాగించుము". పేతురు 1,2 పత్రికలను చెదరిపోయిన విశ్వాసులైన యూదులను ఉద్దేశించి వ్రాశాడు. 1 పత్రికలో సంఘం బయటనుండి వచ్చే శ్రమలను ఎలా ఎదుర్కోవాలో వ్రాశాడు. 2వ పత్రికలో సంఘంనుండి ఎదురయ్యే శ్రమలను గురించి (అబద్ధ బోధకులు, విశ్వాస భ్రష్టత్వం) వ్రాశాడు. సంఘం లోపలినుండి ప్రబలిపోయే విషం అత్యంత అపాయకరమైనది. దానికి విరుగుడు విశ్వాసాన్ని కొనసాగించుటయే. నిజమైన బైబిలు సిద్ధాంతాలకు నమ్మకంగా ఉండాలి. మనలను మనం కాపాడుకునే శ్రేష్ఠమైన విధానం ఎదురుదాడికి దిగడమే. అబద్ధబోధకుల విషయంలో కూడా ఇది నిజము.
**1. విశ్వాసపు ఒప్పుకోలు:** (1:3–21) ఏది జరిగినప్పటికీ విశ్వాస నడకను కొనసాగించాలి అని పాఠకులను పేతురు బ్రతిమిలాడుతున్నాడు. మనలనలు మన విశ్వాసాన్ని ప్రస్తుతం కాపాడుకుంటే నిత్యత్వంలో ప్రతిఫలం పొందుతాం. పేతురు తన వాదాన్ని సమర్థించుకొనుటకు తన స్వంత సాక్ష్యాన్ని, లేఖనాల ఆధారాలను వాడుతాడు. విశ్వాసులు తమ విశ్వాసం విషయంలో ఆరోగ్యంగా ఉంటే వారి మధ్యలోకి అబద్ధబోధకులు అడుగుపెట్టుటకు సాహసం చేయరు.
**2. విశ్వాస విషయంలో పోరాడాలి** (2:1–22) ఇంతకు ముందు కూడా అబద్ధ బోధకులు ఉన్నారు, భవిష్యత్‌లో కూడా ఉంటారు. వారు అసలు సత్యాన్ని బోధించక కల్పితమైన వాటిని బోధిస్తారు. సత్యాన్ని కప్పిపుచ్చి నెమ్మదిగా అబద్ధాన్ని జొప్పిస్తారు. లూసీఫరుతో పడద్రోయబడిన దేవ దూతలకు తీర్పు తీర్చబడునట్లు, నోవహు తరంలోని ప్రజలవలెను, సొదొమా గొమొఱ్ఱావలెను వారు కూడా తీర్పుకు గురౌతారని పేతురు చెబుతున్నాడు. వారి ప్రవర్తన, బోధను పేతురు చీల్చి చెండాడాడు. అయితే భక్తిగలవారిని దేవుడు కాపాడుతాడు.
**3. భూమి అంతం** (3:1–18) అబద్ధ బోధకులు యేసు రెండవ రాకడను తృణీకరిస్తారు. యేసు తిరిగి రాకపోతే ఆయన అబద్ధికుడౌతాడు, ఆయన దేవుడు కాదు, అవిశ్వాసులకు శిక్ష ఉండదు. విశ్వాసులకు బహుమానాలు ఉండవు. ప్రభువు దినము ఏ విధంగా ఉంటుందో పేతురు సవివరంగా వ్రాశాడు. విశ్వాసులను దేవుడు సంరక్షిస్తాడు,

అవిశ్వాసులకు తీర్పు తీర్చుతాడు. ఇంత వరకు అంతం రాలేదు అంటే అది దేవుని కృప, అనేకులు ఇంకా పశ్చాత్తాపపడి మారుమనస్సుపొందుటకే. నమ్మకంగా ఉండుటకు విశ్వాసులను ప్రేరేపిస్తూ పేతురు ఈ విషయాలను వ్రాశాడు. సిద్ధంగా ఉండండి, యేసు ఏ క్షణాన్నైనా రావొచ్చును. నీవు సిద్ధంగా ఉన్నావా? ఆయన రాబోవుచున్నాడనే స్పృహలో నీవు జీవిస్తున్నావా? నీవు సిద్ధంగా ఉన్నావా?

## 2 పేతురు పత్రిక సంక్షిప్త వివరణ:

ప్రారంభం 1:1-2

1.విశ్వాసపు ఒప్పుకోలు (కృపలో ఎదుగుట) -1

ఎ) దేవునితో నడవాలి అని ఆన బెట్టుట 1:3-11

1. సరిగ్గా ఆరంభించుటకు రహస్యము 1:1-4
2. సరిగ్గా కొనసాగించుటకు రహస్యము 1:5-9
3. సరిగ్గా పూర్తిచేయుటకు రహస్యము 1:10-11

బి) దేవుని వాక్యంచే సవాలు 1:12-21

1. అపొస్తలుల సాక్ష్యం 1:12-18
2. లేఖనాల అధికారం 1:19-21

2. విశ్వాస విషయంలో పోరాటం (జ్ఞానంలో ఎదుగుట) -2

ఎ) అబద్ధబోధకుల సిద్ధాంతాలు 2:1-3

బి) అబద్ధబోధకుల అంతం 2:3-9

1. అంతం సమీపంగా ఉంది 2:3
2. అంతంయొక్క స్వభావం 2:4-9

సి) అబద్ధబోధకుల క్రియలు 2:10-22

1. వారి నడత బట్టబయలు చేయబడింది 2:10-14
2. వారి బోధ బట్టబయలు చేయబడింది 2:15-19
3. వారి అనుచరులు బట్టబయలు చేయబడ్డారు 2:20-22

3. విశ్వాస విషయంలో పరిపక్వత (నిరీక్షణలో ఎదుగుట) -3

ఎ) ప్రభువు దినము నిరాకరణ 3:1-9

1. గతంలో సహజాతీత చొరవ నిరాకరణ 3:1-7

1. ప్రస్తుతం సహజాతీత చొరవ నిరాకరణ 3: 8-9

బి) ప్రభువు దినము యొక్క విడుదల 3:10-13

1. ప్రకృతి విడుదల 3:10

2. విశ్వాసుల విడుదల 3:11-12

సి) ప్రభువు దినము యొక్క ఆలస్యం 3:14-15

1. జాగ్రత్తగా ఉండుటకు ఈలస్యం - విశ్వాసి 3:14

2. అంతంయొక్క ఆలస్యం - అవిశ్వాసం 3:15

డి) ప్రభువు దినము యొక్క సిద్ధాంతం 3:15-18


1. పౌలు ప్రకటన 3:15

2. అజ్ఞానంచేత అపార్థం 3:16

3. వాక్యంతో సమర్థన 3:17

4. క్రీస్తుమీద ఆధారపడుట 3:18

# 24. పౌలు




**ముఖ్య సంఘటనలు** : ఆరంభ సంఘంయొక్క ఎదుగుదల

**ముఖ్య ప్రజలు:**పౌలు మరియు అతని సహాయకులు

**బైబిలులోని గ్రంథం:** అపో.కా. 13-26 అధ్యాయాలు, యాకోబు, పౌలు పత్రికలు

**ముఖ్య వచనం: 1తిమోతి 4:7-8-**

"మంచి పోరాటం పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇక మీదట నా కొరకు నీతి కిరీటముంచబడివున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమేగాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించువారికిని అనుగ్రహించును."

**కాలము :** క్రీ.శ. 34-96

**ఈ సమయంలో లోక సంఘటనలు:** తోమా భారత దేశానికి వచ్చి సంఘాన్ని స్థాపించెను. రోమ్ వేల్స్‌ను జయించెను.క్లౌడియాస్ తన భర్తకు విషమిచ్చి తంపి తనకుమారుడైన నీరోను చక్రవర్తిగా చేసెను (అయితే తరువాత నీరో తన తల్లినే హతమార్చాడు).రోమ్ యూదయ ప్రాంతాన్ని అగ్నికి ఆహుతి చేసింది. రోమ్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినందుకు టైటస్ చక్రవర్తి యెరూషలేమును ధ్వంసం చేశాడు. వెసూవియస్ పర్వతం విస్ఫోటంచెంది 20 వేల మంది చనిపోయారు.

**భౌగోళిక స్థలం:** ఆదిమ సంఘం ఎదుగుతూ విస్తరిస్తూ ఉండగా అంతర్గతంగాను బాహ్యంగాను వ్యతిరేకత ఎదుర్కొన్నది. సరైన మార్గంలో సంఘాన్ని నడిపించగల సమర్థుడైన నాయుడు కావలసివచ్చెను. పేతురు శైవ దశలోవున్న సంఘానికి నాయకత్వం వహించాడు. అయితే అగ్ని జ్వాలలవలె విస్తరిస్తూవున్న సంఘాన్ని

నియంత్రించుటకు పౌలుల్లాంటి సమర్ధుడు అవసరం ఉండెను. విద్యాపరంగాను, వ్యక్తిత్వపరంగాను పౌలు ఘనుడు. ఆరంభంనుండి సంఘంలో దేవుడు పౌలును వాడుకొనెను. అలాగే పౌలును యేసులా మార్చుటకు దేవుడు సంఘాన్ని వాడుకొనెను.

యేసుతో ఆరంభమైన అద్భుతాల కాలం ఈ సమయాలలో కూడడా కొనసాగింది. అయితే క్రీ.శ 38 వచ్చేసరికి శిష్యులద్వారా జరిగే అద్భుతాలు తెరమరుగైయ్యాయి. పేతురు లుద్దలో ఎనిమిది ఏండ్లుగా పక్షవాయువుతో మంచంపట్టియున్న ఐనెయును బాగుచేసెను (అ.కా. 9:32-35). యొప్పేలో మరణించిన దొర్కా అనే స్త్రీని సజీవురాలుగా అప్పగించెను (9ఎ36-43) సువార్తను జనులు ఆసక్తితో వినేలా చేయుటకు దేవుడు ఈ అద్భుతాలను వాడెను. ఈ అద్భుతాలు మాటదారవా లేదాా్పర్శద్వారానే జరిగాయని గమచించండి.త స్వస్థలు వెంటనే, సంపూర్ణంగా శాశ్వతంగా ఉండేలా జరిగాయి. ఏదో కొందరు మాత్రమేగాక అందరూ స్వస్థపరచబడ్డారు. సకల విధములైన రోగాలు మాయమైపోయాయి. చనిపోయన వారు సహితం తిరిగి లేచారు. సువార్తలో శక్తి ఉందని మారిన జీవితాలు సజీవంగా ప్రజల కండ్లఎదుట ఉండగా అద్భుతాల అవసరత తగ్గిపోయింది. క్రీ.శ. 60 వచ్చేసరికి కొందరే స్వస్థపడ్డారు.ఎపఫ్రోదేతు మరియు పౌలు శరీరంలో ముల్లుఉంచబడెను. వారు దానిని నుండి విడుదలపొందలేదు. (ఫిలి 2:25-27) క్రీ.శ. 67లో బహుకొద్దిమంది మాత్రమే స్వస్థపడ్డారు.ట్రోఫియస్, తిమోతి జీర్ణకోశసంబంధమైన వ్యాధి కలిగి ఉండి దాని నుండి స్వస్థతనొందలేదు(2 తిమోతి 4:20) మారిన జీవితాల సాక్ష్యాన్నివాడి సువార్తలో శక్తి ఉందని దేవుడు నిరూపిస్తాడు. అందుకే ప్రస్తుత కాలంతో యేసుకోసం పవిత్రమైన జీవితాన్ని జీవించుట చాలా ముఖ్యం. ఎందుకంటె మనలను బట్టి ఇతరులు యేసునొద్దకు చేరుతారు.

# 24ఎ. పౌలు - నేపథ్యం

సంఘాన్ని వ్యతిరేకిసున్నా లేదా మద్దతు పలుకుతున్న నూటికి నూరుశాతం కృషి చేసే వ్యక్తులలో పౌలు ఒకరు. సగం పనిని ఆయన ఎన్నడు చేయలేదు.

**పుట్టు పూర్వోత్తరాలు:** పౌలు అనేది లాటిన్ (రోమా) పేరు, యూదా సాంప్రదయం ప్రకారం, ఆయన పేరు సౌలు. ఇంట్లో ఆ పేరుతోనే పిలిచేవారు. పౌలు ముత్తాత, బెన్యామీను గోత్రానికి చెందినవాడు ఆయన గలీలయాలోని గిల్గాల్ ప్రాంతాన్ని విడిచి టార్సుకు వెళ్లెను.

**స్వంత పట్టణం :** టార్సస్ సుసంపన్నమైన, స్వయంపాలన చేసుకునే 5 లక్షల జనాభాగల పట్టణము. ఆర్థిక, విద్యాపరంగా ముఖ్య కేంద్రంగా విలసిల్లిన పట్టణం, యూదులకు అది లోక సంబంధమైన పట్టణం, అక్కడే తమ విశ్వాసాన్ని కాపాడుకుంటూ జీవించాల్సి వచ్చింది.

**తల్లిదండ్రులు :** పౌలు తండ్రి ధనవంతుడైన పరిసయ్యుడు. స్థానికంగా లభ్యమయ్యే ఉన్నితో పొడవాటి విశాలవంతమైన డేరాలను కట్టేవాడు. అతడు రోమా పౌరుడు. రోమా పౌరసత్యం ఆధిక్యత. పౌలు తల్లి గురించి అంతగా తెలియదు. ఆమె రోగంతో పౌలు చిన్నతనంలోనే చనిపోయి ఉంటుంది. ఆయనకు ఒక చెల్లెలు ఉండేది, ఆమె యెరూషలేములో తమ బంధువుల యొద్ద పెరిగిందని చెబుతారు.

**విద్యాభ్యాసము :** ఇంటి యొద్ద చదువుకున్నాడు. సమాజమందిరాలలో హెబ్రి భాషను నేర్చుకున్నాడు. 13వ ఏటనే యూదుల చరిత్ర, పద్యకావ్యం, ప్రవక్తల విషయాలలో ప్రతిభను కనబరిచేవాడు. శ్రేష్టమైన మేథాశక్తి, జ్ఞాపకశక్తిని కలిగి ఉండెను.

**భాష :** చిన్నతనంలోనే గ్రీకు భాషను నేర్చుకున్నాడు. ఇంటిలో యూదులు అరామిక్ భాషను మాట్లాడేవారు. బైబిలును పఠించుటకు అధ్యయనం చేయుటకు హెబ్రీ భాషను వాడేవారు. లాటిన్ కూడా పౌలు మాట్లాడేవాడు, వ్రాసేవాడు. ఆయన బహుభాషా కోవిదుడు.

**ఉద్యోగం :** డేరాలు కుట్టే వృత్తి. ప్రతి యూదుడైన వాడు ఏదో ఒక వృత్తిలో ప్రావిణ్యము పొందాలి. డేరాలను సైన్యంలోవున్నవారు, వ్యాపారస్థులు, సంచారా జీవులు వాడేవారు. పౌలు డేరాలను కుట్టడంలో దిట్ట. డేరాలను తయారు చేస్తూనే తన మేదస్సుకు పదును పట్టేవాడు. దేవుని మీద, యూదులు విశ్వాసం మీదే దృష్టిని పెట్టి ఆలోచించేవాడేమో బహుశ.

**విశ్వాసం :** తార్సులో అతడు జీవించినప్పటికీ, అక్కడ ఆయన మనస్సు ఉండేదికాదు. అక్కడ బయలుదేవత ఆరాధన, అనైతికత, హింసలు ఎక్కవగా ఉండేవి గనుక తన పితరుల భూభాగంలో ఉండాలనే ఆశ, ఆసక్తి అతనికి ఉండేది.

**కుటుంబం :** పౌలు కుటుంబ జీవనం దేవుని ఆజ్ఞలను పాటించేవిగా ఉండేది. యూదులో పరిసయ్యులు చాలా నిష్ఠగల వారు, ఆచార సాంప్రదాయాలను కచ్చితంగా పాటించే కుటుంబం పౌలుది.

**ఎదుగుదల :** బహుశా మొట్ట మొదటి సారి 13 ఏట బార్‌మిజువా (నిబంధన కుమారుడు) అనే సంస్కారం తరువాత అతడు తన తండ్రితోపాటు, ఇతర యూదులతో పాటు యెరూషలేమును దర్శించి ఉంటాడు. అక్కడ ఉన్న తన చెల్లెలును చూచుటకు ప్రత్యేకంగా వెళ్లి ఉంటాడు. తరువాత కాలంలో, గమలియేలు అనే రబ్బీ దగ్గర శిక్షణ పొందుటకు వెళ్లెను. యేసు కూడా తన 12ఏట బార్‌మిజువా దశగుండా వెళ్లే సమయంలో గమలియేలు దగ్గర కొంత సమయం గడిపెను. అక్కడ పౌలు సుదీర్ఘకాలం పాటు శిక్షణపొందెను. హెబ్రి లేఖనభాగలాతో పాటు యూదుల వివరణలను, వ్యాఖ్యాలను అధ్యయనం చేయాల్సివుండెను. మిష్నా, గెమెర్రా, టార్గుమ్, అందరిలో కూడా పౌలు ఎంతో ప్రతిభాశాలిగా నిలిచెను. హేతుబద్ధమైన ఆలోచనా సరళి, అమోఘమైన జ్ఞాపకశక్తి, సృజనాత్మకతో ఆలోచనా ధోరణి మరియు విశ్లేషణాత్మక అధ్యయనం అతని సొంతం. ఎన్నో ఉన్నతమైన ఆశలు అతనికి ఉండెను గనుక, ఎక్కువ మంది స్నేహితులను ఆయన సంపాదించుకోలేక పోయెను. ఇతర విద్యార్థులు బాహ్యంగా, లోకులను మెప్పించడానికే అన్నటుగా జీవిస్తున్నప్పుడు పౌలు మాత్రం యదార్ధంగా ఉండేందుకు ప్రయత్నించెను. అయినా బాహ్యంగా పరిపూర్ణత సాధించినట్లుగా అగుపడినప్పటికి అంతరంగంలో గర్వం, లోభం, కామంతో

నిరంతరం పోరాడాల్సి వచ్చెను.

**తార్సుకు తిరిగివచ్చుట :** 30వ ఏట పౌలు యెరూషలేము నుండి తార్సుకు తిరిగి వచ్చెను. అక్కడ సమాజ మందిరంలో ఒక నాయకునిగా లేఖనాలను బోధించే బోధకునిగా సేవచేస్తూ, తన పోషణ నిమిత్తం గుడారాలను కుట్టేవాడు. గుడారాలు కుడుతున్నప్పుడే పౌలుకు బర్నబాతో పరిచయం ఏర్పడింది.

**భౌతిక రూపం :** పౌలు మంచి దేహదారుద్యంగల వాడు. అయితే 5 అడుగులకంటే అటుఇటు ఎత్తుగలవాడు. బాగా పెరిగిన జుట్టు, విశాలమైన భుజాలు, కనుబొమ్మలు ఒకదానికొకటి కలిసిపోయి ఉండేవి. పొడిగాటి ముక్కు మారుమనస్సు అనుభవంతో కంటికి సంబంధించిన జబ్బు అతనికి ఉండెను, స్నేహితులకు శుభ్రతలేనివానిగాను, శత్రువులు అతనిని ఎవరిని దరిచేరనియ్యనివానిగా భావించేవారు. అయితే లోకం మీద అతని ప్రభావం అతని భౌతిక రూపంనుండి కలుగలేదు.

**వివాహం:** పౌలు జీవితం గురించి అంతగా లోకానికి తెలియదు. తన రచనలనుండి, యూదుల చరిత్రనుండి, సంప్రదాయల నుండి కొంత సమాచారాన్ని సేకరించవచ్చును. ఒక సారి పెండ్లి చేసుకొని ఉంటాడు. ఒక కుమారుడు కూడా ఉండెనని విశదమౌతుంది. అయితే భార్య కుమారుడు అంటు వ్యాధి సోకి ఒకే సారి చనిపోయారు. అందును బట్టి పౌలు ఎంతో కృంగిపోయాడు. ఏప్రిల్ 14 క్రీ.శ. 33లో టార్సస్‌ను విడిచి యెరూషలేముకు తిరిగి వచ్చాడు. ఆ రోజున మధ్యాహ్నం పన్నెండు గంటల సమయంలో చిమ్మ చీకటి కమ్ముకుంది 3 గంటలకు భూమి కంపించింది తరువాత సూర్యుడు కనిపించెను, ఈ విషయాలు నిజంగానే సహజాతీతంగా అనిపించాయి , యేసుక్రీస్తు సిలువ వేయబడిన దినమది. ఈ విషయాలను బట్టి ఎంతో విస్తుపోయాడు, పౌలు నిష్టగల యూదుడైయుండి ఇలాంటి విమతాన్ని ఆదిలోనే త్రుంచి వేయాలని కంకణం కట్టుకున్నాడు. యేసును మెస్సీయాగా భావించి, ప్రకటించే వారిమీదికి తన అక్రోశాన్నంతటిని వెళ్ల కక్కేందుకు పౌలు సిద్ధమైయ్యెను. ఈ నూతన ఉద్యమాన్ని ఏ విధంగానైనా వ్యతిరేకించాలని పౌలు తన శాయశక్తుల ప్రయత్నించెను.

**హింసించే పౌలు :** తాను పోగొట్టుకున్న కుటంబం యొక్క జ్ఞాపకాలనుండి బయటపడుటకు నూతనంగా ఆరంభించిన ఉద్యమాన్ని అడ్డుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగాడు పౌలు. అతనిలో వున్న సంకల్పంతో ముందు సాగాడు పౌలు. అతనిలో వున్న శూన్యతను నింపడానికి ఈ బాధ్యతను భుజాన వేసుకున్నాడు. యెరూషలేము వీధుల్లో గుడారాలను కట్టేవానిగా జీవించాడు. అదే సమయంలో మత నాయకులతో వాదిస్తూ సమయము గడిపాడు. యెరూషలేములో పరిసయ్యుడైన నాయకునిగా పేరుపొందాడు. తనను మెచ్చుకొనిన, గౌరవించిన వ్యక్తులు, నికోదేము, అమరతయ యోసేపు మరియు స్తెఫను లాంటి వారు యేసు శిష్యులై తనకు శత్రువులైనారు. సన్హెడ్రిన్ సభలో అందరికంటె చిన్న వయస్సుగల సభ్యుడు పౌలు. ఈ విధంగా ఇశ్రాయేలు దేశంలో ఎంతో ప్రభావం గల వ్యక్తి పౌలు. తన భవిష్యత్తు అంతా తన ఎదుటే ఉంది.

**ఆధ్యాత్మిక తృష్ణ :** అయినా, పౌలు జీవితంలో ఏదో ఒక వెలితి కనబడుతుంది. జీవితంలో నిజమైన అర్థం, ఉద్దేశం కోసం వెదుకుచుండెను. ఒక పరిపూర్ణమైన యూదుడుగా ఉండుటకు ఎంత గట్టిగా ప్రయత్నించిన కొద్ది అంతా శూన్యత అతనిలో కనబడుచుండెను. కొద్ది కాలానికి పరిపూర్ణంగా ఉండాలనే ప్రయత్నాని మానుకున్నాడు. ధర్మశాస్త్రం, సంప్రదాయం భారాన్ని మోయలేని స్థితిగా వచ్చెను. అయితే దేవుని వెదుకుటకు మరో మార్గం అతనికి తెలియదు. ఇలాంటి నిష్పృహా, నిరాశలో యూదా మతానికి శత్రువులుగా భావించిన వారిమీద తన ఉక్రోషాన్ని వెల్లగక్కెను. తాను ఆశిస్తున్న శాంతి సమాధానం వారు అనుసరిస్తున్న మార్గంలో దొరుకునని వారు ప్రకటిస్తున్నప్పుడు మరింత వారి మీద ద్వేషాన్ని పెంచుకున్నాడు. వారితో చేసే పోరాటాన్ని వ్యక్తిగత వైరంగా భావించాడు.

**కేవలం యేసే సంతృప్తి పరుస్తాడు :** లోకం ఇచ్చే సమస్తాన్ని పౌలు పొందుకున్నాడు. కావలసిన వాటన్నింటిని సంపాదించుకోగలిగాడు, మంచి కుటుంబం ఉంది, మంచి చదువు, పోషణనిచ్చే వృత్తి, హెబ్రీ గ్రీకు భాషలలో ప్రావీణ్యత. మంచి రబ్బీగా సన్హెడ్రిన్ సభలో సభ్యునిగా మంచి పేరుంది. యువకునిగా మంచి భవిష్యత్ ఉంది.

పరిసయ్యునిగా యూదా మతనిష్టత కలిగి ఉన్నాడు. అయితే అంతరంగంలో ఏదో ఒక కొరత, లోటు అతనిని వెంటాడుతూ ఉంది. అతనిని సంతృప్తి పరచగల ఒకే ఒక వ్యక్తి – యేసు. ఆయనను పొందలేదు. తన అవసరాలను తీర్చగలవాడు యేసు మాత్రమే అని, పౌలు కావలిసిన శాంతి సమాధానాలను తన స్నేహితుడైన సైఫన్ చెప్పగా ఎన్నోసార్లు విన్నాడు గాని  యేసే మెస్సయా అనే సైఫను వాదనతో పౌలు ఏకీభవించలేక పోయెను. నజరేయుడైన యేసే వాగ్దానం చేయడిన మెస్సయా అయితే దానివలన తనకు, యూదా మతానికి ఎలాంటి ప్రయోజన జరుగుతుందో బాగా తెలుసు పౌలుకు. పౌలుకు తేలిసి ధర్మశాస్త్రం , ఆచార కర్మకాండలు ఇవే రక్షణకాధారాలు అని. సైఫను వాదనలను నిరోధించలేని పరిస్థితుల్లో సన్హెడ్రిన్ సభలో తనకున్న అధికారాన్ని వినియోగించుకొని సైఫన్ ను రాళ్లతో కొట్టి చంపే ఏర్పాటు చేశాడు.

**హింసలు చెలరేగాయి :** అయినా పౌలుకు మనశ్శాంతికరువైంది, మరింత కలవరం ఎక్కువైంది. పిచ్చివానివలె అతడు క్రైస్తవుల మీద దాడికి దిగెను. దేవునిపట్ల తనకున్న ఆసక్తి, తన భార్య, కుమారుడు చనిపోయిన బాధ, అధ్యాత్మికంగా అతనిలో వున్న శూన్యత, క్రైస్తవుల పట్ల అతనికున్న అసూయ, ఎందుకంటే తనకు లేనిది వారికున్నదనే వారి వాదన అతని మరింత వ్యధకు గురి చేస్తుంది. అందుకే క్రైస్తవులను నాశనం చేయాలని,హతం చేయాలని ప్రతిజ్ఞపూనాడు.. ఇండ్లలోనికి జొచ్చి, సమాజ మందిరాలలో నుండి ఈడ్చుకొని పోయి వారిని చంపేవాడు. పిల్లలను, పెద్దలను, స్త్రీలను సహితం విడిచిపెట్టేవాడుకాదు. కొట్టి,కాళ్లు చేతులు విరిచేవాడు. ఇవన్ని చేస్తున్న సమయాల్లో కూడా పౌలు సువార్తతో లోతుగా సంధించబడెను. యేసును గురించి మరింతగా తెలుసుకన్నాడు. యేసు చేసిన అద్భుతాలను ప్రత్యక్షంగా చూసిన వారు చెప్పగా విన్నాడు. యేసు భోదను గురించి తెలుసుకున్నాడు. క్రైస్తవులు ఇంతగా హింసించబడుచున్నప్పటికీ, వారి ముఖంలో ఆనందం చెక్కుచెదరలేదు. తనలో లేనిది ఏదో వారిలో ఉంది, అందుకే ఈ అసూయ.

**క్రైస్తవ్యం విస్తరణ:** ఆఖరికి యెరూషలేములో వున్న క్రైస్తవులందరు బయటికి వెళ్ళగొట్టబడ్డారు, ఈ మతానికి  యెరూషలేము సురక్షితమైన స్థలం అని భావించికొని అందరు విరుద్ధంగా నిలువ నీడ లేకుండా పోయింది. ఆ విధంగా చెదిరిపోయిన విశ్వాసులు సువార్తను వ్యాప్తి చేశారు. అందుకు కారణం పౌలే. అగ్నిని ఆర్పే

ప్రయత్నంలో ఆది అంటుకునేలా చేసినట్లు యెరూషలేము నుండి బయటికి తరుమబడిన వారు తమలో యేసు క్రీస్తును గురించిన సందేశాన్ని కొనిపోతున్నారని, పౌలు గ్రహించెను. క్రైస్తవ్యాన్ని సమూలంగా తుడిచిపెట్టాలనే దృడ సంకల్పాన్ని పౌలు కలిగివుండెను. ఇప్పుడు గనుక ఆపకపోతే ఇంకెప్పుడు ఆపలేనతంగా విస్తరిస్తుందని పౌలు భావించెను. దమస్కులో గుండా ఇప్పటికే విస్తరిస్తుంది.

**దమస్కు మార్గంలో:** దమస్కు పట్టణంలో అధిక శాతం యూదులు నివాసం చేస్తున్నారు. అక్కడ ఈ నూతన సందేశం విస్తృతంగా వ్యాప్తి చెందించి. అధికారికంగా అనుమతి పత్రాన్ని పొంది లేవీయులైన యూదా సైన్యాన్ని వెంటబెట్టుకొని దమస్కు పట్టణానికి అక్కడున్న క్రైస్తనులను హింసించుటకు బయలు దేరాడు. దమస్కు చేరుటకు గాడిద మీద నాలుగు రోజులు పడుతుంది 150 మైళ్ల దూరం. గలిలయలో నుండి ప్రయాణమై గోతాను కొండలను, హెబ్రోను పర్వతాలను దాటి పోవాలి. ఈ స్థలంలో దేవుని ప్రజలు ఏ విధంగా వారిని తోడుకొని వచ్చెనో వాటి తాలూకు జ్ఞాపకాలు మనస్సులో మెదిలాయి. తన పితరులు పొందిన విజయాన్ని సంతృప్తిని నేడు పౌలు ఎందుకు కనుగోనలేక పోవుచున్నాడు. దోషభారంతో నింపబడి, కొట్టిమిట్టాడుచున్నాడు. సంఘాన్ని హింసించే పని విజయవంతం అనిపించినా సంతృప్తి మిగల్చడం లేదు. యూదా మతాన్ని కాపాడు కొనుటకు తను చేసే ప్రయత్నం వలన అనేకలు ఇబ్బంది పడుచున్న తన పనిని సమర్ధించుకున్నాడు. అయినా ఈ క్రైస్తవులలో ఏదో ఒక వింత కనబడుచున్నది.

**మారు మనస్సు!** సూర్యనికంటే తీక్షణమైన వెలుతురు, దేవుని షెఖీనా మహిమ పౌలు మీద పడింది. పౌలుతో పాటు అనేకులు ప్రయాణిస్తున్నారు. ఆ వెలుగు ఎదుట అందరు పడిపోయారు. అందరికి శబ్ధం వినబడింది గాని పౌలుకు మాత్రమే మాటలు వినబడ్డాయి. నన్నెందుకు హింసించుచున్నావు? పౌలు వయస్సుగల వ్యక్తి ఆ మాటలను పలికెను. ఆ వ్యక్తిని తాను ఇది వరకు ఎన్నడు చూడకపోయినా ఆ వ్యక్తి ఎవరో తెలిసిపోయింది. తనలో వున్న సందేహాన్ని నివృత్తి చేసుకొనేందుకు "నీవు ఎవరు?" అని ప్రశ్నించాడు. "నేను యేసును" అని తాను అన్నట్లు జవాబు వచ్చెను. వెంటనే తాను ఎవరినైతే హింసించుచున్నాడో వారి పట్ల ప్రేమ భావన అతనిలో కలిగెను. యేసు తనను ప్రేమిస్తున్నాడు. అనే విషయం పౌలుకు

తెలిసిపోయింది. వెంటనే పౌలు తనకు తాను సమర్పించుకున్నాడు. తన పాత దైవజ్ఞాన వాదాలు కరిగిపోయియి. తన తోటి యూదులు ఏమనుకుంటారో అనే భావన రాలేదు, యూదా మతం యొక్క భవిష్యత్ ఏమౌతుందో అనే భావం లేదు, స్తైఫను సరైనదే చెప్పాడు, పౌలు అను నేనే తప్పు అని గ్రహించెను. వెంటనే అతనిలో ఎంతో శాంతి సమాధానం కలిగింది. నజరేతువాడైన యేసుకు తన జీవితాన్ని నూటికి నూరుపాళ్లు సమర్పించుకున్నాడు.

యూదుల మెస్సయా యేసే, దేవుడే మానవునిగా అవతరించెను అని గ్రహించాడు. పౌలు ఇప్పుడు నూతన ప్రభువుని, యజమానునికి సంపూర్ణంగా సమర్పించుచున్నాడు, తన శేష జీవితాన్ని అతనికే అంకితమిచ్చెను.

**నూతన జీవితంలో మొదటి కొద్ది రోజులు :** పౌలు తరువాత మూడు రోజుల వరకు గ్రుడ్డివాడుగా ఉండెను. వాస్తవానికి కండ్ల సమస్యతో జీవితాంతం బాధపడెను. యాకోబు జీవితంలో జీవితాంతం కుంటితనం ఉన్నట్లే, పౌలు జీవితంలో కంటి చూపుకు సంబంధించిన సమస్య ఉండెను. ఈ సమస్య యేసుతో ముఖా ముఖిగా ఎదురించిన సంఘటనను నిరంతరం గుర్తు చేస్తుంది. ఈ మూడు రోజులు ఆహారం, నీళ్లు ద్యాసే లేకుండా గడిపాడు. గర్వం, అహంభావం, అతిశయం అంతా మటు మాయమై పోయెను. నూతన ఆలోచన వైఖరీ, మనస్సులో శాంతి, సమాధానం కలిగెను. దమస్కు పట్టణంలోనికి ఒకరి సహాయంతో కొనిపోబడెను. జయించే వీరుడు కాదు, ఇప్పుడు జయించబడిన తప్పిపోయిన వ్యక్తి. ఆలోచించుటకు ఎంతో సమయాన్ని అతడు కలిగి ఉన్నాడు. స్తెఫను అతని మనస్సును విస్ఫోటంలా పేల్చివేశాడు. స్తైఫను వాదాన్ని క్రమక్రమంగా నెమరువేసుకున్నాడు. ప్రతి మాట పదునైన కత్తివలె హృదయంలోకి గుచ్చుకొనిపోయాయి. ఇంత గ్రుడ్డిగా ఎలా ప్రవర్తించాను? అని తనకు తానే ప్రశ్నించుకున్నాడు. ఇంత గొప్ప సత్యాన్ని ఏవిధంగా నేను గ్రహించకుండా ఉన్నాను? ఇప్పుడది ఎంతో స్పష్టంగా గోచరమైంది. దోషం, విచారం అలలలో కొట్టుకొని పోయాయి. స్తెఫను మాటలు నిరంతరం ఉండిపోతాయి. పౌలు సందేశానికి స్తెఫను మాటలు పునాది. స్తెఫను పౌలు సందేశాల ద్వారా సజీంగా ఉన్నాడు. దేవుడు అననీయను పౌలు యొద్దకు పంపించాడు. పౌలు రాకూడదు అని అననీయ ప్రార్థన చేయుచుండెను గాని ఇప్పుడు దేవుడే అననీయను పౌలు యొద్దకు

పంపిస్తున్నాడు. అననీయద్వారా పౌలు దృష్టిని పొంది, బాప్తిస్మము ద్వారా తన విశ్వాసాన్ని బహిరంగంగా ప్రదర్శించాడు. (నీటిలో ముంచడం ద్వారా).

తరువాత కొద్ది దినములు దమస్కులో గడిపి తక్షణమే యేసే మెస్సయా అని సమాజ మందిరంలో బోధించ నారాంభించెను. అది ఎంత అద్భుత సమయమోగదా! అయితే మరికొందరు పౌలు ఈకారణాన్ని అడ్డుపెట్టుకొని సంఘంలో ప్రవేశించి, ఎవరు క్రైస్తవులు అని పసిగట్టి వారిని హతమార్చే యత్నం ఇది అని కూడా సందేహాన్ని వ్యక్తంపరచిరి. ఈ గలిబిలి వలన దమస్కులో ఎక్కువకాలం ఉండలేకపోయెను.

**మౌలిక శిక్షణ :** తరువాత రెండు సంవత్సరాలు అరేబియా ఎడారిలో గడిపెను. క్రీ.శ. 35 వేసవికాలం మొదలు క్రీ.శ. 37 వేసవి వరకు. తన ప్రాణా న్ని దక్కించుకొనేందుకు మరియు తన నూతన విశ్వాసం గురించి ఎక్కువగా నేర్చుకునేందుకు. దేవునిమీద ఆధారపడడాన్ని గురించి నేర్చుకున్నాడు. దేవుడు పౌలుకు ఆధ్యాత్మిక సత్యాలను నేర్పించాడు. అంతేగాక ఇంతకుముందు తెలిసిన పాత నిబంధనలో పేర్కొనిన సమాచారాన్ని క్రైస్తవ విశ్వాసానికి ఏ విధంగా అన్వయించాలో కూడా నేర్పించాడు. యేసును బహుగా నేరుగా కలుసుకొనుట ద్వారా ఎక్కువగా నేర్చుకొని ఉంటాడు. ఆలోచించుటకు నెమరువేయుటకు, విశ్లేషించుటకు, తిరస్కరించుటకు బోలెడంత సమయం అతనికి ఉండెను. తాను కనుగొన్న నూతన విశ్వాసాన్ని తన తోటివారితో పంచుకునేవాడు. ఆధ్యాత్మికంగా ఎదుగుటకు అతనికి సమయం ఉండెను. మోషే కూడా ఎడారిలో ఉన్నప్పుడే దేవుని సంగతులను గ్రహించగలిగాడు. ఈ సమయాన్ని దేవుడు పౌలు ఆధ్యాత్మికంగా ఎదుగు నిమిత్తం కేటాయించెను.

**అభ్యాసము :** క్రీ.శ. 37 వేసవికాలం నుండి చివరి వరకు పౌలు దమస్కులో కొంత కాలం గడిపాడు, ఆ తరువాత యెరూషలేములో, అఖరికి తార్సులో గడిపాడు. తాను సంపాదించుకొనిన అభ్యాసాన్ని అనుదిన జీవిత పరిస్థితులకు అన్వయించుకొనుటకు ఆరంభించాడు. యేసును గురించి, ప్రకటిస్తూ, బోధిస్తూ అనుభవం గడించాడు. యెరూషలేములో కఠిన పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది ఎందుకంటే తాను క్రీస్తు కొరకు సమర్పించుకున్న విషయాన్ని వారు నమ్మలేదు. తన పాత స్నేహితుడైన బర్నబా మాత్రమే పౌలుకు మద్దతు తెలుపుతూ ఇతర విశ్వాసులకు

పరిచయం చేశాడు. విశ్వాసంలో సహోదరునిగా అతని భావించెను. హింసలు ఆగిపోయాయి, పౌలు సంఘాన్ని విస్తరిస్తూ బోయాడు, సంఘంలో శాంతి సమాధానాలు నెలకొన్నాయి. తన స్వంత పట్టణమైన తార్సును దర్శించినప్పుడు అతని తండ్రీ, ఇతర కుటుంబ సభ్యులు ఏ విధంగా స్పందించారో? తన కుటంబంలోని ఇతర సభ్యులందరు యేసును తమ స్వంత రక్షకునిగా ఎరిగితే బాగుండునని పౌలు కోరుకొని ఉండవచ్చును. సమాజమందిరం వారిచే 5 సార్లు హింసింపబడినప్పటికీ తన పరిచర్యను ఆపలేదు. అలాంటి తీవ్రమైన వ్యతిరేకత కారణం పౌలు ఆరోగ్యం బాగా దెబ్బతినిందని ఆ బలహీనత జీవితాంతం అతని వేదించిందని కొందరు చెబుతారు. తీర్సులోనే యూదా మతంతోను, తన కుటుంబంతోను పూర్తిగా తెగతెంపులు చేసుకున్నాడు.

**పరిచర్య ఆరంభం :** అక్కడి నుండి పౌలు సిరియా మరియు సిలీసియా దేశాలకు వెళ్లిపోయెను క్రీ.శ. 37 వసంత కాలం నుండి క్రీ.శ. 43 వరకు దాదాపు ఐదున్నర సంవత్సరాల కాలం పాటు పరిచర్య చేశాడు, ఎంతో నేర్చుకున్నాడు. రాబోయే మిషనరీ ప్రయాణాల కోసం దేవుడు పౌలును సిద్ధపరచుచుండెను. సువార్తను ప్రకటించెను, సంఘాలను బలపరచెను, శ్రమలద్వారా సహనాన్ని నేర్చుకున్నాడు. ఈ సమయంలోనే మరణాన్ని చవి చూసి, తిరిగి బ్రతికెను. (2 కొరింథీ 12:1-10). పౌలు జీవితంలో, హృదయంలో సంపూర్ణమైన మార్పు కలిగెను  ఇంత కాలం దొరకని  సంతృప్తి సమాధానం ఇప్పుడు దొరికింది. అతని జీవితం సమూలంగా మార్చబడింది. బాహ్యంగా యూదా మత గురువుగా ఉన్నవాడు, ఇప్పుడు యేసు శిష్యునిగా మారిపోయాడు. అంతరంగాలలో, అధమ స్థానం నుండి ఉన్నత స్థానానికి మారిపోయాడు - ద్వేషం, కలవరం పోయి  సంతృప్తి, సమాధాన స్థితికి చేరుకున్నాడు. కాలక్రమేణా పౌలు అంతియొకు వరకు చేరుకున్నాడు, బలమైన క్రైస్తవ సంఘం అక్కడ ప్రారంభమైంది, అక్కడే మొదటి సారి శిష్యులు క్రైస్తవులనబడిరి. బెన్హర్ కథకు మూలం ఇక్కడే. పౌలు ఇక్కడి సంఘంలో నాయకుడైయ్యాడు. రాబోయే మిషనరీ పరిచర్య, అన్యజనుతో కొనసాగించుటకు దేవుడు పౌలును సిద్ధపరచుచుండెను ఆ సిద్ధపాటులో భాగమే ఈ సంఘ నాయకత్వం.చూపారు. చివరి రోజుల్లో సంభవించబోయే విశ్వాస భ్రష్టత్వాన్ని గురించి హెచ్చరించారు.

# 24 బి. మొదటి మిషనరీ ప్రయాణం

యేసుక్రీస్తు నందు విశ్వాసముంచిన వారి గుంపులో మొదలైన ఉద్యమానికి అంతియొకయలోని సంఘం కేంద్రం. హింసల వలన కేంద్ర స్థానం యెరూషలేము నుండి అంతియోకయకు మారింది. అంతియొకయలోనే విశ్వాసులు మొదటిసారి క్రైస్తవులని పిలువబడ్డారు.

ఆయా దేశాల నుండి, నేపధ్యాల నుండి వచ్చిన వారిచే సంఘం వర్ధిల్లుచుండెను. అందులో అత్యంత తక్కువ స్థాయికి చెందిన వాడు సౌలు. ఇక్కడకి సౌలును తీసుకొని వచ్చింది అక్కడ నాయకునిగా ఉన్న బర్నబా. సౌలును బోధించు నిమిత్తం తీసుకొని వచ్చాడు. (అ.కా. 12:1)

**క్రీ.శ. 48, ఏప్రిల్ మాసం –** సువార్త వినని వారికి సువార్తను ప్రకటించాలి అనే భారాన్ని దేవుడు కొంతమందిలో ఉంచెను. పౌలు, బర్నబాలు ఇంతకుముందు నుండే స్నేహితులు గనుక సిప్రసుకు రక్షణ ప్రణాళికతో వెళ్లాలనుకున్నారు. తూర్పున ఎడారి, దక్షిణ యెరూషలేము, ఉత్తరాన కొండలు, కాబట్టి ఇప్పుడు వేళ్లాల్సింది పశ్చిమవైపునకు.

సంఘం దేవుని నడిపింపును కోరుతూ ఆయన గొప్పతనాన్ని బట్టి స్తుతి ఆరాధన చెల్లిస్తున్నప్పుడు ఆత్మ ప్రేరణతో వారు బర్నబాను, సౌలును పంపించాలనుకున్నారు (2వ) ప్రార్థించారు, ఉపవాసమున్నారు, వారిని ఈ పనికోసం నియమించారు, వారికోసం ప్రార్థిస్తామని, సహాయం చేస్తామని వారు చెప్పారు (3వ).

**క్రీ.శ. 48, ఏప్రిల్–జూన్ –** బర్నబా, సౌలులు సెబాకయ, కుప్ర, సలమీలో సంచరించిరి. వారెక్కడికి వెళ్లిన అక్కడ వాక్యాన్ని ప్రకటించెవారు, మొదట సమాజ మందిరాలలో, తరువాత జనులు ఎక్కడ కూడివుంటే అక్కడ (5వ)

**జూన్ 48 –** పాపంలో వున్నప్పుడు, గారడీవాడును, అబద్ధ ప్రవక్తయైన బర్‌యేసు అను యూదుడు ఉండెను. అతని పేరు ఎలుమ, అని దేవుడు గ్రుడ్డివానిగా మార్చినందువలన, ప్రభువు బోధకు విశ్వాసముంచెను. ఇక్కడ నాయకత్వంలో మార్పు జరిగింది. బర్నబా సౌలు అక్కడికి వెళ్లినట్లు 7వ వచనంలో చదువుతాము. సాతాను శక్తులను ఓడించుటకు దేవుడు పౌలును వాడుకొనెను. ఇక్కడి నుండి పౌలు మరియు 'అతనితో ఉన్నవారు' అని మొదలౌతుంది.

హెబ్రీ పేరైన సౌలు ఇప్పుడు రోమా పేరైన పౌలుతో పిలువబడెను. ఎందుకనగా పరిచర్య దృష్టి ఇప్పుడు అన్యుల మీదికి మళ్లింది. గనుక వారు పౌలు అని పిలుస్తారు. అతనిలో వున్న నాయకత్వపు లక్షణాలు అతన్ని ఆ స్థాయికి తీసుకొని వచ్చాయి, తగిన సమయంలో, అలాగే బర్నబా కూడా పౌలుతో పోటిపడలేదు, సహజంగా నాయకత్వ మార్పుకు ఒప్పుకున్నాడు. మొదటి స్థానంగా రెండవ స్థానమా ఏదైనా పర్వాలేదు, దేవుని పరిచర్య కొనసాగితే చాలు అనే దృక్పధాన్ని బర్నబా  కలిగి ఉండెను. యేసు నామం మహిపరచబడాలి అంతే, మనకు ఈనాడు, పౌలు లాంటి వారు బర్నబాలాంటి వారు మనకు కావాలి కచ్చితంగా  అప్పుడు కూడా అందరూ బర్నబాలాగా, పౌలులాగ ఉండలేరు. మార్కు సహాయునిగా వచ్చాడు గాని మధ్యలేనే విడిచి వెళ్లిపోయాడు. బర్నబానుండి పౌలు న్యాయకత్వాన్ని పొందడం  మార్కుకు ఇష్టం లేక పోయెను లేదా సుదీర్ఘకాలంగా ఇంటి నుండి దూరంగా ఉండడమో? లేదా అన్యులు రక్షింపబడుట ఇష్టంలేకనో? లేదా సువార్త పట్ల ప్రజలు స్పందన లేదని నిరుత్సాపడినందునో? లేదా అనారోగ్య కారాణాల వలననో, ఏదో మనకు తెలియదు. ఈ కాలంలోనే పౌలు మలేరియా జ్వరంతో బాధపడుతూ గలతీలో చికిత్స పొందాడనిపిస్తుంది. అందుకు మార్కు తనకూడా జ్వరం సోకుతుందని భయపడ్డాడేమో! కారణమేదైనా మార్గమధ్యలోనే మార్కు పౌలును విడిచి వెళ్ళడం బాధకరమైన విషయం. అందుకే రెండవ మిషనరీ ప్రయాణం కోసం మార్కును వెంట తీసుకొనిపోలేదు. అయితే బర్నబా మార్కును తీసుకొనివెళ్లెను. తరువాత పౌలు, మార్కు ఇద్దరు సమాధానపడి క్రీస్తు నిమిత్తం కలిసి పనిచేశారు.

**క్రీ.శ. 48. జూలై మధ్యకాలం :** పౌలు, బర్నబాలు పాపు నుండి బయలుదేరి పంపూలియాలో నున్న పెర్గేకు వచ్చారు. అక్కడ సమాజ మందిరంలో చేరిన వారికి పౌలు సుదీర్ఘ సందేశాన్ని అందించెను (14:41). తరువాత పెర్గే నుండి బయలుదేరి పిసిడియలో నున్న అంతియోకయకు వచ్చిరి. అన్యుల పట్టణంలో నివాసం చేస్తున్న యూదులనుద్దేశించి చేసిన విలక్షణమైన సందేశమది రక్షకుడు వాగ్దానం చేయబడ్డాడని (16-25) మొదట వారికి చూపించాడు. రక్షకుని ఆవశ్యకతను గురించి పాత నిబంధన లేఖన భాగాలను మరియు చారిత్రక ఉదాహరణలను వాడాడు. రక్షకుడు ఏవిధంగా అనుగ్రహించబడెను (36-32) అని చూపిస్తాడు. యేసు జీవితాన్ని, సిలువ వేయబడడాన్ని పునరుత్థానాన్ని వివరిస్తాడు. చివరికి వారి ప్రభువుగా,

మెస్సీయాగా యేసును అంగీకరించమని ఆహ్వానిస్తాడు (38-41) యేసు వైపు మళ్లకపోతే ఏం జరుగుతుందో అనికూడా వారిని హెచ్చరిస్తాడు.

**క్రీ.శ. 48, జూలై-సెప్టెంబర్ -** ఈ సందేశానికి విశేష స్పందన లభించడంతో పిసిడిలో అంతియొకయలో పౌలు బర్నబాలు రెండు మాసాలు ఉండిపోయారు, బోధిస్తూ, ప్రకటిస్తూ. యూదులు ఆ సందేశాన్ని తరిస్కరించారు గాని అన్యులు స్వాగతించారు (42-52). భౌగోళిక ప్రాంతమంతటిలో గలతీతో సహా, వాక్యం విస్తరించింది.  ఈ సమయంలోనే పౌలు గలతీ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ వారితో పరిచయం పెంచుకున్నాడు. అక్కడ ఆయనకు మలేరియా జ్వరం సోకింది, వారే అయనకు పరిచారము చేసి బాగు చేశారు (గలతీ 4:13-15). అక్కడి ప్రజలు చాలా కఠినులు, స్వేచ్ఛపరులు, అనాగరికులు. తన మిషనరీ ప్రయాణం ముగింపులో పౌలు అంతియొకయకు తిరిగి వచ్చాక, వారిని ఉద్దేశించి పత్రికను వ్రాసాడు. బైబిలులో నమోదైన పౌలు మొదటి పత్రిక, గలతీయులకు వ్రాసినది. తరువాత కాలంలో పౌలు, బర్నబాలు సందేశాన్ని తిరస్కరించినవారు ఆ పట్టణం నుండి వారిని వెళ్లగొట్టగా, ఈకోనియాకు చేరారు.

**క్రీ.శ. 48 అక్టోబర్ నుండి క్రీ.శ. 49 ఫిబ్రవరి వరకు -** ఈకోనియాలో పౌలు బర్నబాలు మొదట సమాజ మందిరంలో వెళ్లి ఎప్పటివలె, బోధించారు (అ.కా. 14:1-5) కొంత మంది యూదులు విశ్వాసముంచారు. మరికొంత మంది తిరస్కరించారు. వారికి వ్యతిరేకంగా అన్యులను ఉసికొల్పారు, భౌతిక దాడుల నుండి తప్పించుకొని అక్కడి నుండి వెళ్లిపోయారు.

**క్రీ.శ. జూన్ మార్చ్ నుండి మధ్య జూన్ వరకు -** అక్కడి నుండి పౌలు, బర్నబాలు ఈకోనియాలోని లుస్త్ర దెర్బె చిన్న గ్రామాలకు వెళ్లారు. అక్కడి ప్రజలు అనాగరికులు, లుస్త్రలో తిమోతి,  తిమోతి తల్లి యునీకే మరియు అవ్వ లోయి నివాసం చేసిరి. లుస్త్రలో కుంటి వానిని బాగు చేయుటకు దేవుడు పౌలు ను మరియు బర్నబాను వాడుకొనెను (8వ). ప్రజలు వారిని దేవతలు అనుకొని బలులర్పించేందుకు సిద్ధపడ్డారు (9-13). స్థానిక సాంప్రదాయం ప్రకారం జీయిస్, హెర్మేస్ అనే దేవతలు గతంలో లుస్త్రను దర్శించారని, వారిని ప్రజలు తిరస్కరించగా పట్టణాన్ని నాశనం చేశారని చెబుతారు. అయితే ఒకరోజున వారు తప్పక వస్తారని వారి నమ్మకం. అద్భుతాన్ని చూచిన ప్రజలు పౌలు, బర్నబాలే ఆ దేవతలు అని భావించారు. అయితే తాము

దేవతలం కామని పౌలు, బర్నబాలు స్పష్టం చేశారు (14-18).

ఈ అద్భుతాన్ని చేసింది యేసుక్రీస్తని వారు బదులిచ్చారు, అప్పుడు కేవలం పౌలును వ్యతిరేకించేందుకే 100 మైళ్ల దూరం ప్రయాణం చేసి కొంతమంది యూదులు వచ్చారు. వారు పౌలును రాళ్లతో కొట్టి పట్టణం బయటికి ఊడ్చుకొని వచ్చారు అక్కడ చచ్చినట్లే పడిఉండెను (20). వాస్తవంగా పౌలు చనిపోయాడని, దేవుడు తిరిగి లేపాడనిపించింది. 2 కొరింథీ 12:1-5లో పౌలు దీనిని గురించి చేబుతాడు. పౌలుకు ఇది ఎంతటి ప్రోత్సహాపరిచే, ప్రేరేపించే అనుభవమో గదా!

**క్రీ.శ. 49 జూన్ ముగింపు** మరునాడు, పౌలు, బర్నాబాలు దెర్బేకు వచ్చారు. అక్కడ ప్రజలు చక్కగా స్పందించారు (21). అక్కడినుండి పౌలు, బర్నబాలు తార్సుకు వెళ్లుటకు చాలా దగ్గరేగాని ఆలాగు వెళ్లకుండా తాము ఇంతకు ముందు స్థాపించిన సంఘాలను పునర్జీనం చేసి వారిని బలపరచాలని భావించారు. (22-23)

**జూలై - సెప్టెంబర్ - 49** వారు లుస్త్ర గుండా, ఈకోనియా, అంతియోకయ గుండా ప్రయాణమైయ్యారు. పిసిడియ, పాంప్లియా, పెర్గ, అటాలియాలను దర్శించి అక్కడ వారు స్థాపించిన సంఘాలన్నియు బాగా ఎదుగుచున్నందుకు సంతోషించిరి.

**సెప్టెంబర్ - 49 - ఏప్రిల్ 50** అంతియోకయకు తిరిగి వచ్చి అన్యుల మధ్యను, యూదుల మధ్యను దేవుడు ఏ విధంగా పనిచేస్తున్నాడో వారికి తేలియజేసిరి. అక్కడ అనేక మాసాలు గడిపారు. ఈ కాలంలోనే పౌలు గలతీయులకు పత్రికను వ్రాశాడు. అనేక మంది అన్యులు సువార్తను స్పందించారు, కొద్ది రోజులకే పౌలు హృదయంలో దేవుడు భారాన్ని పెట్టి ఇంకా సువార్త అందని ప్రాంతాలకు వెళ్లమని ప్రేరేపించారు.

# 24 సి. యెరూషలేము సభ

'రక్షణ కృప చేతనే' అనే మాట మనందరికి తెలుసు అయినా మనం ఇంకా కొన్ని షరతులను రక్షిణకు అపాదిస్తాము. నేను నూతనంగా విశ్వాసిగా మారినప్పుడు చక్కటి క్రైస్తవులచే క్రమశిక్షణలో నడిపింపబడ్డాను. అయితే దురదృష్టవశాత్తు వారు నన్ను తెలివిగా ధర్మశాస్త్రాన్ని నెరవేర్చితేనేగాని రక్షణ పొందలేము అనే బోధలోకి నడిపించారు. మంచి క్రియలు చేస్తేనే అధ్యాత్మికంగా పరిపక్వత చెంది అనుభవజ్ఞుల కోవలో చేరిపాతాను అనే భావనను కలిగించారు. క్రైస్తవ ప్రవర్తన నియామవళి ప్రకారం నడుచుకుంటే చాలూ, ఆ విధంగా వస్త్రధారణ, జీవనశైలి, డబ్బు, సమయం, వినోదం లాంటి వాటిని గురించిన నియమ నిబంధనలు పొందుపరిచారు వాటి ప్రకారం నడుచుకుంటే చాలు అని బోధించారు.

అయితే దేవుడు నన్ను అలాంటి వాటినుండి బయటికి నడిపించాడు. నేను తీర్పుతీర్చువానిగాను లేదా విమర్శించువానిగాను ఉండాల్సిన అవసరం లేదు. యేసుక్రీస్తులో నేను పొందిన కృపను నేను ప్రశంసించుచున్నాను గాని నా క్రైస్తవ జీవితం బాహ్యంగా ఇంతకు ముందు ఉన్నట్లుగానే ఉంది : అయితే నేను చేయుచున్నది ఎందుకు చేస్తున్నానో అది మారిపోయింది. ఇతరులను ప్రభావితం చేయుటకా? దేవుని ప్రభావితం చేయుటకా? లేదా నాకునేను ప్రభావితుడనగుటకా? ఎందుకు చేస్తున్నాను? అనేది ముఖ్య విషయం. నేను చేసే ప్రతిదీ యేసు మీద ప్రేమతోను, ఆయన నమ్మకత్యానికి స్పందనగా చేస్తే అది అధ్యాత్మికత లేకపోతే ధర్మశాస్త్రాన్ని నెరవేర్చేందుకు చేసే ప్రయత్నం. మనకందరికి అదొక్కటే ప్రేరణయై ఉండాలి. అంతకంటే వేరొక ప్రేరణ ఉంటే అది ధర్మశాస్త్రాన్ని నెరవేర్చి దేవుని మనలను పొందాలనే ఉద్దేశంతో చేసినట్లు అవుతుంది. దేవుని మెప్పుపొందేలా కచ్చితంగా నేనలా చేయజాలను. సమస్తం ఆయన కృపవలననే. సీలువ మీద యేసు చేసిన బలియాగం మాత్రమే దేవుని మెప్పుపొందగలదు. సాతాను తన గర్వంతో, మనం దేవుని కోసం ఏదైనా చేయగలం అనే భావనను కల్గిస్తాడు గాని మనం ఏమియు చేయలేము. దేవుని కృప మీది నుండి మనదృష్టిని మళ్లించుటకు, మానవుడు స్వయంకృషితో దేవుని మెప్పు పొందగలడని నమ్మించి మోసం చేస్తాడు.

ఆయన అమోఘమైన కృపకై నేను దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. ఆ

కృపలోనే మనం ఎల్లప్పుడు జీవించాలని నేను కోరుతున్నాను. ధర్మశాస్త్రాన్ని నెరవేర్చుట ద్వారా దేవుని మెప్పు పొందాలనే వాదానికి బహ్యంగా ఇతరులచే మెప్పు పొందాలనే ప్రయత్నానికి దూరంగా ఉండాలి. ఒక వేళ దేవుడే రక్షింపబడుటకు మనలను ఇది చేయండి, అది చేయండి అని చెప్పితే మన పరిస్థితి ఎలాగు ఉండేది, అయితే ఆయన అలాగు చెప్పలేదు, ఆయన నామానికే స్తుతులు చెల్లిస్తున్నాను.

**క్రీ.శ. 49, పతనం** – సంఘ సమస్య – ఇవన్నియు క్రొత్తేమికావు ఆరంభ క్రైస్తవులు యూదులు, యేసును రక్షకునిగా అంగీకరిస్తూనే ధర్మశాస్త్రాన్ని నెరవేర్చుతూ జీవించారు. తరువాత రాజ్యము విస్తరించి అనేక మంది అన్యులు యేసునందు నమ్మకం ఉంచి, రక్షణ ఉచిత వరాన్ని స్వీకరించారు. అయితే ఆరంభ సంఘ నాయకులు అన్యులు కూడా యూదుల ధర్మశాస్త్ర ప్రకారం నడుచుకోవలసిందే అని బోధింపసాగారు (అ.కా. 15:1). సున్నతి పొందడం, భోజన పానీయాల కట్టుబాట్లు, బలులు, అర్పణలు, వస్త్రధారణ, పండుగలు, ధశమభాగం, సబ్బాతు పాటింపు యున్నప్పటికీ పౌలు, బర్నబాలు ఇవన్నింటిని వ్యతిరేకించారు. వివాదం తలెత్తినప్పుడు యెరూషలేముకు వెళ్లి పెద్దలను సంప్రదించాలి అని అనుకున్నారు ఆధ్యాత్మిక అధికారులను సంప్రదించడం మంచిదే. అనుభవంగల వారు, ఆధ్యాత్మికంగా పరిపక్వత సాధించిన వారు వివాదాస్పద విషయాలపై ఒక నిర్ణయం చేయడం మంచిది.

**మొదటి సమావేశం : 1** – వారు యెరూషలేముకు రాగానే (15:3వ) వారికి ఘన స్వాగతం లభించెను (4వ). దేవుడు తమకు తండ్రై యుండి చేసినవన్నియు వారు వివరించిరి. బర్నబా, పౌలు మరియు నాయకులతో జరిగిన సమావేశం ఇది. వీరితో పాటు తీతు కూడా ఉన్నట్లు అనిపిస్తుంది (గలతి. 2:1–2). ధర్మశాస్త్రము లేకుండా క్రైస్తవుడైన అన్యుడు తీతు.

**సమావేశం 2 :** సమస్యము చర్చించేందుకు బహిరంగ సమావేశాన్ని నిర్వహించారు. రక్షణ పొందాలంటే ధర్మశాస్త్రాన్ని పాటించాల్సిందే ఇది మొదట మాట్లాడిన వారి అభిప్రాయం – (5వ, గలతి. 2:3–5). పౌలు, బర్నబాలు తమ అనుభవాలను పంచుకున్నారు.

**సమావేశం 3 :** తరువాత అపోస్తలులు, నాయకులు మాత్రమే సమావేశమైయ్యారు. పేతురు కొర్నేలీ అనుభవాన్ని పంచుకున్నాడు, దేవుడు తనకిచ్చిన ధర్శనాన్ని

వివరించాడు(7-11వ) బర్నబా, పౌలు కూడా దేవుడు తమ పట్ల జరిగించిన కార్యాలను వివరించారు. (12వ).

తరువాత యాకోబు మాట్లాడాడు - అతడు ఆరంభ సంఘం నాయకుడు గనుక అంతిమ తీర్పు అతనిమీదే ఆధాపరడి ఉంది. ఆయన తన వ్యక్తిగత అనుభవాల మీద గాక బైబిలు ఏమి చెబుతుందో దానిని బట్టి నిర్ణయం చేసాడు (15-18వ). నేడు మనం తరచుగా ఒక వ్యక్తి అనుభవం, అనుభూతుల ప్రభావానికి గురౌతూ ఉంటాము. అయితే మన ఆఖరు నిర్ణయధికారం దేవుని వాక్యమే కల్గిఉంది. యాకోబు దేవుని వాక్యం ఏమి చేబుతోందో దానిని బట్టి నిర్ణయాన్ని ప్రకటించాడు.

ఆమోసు 9:11-12లో చెప్పబడిన ప్రకారం, అన్యులు కూడా దేవుని కనుగొనగలరు, కాబట్టి వారు యూదులుగా మారాల్సిన అవసరం లేదు అనే వాస్తవం మీద ఆధారపడి యాకోబు ఒక తీర్మానం చేశాడు. అందరూ దానికి ఓటు వేసి ఆమోదం తెలుపాల్సిన అవసరం లేదు. మెజారిటీ వారే సరైన వారు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా దేవుని సార్వభౌమత్యాన్ని గౌరవిస్తూ నిర్ణయం చేశాడు.

సరే, యాకోబు ఏమి తీర్మానం చేశాడంటే అన్యులు కూడా యూదులు కాకుండానే క్రైస్తవులు కావొచ్చును (19వ). నేడు మనకు ఈ విషయం ఎలాంటి భేదాన్ని కల్గిస్తుంది? ఆ నిర్ణయం భిన్నంగా ఉండే, నేడు మన జీవన విధానం, ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ మాటలు, చేష్టలు యేసు రోజుల్లో పరిసయ్యులు చేసినట్టుగా ఉండేవి. అలాంటి దానికోసం సాక్ష్యం చెప్పడం ఎంతకష్టమో నీవు ఉహించగలవా?

అయినప్పటికీ, వారి యూదులైన సహోదరులకు అడ్డుబండగా ఉండేలా తమ స్వేచ్ఛను దుర్వినియోగ పరచకూడదని వారు అన్యులను హెచ్చరించిరి. అన్యుల యెదుట కూడ యూదులు ధర్మశాస్త్రాన్ని పాటించాలనే అడ్డుబండను ఉంచకూడదు, వారి ఇచ్చి పుచ్చుకునే దోరణి కలిగి ఉండాలి (20-21). వారి స్వేచ్ఛను దుర్వినియోగం చేయకూడదు. యూదుల మనస్సాక్షిని గాయపరచకూడదు. మనం కూడా ఇతర విశ్వాసుల మనస్సాక్షిని గాయపరచే విధంగా వ్యవహరించకూడదు.

**సమావేశం 4 -** వాక్యం విస్తరించి, సంఘం అభివృద్ధిచెందుచుండెను. ఇతర సంఘాలకు వాక్యాన్ని తీసుకొని పోవుటకు మనుష్యులను ఎంపిక చేసిరి (22వ)

ముఖ్యంగా క్రైస్తవానికి నూతన కేంద్రంగా మారుచున్న అంతియొకయ సంఘానికి, యెరూషలేము ఇప్పుడు ముఖ్య కేంద్రంగా లేదు. పౌలు తన బృందంతో తానే స్వయం నిర్ణయం తీసికొని వచ్చాడని అక్కడి వారు అనుకోకుండా యెరూషలేములో వున్న సంఘామే వారిని పంపిస్తుందని తెలియచేయుటకు ఒక ఉత్తరం వ్రాసి వారిని పంపిరి (23-29).


**శీతాకాలం క్రీ.శ. 49-50 -** అంతియొకయకు వారు ఆ నిర్ణయాన్నిబట్టి ఆదరణపొంది సంతోషించిరి. పౌలును, బర్నబాలు ప్రభువు వాక్యము బోధించుచూ ప్రకటించుచుండెను. సంఘం బహుగా విస్తరించెను. (30-35). ధర్మశాస్త్రాన్ని నెరవేర్చుటకు ఇష్టమున్న వారే క్రైస్తవులుగా మారాలి అనే వారితో పేతురు రాజీపడడాన్ని చూసి ఈ కాలంలోనే పౌలు పేతురును గద్దించాడు. (గలతీ. 2:11-14).

**ఏప్రిల్ క్రీ.శ. 50** ఈ విషరయం పరిష్కారం కావడంతో, పౌలు తాను స్థాపించిన సంఘాలను బలపరచుటకు, ప్రోత్సహించుటకు దర్శించు నిమిత్తం బయలుదేరెను (36వ). మార్కును వెంటబెట్టుకొని పోవుటకు పౌలుకు ఇష్టం లేకపోయెను. గనుక బర్నబా పౌలుతో విడిపోయెను (37-40). పౌలు సీలతోను, బర్నబా మార్కును వెంటబెట్టుకొని కుప్రకు వెళ్లిరి. పౌలు సీలలు కిలికియా సిరియ దేశములగుండా సంచారం చేయుచుండిరి.

తీవ్రమైన వాదము ఇద్దరి మంచి స్నేహితుల మధ్య అగాధం సృష్టించింది. దేవుని సేవకులు కూడా మనలాంటి మనుష్యులు అనే వాస్తవాన్ని పై సంఘటన చూపిస్తుంది. తరువాత కాలంలో మార్కు పరిచర్యలో ఎంతగా ప్రయోజకుడో పౌలు గ్రహించి అతనితో సమాధానపడ్డాడు. అప్పటికే మార్కు పరిచర్యలో ఎంతో ముందుకు దూసుకెళ్లాడు. చివరికి దేవుని నామమే మహిమపరచబడింది. ఇప్పుడు రెండు మిషనరీ జట్టులు పనిచేయుచున్నవి.

నీవు చేసే పనిలో విశ్వాసం, లేదా గర్వాన్ని చూపించకుండా జాగ్రత్తపడుము. నీవు చేసినది, చేయుచున్నది కేవలం ఆయన కృపవలననే. బాహ్యంగా కనబడే దానిని బట్టి తీర్పు తీర్చకుము. ఫలాన్ని మనం విలువ కట్టవచ్చును గాని ఉద్దేశాలను మనం తీర్పుతీర్చకూడదు. దేవుడు నీ పట్ల ఎంత కృపను చూపుచున్నాడో అంతగా ఇతరుల పట్ల కృపను చూపుము !

# గలతీయులకు వ్రాసిన పత్రిక : క్రైస్తవ స్వాతంత్రము



క్రైస్తవ స్వాతంత్రము

**శీర్షిక :** గలతీ పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 49

**రచన స్థలం :** అంతియొకయ

**ఎవరికోసం వ్రాయబడింది :** చిన్నాసియలోని గలతీ సంఘాలకు

**ముఖ్య వచనం :** (గలతీ 5:1)

**ముఖ్యపదాలు :** 'క్రీస్తు' (43 సార్లు); "ధర్మశాస్త్రము 32 సార్లు"; "శరీరము" (18 సార్లు) ; "విశ్వాసము" (22 సార్లు); "ఆత్మ" (15 సార్లు)

**ఉద్దేశము :** ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశం మనలను క్రీస్తు నొద్దకు నడిపించుట అని పాఠకులకు చూపించుట (3:24). క్రీస్తు యొక్క ఉద్దేశం మనలను స్వతంత్రులనుగా చేయుట (5:1) క్రైస్తవ స్వేచ్ఛను తెచ్చుట.

**అంశం :** విశ్వాసి ధర్మశాస్త్రం నుండి, ఆచారకర్మకాండల నుండి విడుదల పొందాడని చూపించుట

నేను క్రొత్తగా క్రైస్తవునిగా మారినప్పుడు మర్మోను సంఘం వారు మరియు హర్బర్ట్ డబ్ల్యు ఆర్మ్‌స్ట్రాంగ్ వారి రేడియో చర్చ్ ఆఫ్ గాడ్‌లో చేరమని ఆహ్వానించారు. వారిని నేను పరిశీలించి చూచినప్పుడు, ఈ గ్రూపు వారు తమ స్వంత కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలను కలిగి వున్నట్లు నేను గమనించాను. జీవితంలో ప్రతి చిన్న, పెద్ద విషయాలను గురించిన విధులు వారి వ్రాసిపెట్టుకున్నారు. నేను సభ్యుడనుగా ఉన్న బాప్టిస్టు సంఘంలో కూడా ఇలాంటి నియమ నిబంధనలే ఉన్నాయి. నూతన విశ్వాసులు ఏలాంటి వస్త్రములు ధరించి, ఏ విధంగా మాట్లాడాలి, ఏ విధంగా ప్రవర్తించాలి, ఎలాగు ఆలోచన చేయాలో అనుభవం గల వారి నుండి అడిగి

నేర్చుకోవలిసి ఉంటుంది. ప్రతిదీ తెలుపు, నలుపు రూపంలో నిర్ణయించబడి ఉంటుంది. నూతన సభ్యులకు అది బాగానే ఉంటుంది. స్వంతంగా నిర్ణయించుకోవలసిన అవసరత ఉండదు, రూల్స్‌ను పాటిస్తే చాలు. అయితే కాలక్రమేణా నేను గమనించింది ఏమిటంటే, నా క్రైస్తవ జీవితాన్ని ఇతర క్రైస్తవులు జీవిస్తున్నారని, క్రీస్తు నాలో జీవించుట లేదని, ఇతరులు ఏమనుకుంటారేమో అనే భయమే రూల్స్‌ను పాటించుటకు ప్రేరణ అని బాధపడింది. అంతా శూన్యంగా కనబడింది. ఓ. అది నా ఆహంభావాన్ని పెంచి పోషించింది గాని నేను ఎంతగానో అపేక్షించే వ్యక్తిగత సంబంధం నాకు దూరమైంది.

తరువాత నేను బైబిలు కాలేజీలో నేను అధ్యయనం చేసిన మొదటి గ్రంథం గలతీయులకు వ్రాసిన పత్రిక. నాకు కావలసింది అందులో నాకు దొరికింది. నేను ఎదుర్కొంటున్న సందిగ్ధావస్థనే ఎదుర్కొనేవారి కోసం పౌలు వ్రాస్తున్నాడు. పౌలు తన మొదటి మిషనరీ ప్రయాణాన్ని చిన్నాసియాగుండా వెళ్తూ గలతీ ప్రాంతానికి వచ్చాడు. అక్కడ అనేక సంఘాలు స్థాపించబడ్డాయి. అయితే పౌలు అక్కడి నుండి వెళ్లి పోయిన యూదులైన క్రైస్తవులు రక్షణ పొందాలంటే యూదులు ధర్మశాస్త్రాన్ని తప్పక పాటించాలని ప్రజలను తప్పుత్రోవ పట్టించారు. అందుకే పౌలు అంతియోకయకు తిరిగి వెళ్లాక వారికి ధర్మశాస్త్రము, కృపల మధ్యగల సంబంధాన్ని వివరిస్తూ ఈ పత్రికను వ్రాశాడు. ధర్మశాస్త్రము నుండి ఏ విధంగా మనం స్వేచ్ఛను పొందామో మూడు ఋజులువులను వ్రాస్తున్నాడు. అవి ఇవి.

**1. తన జీవితానుభవపు ఋజువు : 1:10-2:21,** స్వతంత్రంగా పొందిన ప్రత్యక్షత తన గురించి సవివరంగా చెబుతున్నాడు. ఇతర పత్రికల్లో ఎక్కడా ఆ వివరాలు వ్రాయలేదు. తనను, తన ఉద్దేశాలను నమ్మని వారికి ఆయన ఎప్పుడు ఏ పత్రికను వ్రాయలేదు ఒక్క గలతీ పత్రికను తప్ప. దేవుడు తన ద్వారా మాట్లాడుచున్నాడని పౌలు నిరూపించకుంటే తప్ప ఎవరూ ఆయన మాటలకు చెవియొగ్గరు. అందుకే తాను చెప్పేది తన మాట కాదని, దేవుని ప్రత్యక్షత అని వ్రాస్తున్నాడు.

యేసు నుండి నేరుగా నేను సందేశాన్ని పొందానని పౌలు స్పష్టంచేస్తున్నాడు.

యూదా మత బోధకులు నుండి పొందలేదని, ఎందుకంటే వారు పౌలు వ్యతిరేకులు (11:10-14). అపొస్తలుల నుండి పొందలేదని, ఎందుకంటే వారు ఈయనను దరిచేరనీయలేదు (1:15-17) లేదా యూదయ లో నున్న సంఘాలనుండి పొందలేదు ఎందుకంటే వారి దగ్గర ఏమి నేర్చుకోలేదు (1:18-24) ఇంకెవ్వరి నుండి పొందలేదు గాని యేసు నుండే పొందానని పౌలు స్పష్టం చేశాడు, అతను ధర్మశాస్త్రాన్ని తూచా తప్పకుండా పాటించానని, అది వ్యర్థం, శూన్యం అని అనుభవం ద్వారా తెలిసుకున్నాడు (2:19-21).

**2. దైవజ్ఞానశాస్త్ర ఋజువు - (3:1-4:31) :** ధర్మశాస్త్రం నెరవేర్చుట ద్వారా ఎవరు కూడా నీతిమంతులుగా తీర్చబడరని చెప్పుటకే తన జీవితమే ఒక ఉదాహారణ అని చెప్పి నమ్మకం కల్గించాక, సందేశాన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నాడు. కృప ద్వారానే రక్షింపబడిన తరువాత కృప ద్వారానే క్రైస్తవ జీవన కొనసాగించాలి (3:1-5). ఏ విధానమైతే మనుష్యుల మెప్పుకోసం, లేదా దేవుని మెప్పుకోసం చేయమని చెబుతారో అది వ్యర్థం ఎందుకంటే, దృష్టంతయు బాహ్యా చర్యమీదే ఉంటుందని గాని అంతరంగ వైఖరీల మీద ఉండదు. పౌలు అబ్రాహామును ఉదాహరణగా చూపిస్తూ దేవుడు ధర్మశాస్త్రాన్ని ఇవ్వకముందే అబ్రాహామును విశ్వాసం చేత నీతి మంతులుగా తీర్చెను. (3:6-22) వాస్తవంగా ధర్మశాస్త్రము మనలను బానిసలుగా మార్చుతుంది, స్వతంత్రులనుగా కాదు (4:8-31).

**3. ఆచరణీయమైన ఋజువు - (5:1-6:10)** ధర్మశాస్త్రాన్ని నెరవేర్చుటకు చేసే ప్రయత్నం అధమమైనదా, యేసును వెంబడిస్తూ జీవించే విధానం ఉత్తమమైనది. ధర్మశాస్త్రాన్ని నెరవేర్చాలనే ప్రయత్నంపై దేవుని తీర్పు ఉంటుంది యేసు సమస్తాన్ని చేసిన పనికి ఇంకేతో కలపాలనే ప్రయత్నం అది. ధర్మశాస్త్రాన్ని నెరవేర్చాలని చేసే ప్రయత్నం శరీర కార్యము, అది మన అహంభావాన్ని పెంచి పోషిస్తుంది. ప్రేమ పూర్వకంగా ఆయనకు విధేయత చూపి ఆయనను సేవించాలనే దేవుడు గోరుచున్నాడు. మనం ప్రేమలో దేవుని సేవించి లోబడితే దాని ప్రతిఫలం మన జీవితాలలో కనిపిస్తుంది. పరిశుద్ధాత్మ ఫలం - సాత్వీకము, దీనత్వము, విశ్వాసము, దీర్ఘ శాంతం,

లాంటి గుణగణాలు మనలో పెంపొరుతాయి (5:25-6:10).

ఒక వ్యక్తి భార్య చనిపోయ ఒంటరిగా జీవిస్తున్నాడు. అతని రోజువారి పనులను చేయుటకు ఒక స్త్రీని పనికి కుదుర్చుకున్నాడు. వారానికోసారి ఆమెకు కూలి ఇచ్చేవాడు. కొద్ది రోజులకు వారిద్దరు ఒకరినొకరు ఇష్టపడి పెండ్లి చేసుకున్నారు. ఇంతకు ముందు చేసిన పనులే ఇప్పుడు చేస్తుంది, తేడా ఒక్కటే అది చేయి, ఇది చేయమనే పట్టిక అవసరత లేదు, రెండవది, తాను చేస్తున్నపనికి ఇంతకు ముందులా వారం వారం డబ్బులు పొందడం లేదు. ఇప్పుడు ప్రేమ పూర్యకంగానే సేవ చేస్తుంది. ఇంటి పనులను చక్కబెడుతుంది. ఆమె పనిచేయుటకు ప్రేరణ అంతకు ముందేమో వారం వారం వచ్చే కూలి డబ్బు అయితే ఇప్పుడేమో తన భర్త పట్ల ఉన్న ప్రేమకొద్ది చేస్తుంది. దేవుని సేవించుటలో నీకు ప్రేరణ ఏమిటి? అది ప్రేమపూర్వకంగా కాకాపోతే, అది సరైనది కాదు.

## గలతీ పత్రిక సంక్షిప్త వివరణ

ప్రారంభం 1:1-9

**1. క్రైస్తవ స్వతంత్రానికి బైబిలు ఋజువు ((స్వతంత్ర ప్రత్యక్షత) 1-2**

ఎ) మానవ బోధకు స్వతంత్రంగా 1:10-17

బి) యూదా సంఘాలకు స్వతంత్రంగా 1:10-17

సి) యూదా ధర్మశాస్త్రాన్ని క్రైస్తవులు కూడా పాటించాలని వాదించే వారి నుండి 2:1-10

డి) అపోస్తులుల వత్తిడి నుండి స్వతంత్రం 2:11-18

ఈ) స్వార్థ పూరిత ఆసక్తినుండి స్వతంత్రం 2:19-21

**2. క్రైస్తవ స్వతంత్రానికి దైవజ్ఞాన శాస్త్రీయ ఋజువు (ధర్మశాస్త్రాన్ని పాటించే ప్రయత్నం విఫలం) 3-4**

ఎ) వ్యక్తిగత అనుభవాలనే చూపబడింది 3:1-5

బి) పాత నిబంధన బోధ చేత చూపబడింది 3:6-14

సి) వాగ్ధాన ప్రాధాన్యతచే చూపబడింది 3:15-22

డి) పరిపక్వమైన విశ్వాసం యొక్క ఉన్నతిచే చూపబడింది 3:23-4:7

ఈ) ప్రతి చర్య అపాయంచే చూపబడింది 4:8:11

యఫ్) బిన్నమైన ప్రేరణలచే చూపబడింది 4:12-20

జి) హాగరు ఉదాహారణచే చూపబడింది 4:21-31

**3. క్రైస్తవ స్వతంత్రము అచరణీయమైన ఋజువు (స్వతంత్రము యొక్క ప్రభావం) 5-6**

ఎ) ధర్మశాస్త్రాన్ని పాటించాలనే ప్రయత్నం పర్యవసానాలు 5:1-12

బి) స్వతంత్రంయొక్క నిర్వచనం 5:13-15

సి) వ్యక్తిగత అభ్యాసము 5:16-24

డి) సామాజిక అభ్యాసము 5:25 - 6:10

ముగింపు 6:11-18.

# 24 డి. రెండవ మిషనరీ ప్రయాణం

పౌలు ఒక చోట ఉండే మనిషి కాదు. సువార్తను వ్యాపింపచేస్తూ, సంఘాలను స్థాపిస్తూ, విశ్వాసులను ప్రోత్సహిస్తూ, దేవుని కొరకు ఎప్పుడు ముందుకు సాగిపోవాలనుకున్నాడు. మొదటి మిషనరీ ప్రయాణం చేసి వచ్చాక ఆరు మాసాలకు మరోసారి ప్రయాణానికి సిద్ధమైయ్యాడు. ఈ ఆరు మాసాల కాలంలో ఆయన యెరూషలేము కౌన్సిలు సమావేశానికి హాజరయ్యాడు (ఆ.కా. 15 అధ్యా.). అంతేగాక గలతీయులకు పత్రికను వ్రాశాడు. ఇప్పుడు మరోసారి వారిని కలవాలని కోరుకున్నాడు.

**మే 50,** ఈ సారి పౌలు చిన్నాసియాలోకి అడుగు పెట్టాడు. దెర్బే, లుస్త్రలో ఆగుకుంటూ, అక్కడ తిమోతి ఆయనను కలుసుకున్నాడు.

**మే చివరి నుండి జూన్ మధ్యకాలం, 50** వరకు, పౌలు, సీలయు, తిమోతిలు కలిసి ఈకోనియా చేరుకొని (2–3వ), పరిచర్య చేసిరి. సగం యూదుడైన తిమోతికి సున్నతి చేయించాడు పౌలు యధార్థంగా యేసును వెదుకు వారికి అడ్డు బండగా ఉ ండకుండా, ఆ ప్రాంతంలో వున్న సంఘాలను దర్శిస్తూ 6 వారాలు గడిపాడు. యెరూషలేము కౌన్సిలో తిసుకున్న నిర్ణయాలను వారికి వివరించాడు (4వ). అందువలన మరోసారి సంఘం విస్తరణ ఊపందుకుంది. (5వ) జూలై – 50 లో వారు ఫ్రుగియ, గలతీ గుండా ప్రయాణం చేస్తూ కొలస్సై, లవొదేకియా, హేరపోలి, ఫిలదెల్ఫియా, సార్దీను, తుయతైర, పెర్గు మరియు స్మూర్నలో మజిలీ చేశారు. ఉత్తర చిన్నాసియాలో ప్రవేశించాలనుకున్నారు గాని దేవుని చిత్తంగాదని ఆత్మ ప్రేరణచే తెలుసుకున్నారు, అందరూ బదులుగా త్రోయకు వెళ్లారు. (8వ). అక్కడ మాసిదోనియాకు రమ్మని ఒక వ్యక్తి పిలుస్తున్నట్లు ధర్శనాన్ని పౌలు చూసి మాసిదోనియాకు బయలుదేరెను.

**ఆగస్టు 50 –** మాసిదోనియాలో వారు మొట్ట మొదటిగా ఆగిరని ఫిలిప్పైలో

(11-12వ). యూదులు కూడుకొనే చోటికి వారి చేరినప్పుడు అక్కడ స్త్రీలు కనబడ్డారు (13వ). పౌలు అన్నింటిలో సుసిక్షుతుడు, అత్యంత ఉత్సాహంతో ముందుకు సాగుతూ, దేవునిచే నడిపింపబడి సువార్తను వ్యాప్తిచేయుటకు ఐరోపాకు వెళ్లెను. ఇంతకు ముందే ఐరోపాలోకి సువార్త ఇతరులచే ప్రకటించినప్పటికీ, ఆయన శ్రమ, పరిచర్యకు ఎలాంటి స్పందన పౌలు పొందాడు? కేవలం కొద్ది మంది స్త్రీలు! ఇలాంటివి చాలా స్పష్టంగా మనకు కనబడతారు. పౌలు ఎంత మాత్రం నిరుత్సాహ పడలేదు. లూదియా అనే వారి నాయకురాలు పౌలు సందేశాన్ని విన్నది, యేసును అంగీకరించి తన కుటుంబం అంతటితో ఆమె బాప్తీస్మం పొందింది. (14వ). ఆమె ఇంటిలో వీరు కొంతకాలం గడిపారు.

అక్కడున్న నూతన సంఘంలో మరికొంతమంది చేరారు. పౌలు చేత దయ్యాల పీడనం నుండి విడుదలపొందిన బానిస అమ్మాయి (16-24వ), భూకంపం కలిగినప్పటికి చెరసాలలో వున్న ఖైదీలు పారిపోకుండా ఉన్నప్పుడు ఆ చెరసాల అధికారి, (25-34) వారు ఆ సంఘంలో చేరిపోతారు. క్లెమంట్ లాంటి వారు కూడా, భూకంపం సంఘటన అనంతరం పౌలు ఆ ప్రాంతం వదలి పెట్టి ఇతర ప్రాంతాలో సువార్తను ప్రకటించుటకు బయలుదేరెను.

**నవంబర్ 50 –** థెస్సలోనియాకి వచ్చాడు (అ.కా. 17:1). మొదట, ఎప్పటిలాగే సమాజ మందిరంలోకి ప్రవేశించెను. (2-3వ) కొంతమంది యూదులు, గ్రీకు దేశస్తులు కొంతమంది ప్రాముఖ్యమైన స్త్రీలు పౌలు చెప్పిన విషయాలను నమ్మారు (4వ) అయితే యూదులు మత్సరపడి, పౌలును అతని వెంబడివున్న వారి మీద దాడికి దిగిరి (5-9వ).

**ఫిబ్రవరి 51 –** పౌలు, సీలయు, తిమోతియు రాత్రివేళ తప్పించుకొని బెరయాకు పారిపోయిరి (10వ.) పరిస్థితులు అనుకూలం కాగానే తిరిగి వస్తామని అనుకున్నారు గాని అనేక సంఘటనలు అడ్డుపడినవి, అందువలన థెస్సలోనియా వారికి సహాయపడు

నిమిత్తం పౌలు తిమోతిని పంపించెను (2 థెస్స. 3:2). ఈలోగా వారు బెరయాకు వచ్చిరి. అక్కడ వారు ఎంతో ఘనత, సువార్త పట్ల ఆసక్తిని కనబరచిరి. అనేకులు దేవుని వాక్యాము‌ను నమ్మి లేఖనాలను పరిశోధించుచు వచ్చిరి. అయితే థెస్సలోనియాలో వున్నవారు బెరియలో పౌలు ఉన్నాడని తెలిసికొని బెరయాకు వచ్చి యూదులను రేపి కలవరపరిచిరి (13–15వ).

**ఫిబ్రవరి చివరి వారం 51 –** ఈ మధ్యకాలంలో పౌలు ఏథేన్స్‌కు వెళ్లాడు. 'తెలియని దేవుడు' యేసు అని వారికి వివరించెను. అక్కడ విగ్రహారాధనను చూసి మనస్సులో పరితాపము చెందెను (16:34వ) అక్కడ కూడా స్పందన అంత బాగా లేకుండెను. పట్టణ ప్రాంతాలలో, జ్ఞానోదయం కల్గిన ప్రజలలోను స్పందన కరువుగా ఉంటుందనేది అందిరికి తెలుసు.

**మార్చి 51 –** ఏథేన్స్‌లోని ప్రజల వైఖరిని బట్టి పౌలు ఎంతో నిరుత్సాహపడి, అక్కడి నుండి కొరింథీ పట్టణానికి బయలుదేరెను (అ.కా. 18:1). అక్కడ అకుల, ప్రిస్కిల్లా అనువారు మంట డేరాలను కుట్టేవారు గనుక పౌలు వారితో ఉండెను (2–3వ) ప్రతి సబ్బాతు రోజున సమాజ మందిరములో ఆయన వాక్యాన్ని ప్రకటించెను (4వ). ఆ రోజులు పౌలుకు ఎంతో కఠినంగా గడిచాయి. ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులు, మానసిక కృంగుదల, శారీరక బలహీనతలు, పరిచర్యకు స్పందన కరువు, మరియు ఏథేన్స్‌లో, కొరింథీలో విపరీతమైన విగ్రహాహాధన. అక్కడ సీలయు, తిమోతియు వారిని తిరిగి కలుసుకున్నారు (5వ), పరిచర్య కాస్త పుంజుకుంది. క్రొత్త సంఘం ఆరంభమైంది (6–7వ) అనేకులు రక్షింపబడ్డారు.

తరువాత దేవుడు రాత్రిపూట దర్శనంలో పౌలుకు కనిపించి, పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నప్పటికీ వాక్యాన్ని ప్రకటిస్తూనే ఉండుమని ప్రోత్సహించాడు (9–10). పౌలు అక్కడే 1 1/2 సంవత్సరాలు ఉన్నాడు (11వ). ఈ కాలంలోనే


ఆయన కొరింథీ కేంక్రియలో (రోమా 16:21). మరియు అకయలో (2 కొరింథి 1:1) సంఘాలను స్థాపించాడు. థెస్సలోనీయులకు పత్రికలను వ్రాశాడు. మొదటి పత్రిక వేసవి 51లో వారికి తిమోతి ఆ పత్రికను అందజేసి అక్కడే కొంత కాలం ఉ ండిపోయెను. అదే వేసవిలో పౌలు మరి పత్రికను వ్రాశాడు.

సంవత్సరంన్నర గడిచిపోతుందనగా, పౌలు న్యాయస్థానానికి తీసుకొనిరాబడ్డాడు. అయితే న్యాయమూర్తి ఆ కేసును కొట్టివేశాడు. (5 12-17) వెంటనే ఇంటికి ప్రయాణమైయ్యాడు (18వ)

**సెప్టెంబర్ - నవంబర్ 52 -** మ్రొక్కుకొనినందున కేంక్రియాలో పౌలు తలనీలాలను సమర్పించుకున్నాడు. (18వ), అక్కడ నుండి ఎఫెసికి వెళ్లి (19వ) అక్కడ పని చేయుటకు అకుల ప్రిస్కిల్లాలను విడిచిపెట్టెను, పౌలు వారితోనే ఉండిపోవాలని కోరారు గాని తిరిగి వస్తానని చెప్పి అక్కడి నుండి ఓడ ఎక్కి కైసరయ రేవున దిగి యెరూషలేముకు వెళ్లి, సంఘము వారిని కుశలమడిగి, అంతియోకయకు వచ్చెను (2వ) వసంతకాలం, 53 వరకు అక్కడే ఉండెను.

**వసంత కాలము నుండి వేసవి వరకు 53-** పౌలు ఒక్కచోట ఉండలేకపోయెను. గలతీ, ఫ్రుగియా ప్రాంతాలనుండి ప్రయాణం చేసెను (23వ). ఈ మధ్యకాలంలో బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులో ఒకడు, మంచివక్తయైన అపొల్లో ఎఫెసుకు వచ్చెను. అతనికి అకుల ప్రిస్కిల్లాలు యేసు సిలువ వేయబడుట, పునరుత్థానం గురించి అతనికి వివరించారు (24-26). ఆరంభ సంఘానికి అతడు ఎంతో గొప్ప సువార్తికునిగా సేవచేసెను. (27-18).

# 1 థెస్సలోనీకయులకు - యేసు తిరిగి రాబోవుచున్నాడు




**యేసు తిరిగి రాబోవుచున్నాడు**

**శీర్షిక :** 1 థెస్సలోనీయులకు

**గ్రంథకర్త :** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 51

**రచన స్థలం :** కొరింథీ

**ఎవరికోసం వ్రాయబడింది :** థెస్సలోనీయలో వున్న సంఘానికి

**ముఖ్యవచనాలు :** (1:9-10) "మీ యొద్ద మాకెట్టి ప్రవేశము కలిగెనో, అక్కడి జనులు మమ్మును గూర్చి తెలియజెప్పుచున్నారు. మరియు మీరు విగ్రహములను విడిచి పెట్టి, జీవముగల వాడును, సత్యవంతుడునగు దేవునికి దాసులగుటకును, దేవుడు మృతులలో నుండి లేపిన యేసు, అనగా రాబోవు ఉగ్రతనుండి మనలను తప్పించుచున్న ఆయన కుమారుడైన యేసు పరలోకము నుండి వచ్చునని ఎదురుచూచుటకును, మీరేలాగు దేవుని వైపునకు తిరిగితిరో ఆ సంగతి వారే తెలియ జేయుచున్నారు"

**ముఖ్యపదాలు :** "ఆధారం" (6 సార్లు), "ప్రభువు రాబోవుచున్నాడు" (4 సార్లు)

**ఉద్దేశము :** వారి విశ్వాసాన్ని బట్టి థెస్సలోనియా సంఘస్థులను మెచ్చుకుంటూ, తనమీద వచ్చిన విమర్శలను తిప్పికొట్టాలని, అంతేగాక సమస్యాత్మక పరిస్థితిలో ఎలా వ్యవహారించారో - లైంగిక పవిత్రత, ప్రేమ మరియు క్రీస్తు రెండవ రాకడ సూచించుట.

**అంశము :** క్రీస్తు రెండవ రాకడ

ఎప్పుడైతే గిద్యోను 10 వేల మంది సైనికులు త్రాగడానికి వెళ్లినప్పుడు, వారిలో 300 మంది మాత్రమే ఎంపిక చేయబడ్డారు. పైకి చూస్తూ నీళ్లు త్రాగిన వారు వీరు. మనం కూడా శత్రువులను ఓడించాలంటే పైకి చూడాలి అనేదే పౌలు సందేశం, పౌలు రెండవ మిషనరీ ప్రయాణంలో థెస్సలోనియా సంఘాన్ని స్థాపించాడు. ఐరోపా భూభాగం మీద స్థాపించబడిన రెండవ సంఘం ఇది. ఈ సంఘానికి ఎన్నో

అవకాశాలు ఉన్నప్పటికి ఎన్నో హింసలు విస్తరించుటకు మొదలైయ్యాయి. శ్రమలలో వారిని ప్రోత్సహించుటకు కొరింథీ నుండి పౌలు ఈ పత్రికను వ్రాస్తున్నాడు.

**1. సమస్యలనుండి దూరంగా చూడుడి –** విశ్వాసంతో కూడిన వారి పనిని మెచ్చుకుంటూ పత్రికను ఆరంభించాడు. (1 అధ్యా). నమ్మకంగా ఉండుమని ప్రోత్సహించాడు. సువార్తను స్వీకరించి, ఇతరులకు అందించుటలో వారు చూపిన చొరవను బట్టి వారిని ప్రశంసించాడు. వారి భక్తి శీఘ్రముగా విస్తరించుచున్నది. దేవుడు వారికేమి చేసిన వాటివైపు చూడమని శ్రమలు హింసల వైపు చూడవద్దని పౌలు వారిని కోరుతున్నాడు.

**2. భూలోక సంబంధమైన వాటి నుండి దూరంగా చూడుడి :** (2 అధ్యా). తన గురించి థెస్సలోనీయా సంఘంలో విమర్శలను, దాడులను ఖండిస్తూ తనను తాను సమర్థించుకొంటాడు. తన ఉద్దేశాలు, విధానాలు పవిత్రమైనవి వారికి భరోసా ఇస్తాడు. అతని దృష్టంతా దేవుని సేవించుట మీదే, డబ్బు సంపాదన మీద కాదు లేదా తన వ్యక్తిగత ప్రతిష్ఠతల కొరకు కాదు. వారిని ప్రోత్సహిస్తూ పైనున్నవాటి మీద దృష్టిపెట్టమని, భూలోక సంబంధమైన వాటి మీద పెట్టకూడదని ఈ కఠిన సమయాల్లో జాగ్రత్తగా ఉండమని హెచ్చరించాడు.

**3. శోధనల నుండి దూరంగా చూడుడి:** (3 అధ్యా) తిమోతి పంపించి మిమ్ములను ఆదరించుటకే అని, వారి శ్రమలలో ఎంతో నమ్మకంగా ఉన్నారనే వార్తను విని ఎంతో సంతోషిస్తున్నాను అని పౌలు వ్రాశాడు. అతి త్వరలోనే నేను మిమ్మును దర్శిస్తానని అందును గురించి ప్రార్థిస్తున్నానని ఈ అధ్యయాన్ని ముగిస్తాడు. వేటినుండి దూరంగా చూడాలో వారికి చెప్పిన తరువాత వేటి వైపు చూడాలో చెబుతున్నాడు.

**4. బూరధ్వని కోసం పైకి చూడుడి:** (4 అధ్యా) వారిలో చాలా మంది అన్యజాతివారి వలె ఇంకా అనైతిక జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఎరిగి పవిత్రమైన జీవితాన్ని కొనసాగించాలి అని వారికి సవాలు చేస్తున్నాడు. ఒకరు నొకరు ప్రేమించుకోవాలని నొక్కిచెప్పాడు. యేసు త్వరలో రాబోవుచున్నాడు గనుక ఇక పని చేయవలసిన అవసరం లేదని భావించిన వారి ఆలోచనను సరిదిద్దాడు. ఆ తరువాత సంఘం ఎత్తబడును గురించి సంపూర్ణమైన వర్తమానాన్ని ఆయన వారికిచ్చెను (4:13-18). ఒకరోజున బూరద్వని వినబడుతుంది. యేసును రక్షకునిగా అంగీకరించిన వారి

దేహాలు రెప్పపాటును మార్పుచెంది పరలోకానికి కొనిపోబడతాయి. అంతకు ముందే చనిపోయిన వారికి పరలోకంలో తాత్కాలిక శరీరాలు ఉంటాయి అని, అదే సమయంలో వారి భూలోక శరీరాలు కూడా లేపబడి పరలోకానికి కొనిపోబడతాయని వివరిస్తాడు. కాబట్టి మనం మర్గాన్ని గురించి భయపడాల్సిన అవసరం లేదు లేదా మనకంటే ముందుగా చనిపోయిన వారిని గురించి విచారించాల్సిన అవసరం లేదు. ఎవరైతే హింసలలో చనిపోయారో వారు పరలోకానికి మొదటిగా చేరుతారు! యేసు ఏరోజైనా తిరిగి రావొచ్చును, వారి భూలోక సంబంధమైన శ్రమలకు ముగింపు రాబోతుంది. కాబట్టి మీరు పైకి చూస్తూ, భూరధ్వని కోసం ఎదురుచూడండి అని పౌలు వారికి వ్రాస్తున్నాడు.

**5. విజయం కోసం పైకి చూడుడి :** ( 5 అధ్యా) సంఘం పైకి ఎత్తబడిన వెంటనే మహాశ్రమలు ఆరంభమౌతాయి. వారు ఎదుర్కొంటున హింసలు మహాశ్రమలు కాదు. విశ్వాసులు దేవుని తీర్పు (ఉగ్రత)కు గురికారు (9వ, రోమా 8:1). అప్పటిదాక వారు జయకరమైన క్రైస్తవ జీవితాన్ని జీవించాలి, ఇతరులకు సేవచేస్తూ, ఎదుగుతూ ఉండాలి. వారి సంపూర్ణ ఆరోగ్యం గురించి ప్రార్థిస్తూ ముగిస్తాడు. వారికొరకు యేసు తిరిగి వచ్చేదాక పవిత్రమైన క్రైస్తవ జీవితాన్ని జీవించాలని ప్రార్థించాడు, తమకోసం యేసు తిరిగి రాబోవుచున్నాడని ఎరిగి, జ్ఞాపకం చేసుకొనుట ద్వారా ఈ జీవితంలో శ్రమలను సరైన రీతిలో అర్థం చేసుకోగలరు. దేవుడు వారిని కచ్చితంగా కాపాడుతాడని అభయమిస్తున్నాడు. తరువాత తనకోసం ప్రార్థించమని కోరుతూ, మరోసారి శుభములు, దైవాశీర్వాదాలతో ముగిస్తాడు.

ఒకరోజున ఒక వ్యాపార వేత్త స్కూల్‌కు వచ్చి, కొద్దిరోజుల తరువాత నేను మరలా వస్తాను అప్పుడు ఎవరి బల్ల శుభ్రంగా ఉంటుందో చూసి వారికి బహుమతి నిస్తానని వాగ్ధానం చేశాడు. ఒకక్లాసులో ఒక అమ్మాయి తప్పక బహుమతి నాకే రావాలని అనుకొని ప్రతి సోమవారం ఉదయనే తన బల్లను శుభ్రంగా తుడుచుకునేది. వారానికోసారి శుభ్రం చేస్తే వారమంతా ఎలాగు శుభ్రంగా ఉంటుంది, ఆ వ్యాపారి ఒకవేళ శుక్రవారం వస్తే, ఎలాగు అని ఒక టీచర్ ఆ అమ్మాయిని అడిగింది, అప్పుడు ఆ అమ్మాయి, నిజమే అని సోమవారం, శుక్రవారం రెండు రోజులు శు భ్రంగా బల్లను ఉంచుకునేది. మళ్లీ ఆ టీచరు ఒకవేళ ఆ వ్యాపారి సాయంత్రం పూట వస్తే ఎలాగు? చివరికి ఆ అమ్మాయి ఏమనుకుందంటే – ఎల్లవేళల శుభ్రంగా

ఉంచుకోవాలని నిర్ణయించుకుంది. పౌలు థెస్సలోనీయులకు వలె మనలను యేసు రాకడ కోసం ఎల్లవేళలు సిద్ధంగా ఉండాలని కోరుతున్నాడు. నీ సమస్యలు, ఇబ్బందుల మీద దృష్టి నిలుపక ఆయన రెండవరాకడ మీద దృష్టిని నిలుపమంటున్నాడు.

## 1 థెస్సలోనీకయులకు వ్రాసిన పత్రిక సంక్షిప్త వివరణ

ప్రారంభం : 1:1

**1. దూరంగా చూడుడి 1-3**

ఎ) సమస్యల నుండి 1

1) కృతజ్ఞత ప్రార్థన 1:2-4

2) ఎంపిక ఋజువు 1:5-10

బి) భూలోకసంబంధమైన విషయాల నుండి 2

1) పౌలు 2:1-12

2) థెస్స 2:13-20

సి) శోధనల నుండి 3

1) పౌలు శ్రద్ధ 3:1-15

2) తిమోతి ఆదరణ 3:6-10

3) ముగింపు ప్రార్థన 3:11-13

**2. పైకి చూడుడి 4-5**

ఎ) బూరధ్వని 4

1) విశ్వాసుల నడత 4:1-12

2) విశ్వాసుల ఓదార్పు 4:13-18

బి) విజయము 5

1) ప్రభువు దినము 5:1-11

2) ప్రజల బాధ్యతలు 5:12-22

3) ముగింపు ప్రార్థన 5:23-24

ముగింపు 5:23-28

# 2 థెస్సలోనీకయులకు వ్రాసిన పత్రిక : యేసు త్వరలో వస్తున్నాడు




**శీర్షిక :** 2 థెస్సలోనీయులకు

**రచయిత :** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 51, 1 పత్రిక తరువాత

**రచన స్థలం:** – కొరింథీ

**ఎవరి కోసం :** థెస్సలోనీకయూ సంఘస్తులకు

**ముఖ్యవచనాలు :** ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకము నుఇుడి అగ్ని జ్వాలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తనకు లోబడని వారికిని ప్రతి దండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచ వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే” (1:7–10)

**ముఖ్య పదం** – “ప్రభువు దినము”

**ఉద్దేశము**

| | |
|---|---|
| 1 థెస్సలోనీకయులకు ఎత్తబడుట అంటే ఏమిటో బోధిస్తుంది బోధిస్తుంది | 2 థెస్సలోనీకయులకు ఎత్తబడుట ఎప్పుడు జరుగునో |
| నూతన విషయాలను ఎత్తబడుటను గురించి బోధిస్తుంది | ఎత్తబడే సమయాన్ని తెలియజేస్తుంది |
| ముఖ్యంగా సంఘాని గురించి బోధిస్తుంది | ముఖ్యముగా సాతాను, క్రీస్తు విరోధి లోకం గురించి బోధిస్తుంది. |

**అంశం :** మహాశ్రమల ముందే క్రీస్తు తిరిగి వస్తాడని థెస్సలోనియా సంఘస్థులకు తెలియజెప్పుట, అలగే క్రీస్తు వచ్చేవరకు ఏవిధంగా జీవించాలో వివరించుట

క్రైస్తవ సిద్ధాంతాలన్నింటిలోకెల్లా అవి మహిమకరమైన సిద్దాంతం ఎత్తబడుట అనే

సత్యం, ఆ సత్యం ఎంతో ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కల్గిస్తుంది. తనలో నిత్యము ఉండుటకు తనయందు విశ్వాసముంచిన వారిని కొనిపోవుటకు యేసు తిరిగి రాబోవుచున్నాడని ఎరుగుట ఎంతో ఆదరణను, ప్రేరణను కల్గిస్తుంది. అయినప్పటికీ, ఇది ఎంతో తేలికైన సత్యాల అయినప్పటికీ, ఎంతో అపార్థం, తికమక ఈ సిద్దాంతాన్ని బట్టి నేడు సంఘంలో చెలరేగింది. అందమైన సత్యాన్ని మరుగుపరచేందుకు సాతాను తగు చేయవలసినదంతా చేసి తికమక పెట్టెస్తాడు. పౌలు రోజుల్లో ఇలాగే చేశాడు, నేడు కూడాను.

థెస్సలోనీకయా సంఘానికి పౌలు యేసు రెండవ రాకడను గురించి వ్రాసిన కొద్ది దినాలకే, తప్పుడు అభిప్రాయాలు, వివరణలు బయలుదేరి గొప్ప సత్యాన్ని తికమకపాలుచేశాడు. ఉదాహారణను, థెస్సలోనీయాలో వున్న కొంత మంది అబద్ధబోధకులు, తాము ఎదుర్కొంటున్న హింసలు మహాశ్రమలో భాగ్యమే అని బోధింపనారంభించాడు. అయితే మహాశ్రమల ముందే సంఘం ఎత్తబడును అని పౌలు చెప్పెను. ఏది సత్యం, ఏది సరైనది?

**1. క్రీస్తు రాకడను గురించిన ఆందోళన** (1 అధ్యా) శ్రమల కాలంలో వారు విశ్వాసాన్ని కాపాడుకుంటూ నమ్మకంగా ఉన్నందుకు వారిని బట్టి నిత్యం కృతజ్ఞతలు దేవునికి చెల్లిస్తున్నాడు. వారు వెళ్తున్న శ్రమలను దేవుడు ఊరకనే అనుమతించలేదని, క్రీస్తు రాకడ ముందే చనిపోకుండా ఉండే వారికి ఎలాంటి భవిష్యత్ ఉందో వారికి జ్ఞాపకం చేస్తున్నాడు. వారు యేసును రక్షకునిగా అంగీకరిస్తే, యేసు రాకడ సమయంలో నేరుగా పరలోకానికి కొనిపోబడతారు, ఆయనను అంగీకరించనివారు మహాశ్రమలగుండా వెళ్లాల్సి ఉంటుంది మరియు దేవుని తీర్పుకు తమకు తాము అప్పగించుకుంటారు. లోబడిన జీవితంలో దేవుడు తన పనిని కొనసాగించాలని పౌలు ప్రార్థిస్తున్నాడు. తద్వారా ఆయనను మహిమపరచాలని కోరుతున్నాడు. మహాశ్రమలు అప్పుడే మొదలుకాలేదని, దేవుని తీర్పు క్రింద లేరని వారికి అభయమిస్తున్నాడు.

**2. క్రీస్తు విరోధి ప్రత్యక్షతను గురించిన జవాబు** (2 అధ్యా) మీరు ఎత్తబడుట నుండి

తప్పిపోలేరు, దేవుని తీర్పు క్రిందలేరు. ఎందుకంటే క్రీస్తు విరోధి ఇంకా బయలుపరచబడలేదు. మహాశ్రమలు ఆరంభమైయ్యింటే క్రీస్తు విరోధి అక్కడ ఉంటాడు. వాస్తవానికి, ఎత్తబడక ముందు క్రీస్తు విరోధి బయలుపరచబడడు. సంఘం ఎత్తబడినాక, మరియు పరిశుద్ధాత్మడు వెడలిపోయాక క్రీస్తువిరోధి బయలుపరచబడతాడు. సంఘం అనగా వారు ఇంకా భూమి మీద ఉన్నారంటే అర్థం ఎత్తబడలేదు, ఎత్తబడలేదంటే క్రీస్తు విరోధి బయలు పరచబడలేడు.

తరువాత పౌలు దానియేలు,యెహిజ్కేలు క్రీస్తు విరోధిని గురించి ఇచ్చిన వివరాలను క్రీడీకరించి వ్రాశాడు. వారిచుట్టూవున్న మోసపరచబడిన లోకానికి విరుద్ధంగా వారి అధ్యాత్మిక నమ్మకాన్ని బట్టి దేవునికి వందనాలు చెల్లిస్తున్నాడు. తన మొదటి పత్రికలో వ్రాయబడిన సంగతులను పాటిస్తూ నిలకడగా ఉండమని వారిని ప్రోత్సహిస్తున్నాడు.

**3. పనిచేయాలని పిలుపు (3 అధ్యా)** ఎత్తబడతామని చెప్పి చాలా మంది పనిపాట మానేసి కూర్చొని తింటూ వుండడాన్ని చూసి పౌలు వారిని హెచ్చరిస్తున్నాడు. పనిచేయని వాడు భోజనం చేయకూడదని ఘాటుగా హెచ్చరించాడు. దేవుని ప్రజలు పవిత్రమైన క్రైస్తవ జీవితాన్ని జీవించడం ఎంత ప్రాముఖ్యమో సూచించాడు. ఎప్పుడు ఎత్తబడతామో కచ్చితమైన సమయాన్ని మనం ఎరుగము. అయితే సూచనలు మనకు కనబడుచున్నప్పుడు సమీపమైందని ఎరుగగలము (మత్త. 24:36-39) పురటినొప్పులు వచ్చాయంటే ప్రసవం ఆసన్నమైందని గదా తేలుసుకుంటాము! పౌలు ప్రార్థనతో ముగిస్తున్నాడు. దేవుని సన్నిధి, సమాధానం, కృప స్పృహను కలిగి ఉండాలని వారిని కోరాడు. అఖరు శుభాలు మరియు ఆశీర్వాదంతో గ్రంథం ముగిస్తుంది.

## 2 థెస్సలోనికయులకు సంక్షిప్త వివరణ:

ప్రారంభం 1:1-2

**1. క్రీస్తు రాకడను గురించిన ఆందోళన ప్రోత్సాహం 1**

ఎ) కృతజ్ఞతాస్తుతులు 1:3-10

**2. క్రీస్తు విరోధిని గురించిన ప్రత్యక్షత (వివరణ) 2**

ఎ) అపార్థాన్ని సరిచేయుట 2:1-2

బి) పాప పురుషుని ప్రత్యక్షత 2:3

1) అతని గుణం 2:3-5

2) అతని అడ్డుకునేది 2:6-7

3) అతని పరిచర్య 2:8-10

సి) అవిశ్వాసులకు తీర్పు - 2:11-12

డి) కృతజ్ఞత మరియు ప్రార్థన 2:13-17

**3. పని చేయాలని పిలుపు (హెచ్చరిక) 3**

ఎ) ప్రార్థనకు పిలుపు 3:1-5

బి) క్రమశిక్షణకు పిలుపు 3:6-15

ముగింపు 3:16-18

# 24 ఈ. మూడవ మిషనరీ ప్రయాణం

పౌలు రెండవ మిషనరీ ప్రయాణం నుండి తిరిగి వచ్చాక, గలతీయకు ప్రయాణాన్ని కొనసాగించెను (అ.కా. 18:23). తిరిగి వచ్చిన మరో ఆరు మాసాలకు పౌలు మూడవ మిషనరీ ప్రయాణాన్ని ఆరంభించెను.

**సెప్టెంబర్ 53,** ఎఫెసీలో వున్న స్నేహితులతో కొంతకాలం గడుపుటకు ఇంతకు ముందు వాగ్దానం చేసిన విధంగానే పౌలు ఎఫెసీకు వెళ్లెను. చిన్నాసియలో అది ప్రసిద్ధికెక్కిన పట్టణం, సంఘం విషయంలో కూడ ముఖ్య కేంద్రం. వాస్తవానికి క్రైస్తవ్యానికి కేంద్రం మొదట యెరూషలేము, అక్కడి నుండి అంతియొకయ, ఇప్పుడు ఎఫెసీ తదుపరి అది రోమ్‌కు మారింది. యోహాను మరియు యేసు తల్లియైన మరియ ఎఫెసీలోనే కాలం గడిపారు.

ఎఫెసీలో వున్న విశ్వాసులు యోహాను బాప్తీస్మమును మాత్రమే వినివున్నారు, పౌలు బోధను విని వారు యేసునందు విశ్వాసముంచి పరిశుద్ధాత్మను పొందుకున్నారు. ఆ విధంగా వారు యేసును రక్షకుడని అంగీకరించిన వారందరితో అనగా యూదులు, అన్యులతో కలిసి ఐక్యపరచబడ్డారు (అ.కా. 19:1-7), అన్యభాషలతో మాట్లాడారు. అన్య భాషలో మాట్లాడే ఈ గుర్తును ఇంతకు ముందు యూదులు (అ.కా. 2), మరియు సగం యూదులు (అపో.కా. 8), పాలస్తీనాలు జీవిస్తున్న అన్యులు (అ.కా. 10-11) మరియు అక్కడక్కడ జీవిస్తున్న అన్యులు (అ.కా. 19) పొందుకున్నారు. అందరికి పరిశుద్ధాత్మ అనుగ్రహించబడెను. అందరూ అన్య భాషలలో మాట్లాడసాగిరి. ఈ వరం చివరిసారీ ఇవ్వబడింది, ఇంకెప్పుడు ఆ వరాన్ని గురించి చెప్పలేదు. కొరింథీయులను సరిదిద్దుతూ అన్య భాషలో మాట్లాడుట గురించి ప్రస్తావించెను.

**సెప్టెంబర్ - నవంబర్ 53** మూడు మాసాలు సమాజ మందిరంలో ధైర్యంగా మాట్లాడెను. యూదులు పౌలుకు వ్యతిరేకంగా తమ హృదయాలను కఠినపరచుకునేంత వరకు ఉండెను, తరువాత పౌలు ఆ స్థలాన్ని విడిచి వెళ్ళెను (అ.కా. 19:8-9).

**డిసెంబర్ 53-డిసెంబర్ 55** రెండు సంవత్సరాల పాటు స్థానిక పాఠశాలలో అనుదినం బోధించెను (10వ). ఈ సమయంలో ఎఫెసీలో వున్నవారును, దానికి చుట్టుప్రక్కల వున్న వారును సువార్తను విన్నారు. వారు ఆరాధిస్తున్న విగ్రహాల శక్తి

కన్న, వాటి వెనుకనున్న దయ్యపు శక్తులకన్న దేవుని శక్తి గొప్పదని బోధించే అనేక అద్భుత కార్యాలు జరిగాయి. (11-20). సాంప్రదాయం చెబుతున్నదేమిటంటే, అపోల్లో, అకుల, ప్రిస్కిల్ల అను తన శిష్యులకు మరియు ఆ పట్టణంలో సాక్షులుగా వున్న వారికి శిక్షణ ఇచ్చే పనితోపాటు పౌలు రోజుకు ఐదు గంటలపాటు బోధించేవాడట (అ.కా. 20:20). జీవనోపాదికోసం గుడారాలను కూడా కుట్టేవాడేమో. కొలస్సై, లవొదికయ, హీరపోలీస్, స్ముర్న, పెర్గమ, తుయతైర,సార్దీసు, ఫిలదెల్ఫియా మరియు ఇతర స్థలాలలో సంఘాలను స్థాపించాడు. కనీసం ఒక్కసారి చెరసాలలో బంధింపబడెను (2కొరింథీ 11:23-27) ఒక స్థలంలో ఇంతకాలం ఉన్నది ఇక్కడే.

పౌలు సూపర్ హీరో ఏమికాదు, మనం ఎదుర్కొనునట్లే సమస్యలను, నిష్పృహలను ఎదుర్కొన్నాడు. కొరింథీ సంఘంలో వున్న శరీర కార్యాలను బట్టి నొచ్చుకుని రెండు పత్రికలను వ్రాశాడు. ఒకటి అదుబాటులో లేదు, మరొకటి మొదటి కొరింథీ పత్రిక. తాను పోగుచేసిన డబ్బును యెరూషలేముకు తీసుకొని పోవాలనుకున్నాడు గాని తీసుకొనిలేకపోయెను (21-22వ). అనేక తీవ్రమైన సమస్యలను, శ్రమలను ఎదుర్కొన్నాడు. “క్రూరమృగాలతో పోరాటం” అని అభివర్ణించాడు (అ.కా 20:17-19; 1 కొరింథీ 15:30-32, 2 కొరింథీ 1:8-11). బయటి నుండి వ్యతిరేకత, లోపలి నుండి వత్తిడి (అ.కా. 20:19). అయినా ఏ రోజుకారోజు దేవుని బలం చేత ముందుకు సాగాడు.

**వసంతం 56** పౌలుకు వ్యతిరేకంగా డయానా దేవత విగ్రహాలను తయారుచేయువారి నుండి తీవ్రమైన వ్యతిరేకత చెలరేగినప్పుడు అక్కడ నుండి తప్పించుకొని ఇంకోచోట పరిచర్య చేయుట మంచిదని పౌలుకు తోచింది (అ.కా. 19:23-41). నూతన గుంపులను చేరుకొనుటకు దేవుడు తరచుగా తిరస్కారాలను, కల్లోలాలను వాడుకుంటాడు. ఇతరులతో పనిచేయుటకై దేవుడు మనలను ఉన్న చోటునుండి లేపినప్పుడు అసలు పరిచర్యనే మానుకుంటాం.

**వేసవికాలం 56** పౌలు అక్కడి నుండి త్రోయకు వచ్చెను అక్కడి నుండి కొరింథీయులకు మూడవ పత్రికను వ్రాశాడు (అది అందుబాటులో లేదు, పోయింది) తీతు కొరింథీ నుండి రాకపోవడంతో కంగారుపడి అతని వెదకడానికి బయలుదేరెను (2 కోరింథీ 12:13)

**వేసవి చివరి కాలం 56** పౌలు నూయోపోలీసుకు వచ్చెను అక్కడి నుండి ఫిలిప్పీకు వెళ్ళెను. అక్కడ వున్న సంఘం తాను స్థాపించిన సంఘాలన్నిటిలోను, లోపరహితంగాను మరియు పరిచర్యకు సహాయపడేదిగా ఉండెను. ఆ సంఘాన్ని బట్టి పౌలు ప్రోత్సహించబడి అక్కడ కొంత సమయాన్ని గడిపెను. వారు అర్థికంగా స్థితి మంతులు కాకపోయినా పౌలు పరిచర్యకు సహాయం పంపుచూనే వచ్చిరి. వారు హింసలు ఎదుర్కొంటూ అనేకులు హతసాక్షులైనారు.

**హేమంత 56** పౌలు అక్కడి నుండి థెస్సలోనికయకు మరియు బెరయకు వెళ్ళెను (అ.కా. 20:1–2) తిమోతి పౌలును కలుసుకొనెను, పౌలు శరీరంలో నున్న ముల్లుతో ఎంతో అవస్థపడుచుండెను. కొరింథీ సంఘంలో నున్న విశ్వాసులు కల్గించిన సమస్యలతో ఎంతో కృంగిపోయెను. అయితే కొరింథీ సంఘంలో కలిగిన పశ్చాత్తాపం, మారుమనస్సును గురించిన వార్తను తీతు ద్వారా విని కొంత ఊరట చెందెను. అయినా ఇంకా పౌలును తీవ్రంగా విబేధించేవారు లేకపోలేదు.


పౌలు అక్కడి నుండి తన ఆరోగ్యం కుదుటపడు నిమిత్తం అనుకూల వాతావరణం కోసం నికోపోలీసుకు వచ్చెను. అక్కడ 2 కొరింథీ పత్రికను వ్రాసెను. అక్కడ నుండి ఇల్లూరికి వచ్చెను. అక్కడ ప్రజలు విగ్రహారాధికులు, ఎంతో పోరాట పటిమ గలవారు (నేటి యుగొస్లేవియా, అల్బానియా).

**నవంబర్ 56** చలికాలం గడపడానికి పౌలు కొరింథీకి తిరిగి వచ్చెను (అ.కా. 20:2) విశ్వాసులు నమ్మకంగా ఉండాలని, ఏథెన్స్, కీంక్రియా సంఘాల వారికి సహాయపడు నిమిత్తం వారిని ప్రోత్సహించెను. ఆయన అలోచన అక్కడి నుండి స్పేయిన్, రోమ్‌కు వెళ్ళాలని. అయితే వెళ్ళలేకపోయెను. ఎందుకంటె, యెరూషలేములో ఇబ్బందిలో వున్న విశ్వాసులు కోసం చందా ప్రోగుచేశాడు గనుక దానిని తక్షణమే వారికి అందజేయాలి. కాబట్టి, కొద్ది రోజుల తరువాత వస్తాను అని రోమ్‌లో వున్న సంఘానికి ఉత్తరం వ్రాశాడు. అలా వ్రాయబడినదే రోమీయులకు వ్రాసిన పత్రిక.

**మార్చ్–మే – 57** ఈ అలోచన కూడా మారింది ఎందుకంటే, అతని విషయమై

యూదులు కుట్రపన్నుతున్నారు అని తెలిసిపోయింది. కాబట్టి మాసిదోనియాకు వెళ్ళాడు. అది ఎంతో ప్రయాసంతో కూడిన ప్రయాణమై నప్పటికీ, ఒకసారి అనుకున్నదానిని మరల మరలా మార్చాల్సి వచ్చింది. అంతరాయానికి అంతరాయాలు, అయితే ఒంటరిగా వెళ్ళకుండా సహవాసం, స్నేహం కోసం కొందరు స్నేహితులు కూడా ఉండిరి (4-5వ). ఏప్రిల్ 6న ఆయన నియోపొలీసు నుండి ఫిలిప్పీనకు బయలుదేరెను. త్రోయకు వచ్చుటకు 5 రోజులు పట్టింది. అక్కడ ఏప్రిల్ 15-19 వరకు కనిపెట్టారు. అక్కడ ఏప్రిల్ 20-25 వరకు పరిచర్య చేశారు, ఇక ఐతుకు కిటికీలో కూర్చుండి గాఢనిద్రపోయి, మూడవ అంతస్తు నుండి క్రిందబడి చనిపోయెను. పౌలు లూకాతో పాటు మరికొంత మంది పడవలో అస్సు, మితిలేను,కుయోసు, సమోసు, మిలేతు ఎఫెసుకు చేరారు. ఏప్రిల్ 25 సోమవారం నుండి ఏప్రిల్ 30 శనివారం వరకు అక్కడ పరిచర్య చేశారు. సోమవారం మే 2 వరకు ఎఫెసీలో ఉండిపోయారు. ఈ సమయంలో నాయకులతో సుదీర్ఘంగా చర్చించాడు ఎఫెసిని వదిలి వెళ్ళాలంటే అందరికి విచారం ఉండెను. మే 10, మంగళవారం తూరుకు పౌలు చేరుకొనెను. ఈ ఏడు రోజులు కాలంలో యెరూషలేము వెళ్ళవద్దని, ఎందుకనగా అక్కడ అపాయం పొంచిఉందని. దేవుడు చూపిస్తున్నాడని తెలిపారు. మే 20 నాడు కాలినడకన కైసరయకు చేరుకున్నాడు అక్కడ ఫిలిప్పు గృహంలో బసచేసెను. అగబు అను ప్రవక్త పౌలను హెచ్చరించాడు. యెరూషలేము వెళ్తే బంధింపబడతావని, అయితే పౌలు దేవుడు యొక్క నడిపింపును అనుసరించి యెరూషలేముకు మంగళవారం మే 27న చేరుకున్నాడు. పౌలు యొక్క చివరి ప్రయాణం దీనితో ముగించబడింది. ఇప్పుడు అతని కోసం దేవుడు నూతన పనిని అప్పగించబోవుచున్నాడు.

# 1కొరింథీ పత్రిక : లోక జ్ఞానము




**శీర్షిక :** కొరింథీ సంఘానికి వ్రాసిన పత్రిక

**రచయిత:** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 55

**రచన స్థలం :** ఎఫెసీ

**ఎవరి కోసం :** కొరింథీ సంఘానికి

**ముఖ్య వచనం :** "అలాగే పరిశుద్ధుల సంఘములన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కర్త కాడు"

..."సమస్తమును మర్యాదగాను, క్రమముగాను జరుగునియ్యుడి"..."అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" (1 కొరింథీ 14:33;14:40; 15:57).

**ముఖ్య పదాలు :** జ్ఞానము, ప్రేమ, పునరుత్థానం, సిలువ, ఆత్మ, శరీరము, వరాలు, అవినీతి.

**ఉద్దేశము :** కొరింథీ సంఘాన్ని ఓడిస్తున్న కొన్ని లోక సంబంధమైన విషయాలపై వివరణ ఇచ్చుట

**అంశము :** దేవుని జ్ఞానము అనుసరించక లోకసంబంధమైన జ్ఞానము అనుసరించే క్రైస్తవ నడతను సవరించుట సంఘానికి గొప్ప అపాయం బయటి నుండి వస్తుందని మనము సాధారణంగా అనుకుంటాం:హింసలు, అణచివేతలు మున్నగున్నవి. అయితే అసలు అపాయం బయట నుండి కాక లోపలినుండే వస్తుంది. తరచుగా మనకు మనమే గొప్ప శత్రువులం. కొరింథీ సంఘములో ఇది వాస్తవం. వారు విశ్వాసులే గాని అవిశ్వాసులుగా జీవించారు. సంఘం సమాజాన్ని ప్రభావితం చేయుట లేదు. సమాజమే సంఘాన్ని ప్రభావితం చేస్తుంది.

**కొరింథీ:** ప్రస్తుతం ఉన్న గ్రీసు కొరింథీ పట్టణం. అది గ్రీసు దేశము అయినప్పటికీ 'రోమ్'గా అనిపిస్తుంటుంది. ఎందుకంటే రోమ్ ఆ ప్రాంతానికి ముఖ్యపట్టణం. అప్పట్లో ఆ పట్టణంలో 2 లక్షల 50 వేల మంది జీవించేవారు. అయితే వారెంతో గర్విష్టులు, విలాసవంతులు, లైంగిక విచ్చలవిడితనం ఎక్కువగా ఉండేది. కొరింథీయుడు

అంటేనే అదొక అవమానంగా భావించేవారు. క్రీ.శ. 50-52 కాలంలో రెండవ మిషనరీ ప్రయాణంలో పౌలు కొరింథీ పట్టణంలో కొంతకాలం ఉండెను. సమాజ మందిరం నుండి పౌలు బయటికి గెంటివేయబడినప్పుడు అక్కడే సంఘాన్ని స్థాపించి ఒక్కటిన్నర సంవత్సరం పాటు అక్కడ ఉండెను. వాస్తవంగా కొరింథీ సంఘానికి నాలుగు పత్రికలు వ్రాసాడు. మనకు అందుబాటులో ఉన్నవి రెండవది (1కొరింథీ పత్రిక); నాలుగవది (2 కొరింథీ పత్రిక) "తరువాత పౌలు మరో సారి దర్శించి 3 నెలలపాటు అక్కడ ఉండెను. ఆ సంఘం లోకపరమైనది, శరీరాశలతో నిండి ఉండెను. వారు విశ్వాసులేగాని లోకదృష్టి కలిగి ఉండిరి. రక్షణ పొందకముందు వారు ఎలాంటి ఉద్దేశములు, ప్రాధాన్యతలు, విలువలు కలిగి ఉండిరో ఇప్పటికీ అలాగే నడుచుకొనుచుండిరి. వారు దేవుని జ్ఞానముగాక లోకజ్ఞానమును అనుసరించి, జీవించుచుండిరి. అందుకే పౌలు వారికి ఈ పత్రికను వ్రాసెను.

**1. విభజనలు (1-4)** భక్తిహీనత, విలువలరాహిత్యతను బట్టి రక్షణ పొందినప్పటికీ వారి ఆలోచనలలో మార్పురాలేదు తమకు తామే సరిపోల్చుకొని అతిశయపడుచుండిరి. కొందరు అపోల్లోవారిగాను, కొందరు పేతురు వారిగాను, మరి కొందరు పౌలువారని గ్రూపులుగా విడిపోయారు. మేమే అందరికంటే భక్తి పరులమని భావించేవారు. క్రీస్తువారమని అతిశయపడేవారు. సామాజిక, ఆర్థిక స్థితిని బట్టి వారు విభజింపబడిరి. ఇంకా కృపావరములను బట్టి గ్రూపులుగా విడిపోయేవారు. ఈ విధంగా వారిలో ఐక్యత లోపించి అనేక సమస్యలను సృష్టించింది.

**2. అక్రమములు(5-6)** లోకదృష్టితో ఆలోచించుట వలన వారు పాపంలో పడిపోయిరి. అక్రమ సంబంధాలు, వివాదాలు, లైంగిక అపవిత్రతలు సహించబడి అమోదించబడెను. పౌలు వారి తప్పును ఎత్తి చూపి హెచ్చరించెను.

**3. కష్టాలు (7-14)** కొందరు మూలమే లైంగిక అపవిత్రత, వివాదాలతో ఇరుక్కొనిపోయినప్పటికీ వాటి ప్రభావం అందరిమీద పడింది. రక్షింపబడక ముందున్న నమ్మకాలనే అనుసరిస్తూ, ఇతర రూపాలలో ఇబ్బందుల పాలై ఉన్నారు. అవిశ్వాసిని వివాహం చేసుకుంటే ఏమౌతుంది? భార్యభర్తలలో ఒకరు క్రైస్తవులై ఇంకొకరు కాకపోతే కలిసి జీవించవచ్చునా? ఇతర లోకసమస్యలవలె పరిస్థితులు వికటించి భార్యభర్తల మధ్య సంబంధం కుదరనప్పుడు విడాకులు తీసుసుంటే తప్పేముంది? పెండ్లికాకముందే లైంగిక సంపర్కంలో పాల్గొంటే ఏమౌతుంది? లేదా వివాహేతర సంబంధాల వలన

నష్టమేమిటి? విగ్రహాలకు అర్పించిన మాంసాన్ని తినడం సబబేనా? భార్య తన భర్తకు ఎందుకు లోబడి ఉండాలి? భర్తే ఇంటికి యజమాని ఎందుకు కావాలి? అన్య ప్రేమ విందులను ఆచరిస్తే తప్పేంటి? వాటికి ప్రభువు వారి భోజన సంస్కారాలను కలిపి ఆచరిస్తే ఏమౌతుంది? భాషలు మాట్లడే కృపావరం గలవారు మిగతా వారికంటె ఎందులో గొప్ప? సంఘం ఆరాధనలో ఒకరి కున్న కృపావరాలను ప్రదర్శించటం వలన తప్పేమిటి? ఈ విధంగా అనేక సమస్యలకు జవాబు వ్రాసాడు.

**4. అపనమ్మకం (15)** ఈ లోకసంబంధమైన ఆలోచనలకు, వైఖరీల మధ్యలో పునరుత్థానం ప్రశ్నించబడింది. ఒకడు మరణం నుండి తిరిగి లేపబడుట అసంభవం అనేది వారి వాదం. అయితే పునరుత్థానం లేకపోతే విశ్వాసులలో నిరీక్షణ ఆధారం ఏది? యేసు మరణం నుండి లేవకపోతే ఏ శక్తి ఉండదు, నిరీక్షణ ఉండదు, క్షమాపణ ఉండదు – కేవలం ఈ లోక నమ్మకం మాత్రం. ఇతర మతాలవలే వారి ఆలోచన ధోరణి అది, దాని సరిచేయడానికి సాధ్యమైనంత త్వరగా ఈ పత్రికను వ్రాశాడు.

నీ సంగతేమిటి? నీ ప్రపంచ దృష్టికోణం ఏమిటి? నీ విలువలు, నమ్మకాల వ్యవస్థ ఏమిటి? బైబిలు చెప్పినట్లుగా ఉందా? లేదా లోకం చెప్పినట్లుగా ఉందా? నీవు దేనిని నమ్ముతున్నావని కాదు, నీ అనుదిన జీవితంలో దేనిని అచరిస్తున్నావు? నీ చుట్టూవున్న అన్యులకంటే లక్ష్యాలు, ప్రాధాన్యతలు, ప్రేరణ విషయంలో ఏ విధంగా భిన్నంగా ఉన్నావు? ఆధునిక కొరింథీ విశ్వాసులు ఎందరో ఉన్నారు. వారిలో నీవు ఒకనివి కాకుండా జాగ్రత్తపడుము!

## 1 కొరింథీ పత్రిక సంక్షిప్త వివరణ:

ప్రారంభం 1:1–9

**1. విభజనలు ("జ్ఞానము") 1–4**

ఎ) శారీరక విభజన 1:10– 4:21

బి) భౌతిక విభజన 11:22–23;33–34

సి) ఆధ్యాత్మిక విభజన 12:16–17, 21–25

**2. అక్రమాలు ("నీతి") 5-6)**

ఎ) వావి వరుసలు లేని అక్రమ సంబంధాలు 5:1-13

బి) వివాదాలు 6:1-8

సి) అనైతికత 6:9-20

**3. ఇబ్బందులు ("పరిశుద్ధీకరణ") 7-14**

ఎ) వివాహం 7:1-40

బి) వ్యక్తిగత స్వేచ్ఛ 8:1-11:1

సి) విధేయత 11:2-16


డి) సహవాసం 11:17-34

ఈ) ప్రవర్తన 12:1 - 14:40

4. **అపనమ్మకం ("విమోచన") 15**

ముగింపు 16:1-24

## 2.కొరింథీయులకు వ్రాసిన 2వ పత్రిక: దైవభక్తి పరిచర్య




**శీర్షిక :** కొరింథీయులకు వ్రాసిన 2వ పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 55

**రచన స్థలం :** ఎఫెసీపట్టణం

**ఎవరికోసం వ్రాయబడింది :** కొరింథీ సంఘానికి

**ముఖ్య వచనాలు :** 4:6, 5:20-21..“గనుక మేము మమ్మునుగూర్చి ప్రకటించుకొనుట లేదు గాని, క్రీస్తుయేసుని గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుకొనుచున్నాము... కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారలమై దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము. ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయన మనకోసము పాపముగా చేసెను.

**ముఖ్య పదాలు:** – “పరిచర్య” (18 సార్లు) “మహిమ, అతిశయము” (20 సార్లు)

**ఉద్దేశము :**

| **1 కొరింథీ పత్రిక** | **2వ కొరింథీ పత్రిక** |
|---|---|
| **సిద్ధాంతపరమైన, ఆచరణీయమైనది** | **వ్యక్తిగతమైనది** |
| **ఆరంభ సంఘంయొక్క లక్షణాలను వివరిస్తుంది** | **పౌలు లక్షణాలను వివరిస్తుంది** |
| **ఆచరింపజేయాలని సూచనలు** | **వ్యక్తిగత సాక్ష్యం** |
| **అన్య ప్రభావం గురించిన హెచ్చరిక** | **యూదామత ప్రభావాన్ని గురించిన హెచ్చరిక** |

**అంశం:** సువార్తకు తాను నిజమైన సేవకునిగా తనకు తాను సమర్థించుకుంటూ, కొరింథీయులతో మంచి సంబంధాన్ని పున:స్థాపితం చేసుకొనుట.

**నేపథ్యం:** తన రెండవ మిషనరీ ప్రయాణంలో పౌలు 1 1/2 సంవత్సరాలు కొరింథీ పట్టణంలో గడిపెను, అక్కడినుండి ఎఫెసీకు బయలుదేరెను. మరియు అపొల్లో

కొరింథీలో కొంతకాలం నిలిచిపోయెను. అప్పుడు అనైతికతనుండి తొలగి పొండి అని పౌలు కొరింథీయులకు ఉత్తరం వ్రాసెను. పేదలకు చందా పోగుచేయమని కోరాడు. ఈ ఉత్తరం యొక్క ప్రతి అందుబాటులో లేదు. కొరింథీ సంఘంలో ఎదురైన సమస్యను గురించి ఎఫేసీలో వున్న పౌలుకు తెలిసినప్పుడు వారికి ఉత్తరాన్ని వ్రాసెను. దీనినే మనం 1వ కొరింథీ పత్రిక అంటాం. అక్కడి పరిస్థితులను సరిదిద్దుటకు తిమోతి కొరింథీ సంఘాన్ని దర్శించాడు గాని సమస్యలు మరింత జఠిలమైయ్యాయి. ఈ మధ్యకాలంలో వ్రాసిన పౌలు పత్రికను ఖండిస్తూ, పౌలు యొక్క అధికారాన్ని ప్రశ్నిస్తూ కొందరు వ్యతిరేకతను వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని స్వయంగా తిమోతి పౌలుతో చెప్పేందుకు ఎఫెసీకి వెళ్లెను. పౌలు కొరింథీ సంఘాన్ని దర్శించినప్పుడు అక్కడి వారు పౌలును అవమానపరిచారు. ఆయన అక్కడి నుండి వెళ్లాక ఒక ఉత్తరాన్ని వ్రాసి పంపించాడు. యెరూషలేములో వున్న బీదలకు చందాను పోగు చేయమని కోరుతూ వ్రాశాడు. ఆ ఉత్తరం మనకు అందుబాటులో లేదు. తీతుచే ఈ పత్రిక అందుజేయబడింది. వారి యొద్దనుండి వచ్చే స్పందనను వినుటకు పౌలు వేగిరపడి తీతుకు ఎదురు వెళ్ళెను. వారిద్దరు మధ్య మార్గంలో కలుసుకొని తీతు ద్వారా సానుకూలమైన, ప్రోత్సాహపరిచే నివేదికను విని పౌలు ఎంతో సంతోషించాడు. తరువాత వెంటనే 2వ పత్రికను వ్రాసెను. దీనినే మనం 2వ కొరింథీ పత్రిక అంటాం. తరువాత పౌలు కొరింథీ సంఘాన్ని దర్శించి అక్కడ మూడు మాసాలు ఉండెను. అక్కడ వున్నప్పుడు రోమీయులకు పత్రికను వ్రాసెను. పౌలు పత్రికలన్నింటిలో 2వ కొరింథీ పత్రిక ఆత్మ కథలాంటింది. తన వ్యక్తిగత జీవితం మరియు పరిచర్యలను సూచించిన సమాచారాన్ని అందులో పొందపరిచెను. తనకు వ్యతిరేకంగా వున్న సందేహాలను నివృత్తి చేస్తూ తన గురించి, పరిచర్యను గురించి వ్రాసెను. అది కేవలం ఆత్మ రక్షణ కోసం చేసిన పోరాటం. దేవుని నిజమైన వర్తమానికునిగా చూడక పోతే దేవుని సందేశాన్ని దేనిని వారు నమ్మరు అని పౌలు భావించెను. ఆ విధంగా సద్భావనతో కూడిన అరుదైన పౌలు అంతరంగాన్ని అది బయలుపరుస్తుంది. రోమా పత్రిక పౌలు మేథస్సు నుండి వచ్చినదైతే 2వ కొరింథీ పత్రిక అతని హృదయంలోనుంచి వచ్చింది.

**1. పౌలు నియామకం (1:12-7:16)** అబద్ధ బోధకులు పౌలును నానా విధముగా ఇరుకున పెట్టారు.ఆయా సంఘాలలో ప్రసంగించుటకు, వారి ద్వారా లబ్దిపొందుటకు

తప్పుడు సిఫారసు ఉత్తరములను తీసుకుపోయేవారు ఈ అబద్ధ బోధకులు. ఆ విధంగా వారికి అవకాశం దొరికినప్పుడల్లా పౌలు రూపాన్ని అతని వాక్చాతుర్యపు లోపాన్ని వారు విమర్శించేవారు. యేసు పన్నెండు మంది శిష్యులలో ఆయన ఒకడు కాడు కనుక అపోస్తులులలో ఒకనిగా పౌలును పిలువకూడదని వాదించారు. పౌలు వారికి జవాబిస్తూ, తాను ఎందుకు పరిచర్య చేస్తున్నాడో వివరించెను. తాను చెప్పే బోధ తనది కాదు అని, అది దేవుని నుండి వచ్చినది గనుక దీనిని నమ్మితీరాలని సూచించాడు. తన హృదయాన్ని క్రుమ్మరించి వ్రాసెను.

**2 . పరిశుద్ధుల కొరకు చందా (8:1-9:15)** యెరూషలేములో వున్న నిరుపేద సహోదరుల సహాయార్థం ఆయా ప్రాంతాలలో వున్న అన్యులైన సంఘాలవారి నుండి చందాను వసూలు చేస్తుండెను. సువార్త యూదుల ద్వారా అన్యులకు చేరింది. ఇప్పుడు వారికి వీరు సహాయపడాలి. విశ్వాసులైన యూదులు తమ కుటుంబాలను, ఉద్యోగాలను తమ సర్వస్వాన్ని పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని పౌలు కొరింథీయులకు తెలియజేశాడు. అవసరతలో వున్న విశ్వాసులకు సహాయపడుట మన బాధ్యత అని బోధిస్తూ వ్రాసెను.

**3. పౌలు అర్హతలు (10:1-13:10)** సంఘంలో వున్న కొందరిపట్ల పౌలు ఎంతో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నడనే నిందకు బదిలిస్తూ, యేసు మాదిరిని ఆటంకిస్తూ ఇతరులను క్షమించాలని వారిపై దయచూపించాలని వ్రాసెను. తన పరిచర్యకు ఎలాంటి సహాయాన్ని కోరుటలేదన్న విమర్శకు బదులిస్తూ, తన హక్కును వాడుకొనుటకు ఇష్టంలేక స్వచ్ఛందంగా వదులుకున్నాను అని వ్రాసెను. తాను చనిపోయి, పరలోకం వెళ్ళి తిరిగి స్పృహలోకి వచ్చానని వ్రాసెను. అదెంత అద్భుత అనుభవమో!

ముగింపులో, పశ్చాత్తాపపడి అబద్ధ బోధలనుండి నూటికి నూరు శాతం దూరంగా వచ్చి, దేవుని బోధకుల తట్టు తిరుగుడని వారితో చెబుతున్నాడు. పౌలు తిరిగి వారిని దర్శించే సమయానికి అన్ని సర్దుకుంటాయని భావించెను. ప్రేమ మరియు ఆనందంతో వారిని కలుసుకోవాలని, తిట్లతో లేద దండనతో వచ్చేలా చూడకూడదని వ్రాసెను. దేవుడు తన పరిచర్యను, బోధలను బలపరచాడని నిస్సందేహంగా నిరూపించుకుంటానని వారికి వాగ్దానం చేశాడు.

## 2వ కొరింథీ పత్రిక సంక్షిప్త వివరణ:

**1. పౌలు యొక్క నియామకం - వివరణ 1-7**

ఎ) పరిచర్య ధైర్యం - 1:1-2:11

బి పరిచర్య లక్షణం - 2:12-6:10

1. పరిచర్యలో విజయం - 2:12-16
2. పరిచర్యకు అర్హతలు - 2:17-3:6
3. పరిచర్య అధారం - 3:6-4:6
4. పరిచర్యలో పరీక్షలు - 4:7-12
5. పరిచర్యలో అభివృద్ధి - 4:13-5:10
6. పరిచర్య కార్యక్రమం 5:11-21
7. పరిచర్య వర్ణన - 6:1-10

సి) పరిచర్య సమర్పణ 6:11-7:16

**2. పరిశుద్ధుల కొరకు చందా (హెచ్చరిక) 8-9**

ఎ) మాసిదోనియా నుండి చందా 8:1-9

బి) కొరింథీ నుండి చందా 8:10-9:15

**3. పౌలు అర్హతలు (నిరూపణ) 10-13**

ఎ) పరిచర్య సమర్పణ 10:1-18

బి) పరిచర్య నిర్వహణ 11:1-12:18

1) పౌలు చర్యలు 11:1-15

2) పౌలు శ్రమలు 11:16-33

3) పౌలు దర్శనం 12:1-10

4) పౌలు నిస్వార్థం 12:11-18

సి) పరిచర్యపట్ల శ్రద్ధ 12:19-13:14

# రోమీయులకు వ్రాసిన పత్రిక : రక్షణ




**శీర్షిక :** రోమీయులకు వ్రాసిన పత్రిక

**రచయిత** : పౌలు

**రచన తేది :** క్రీ.శ. 56

**రచన స్థలం:** కొరింథీ పట్టణం

**ఎవరికోసం వ్రాశాడు:** రోమా పట్టణంలో వున్న సంఘానికి

**ముఖ్య వచనము**: "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ గలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది. ఎందుకనిన – నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాస మూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది" (రోమా 1:16,17)

**ముఖ్య పదాలు:** "క్రీస్తు" (39 సార్లు) "విశ్వాసము" (37 సార్లు) "నీతిమంతులుగా తీర్చబడుట" (17 సార్లు)

**ఉద్దేశము:** తాను దర్శించుటకు ఎంతో ఆశపడినప్పటికీ దర్శించలేని సంఘానికి క్రైస్తవ విశ్వాసం యొక్క ప్రాథమిక సత్యాలను బోధించుట.

అంశం: రక్షణను గురించి తెలియ జెప్పి క్రైస్తవ జీవితాన్ని ఏలాగు జీవించాలో వివరించుట.

ఎలాంటి సమయ పరిమితి లేకుండా, అంతరాయం లేకుండా తాను చెప్పదలచుకున్నది చెప్పే అవకాశం కోసం ప్రతి బోధకుడు కలలు గంటాడు. అందుకే మనలో చాలా మంది పుస్తకాన్ని వ్రాయుటకు పూనుకుంటాం. సమయ పరిమితి లేకుండా బోధించుటకు, ప్రకటించుటకు అవకాశం కోసం పరలోకం వెళ్లేదాకా మనం ఆగాల్సిందే. భూమిమీద అలాంటి అవకాశం కొందరికే దక్కుతుంది. వారిలో

పౌలు ఒకరు. పౌలు రాత్రంతయు దేవుని వాక్యాన్ని ప్రకటించాడు అని అందరికి తెలుసు. అయినా సమయ పరిమితిలోనే ఆయన బోధించుటకు ఏథేన్స్‌లో రక్షణ, క్రైస్తవ జీవన విధానం అనే అంశంమీదే సంపూర్ణంగా బోధించుటకు ప్రయత్నించాడు గాని దానిని ముగించ లేక పోయెను. ఆఖరికి, రోమీయులకు వ్రాస్తూ ముగింపును ఇచ్చాడు.

**రోమీయుల గొప్పతనం :** నూతన నిబంధనలో రోమీయులకు వ్రాసిన పత్రిక బహు శ్రేష్టమైనది. చాలా మంది అనేదేమిటంటే, బైబిలు అంతటిలో ఒకే ఒక గ్రంథాన్ని ఎంపిక చేసుకోవాలని ఎవరైనా కోరితే రోమా పత్రిక వైపే ఎక్కువ శాతం మంది మొగ్గు చూపుతారని. ఇక అన్ని  గ్రంథాలకంటే ఎక్కువగా ప్రజలలో ఉజ్జీవాన్ని తీసుకొని వచ్చిన గ్రంథం ఇది. ఎందుకంటే ఇందులో లోతైన మర్మాలు, అపారమైన మేధాసంపత్తి ఇమిడి వున్నవి. పౌలు యొక్క మిగతా గ్రంథాలు ప్రత్యేకమైన సమస్యలకు పరిష్కారాన్నిచ్చేవిగాను లేదా సిద్ధాంత విషయాలు ఉంటాయి గాని రక్షణ మరియు మన జీవితంలో దాని ఫలితాలను గురించిన సందేశం ఈ గ్రంథంలో ఉంది.

**విశ్వాసమూలంగా జీవించుట :** "నీతి మంతుడు విశ్వాస మూలముగా జీవించును" అనే అంశంతో పౌలు ఆరంభిస్తాడు (1:16-17). హబక్కూకు గ్రంథం నుండి ఈ మాట తీసుకోబడింది. మార్టిన్ లూథర్ సంస్కరణోద్యమానికి నాంది పలికింది. ఈ విషయమే ఆరామిక్ భాషలో పదాల ఆట ఈ వచనం. మొదట ఆయన చెప్పేది- దేవుని ఉచిత వరమైన రక్షణను అంగీకరించుట ద్వారా నీతిమంతులుగా తీర్చబడినవారు, విశ్వాసమూలముగా నిత్యజీవం పొందుతారు. 1-4 అధ్యాయములను సత్యాన్ని వివరించుటకు కెటాయించాడు. రెండవది, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడినవారు, అదే విశ్వాసం ద్వారా జీవించాలి. ఈ అంశాన్ని 5-15 అధ్యాయములో వివరించాడు. మొత్తం గ్రంథం యొక్క సారాంశం ఇది. అంతేకాక అది మన జీవిత సారాంశం కూడా.

**1. పాపం - అందరం దోషులమే (1:18-3:20)** పరిష్కారాన్ని అందించక ముందు పౌలు సమస్యను చూపిస్తాడు - పాపం. దేవుని ప్రత్యక్షత లేని (అన్యులు) వారు

పాప దోషాన్ని కలిగి ఉన్నారు. దేవుని ప్రత్యక్షతగలవారు (యూదులు) కూడా పాప దోషాన్ని కలిగి ఉన్నారు. వాస్తవానికి అందరూ దోషులే, శిక్షార్హులే.

**2. రక్షణ - అందరికి సమకూర్పు (3:21 - 5:21)** యేసు క్రీస్తు అనే వ్యక్తిలో దేవుడు మన పాపాలకు విరుగుడు సమకూర్చాడు (3:21-31). విశ్వాసం ద్వారా ఈ రక్షణ అంగీకరించడం మన ఇష్టం మీద ఆధారపడిఉంటుంది (4:1-25), ఆయనను స్వీకరించినప్పుడు మనం రక్షణ యొక్క దీవెనలను పొందుకుంటాం (5:1-11). ఇవన్నియు యేసుక్రీస్తులో ఉచితంగా ఇవ్వబడినవి (3:12-21). అయితే ఈ గ్రంథం ఇక్కడితో ముగించబడలేదు. రక్షణ ఆరంభం మాత్రమే, తరువాత యేసు కొరకే జీవించాలని ఆజ్ఞ ఉన్నది.

**3. పరిశుద్ధీకరణ - విశ్వాసులందరికి సమకూర్పు (6:1-8:39)**. రక్షణ పొందాక మనం దేవుని కోసం పరిశుద్ధ జీవితాన్ని జీవించాలి. మన పాపానికి రుసుము చెల్లించబడింది, పాపం తొలగించబడింది, మనం ఇక పాపంలో జీవించకూడదు (6:1-23). మనలను నియంత్రించాలని చూసే పాపశక్తి నుండి మనం విడుదల పొందాం. కృప పాపం చేయుటకు సాకు కాదు. ధర్మశాస్త్రాన్ని పాటించుటకు ప్రయత్నించటం ద్వారా మనం విజయాన్ని సాధించలేం. ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశం అది కాదు (7:1-25). క్రీస్తులోనే మనకు స్వేచ్ఛ ఉంది (8:1-39). రోమీయులకు వ్రాసిన పత్రిక బైబిల్ అంతటిలో మకుట హారం అయితే 8వ అధ్యాయం ఆ హారంలో కలికితురాయి, కంఠస్థం చేయవలసిన అధ్యాయం అది. యేసులో మనకున్న విజయాన్ని అది చూపిస్తుంది.

**4. సార్వభౌమత్యము - యూదులకు, అన్యులకు సమకూర్పు (9:1-11:36)**, అన్యులు విశ్వాసం ద్వారా దేవుని ఉచిత రక్షణను అంగీకరించినప్పుడు యూదుల పరిస్థితి ఏమిటి? అబ్రాహాము ద్వారా వారిని దేవుడు తన సార్వభౌమత్వాన్ని బట్టి ఎంపిక చేసుకున్నాడు. వారు దేవునికి అవిధేయులైనప్పటికి, ఆయనను భాధపెట్టినప్పటికీ ఆయన వారిని తిరస్కరించలేదు. అన్యులు రక్షణలోకి వచ్చునట్లు తాత్కాలికంగా వారిని ప్రక్కనపెట్టాడు. అంటే ఒక రోజున వారు కూడా రక్షణ కోసం యేసు తట్టు

తిరుగుతారు. దేవుని ఎంచుకున్న జనముగా పునరుద్ధించబడతారు.

**5. సేవ – అనుదిన జీవితం కోసం సమకూర్పు (12:1–15:13)** పౌలు ఎప్పటిలాగే ముగిస్తూ, తన భోధించిన సిద్ధాంతాలను అనుదిన జీవితములోకి అన్వయింపచేస్తూ, భోధకుని నుండి సందేశకునిగా మారాడు. ఆయన మన అనుదిన జీవితము గురించి మాట్లాడుతాడు (12:1–21), అనుదిన నడవడికను గురించి (13:1–14), అనుదిన సంబంధాలను గురించి (14:1–15:13). ఈ విశిష్ట గ్రంథాన్ని ధ్యానించుటకు సమయాన్ని కేటాయించుము. ప్రత్యేకమైన వాగ్ధానాలు, దీవెనలతో నిండిన గొప్ప గని ఈ గ్రంథం.

**రోమీయులకు వ్రాసిన పత్రిక సంక్షిప్త వివరణ:**

ప్రారంభ సందేశము 1:1–17

**1.పాపము (రక్షణ ఆవశ్యకత) 1:18–3:20**

ఎ) బైబిలు లేనివారు దోషులే (1:18–32)

బి) బైబిల్ గలవారు దోషులే (2:1–3:8)

సి) మానవులందరూ దోషులే (3:9–30)

**2. రక్షణ (రక్షణ విధానం) (3:21–5:21)**

ఎ) దేవుని సమకూర్పు – క్రీస్తు (3:21–31)

బి) దేవుని షరతు – విశ్వాసం (4:1–25)

సి) మానవుడు పొందే ఉచిత మేలు (5:1–11)

1. నీతిమంతులుగా తీర్చబడుట 5:1,9
2. దేవునితో సమాధానం 5:1
3. దేవుని కృపను పొందే అవకాశం 5:2
4. నిరీక్షణ 5:2–4

5. దేవుని ప్రేమ 5:2-4

6. పరిశుద్ధాత్మ 5:5

7. దేవుని ఉగ్రత నుండి రక్షణ 5:9,10

8. దేవునితో సమాధాన పరచబడుట 5:10-11

డి. క్రీస్తు ఉచిత సమకూర్పు 5:13-21

**3. పరిశుద్ధీకరణ (రక్షణ జీవితం (6:1-8:39)**

ఎ. పాపం నుండి విడుదల 6:1-23

బి. ధర్మ శాస్త్రంనుండి విడుదల 7:1-21

సి. శరీర క్రియల నుండి విడుదల 8:1-39

1) నూతన స్వేచ్ఛ 8:1

2) నూతన జీవన నియమము 8:2

3) నూతన శక్తి 8:3-4

4) నూతన అభిలాష 8:5

5) నూతన ఫలితాలు 8:6

6) నూతన వైఖరి 8:7

7) నూతన జీవన పరిధి 8:8-10

8) నూతన అభిమతం 8:11

9) నూతన సమైఖ్య 8:12

10) నూతన విధి 8:13

11) నూతన మార్గదర్శి 8:14

12) దేవునితో నూతన అన్యోన్యత 8:15

13) నూతన సంబంధము 8:16,17

14) నూతన అధికృత 8:17-18-20-22

15) నూతన నిరీక్షణ 8:23-25

16) నూతన ప్రాప్తం 8:17,18,19

17) నూతన సహాయం 8:26-27

18) నూతన ధైర్యం 8:28-30

19. నూతన అభిమతం 8:31-39

**4. సార్వభౌమత్వం (రక్షణ పరిధి) 9:1-11:36**

ఎ) ఇశ్రాయేలు గతం- ఎన్నిక 9:1-29

బి) ఇశ్రాయేలు ప్రస్తుతం - తిరస్కారం - 9:30-10:21

సి) ఇశ్రాయేలు భవిష్యత్ - రక్షణ - 11:1-36

**5. సేవ (రక్షణ సేవ) (12:1-15:13**

ఎ) అనుదిన జీవితము (12:1-21)

1) సేవ మరియు సాక్ష్యం 12:1-2

2) సేవ మరియు వరాలు 12:3-5

3) సేవ మరియు విభేధాలు 12:9-16

4) సేవ మరియు ఆంతర్యాలు 12:17-21

బి) అనుదిన నడత 13:1-14

1) సేవ మరియు ప్రభుత్వం 13:1-7

2) సేవ మరియు ప్రేమ 13:8-10

3) సేవ మరియు సమర్పణ 13:11-14

సి) అనుదిన సంబంధం - 14:1-15:13

ముగింపు సందేశము 15:14-16:27

## 24 యఫ్. పౌలు రోమ్‌కు ప్రయాణం

ఈ సమయాన్ని పౌలు ముగింపునకు ఆరంభం అని చెప్పవచ్చును. మరో డజను సంవత్సరాలు బ్రతికి పరిచర్య చేసినప్పటికీ, ఆయన ముఖ్య సువార్తకునిగా, సంఘస్థాపకునిగా ఉండడు. విస్తరిస్తున్న సంఘంలో ఆయన ఇక ఏ మాత్రం పాలు పొందదు. ఆయన ఇంకా ముఖ్య గ్రంథాలను వ్రాస్తుంటాడు, ఆ విధంగా సిద్ధాంత కర్తగా నిలిచిపోవటం గురించి, సంఘం ముందుకు కదులుతూ ఉండగా, కేంద్ర బిందువుగా ఉండగా, ఆయన స్థానంలో మరే వ్యక్తి ఉండలేదు గాని దేవుడు ఆయన స్థానములో తిమోతి, తీతు, మర్కు లాంటివారిని త్రిప్పుతాడు. ఒక వ్యక్తి సమన్వయం క్రింద నియత్రించలేనంతగా సంఘం విరాజిల్లుతుంది. అయితే పౌలును అనుసరిస్తూ సంభవాలనన్నింటిని మనకు అందించుటకు లూకా పౌలుతో నిరంతరం ఉండెను (అ.కా. 21-28) క్రీ.శ 57-62.

**శుక్రవారం, మే 27, క్రీ.శ. 57 -** బంధింపబడతావు అనే హెచ్చరిక ఉన్నప్పటికీ తన పనిని ముగించుటకు పౌలు యెరూషలేము వెళ్ళెను. యెరూషలేములో ఉన్న పేద యూదుల సహాయార్థం సేకరించిన విరాళాలను వారికి అందజేసి, ప్రపంచవ్యాప్తంగా దేవుడు అన్యుల మధ్య జరిపించుచున్న పరిచర్యను యాకోబుకు వివరించాడు. యెరూషములో ఉన్న యూదులైన విశ్వాసులు ధర్మశాస్త్రాని ఖచ్చితంగా పాటించాలి అని పట్టు పట్టి ఉన్నారు. ధర్మశాస్త్రం నుండి కృపకు మరలుటకు అంతా తేలికగా ఒప్పుకోవుట లేదు వారు. అందువలన అన్యులైన విశ్వాసులకు, యూదులైన విశ్వాసులకు మధ్య సమస్య తలెత్తెను. దానిని సమసింపజేయుటకు యెరూషలేము కౌన్సిల్ ఏర్పాటు చేయబడింది (అ.కా. 15). అన్యుల పరిచర్యలో చురుకుగా పాలుగొన్న అనుభవం గల పౌలును వారు నిందిస్తూ, పౌలు వలనే ధర్మశాస్త్ర పాటింపు గురించిన భోధ వ్యాప్తి చెందిందని ఎదురుతిరిగారు. అయితే పౌలు విషయంలో ఇది నిజం కాక పోయినా అపోహ ఎటువంటి వివాదాన్నైన సృష్టించగలదు.

యూదుల సంఘం, అన్యుల సంఘం అని సంఘం విడిపోకూడదని నాయకులు భావించారు. పౌలు కేంద్రంగా కొందరు ఆయన పక్షాన మరి కొందరు ఆయనకు వ్యతిరేకంగా నిలిచారు. ధర్మశాస్త్రాన్ని పాటించుటకు నేను వ్యతిరేకిని కానని పౌలు, అది సరైన ఉద్దేశంతో చెప్పినప్పుడు (దేవుని మహిమపరచడం కోసం,

రక్షణను సంపాదించుకొనుటకు కాదు). తనతోపాటు మ్రొక్కుబడి చెల్లించుకొనుటకు వారిలో నలుగురి యూదులకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని వారిని తీసుకొని వెళ్ళాడు పౌలు. దీనిని బట్టి తాను ధర్మశాస్త్రానికి వ్యతిరేకం కాదని చూపించుకున్నాడు.

**ఆదివారం, మే 29** శనివారం సబ్బాతు, ఆ రోజు ఏ పని చేయరు. అయితే ఆదివారం నాడు పౌలు 7 రోజుల కొరకు ఆ నలుగురి వ్యక్తుల బలి అర్పణకయ్యే ఖర్చును భరించాడు.

**గురువారం జూన్ 2 –** అలవాటు ప్రకారం, పౌలు చదువుటకు భోధించుటకు, ప్రార్థించుటకు, అరాధించుటకు అనుదినము దేవాలయములోకి వెళ్ళెను. ఆసియాలో నుండి వచ్చిన పౌలు శత్రువులు ఈ విషయాన్ని గమనించారు. ఒకసారి ఎఫెసీనుండి వచ్చిన అన్యునితో అక్కడవారు ఆయనను చూశారు ఇప్పుడు కూడా వచ్చాడని భావించారు. ఆ విధంగా ఆ వార్త ఆ ప్రాంతం అంతా వ్యాపించింది. ఒక అన్యున్ని దేవాలయంలోపలికి తీసుకొనివస్తే మరణ శిక్ష ఖాయం చేయబడును. అయితే వారు ఆ చోటును వెదకి నప్పుడు అక్కడెవ్వరూ కనబడలేదు. అయినా పౌలును వ్యతిరేకించిన జనసమూహం క్రైస్తవుడైనందున తీతును బంధించి చంపాలనుకున్నారు. ఆంటోనియా నుండి వచ్చిన రోమా సైనికులు పౌలును కాపాడి, తీతు గాయాలపాలై నడవలేక పోయినందున లేవనెత్తుకొనిపోయారు. రోమీయులు అతడు సమస్యలను సృష్టించువాడని భావించారు, అయితే రోమా పౌరుడని విడచిపెట్టారు. తన జీవితాన్ని క్లుప్తంగా జనసమూహానికి వివరించాడు. అన్యులకు యూదులకు దేవుడు ఏ విధంగా రక్షణ ఏర్పాడు చేశాడో వివరిస్తూ ఉండగా జన సమూహం ఆయన మీదపడి చంపాలని లేచారు. అందుకే రోమా ప్రభుత్వం అతన్ని సురక్షితంగా ఉంచుటకు చెరసాలలో వేసింది.

**శుక్రవారం జూన్ 3** సన్హెడ్రిన్ ఇశ్రాయేలు పాలక మండలి, మేము పౌలును ద్వేషిస్తున్నాము అని రోమా ప్రభుత్వ అధికారులకు తెలియజెప్పింది. పౌలు ప్రధాన యాజకుడని యెరుగక మాటలతో ఇబ్బంది పెట్టినప్పుడు, యూదుడైన రక్షక భటుడు పౌలు చెంపమీద కొట్టెను. ఎప్పుడైతే పౌలు ప్రధానయాడకుడని ఎరిగనప్పుడు అతడు క్షమాపణ కోరెను. తరువాత పౌలు పునరుత్థానం గురించి మాట్లాడనారంభించెను. పరిసయ్యులు, సద్దూకయ్యుల మధ్య వివాదం పుట్టెను, ఎందుకంటే వారివి భిన్న

నమ్మకాలు. ఆ రోజు రాత్రి పౌలు నిద్రిస్తున్నప్పుడు యేసు పౌలుకు ప్రత్యక్షమై ధైర్యం తెచ్చుకొనుము, యెరూషలేములో నా గురించి నీవు సాక్ష్యం చెప్పవలసి ఉందని చెప్పెను. అనేక సంవత్సరాలుగా పౌలు స్వప్నం కూడా అదే. అయితే ఆ కల ఈ విధంగా నెరవేరుతోందని అతనికి తెలియదు.

**శనివారం, జూన్ 4 –** ఈ లోగా ఒక నలుగురు యూదులు పౌలు చనిపోయేదాక భోజనము చేయమని నిరహార దీక్ష చేశారు, ఎంతో తేలికగా ఆయనను చంపాలని కుట్ర పన్నారు. ఎలాగో పౌలు యెరూషలేములో ఉన్న బంధువు ఒకడు కుట్రను గురించి పౌలుకు తెలియజేసెను. అప్పుడు ఆ విషయాన్ని పౌలు రోమా అధికారులకు తెలియజేసెను. అతనిని కాపాడుటకు, పౌలును భద్రత పటిష్టంగా ఉన్న కైసరయకు పంపించారు. రాత్రికి రాత్రే కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పౌలు కైసరునకు చేర్చబడెను. మార్గంలో ఒకే చోట మజిలీ చేశారు.

**గురువారం, జూన్ 9 –** ఫెలిక్స్ అనే వ్యక్తి మొదటి భర్త నుండి భార్యను దొంగిలించిన మాజీ బానిస. మంచి సైనికుడేగానీ రాజకీయాలలో అంతగా రాణించలేదు ఫెలిక్స్, అతని కోర్టు యెదుట పౌలు మీద నేరము మోపుటకు మతనాయకులు వారి న్యాయ యూదులతో పాటు యెరూషలేము నుండి దిగారు. పౌలు కల్లోలం సృష్టిస్తున్నాడని ఆరోపించారు. అయితే పౌలు తన్ను తాను సమర్థించుకున్నాడు. తన నిర్ణయాన్ని తరువాత ప్రకటిస్తానని పౌలును ఫెలిక్స్ గృహనిర్బంధానికి అప్పగించెను. ఆ విధంగా పౌలు తన స్నేహితులను కలుసుకునే వీలు దొరికింది. ఆ విధంగా ఆనందంగా, జూన్ మధ్యకాలంలో ఫెలిక్స్ తన భార్య ప్రిస్కిల్లాతో మరోసారి పౌలును విచారించారు. ప్రిస్కిల్లా యూదులలో నుండి వచ్చిన క్రూరురాలు. వారు పౌలు సాక్ష్యాన్ని మరోసారి విన్నారు. అయితే ఎలాంటి తీర్పును ప్రకటించలేదు. మరోసారి మరింత వివరంగా వింటామని వాయిదా వేశారు లంచం తీసుకొని వదలి వేయాలనే వారు తాత్సారం చేసిరి.

**జూలై 59** రెండు సంవత్సరాలు గడిచాయి, ఇంకా పౌలు గృహనిర్భంధంలోనే ఉన్నాడు. పెలిక్స్ స్థానంలో పెస్తు వచ్చాడు. ఇతడు యూదుల పక్షపాతి అని, యెరూషలేములో ఉన్న మతనాయకులు పౌలును తమకు అప్పగించమని ఫెస్తుకు విన్నపం చేశారు. ఆ విషయంలో తమ మీద దయ ఉంచాలని ఆయనను కోరారు.

ఈ విషయం ఎరిగిన పౌలు తనను యెరూషలేము వెళ్ళకముందే మార్గ మధ్యలో చంపేస్తారని తెలుసుకొని, రోమా పౌరునిగా ఉన్నత న్యాయస్థానంలో విన్నపం చేసుకునే హక్కు తనకుంది, గనుక ఆ విధంగా అనుమతినిమ్మని కైసరునకు విన్నవించెను. ఆ సమయములో నీరో కైసరు చక్రవర్తిగా పాలించుచుండెను.

**తరువాత జూలై 59 –** అగ్రిప్ప తన భార్య బెర్నికేయతో పాటు పౌలు కేసును విన్నారు. అగ్రప్ప ఎంతో యుక్తిగల రాజకీయ నాయకుడు. యాకోబు శిరచ్ఛేదనం ఇతని తండ్రి అయాంలో జరిగెను. పెస్తు పౌలుమీద మోపబడిన నేరారోపణను కైసరుకు విన్నవించుకున్న దానిని ఎలాగు పరిష్కరించాలో సలహ ఇమ్మని అడిగెను. ఎందుకంటే అందులో రుజువుపరచే అధారాలు ఏవి లేవు. కేవలం యూదమత నాయకుల ఆరోపణలు మాత్రమే. ఈ ఆరోపణలు ఏవి కైసరువరకు పంపించగలగినవి కావు. అయితే అతనిని వదిలిపెడితే మతనాయకుల ఉగ్రతకు గురికావలసి వస్తుంది, రాజకీయపరంగా అది అంత తెలివిగల నిర్ణయం కాబోదు.

**తరువాత రోజు –** పౌలు వారందరితో మాట్లాడెను. తన సాక్ష్యాన్ని పంచుకొని, నమ్మమని ఆహ్వానించాడు. అయితే వారు మధ్యలోనే అతనిని ఆపమని చెప్పి దించేశారు. ఇప్పుడు అతనిని విడుదల చేయలేరు ఎందుకంటే కైసరుకు విన్నవించుకున్నాడు గనుక.

ఆగష్టు – అక్టోబర్ 4,59 – క్రేతుకు పౌలు ప్రయాణం.

**అక్టోబర్ 5 –** రోమాకు ప్రయాణం చేయటం కష్టంగా ఉండెను. ఎందుకంటే వాతావరణం ప్రతికూలంగా ఉండెను. అయితే శతాధిపతి అక్కడ కనిపెట్టుకొని ఉ ండకుండా వేరొక ఓడను ఎక్కించెను.

**అక్టోబర్ 10–24** ఓడ తీరానికి కొట్టుకొని వచ్చునంతగా తుఫాను ప్రబలెను.

**అక్టోబర్ – ఫిబ్రవరి 60 –** శీతాకాలం పౌలు మరియు కొంతమంది మాల్టాలో గడిపారు. పౌలు అక్కడ పరిచర్య చేశాడు.

**తొలి దినాలు మార్చి 60 –** అప్పీయా మార్గం గుండా పౌలు రోమ్‌కు చేరెను. చెరశాలలో 2 సంవత్సరాలు ఉన్నప్పుడు ఎఫెసీ, కొలస్సై, ఫిలిప్పీ సంఘాలకు వ్రాసిన పత్రికలు ఈ రోజు మన బైబిలు గ్రంథంలో ఉన్నాయి.